PREFACE.

I have attempted in this book to give in simple Telugu, an account of the life and works of many of the well-known Sanskrit Poets. It need hardly be said that many of the books written in Sanskrit have been recognised to be the best and noblest in the whole domain of literature. The general public cannot be expected to have time or inclination to make a regular study of even the most famous works in Sanskrit. So I have made a selection of the choicest verses from the works of the authors I have dealt with, as one would gather a bouquet from a garden. I have also added annotations, so that the reader may understand and appreciate the ideas. 'A good book is the precious life-blood of a master,' and so the brief biographical sketches I have given of the respective authors will be of great interest and value, as also throwing light on the different times during which they flourished. Great care has been taken to arrange the lives in the proper order and to give, wherever possible, the chronology of the remarkable events.

2. Being the first attempt of the kind, the book will be found to be far from perfect. There existing no regular history of India dealing with the early times, it was no easy matter for me to glean information from various sources. There must, I fear, be a few errors, and there are also some omissions. But these, I trust, are not so great as to detract from the value of the book. I have striven to the utmost of my ability to make the book reading for a wide class of readers.

3. It is hoped that the book will be a bright, happy, and inspiring one, as it will introduce the general reader to the beauties of the Sanskrit Literature; and if it meets with a kindly reception and consideration at the hands of the public as anticipated, I shall publish another volume treating of the other authors.

4 Amongst the books I have consulted, I am chiefly indebted " to The Imperial Gazetteer", The Indian Antiquary, "The Hindu Theatre". "The History of the Sanskrit Literature" and to the various Sankara Kavyams.

5. I have to express my grateful acknowledgments to The Honorable Sri Maharajah V. Rajagopala Krishna Yachendra Bahadur, K. C. I. E., Rajah of Venkatagiri, whose patronage has enabled me to write out this and several other works. I also wish to record my special indebtedness to Sir, Rajah Rao, Venkata Kumara Mahipati Surya Rao Bahadur, Rajah of Pittapur, and Sri Rajah Surabhi Venkatalakshma Rao Bahadur, Rajah of Jataprolu, who have rendered valuable assistance in providing me with a suitable Sanskrit Library.

M. S.

AMALAPURAM.

1—11—1911.

श्रीः

ओम्

नमः परब्रह्मणे

సంస్కృతకవిజీవితము.

(శ్రీ) హర్షుఁడు.

శ్లో॥ ఇదం కవిభ్యః పూర్వేభ్యో । నమోవాకం ప్రశాస్మహే।
వందేమహి చ తాం వాణీ। మమృతామాత్మనః కలాం ॥

ఎవ్వఁడు సంస్కృతవాఙ్మయంబు నభివృద్ధికిం దెచ్చు కవిశ్రేష్ఠుల కాశ్రయదాతయై గీర్వాణవాణి నాదరించు విధాతయై సామంతభూపాలుల కానందసంధాతయై స్వీయ లోకంబు ననుగ్రహింప శత్రుజేతయై విలసిల్లెనో యా శ్రీహర్షుఁడు రత్నావళీ ప్రియదర్శికా నాగానందరూపకంబులకుం గర్తగా నుండె. ఈతని చరిత్ర నానావిధముననే కాక పెక్కు కవుల చరితములం దెలుపుటచేఁ గూడ మన కానందదాయకమగును. కాని యీతని దేశకాలములం గూర్చియుఁ గవిత్వవిభుత్వములం గూర్చియు ననేక విమర్శకుల నేకాభిప్రాయములం గలిగియుండిరి. ఒక్క శతాబ్దము క్రిందటి వృత్తాంతమైనఁ బూర్తిగా నెఱుంగఁజాలని మనము వేలకొలది సంవత్సరములకుఁ గ్రిందటి యుదంతంబు నెఱుంగ సమర్థులము గామనిన నాశ్చర్యము కాదు. కావున నీతనిం గూర్చియు వారివారికి దొరికిన యాధారంబుల

బట్టి కాలము నిర్ణయించుటలో భిన్నాభిప్రాయులైయుందురు. ఎవరో లె క్కకుఁగొందఱుదక్కఁ దమకావ్యంబులలో దేశకాలాంశంబులంగూర్చి ప్రా యునాచారము లేని యహంకారశూన్యులగు సంస్కృత మహాకవుల కాల నిర్ణయంబు సామాన్యముగా నిరాధారంబ శక్యంబుననుట సత్యమే కాని ప్రసిద్ధభూపాలకుండు కవితాపోషకుండునగు నీశ్రీహర్షుని కాలముమాత్ర మట్లశక్యముగాక కష్టసాధ్యమగునని చెప్పవచ్చును. కాని పైనిరాజని చె ప్పినను మన శ్రీహర్షుండు నైషధకర్తయగు శ్రీహర్షుండేమోయని కొందఱి కిసంశయము గలుగవచ్చును గావున ముందుగా నితఁడెవఁడో తెల్పెదను.

శ్రీహర్షుఁడను పేరు రత్నావళీ ప్రియదర్శికా నాగానందములం దుండుటను నైషధకావ్యమున [illegible] నధీయ చరిత్రకర్త [illegible] శ్రీహర్షుఁడు తాను మహారాజులచేఁ బూజితుఁ డనని ప్రకటించుటయే కాక తనకావ్యంబు ౨౨ వ సర్గాంతమున—

* "తాంబూలద్వయమాసనంచ లభతే యః కాన్యకుబ్జేశ్వరాత్ ।
యస్సాక్షాత్కురుతే సమాధిషు పరం బ్రహ్మప్రమోదార్ణవం ।
యత్కావ్యం మధువర్షి ధర్షితపరాస్తర్కేషు యస్యోక్తయః ।
శ్రీశ్రీహర్షకవేః కృతిః కృతిముదే తస్యాభ్యుదీయాదియం ॥"

అని కవి నైషధాంతమునఁ దన్నుగూర్చి యిట్లు చెప్పికొనియున్నాఁ డు. రత్నావళ్యాదికర్తయగు శ్రీహర్షుఁడో తనకృతులలో మహారాజుఁడని ప్ర స్తావనలలో గూడ సూత్రధారోక్తిగా—"అద్యాహం... నానాదిగ్దేశా దాగతేన రాజ్ఞః శ్రీహర్షదేవస్య పాదపద్మోపజీవినా రాజ్ఞాం సమూహే నోక్తః" అని ప్రకటించుటచే నితఁడు సకలసామంతమూర్ధన్యుఁడగు రా

* కాన్యకుబ్జేశ్వరునివలన రెండు తాంబూలముల నాసనంబు నొంది సమాధియందు బ్రహ్మసాక్షాత్కారము గలవాఁడును మహాతార్కికుండునగు శ్రీహర్షు ని నైషధకావ్యము రసజ్ఞులకానందకారకమగుఁగాక.

జన్యుఁడని తెలియుచున్నది. కాని పైరూపకంబులను శ్రీహర్షుఁడు వ్రాయలేదనియు నతనియాస్థానపండితులలో కవియొకఁడో వ్రాసి యారాజుపేరిడెననియుఁ బాశ్చాత్యవిమర్శకులందఱు నేకగ్రీవముగాఁ జెప్పియున్నారు. కావున నింక నాయావిమర్శకుల యభిప్రాయంబులను క్రమముగాఁ దెల్పుచు వానిపైవిమర్శనంబునఁ దత్తద్విశ్రీహర్షులకాలము నిర్ణయింపఁగడంగుదము.

విల్సనుదొర తనహిందూథియేటరను గ్రంథము ౨ వ భాగములో సోమదేవభట్టుని కథాసరిత్సాగరములోను, కల్హణపండితుని రాజతరంగిణియందును గాశ్మీరరాజుగా వర్ణింపఁబడిన హర్షదేవుఁడే రత్నావళీకర్తయగు శ్రీహర్షుఁడనియు నితఁడు కాశ్మీరమున రాజ్యము చేసిన కాలమందనఁగా క్రీస్తుశకము ౧౧౧౩—౧౧౨౫ సంవత్సరములనడుమ రత్నావళిపుట్టియుండెననియు వ్రాసె దాను హిందూథియేటరులోనికి మార్చిన రత్నావళిపీఠికలో శ్రీహర్షరాజు నాశ్రితుండగు ధావకుఁడో మఱియొకఁడో రత్నావళి రచించి యారాజుపేరు పెట్టియుండెననికూడ వ్రాసెను. కానియారాజుపేరిటనున్న ప్రియదర్శికానాగానందములమాటయే యెత్తలేదు. కానిపిదప. ఎల్లయనను రత్నావళి శ్రీహర్షుని కాలమున బయలుదేఱెనని యంగీకరించెను గావున దీనిలోనివాక్యములు భోజరాజుపితామహుండును వాక్పతిరాజనామాంతరుండునునైన ౧౦ వ శతాబ్దము నుత్తరభాగమందున్న ముంజమహీపాలుని యాస్థానంబుననున్న ధనంజయకవి రచించిన దశరూపకంబునఁ బెక్కుచోట్ల నుదాహరింపఁబడుటచే నీశ్రీహర్షుఁడు ౧౦ వ శతాబ్దంబునకుం గడుఁబూర్వుఁడైయుండవలెనుగాని ౧౨ వ శతాబ్దంబులోనివాఁడుమాత్రము కాఁడని ధ్రువమగుచున్నది.

మఱికొందఱు విమర్శకులీ రత్నావళ్యాదిరూపకంబులనున్న శ్రీహర్షుఁడు కాశ్మీరరాజగు హర్షదేవునికంటె మిక్కిలి ప్రాచీనుఁడగు మఱి

యశోకుఁడు బింబిసారుఁడు మొదలగు చక్రవర్తులనేకులుండఁగా నేవో కొన్ని తన్మతధర్మములుగలిగినదన్నంతమాత్రమున నాగానందము హర్షవర్ధనుని కాలములోనిదని చెప్పుటకంటెఁ దన్మతాభివృద్ధిగలిగిన క్రీ॥ పూ॥ ౪ వ శతాబ్దము మొదలు క్రీ॥ శ॥ ౭ వ శతాబ్దంబులోపుగా నేరాజుకాలములోనైనఁబుట్టియుండునని యేలచెప్పరాదు? బౌద్ధమతమెన్నఁడును మాతృమతమయిన హిందూమతమునకు విరుద్ధముగా లేదు. చిరకాలము హిందూబౌద్ధమతములు రెండును సమానగౌరవమునొందుచు సరిగా వచ్చినవి. ఈ రెండుమతములవారుకూడఁ బరస్పరము విద్యాగురువులుగానుండుటయు, నీరెండుమతములవారి నప్పటిరాజులు సమానముగా నాదరించుటయుఁ గన్పడుచున్నది. గుప్తరాజులు శైవులు వైష్ణవులునయ్యు బౌద్ధమతస్థులకు మఠములనిమిత్తము ధనమిచ్చుటయు విక్రమాదిత్యుని సంస్థానమునఁ గాళిదాసువలెనే బౌద్ధులగు క్షపణకామరసింహులు నవకవిరత్నములలోనివారగుటయునిందులకుదాహరణములుగానున్నవి. మఱియు “అహింసాపరమోధర్మ” యనుసూత్రముననుసరించు ధర్మమొక్క బౌద్ధమతమునందే లేదు. బహుప్రాచీనములగు వేదవేదాంతములలో “నహింస్యాత్సర్వభూతాని” యనుశ్రుతి యంతకుముందే ఘోషించుచున్నది. నిశ్చయముగా నీమతమునకు ముందే జన్మించిన రామాయణ భారతాది గ్రంథములలోఁగూడఁ బరోపకారము, అహింసనము, భూతదయాళుత్వము మొదలుగాఁగల పరమధర్మములు శిబిదధీచ్యాదులకథలమూలముగాఁ బెక్కుచోట్ల వివరింపఁబడుట మనము కనుచుంటిమి. మఱియుఁ గథాసరిత్సాగరమునందును విక్రమార్కచరిత్రమునందునుగూడ నీధర్మములకుఁ బెక్కుదాహరణములుగలవు. విక్రమార్కుఁడు పరోపకారమునకై యగ్నిలోఁబడినట్లు మనముచదువుచుండలేదా? కావున జీమూతవాహనుని చర్య శిబివిక్రమార్కులచరిత్రకు మించినదిగాదని యూహింపవచ్చును.

ఇఁక జీమూతవాహనుని బోధిసత్త్వుఁడని వర్ణించుటయందురా? అదియు నేదోయాదృచ్ఛికంబుగా నుపయుక్తంబగు పదముగాని తన్మతప్రశంసకై కాదని యీ కథారచనమే తెల్పుచున్నది. బోధిసత్త్వుఁడని పేరు మాత్రమే యున్నదిగాని కథాసందర్భమునుబట్టిచూడఁగా నాగానందమామూలాగ్రముగాఁ గృష్ణమిశ్రుని ప్రబోధచంద్రోదయమద్వైతమును దెల్పినట్లును వేదాంతదేశికుని సంకల్పసూర్యోదయము విశిష్టాద్వైతమును బోధించునట్లును బౌద్ధమతవృత్తాంతమేమైనఁ దెల్పుచున్నదా? కావున బౌద్ధమతద్యోతకమను నొకకారణంబుననే నాగానందము హర్షవర్ధనుని నాఁటిదనుటయు రత్నావళీ ప్రియదర్శికలు రచించినకవికంటె దీనిరచించినవాఁడు వేఱనుటయుఁగూడ యుక్తియుక్తములుగావు.

మఱియు నాగానందములోని కథకూడ నేకముఖముగా నుండక భిన్నమయినట్లున్నది. మొదటి మూఁడంకములలోను నాయికానాయకులపరస్పరానురాగపరిణయంబులును, మిగిలిన రెండంకములలోను గరుత్మంతునివలనఁ బాములసంరక్షించుటయు వర్ణింపఁబడినవి. కాని బౌద్ధమతసూచనమేమియు లేదు. ఈనాటకపాత్రములు, రంగస్థలంబులు, పాత్రసంభాషణంబులుగూడ నార్యమతసంబంధములుగానే యున్నవి. కథానాయకుండగు విద్యాధరుఁడు “వందనీయాఃఖలు దేవతా” యనివచించెను. వానితండ్రి రాజ్యమును గుమారునకిచ్చి యార్యమతానుసారియై వానప్రస్థుఁడై నిత్యాగ్నిహోత్రియై యుండెను.

నాయికయగు మలయవతి గౌరీదేవిని బూజించుచుండెను. ఆమె వంశమునకుఁ గౌశికమహర్షి గురువుగానుండె. వారియాశ్రమమున గౌరీదేవతాలయము గలదు. గరుడుఁడు హరిభక్తుఁడు, అనునీవిషయంబులచే నాటకమంతయు నార్యమతానుసారంబుగానే యుండుటచేతను, రత్నావళీ నాగానందములను హర్షవర్ధనునికాలమందలి యితరగ్రంథముల

ను జక్కఁగా విమర్శించి చదివినవారికి రచనాశైలింబట్టి యీ ద్వితీయ శిలాదిత్యుని యాస్థానమందలి బాణుఁడుగాని యింకొకఁడుగాని పై రూపకంబులఁ జేసియుండరని తోఁచుచుండుటచేతను, నాగానందము బౌద్ధమతద్యోతకమను నిరాధారంబగు నొక్కయభిప్రాయమును ఖండించుటచేతనే కాక నాటకరచనాకవితాశైలులంబట్టియు వక్ష్యమాణంబగు సదాధారంబుననుసరించియు నీరూపకంబులు హర్షవర్ధనుని కాలములోనివి కావని స్పష్టముగాఁ జెప్పవచ్చును. మఱియు నీమూఁడురూపకంబులను గాదంబరిని జూచినయెడల వీనిని బాణుఁడు రచింపలేదనియుఁ జక్కఁగా నూహింపవచ్చును. బాణుని కాలంబున సంస్కృతభాష, శ్లేషయమకదీర్ఘసమాసాదులచేఁ గాఠిన్యమువహించి యతిప్రౌఢావస్థం జెందియున్నది. పూర్వగ్రంథంబులలోఁగూడ నక్కడక్కడఁ గొంచెమట్టివి కన్పడుచున్నను బాణుని కాలమున నద్భుతకల్పనవర్ణనములు శ్లేషయమకములు దీర్ఘసమాసములు పదాభివృద్ధి ప్రౌఢాభిప్రాయములు మొదలుగాఁ గవితానైపుణీధర్మములత్యభివృద్ధిలోనికి వచ్చినవని కాదంబరీహర్షచరిత్రలే తెల్పుచున్నవి. కావున నక్కాలంబునఁ బాండిత్యప్రౌఢిమం దెల్పు ప్రబంధంబులే కాని మృదుశైలినుండు నాటకములు పుట్టలేదని తలంపవచ్చును. అపుడు సుప్రసిద్ధములగు నాటకములు రచించినవాఁడొక్క మహాకవి భవభూతి యుండెనుగాని యతఁడు హర్షవర్ధనుని కొక్కశతాబ్దము తరువాతివాఁడు. ఆతని నాటకంబులును మృదుశైలినుండక భాషాప్రాగల్భ్యమునే చూపుచున్నవి.

మఱియు బాణుఁడు వ్రాసిన పార్వతీపరిణయనాటక మొకటిగలదు. దానియందుఁ గాళిదాసు కుమారసంభవమునుండి గ్రహింపఁబడిన కథ యిద్దఱిసంభాషణంబున నున్నదిగాని నాటకరీతియేమియుఁ గానరాదు. ఆకథాసన్నివేశముగాని పద్యధోరణిగాని సభారంజకంబులుగామినానా

టకంబు రత్నావళీనాగానందముల నెన్నటికిం బోలియుండదని యూహింపవచ్చును.

ఇంక ధనంజయుని దశరూపంబునను వామనుని కావ్యాలంకార సూత్రవృత్తియందునుగూడ రత్నావళీ నాగానందములలోని పద్యములుండుటచే నంతకుమున్న కన్యాకుబ్జంబున కధిపతియు విక్రమాదిత్యునివలె రాజ్యతంత్రంబులనధిక సమర్థుడును విద్వత్కవులకాశ్రయుడునగు హర్షవర్ధనుని సంస్థానంబుననున్న యార్యబౌద్ధమతకవులిరువురు క్రమముగా రత్నావళీ నాగానందముల రచించి యుభయమతసమ్మతుడగు నారాజునకంకితము చేయుటకు బదులుగా నాతని పేరే పెట్టియుందురను కొందఱియభిప్రాయంబును విమర్శింతము.

రత్నావళీప్రియదర్శికా నాగానందములకుం గర్తయొక్కడా? లేక యిద్దఱా?

మూడుప్రస్తావనలలోనుగూడ

§ "శ్రీహర్షోనిపుణః కవిః పరిషదప్యేషా గుణగ్రాహిణీ।

లోకేహారిచ వత్సరాజచరితం (సిద్ధరాజచరితం) నాట్యేచ దక్షా

వస్త్వేకైక మపీహ వాంఛితఫలప్రాప్తేః పదంకింపున । [వయం

కిమ్మద్భాగ్యోపచయాదయం సముదితస్సర్వో గుణానాంగణః ॥"

అనువాక్యము సమానముగానుండుట, ప్రియదర్శిక మూడవయంకములోని తృతీయశ్లోకంబగు

"అంతఃపురాణాం విహితవ్యవస్థః పదేపదేఽహంస్ఖలితాని రక్షన్।

జరాతురస్సంప్రతి దండనీత్యా సర్వంనృపస్యానుకరోమివృత్తం॥"

---

§ కవియా? శ్రీహర్షుడు. సభాసదులా? రసజ్ఞులు. వత్స (సిద్ధ) రాజచరితమా? లోకరంజకము. మనమా? నాట్యమున సమర్థులము. ఇందొకొక్కటియే చాలును. అన్నియుంగూడినం జెప్పనదేమి?

అనునిదియే నాగానందము నాల్గవయంకము మొదట నుండుట, మొదలుగా ననేకపద్యపాదాభిప్రాయంబులు మూఁటిలో నొక్కవిధము గానుండుటచేతను శైలీమార్దవాదికవితాధర్మంబు లొక్కపోలికనుండుటచేతను నీరూపకత్రయంబునకుఁ గర్తయొకఁడేకాని యిరువురుగారనినిశ్చయముగా నమ్మవచ్చును.

ఇఁక నాగానందము బౌద్ధమతద్యోతకముకాకపోయినను భిన్నమతానుగుణంబులగు నాందీపద్యములనొక్కకవియెట్లుచెప్పియుండునని సంశయము గలుగవచ్చును. శౌనుగాని, రెండుమతంబులయందును సమానాదరంబుగలిగిన తనరాజుమతంబుననుసరించి పరమతద్వేషములేనియా యిరువురిలో నెవ్వఁడో యొకఁడే యట్లుధ్యానించియుండునని యూహించుట యాశ్చర్యముగాదు. ఇంతవఱకుఁగవియొక్కఁడని తేలిన నాకవియెవఁడని విమర్శింపవలసియున్నది.

రత్నావళీ మాలవికాగ్నిమిత్రములకథలను బరిశీలించిచూడఁగాఁ బాత్రనామభేదమేకాని రెండునొక్కవిధముగానున్నవి. వత్సరాజాగ్నిమిత్రులిరువురు పట్టమహిషిగలిగిన నాయకులే నాయికలగు రత్నావళీమాలవికలిద్దఱుగూడ నాకస్మికముగా దొరకినవారై రాజులకంటఁబడకుండ రాణులచేఁబెంపఁబడుచువచ్చిరి. రెంటిలోఁగూడ నాయికలచిత్రఫలకములనుజూచియే నాయకులుమోహింతురు. రెంటిలోఁగూడ విదూషకుఁడు నాయికానాయకులకుఁ బరస్పరము ప్రేమగలుపుటయు దానినెఱింగిన రాణులుకోపించి నాయికలఁజెఱలఁబెట్టించుటయు నేదోయొకయుపద్రవమువలన నాయికలుదప్పుటయుఁ జివరకు నాయికలు దమకాత్మీయలగుట దేవేరులెఱింగి విచారించుటయుఁ దామంగీకరించి వారినిఁదమభర్తలకుఁ బెండ్లిండ్లుగావించుటయు ననుకథాభాగమంతయు నొక్కవిధముగానున్నది. దీనింబట్టిచూడ నీరెంటిలో నేదోయొకటి రెండవదానిననుసరించి

వ్రాయఁబడినట్లు గ్రహింపవలసియున్నది. దీనింగూర్చి "కాళిదాసు మాలవికాగ్నిమిత్రముననుసరించి రత్నావళి వ్రాయబడియుండును. దానిపోలికలు దీనియందుఁజాలగల" వను మేగ్డోనలునభిప్రాయంబును, "కాళిదాసనాటకములు లోకములో సుప్రసిద్ధములుగానున్నవి వానిలోనికథననుకరించి రత్నావళి వ్రాయఁబడియుండు" నను శ్రీదత్తునభిప్రాయంబును, డాక్టరుహాలుయొక్క మతముననుసరించి బాణుఁడే మాళవికాగ్నిమిత్రముననుసరించి రత్నావళిని వ్రాసియుండునని తెల్పుచున్నవి. కాని తనహర్షచరితమునందు

† "నిర్గతాసు నవాకస్య కాళిదాసస్య సూక్తిషు ।
ప్రీతిర్మధురసాంద్రాసు మంజరీష్వివ జాయతే ॥"

అనిసగౌరవంబుగాఁ గాళిదాసునిఁబొగడిన బాణుఁడు వానిగ్రంథమునుండి కథాకల్పనంబునపహరించి పుస్తకము వ్రాయుచు దానిలోనాతని పేరైననెత్తక పైగాఁదననాటికలో * "అపూర్వవస్తురచనా" అని యెట్లు చెప్పికొనును?

బాణుఁడు రత్నావళికిఁ గర్తయని నాగానందపీఠికలోవ్రాసి ముందుగా లోకమును భ్రమపెట్టిన హాలుయొక్క యాధారములు రత్నావళింగూర్చి కావ్యప్రకాశములోనున్న ‡ "కాళిదాసాదీనామివ యశశ్శ్రీహర్షాదేర్ధావకాదీనామివ ధన" మ్మనుచోట "బాణాదీనా" మనియున్న

---

† మనోహరములగు పూలగుత్తులయందువలెనే కాళిదాసుని సరసవాక్యములయందెవనికిఁ బ్రీతిగలుగదు?

* పూర్వమందులేని కథారచనము.

‡ శ్రీహర్షాదులవలనఁ గాళిదాసాదులకు యశస్సు, ధావకాదులకు ధనము సంభవించినట్లు.

పుస్తకమునం దానుజూచితిననియు నొకవ్యాఖ్యాతకూడనట్లే వ్రాసియున్నాఁడనునదియొకటియు, రత్నావళిలోనున్న "ద్వీపాదన్యస్మాదపి" యనుశ్లోకము హర్షచరిత్రలో నయిదవయుచ్ఛ్వాసమున నున్నదనునది రెండవదియునై యున్నవి. మొదటిదానికి వాలుచూచినయొక్క వ్రాఁతప్రతియుఁ బేరులేనియతని వ్యాఖ్యాతయు సాక్షులుగాని యింకేదానిలోను నట్లుండకపోవుటచేతను, రత్నావళిలోని శ్లోకమొక్కయతఁడుచూచిన హర్షచరిత్రపుస్తకములోనేకాని యింకేపుస్తకమునందునుండకపోవుటచేతను నా రెండాధారంబులవిశ్వసనీయంబులగును. కాని కొన్ని తెలుఁగుపాత్రములలోమాత్రము "ధావక" యనియుండుటకుబదులుగా "భావక" యనియున్నది. అది వ్రాఁతలో భేదము తెలియని (ధా) కుబదులుగాఁబడిన (భా) కావచ్చును. సరియే కానిండు "బాణాదీనా" మనువారియభిప్రాయము బాణుఁడుదీనిని వ్రాసి ధనాశచే శ్రీహర్షునకు విక్రయించియుండుననికదా? అట్లయిననింతకంటె సుప్రసిద్ధములు మహాప్రబంధములునగు కాదంబరీహర్షచరిత్రలనమ్మి మేల విశేషధనమునకమ్ముకొనఁడు? హర్షచరిత్రలో బాణుఁడు స్వవిషయమువర్ణించుకొనుటలో "నున్నతవంశస్థుఁడు ధనికుఁడునగు తన్ను సగౌరవముగా హర్షవర్ధనుఁడురప్పించి యాస్థానంబుననుంచుకొనె" ననియుండఁగా బాణునకుఁగృతులనమ్ముకొనుగతి యెట్లుసంభవించును? కావునఁబ్రమాదవశంబున నెచ్చటనో చూచి బాణుఁడనిభ్రమపడుటగాని మహాప్రౌఢస్థితిలోనుండి పండితైకగ్రాహ్యంబై నారికేళపాకంబుననున్న కాదంబరిరచనకును సరసమార్దవంబై కదళీపాకంబుననున్న రత్నావళిరచనకును నెంతైనఁబోలికయుండెనా? కథలోఁగాని భాషలోఁగాని యభిప్రాయంబులలోఁగాని యింకను రత్నావళివలెనే ప్రియదర్శికగూడఁగాళిదాసునినాటకంబులఁబోలుచు విశేషంబుగా మాలవికాగ్నిమిత్రమునకెనయగుచున్నది.

అంగదేశరాజగు దృఢవర్మ తనపుత్రికయగు ప్రియదర్శికను వత్సరాజగు నుదయనునకీయఁదలఁచియుండు నంతలోఁ గళింగరాజువచ్చి దృఢవర్మను జయించుకొనిపోయి చెఱలోఁ బెట్టును. అంతమంత్రియగు వినయవసువు ప్రియదర్శికను దృఢవర్మమిత్రుఁడగు వింధ్యకేతుపుగృహమునకుఁ దీసికొనివచ్చును. అంతట నుదయనునిసేనలువచ్చి వింధ్యకేతువును జంపఁగా సేనానాయకుఁడగు విజయసేనుఁడు ప్రియదర్శికను బడలముగాఁ గొనివచ్చి రాజునకుఁగానుకగానీయ నతండు రాణికప్పగించును. ఆమెయు నాబాలికకు గానాదికలల నేర్పించును. ఇంతవఱకు మాలవికాగ్నిమిత్రకథను బోలియున్నది. దానిలోఁ బరివ్రాజికవలెనే దీనిలో సాంకృత్యాయనిగలదు. పుష్పాపచయంబొనరించు నాయికను భ్రమరబాధనుండి నివారించు నెపంబున నాయకున కనుకూలసమయము లభించుట, పరస్పరానురాగము, విదూషకపరిహాసము మొదలుగాఁ గొంతకథాభాగముమాత్రము శాకుంతలంబును బోలియున్నది. మిగిలినకథయంతయుఁ గొంచెమించుమించుగా మాలవికాగ్నిమిత్రమునే పోలియున్నది.

ఇదిగూడ రత్నావళివలెనే చాలవిధముల మాలవికాగ్నిమిత్రమును బోలియుండుటచేఁ గొందఱీయభిప్రాయంబు చొప్పున బాణుఁడే దీనినిగూడ వ్రాసెననవలసియుండునుగదా? ఆహా! యొరునినాటకంబు ననుకరించి యొక్కరాజునే కథానాయకునిఁగాఁ జేసి రెండురూపకంబులు రచించువెఱ్ఱియెవ్వఁడైననుండునా? ఇదెవ్వఁడైన విశ్వసించునా? కావున నీరెండుకథలు నెద్దానిఛాయ ననుసరించినవిగావనియు, వీనికాధారంబులగు మూలగాథలుగలవనియు మనమెఱుంగవలయును.

సకలదేశీయభాషాకావ్యంబులకు మూలాధారంబును వివిధసరసకథాభూయిష్ఠంబును నగు బృహత్కథయనుకావ్యంబు పైశాచిభాషలో నున్నట్లును దానిని గుణాఢ్యుఁ డనుకవివరుఁడు రచించినట్లును, దానిని

సంస్కృతభాషలోనికిఁ గథాసరిత్సాగరమను పేరుతో మార్చిన సోమదేవభట్టు తెల్పుచుండెను. ఆబృహత్కథలోఁ బ్రధానముగాఁ గౌశాంబీ రాజ్యనాథుఁడగు నుదయనునిఁగూర్చి పెక్కుకథలుగలవు. ఈకావ్యము ప్రాయికముగాఁ గ్రీస్తుపూర్వము రెండవశతాబ్దముతుదను బుట్టియుండునని పెక్కండ్రు గ్రహించియున్నారు. బృహత్కథకు భాషాంతరీకరణమగు కథాసరిత్సాగరము ౨ వ లంబకము ౬ వ తరంగములోఁ దొలుతవాసవదత్తను బెండ్లియాడియున్నయుదయనునకును బంధుమతికిని వివాహముజరిగినట్లున్నది. ఆబంధుమతియే ప్రియదర్శిక. మఱియు ౩ వ లంబకము మొదటితరంగములో నుదయనుఁడు పద్మావతిని బెండ్లియాడినట్లున్నది. ఆపద్మావతియే రత్నావళి. కొంచెము చిన్నచిన్నమార్పులతో నా రెండుకథలకు నీరెండుకథలు సరివచ్చుచున్నవి. కావున రత్నావళీ ప్రియదర్శికలు పూర్వచరిత్రదెల్పునాటికలే కాని, కల్పితములుగాని, యేదానికినను కరణంబులుగాని, కావనిస్పష్టమగుచున్నది. అయిననీనాటికాకర్త ప్రధానంబు నభిరుచికరంబు నగువాసవదత్తాచరితంబును రూపకముగా వ్రాయక యీచిన్నకథలనేలగ్రహించెనని శంకించుకొనఁగాఁ దత్కథాభాగమునంతకుముందే యొకకవి రూపకంబుగా వ్రాసియుండుననిమనకు సమాధానమువచ్చుచున్నది. కాళిదాసు మేఘసందేశములో "ప్రాప్యావంతీనుదయనకథా కోవిదగ్రామవృద్ధాన్" అనుచో నుదయనవాసవదత్తాకథాప్రసక్తి నతిగౌరవంబుగాఁ జేర్కొనుటయు, బాణుఁడు హర్షచరిత్రలో

$ "కవీనామగలద్దర్పో నూనం వాసవదత్తయా।
శక్త్యేవ పాండుపుత్రాణాం గతయా కర్ణగోచరం॥"

అనియత్యుత్తమంబుగావర్ణించుటయు, వాసవదత్తయనునొక విరూపమానకావ్యముగలదని తెల్పుచున్నవి. కాని యీవాసవదత్త సుబంధుకృత

$ కర్ణగోచరంబగు పాండుపుత్రులశక్తిచేతనువలెనే వాసవదత్తచేఁ గవులగర్వమణఁగిపోయినది.

వచనకావ్యముగాదని సుబంధువుతనకావ్యంబున "మత్తైవేందుమతీ మహిష్యప్యజానురాగిణీబభూవ..." "విఫలమేవమష్యంతస్యకృతే మద్వాసనస్నానమనుబభూవ శకుంతలా" "సదారామాశ్రితైర్మహావీరచరితైరివ నారికేళీధ్వరైః" అనికాళిదాస భవభూతికథాభాగంబులనుస్మరించుటయే నిదర్శనమగుచున్నది. కాని భవభూతి మాలతీమాధవములో "వాసవదత్తాచ పిత్రా రాజ్ఞే సంజయాయ దత్తామాత్మానముదయనాయ ప్రాయచ్ఛత్" అనిచెప్పుటచే సుబంధువాసవదత్తకథనుదాహరించెనేమోయని సంశయముగలుగవచ్చును. కాని పైవాక్యంబునర్థంబునకనుగుణంబుగా సుబంధువాసవదత్తలో వాసవదత్తయుదయనుని వరించి కూడఁబోయెనను మాటలేకుండుటయు, మాలతీమాధవపరస్పరానురాగవిషయంబునఁగాళిదాసవిక్రమోర్వశీయశాకుంతలనాటకపాత్రలంబోలి యుదయనవాసవదత్తలనిదర్శించుటచేనదిగూడ నాటకమైయుండవచ్చునని తప్పక గ్రహింపవలసియుండుటయు, సవిమర్శపాఠకులకు భవభూతినాటకములలోని వాక్యములు చిన్నమార్పులతో వచనవాసవదత్తలోఁ గనుపడుటయు, సుబంధువు భవభూతికంటెఁ దరువాతివాఁడని దృఢపఱచుచున్నవి. ఇక్లేడాక్టరు పేటర్సను, హాలునుగూడ నభిప్రాయపడియుండిరి. అందుచేఁదనతరువాత జీవించియున్న భవభూతివాక్యముల నుదాహరించిన సుబంధుని బాణుఁడెట్లుస్మరించును? కాళిదాసెట్లుతలంచును? కాఁబట్టి కాళిదాస బాణ భవభూతులచేఁ బేర్కొనఁబడిన వాసవదత్తనాటకమయినఁ గావలయును. లేదా? * మహాభాష్యకర్త పేర్కొనినట్లుగా నాఖ్యాయికమైనఁ గావలయునని తోఁచుచున్నది.

నాగానందకథగూడ నుదయనుని కథలలోఁ గథాసరిత్సాగరము నాల్గవలంబకము రెండవతరంగములోనుండుటచేఁ గల్పితకథగాక పూర్వ

* ఈవిషయము సుబంధుజీవితములోనుండును.

చరితమేయనియు, దానియందు వాసవదత్తగర్భోత్పత్తివర్ణింపఁబడుటచే రత్నావళీప్రియదర్శికలకనుబంధముగా నుండుటయే కాక శ్రీహర్షుని పేరనే యుండుటచే దీనింగూడఁదత్కవియే వ్రాసియుండుననియుఁ దేలుచున్నది.

మఱియు సంస్కృతభాషలోఁ గాళిదాసకృతులు సుప్రసిద్ధయశస్సుగాంచినను వానిలోనివానికంటెనధికముగా రత్నావళ్యాదులలోని పద్యములే తఱచుగా దశరూపాదిలక్షణగ్రంథములలో వ్రాయఁబడుటచే రత్నావళీప్రియదర్శికలు పూర్వము కొంద ఱనుమానించినట్లు మాలవికాగ్నిమిత్రమునకుఁబ్రతిరూపంబులుగావని నిర్ణయింపఁబడుటయే కాక ప్రౌఢకవితారచనస్వకపోలకల్పనాది ప్రావీణ్యంబుగలిగి వచన రచన యశస్సు గాంచి, పార్వతీపరిణయనాటకంబునఁ దననాటకరచనాసామర్థ్యముం దెల్పినబాణకవికి గ్రంథచౌర్యవృత్తిగల్పించుటయనర్హమగుటచే బాణునకు రత్నావళ్యాదులతో నేసంబంధములేదని సులభముగాఁ దెలియుటయు, ముందు చెప్పఁబోవునట్లుగాఁగాళిదాసుకంటెఁగూడ నీరూపకంబులే కొంచెము పూర్వంబులని నిశ్చయింపఁబడుటయు లభ్యమయినదని సంతసించుచు, మాలవికాగ్నిమిత్రము పాటలీపుత్రరాజగు నగ్నిమిత్రుఁడు నాయకుడుగాఁగలుగుటచేఁ బూర్వచరితనాటకమునవలసివచ్చినదిగాని దానికథారచనమంతయు రత్నావళీప్రియదర్శికల మనస్సులోనుంచుకొనియే కాళిదాసుదానిని వ్రాసెననిభావింపవచ్చును. ఇంతవఱకు శ్రీహర్షునిరత్నావళ్యాదులు మాలవికాగ్నిమిత్రముకంటెనుగూడఁగొంచెము పూర్వములని గ్రహించితిమిగావున దానినిస్థిరపఱచుచు వానిని ధావకుఁడు (భాసుఁడు) రచించెనని నిర్ణయించుటకుఁదగినయాధారంబులకై కడంగుదము.

మాలవికాగ్నిమిత్రప్రస్తావనలోఁ బారిపార్శ్వకుఁడు "ప్రథితయశసాం భాససౌమిల్లకవిపుత్రాదీనాం ప్రబంధానతిక్రమ్య వర్తమానకవేః కాళిదాసస్యకృతౌ కథం పరిషదో బహుమానః" (అనఁగా) మహాయశ

స్సుగలిగిన భాసాదిపూర్వకవులనాటకంబులుండఁగా వర్తమానకవియగు కాళిదాసునికావ్యంబున సభ్యులకెట్లాదరంబుగలుగును? అనిసూత్రధారు నడిగెను. ఈప్రశ్నంబునఁ గాళిదాసుకంటెఁబూర్వము సరసదృశ్యప్రబంధ ములురచించిన భాసాదికవులుగలరని తెలియుచున్నది. ఈవిషయంబునఁ గొందఱు భాషావేత్తలు కాళిదాసుతనయితరనాటకంబులలో నెక్కడఁ బైవిధంబుగాఁజెప్పక యొక్కమాలవికాగ్నిమిత్రములోనే వాకొనుటచే భాసుఁడు రత్నావళినిరచించినట్లును, దానికంటెఁగూడఁ దననాటకంబు సరసంబుగానుండుననుతలంపును లోకంబున వెల్లడించుటకై పైప్రశ్నం బునకు సూత్రధారోక్తిగా—

"పురాణమిత్యేవ నసాధుసర్వం నచాపి కావ్యం నవమిత్యవద్యం।
సంతఃపరీక్ష్యాన్యతరద్భజంతే మూఢఃపరప్రత్యయనేయబుద్ధిః॥"

(అనఁగా) కావ్యము ప్రాఁతదియగుటచే సరసమయినదియుఁ గ్రొత్తదియగుటచే విరసముయినదియుఁగాదు. రసజ్ఞులు పరీక్షించి సరసమగు దానిని గ్రహింతురు. మూఢులు పరులయభిప్రాయంబునే విశ్వసింతు" రనుసమాధానంబును వ్రాసినట్లును భావించుచున్నారు. ఈభావనలోఁ గాళిదాసునకారోపింపఁబడునాత్మాభిమానమునుదీసివైచి యాలోచింపఁ గా నతనికి భాసకవియందత్యంతగౌరవముగలిగినట్లును, శాకుంతల విక్ర మోర్వశీయప్రస్తావనలలో "అపూర్వనాటక" మ్మనియుండి మాలవికా గ్నిమిత్రములో నట్లులేకుండుటచేతను రత్నావళీ మాలవికాగ్నిమిత్రము లొకవిధముగానుండుటచేతను రత్నావళిలోనికథను మేఘదూతలోఁ బ్రసక్తిగల్పించి "ప్రాప్యావంతీనుదయనకథాకోవిదగ్రామవృద్ధాన్ పూ ర్వోద్దిష్టామనుసరపురీం శ్రీవిశాలాం విశాలాం।" అనివర్ణించుటచేతను రత్నావళినిజూచియే కాళిదాసు మాలవికాగ్నిమిత్రమును వ్రాసినట్లును దోఁచుచున్నది.

పైదానిలోనియుదయనకథాశబ్దమును బృహత్కథచూచి ప్రయోగించెననితలంచినను బృహత్కథలో వాసవదత్తతండ్రిపేరు చండమహాసేనుఁడనియుండఁగాఁ గాళిదాసు మేఘసందేశములో నుజ్జయినీవర్ణనంబునమున్న "ప్రద్యోతస్య ప్రియదుహితరం వత్సరాజోఽత్రజహ్రే హైమం తాళద్రుమవనమభూదత్ర తస్యైవ రాజ్ఞః।" అనుపద్యములోఁబ్రద్యోతనామంబు నెట్లు సేకరింపఁగలిగెను? బృహత్కథలోగూడ నింకొకచోఁ బ్రద్యోతుఁడుండెనుగాని యతఁడు మగధరాజుగావర్ణింపఁబడెను. కాళిదాసీప్రద్యోతునుజ్జయినీరాజుగావర్ణించెను. కావున రత్నావళీ ప్రియదర్శికాకర్త తనరూపకంబులలోఁ గ్రమముగా "ప్రద్యోతస్యసుతా వసంతసమయ స్త్వాంచేతి నామ్నాధృతిం।" "సపరిజనం ప్రద్యోతం విస్మయముపనీయ వాదయన్ వీణాం వాసవదత్తామపహరామి॥" యని వ్రాసిన దానినిజూచియే కాళిదాసు మేఘసందేశములోనట్లువ్రాసెనని యింకొకసమాధానమిచ్చుచు రత్నావళీప్రియదర్శికలనుజూచియే కాళిదాసు మాలవికాగ్నిమిత్రమునురచించెననుచునయభిప్రాయంబును స్థిరపఱచుకొందము.

కొందఱు మేఘసందేశములోని "ప్రద్యోతస్య ప్రియదుహితర" మ్మనుశ్లోకము ప్రక్షిప్తములలోనిదని వ్రాసియున్నారుకాని యదియంతయు క్తముగాలేదు.

రెండవశిలాదిత్యుండగు హర్షవర్ధనుని సాంస్థానికమహాకవియగు బాణభట్టుఁడు హర్షచరిత్రంబునందుఁ గ్రమముగాఁ బూర్వకవిస్తవంబొనరించుచు భాసకాళిదాసులనిట్లువర్ణించెను.

*"సూత్రధారకృతారంభైర్నాటకైర్బహుభూమికైః।
సపతాకైర్యశో లేభే భాసో దేవకులైరివ॥"

* సూత్రధారునిచే నారంభింపఁబడిన పెక్కు నాటకములచే భాసుఁడు కీర్తిం బొందెను.

" నిర్గతాసు న వా కస్య కాళిదాసస్య సూక్తిషు।
ప్రీతిర్మధురసాంద్రాసు మంజరీష్వివ జాయతే॥ "

ఈపద్యములంబట్టిచూడఁగా నాటకకర్తలలో ఘనయశస్సుగాంచిన యాద్యుఁడు భాసుఁడనియు నతఁడు కాళిదాసుకంటెఁ బూర్వుఁడనియు బాణునియభిప్రాయమైనట్లు మనకుగోచరమగుచున్నది.

రాజశేఖరకవికృతంబగు కవివిమర్శములోనివని ముప్పదినాలుగు శ్లోకముల నక్కడక్కడనుండి సంగ్రహించి కావ్యమాలలో ముద్రితమగు కర్పూరమంజరిపీఠికలో దుర్గాప్రసాదపండితులువ్రాసియున్నారు. వానిలో భాసకవిని వానిరత్నావళ్యాదిబహురూపకంబులనుగూర్చి ప్రబలనిదర్శనముకనుపడుచున్నది. కాని యట్టిగ్రంథములోకములోఁ బ్రసిద్ధముకాకుండుటచే దానిఁగూర్చి కొంచెముముందుగాఁ బ్రసంగింపవలసియున్నది. శార్ఙ్గధరపద్ధతి, సూక్తిముక్తావళి, సుభాషితహారావళి, సుభాషితావళి మొదలుగాఁగల సంకలనగ్రంథములలోఁ బెక్కుచోట్లఁ బెక్కుకవులయుదంతంబులవర్ణించు శ్లోకంబులనేకంబులుగలవు. ఇవన్నియు నేదైననొక గ్రంథమునుండియెత్తివ్రాయఁబడినవిగానుండును. కవివిమర్శమనుగ్రంథమే లేనియెడల నింతమందికవులఁగూర్చినపద్యంబులెట్లు వేలువేలుగాసంభవించును? ఈశ్లోకంబులలో వర్ణింపఁబడిన కవులందఱు రాజశేఖరునకుఁ బూర్వులే కాని తరువాతివారు కారు. ఈపద్యంబులైనను సందర్భములేక భిన్నభిన్నాంశంబులం దెలియఁజేయుచున్నవిగాని యొకవిషయమును సాంతముగాఁదెలియఁజేయుటలేదు. పైశ్లోకములలో నొకటియైన రాజశేఖరుని యితరగ్రంథములలోఁగలదేమోచూతమన్న నెక్కడను గానరాదు. కావున రాజశేఖరకవికృతంబగు కవివిమర్శమనునొక గ్రంథము గలదని నిశ్చయముగా నమ్మవలసియున్నది. పెక్కండ్రు హిందూదేశపండితులుగూడనిట్లే తలంచియున్నారు. [illegible]

రామాయణనాటకములో "విద్ధినష్ట్రప్రబంధా" ననివ్రాసికొనుటచే నిపుడు సుప్రసిద్ధములగు నాలుగుకావ్యములుగాక యింక రెండుగ్రంథములుండవలయునని తెలియుచున్నది. వానిలోనొకటి కర్పూరమంజరివలెనే ప్రాకృతంబగు సవ్యాఖ్యలిఖితసట్టకము డాక్టరు ఆప్టుదొరవారికి దొరకినట్లొక కవివ్రాసియుండెను. ఇందుచేఁగూడ రాజశేఖరునికృతులలో నా అవది కవివిమర్శమని మనము నమ్మవచ్చును. ఈకవివిమర్శములో రాజశేఖరకవి—

* ఆదౌ భాసేనరచితా నాటికా ప్రియదర్శికా।
నిరీక్ష్యస్య రసజ్ఞస్య కస్య నప్రియదర్శనా।
తస్య రత్నావలీనూనం రత్నమాలేవ రాజతే।
దశరూపకకామిన్యా వక్షస్యాత్యంతశోభనా।
నాగానందం సమాలోక్య యస్య శ్రీహర్షవిక్రమః।
అమందానందభరితస్స్వసభ్యమకరోత్కవిం।
ఉదాత్తరాఘవం నూనముదాత్తరసగుంభితం।
యద్వీక్ష్య భవభూత్యాద్యాః ప్రణిన్యుర్నాటకాని వై।
శ్లోకపర్యవసానస్య నవాంకాకిరణావళీ।
మాకందస్యేవ కస్యాత్ర ప్రదదాతి ననిర్వృతిం।
భాసనాటకచక్రేపి ఛేకైః క్షిప్తే పరీక్షితుం।
స్వప్నవాసవదత్తస్య దాహకోఽభూన్నపావకః॥

అని భాసకవిని, వానిరత్నావళ్యాదికావ్యంబులనుగూర్చి యత్యుదాత్తముగా వర్ణించెను. ఇందులకుఁదార్కాణముగాఁ గర్ణాకర్ణిగాఁ వ

* గీతలపై గ్రంథములను భానుఁడు రచించెను. ఇతనినాగానందమును జూచి। శ్రీహర్షవిక్రమరాజీతనిఁ దనసభలోఁజేర్చెను

చ్చునొకకథగూడఁగలదు. అది విశ్వసింపఁదగినదికాదుగాని చమత్కారముగానుండునుగావున నిందువ్రాసెదను.

ఒకనాఁడు శ్రీహర్షవిక్రముఁడు వేఁటనుండి తిరిగి వచ్చుచుండఁగా దారిలో నొకచాకలివాఁడొక వ్రాఁతపుస్తకమును జేతఁబట్టుకొని కూరుచుండి యారవైచిన తనబట్టలెగిరిపోవుటయైన నెఱుంగక తదేకదృష్టితో నేదోయాలోచించుచు వ్రాయుచుండెనఁట. అంతనారాజు వానిఁజూచి యాశ్చర్యపడి దగ్గఱకువెళ్లి వానివృత్తాంతమునడిగి తెలిసికొని యిపుడేమి వ్రాయుచుంటివనియడుగఁగా నారజకుఁడు నాగానందమురచించుచుంటినని చెప్పి కొన్నిశ్లోకములు చదివి వినిపించెనఁట. అంతట భూవరుండు పరమానందపడి వానినిదీసికొనిపోయి యాస్థానకవిగానొనరించి యోధావకా! నీవిప్పటికిరచించిన రూపకంబులను నాపేరఁ బ్రకటింపుమని కోరెనఁట. పిదప జాతినామంబున ధావకుఁడనిపిలువఁబడు నాభాసుఁడు ధనాశచే సూత్రధారునిచేనారంభింపఁబడు ప్రస్తావనను రూపకముఖంబులఁగల్పించివ్రాసి శ్రీహర్షునిపేరఁ బ్రకటించెనఁట. ఇది లోకములో నుత్తమయశస్సుగాంచిన కాళిదాసాదులయెడఁగూడ నిట్టికథలు వినుచున్న యార్యులమనంబుల నాకర్షింపదని వేఱుగా వ్రాయనక్కఱలేదు. కాని రత్నావళీ ప్రియదర్శికా నాగానందములలోని మూఁడుప్రస్తావనలొక్కవిధముగానేయుండుటచే భాసునకుఁబూర్వము నాటకంబులలోఁ బ్రస్తావనయను నొకభాగంబు లేదనిమాత్రము పూర్వపండితులూహించియున్నారు. ఈయభిప్రాయంబును దెలుపుటకేకాఁబోలు బాణుఁడు "సూత్రధారకృతారంభైః" అనుచో సూత్రధారునిచేఁజేయఁబడిన యారంభములుగల నాటకంబులు రచించినవాఁడని భాసుని సవిశేషముగావర్ణించెను? ఇదిట్లుండఁగాఁ బైనుదాహరించిన కవివిమర్శములోని శ్లోకములవలన భాసుఁడు, ఉదాత్తరాఘవము, కిరణావళి, స్వప్నవాసవదత్తయను రూపకంబు

లను, "భాసనాటకచక్రేఽపి" యనుటచే నింకను బెక్కునాటకంబుల
నురచించినట్లుకూడఁ దెలియుచున్నది. తాను భవభూతియొక్కయవతా
రమని బాలరామాయణములోవ్రాసికొనిన రాజశేఖరుఁడు "భవభూ
త్యాదులు భాసుని యుదాత్తరాఘవమునుజూచి నాటకములు వ్రాసియుం
డు" రని చెప్పుటచేతను, సర్వాలంకారికులుకూడ దీనిలోనిశ్లోకంబులఁద
మకృతులనుదాహరించియుండుటచేతను, భాసునికృతులలో నుదాత్తరా
ఘవముత్కృష్టమనితోఁచుచున్నది. దీనిప్రస్తావనలో భాసుఁడు తానిరు
వదిమూఁడురూపకంబులకుఁ గర్తనని వ్రాసికొనినట్లాకవాడుకగలదు. ఇ
ది కింవదంతిగాక—

‡ "భాషాసు రమ్యా గైర్వాణీ తస్యాం కావ్యం మనోహరం।
తత్రాపి రూపకం రమ్యం తత్ర భాసకవేః కృతిః।
ధావకాపరనామాయం భాసో భాసయతే జగత్।
తత్త్వైరివాదిపురుష శ్చతుర్వింశతిరూపకైః॥

అనునొకమహాశయుని ప్రామాణికశ్లోకములవలననిజమనిస్థిరపడుచు
న్నాయుదాత్తరాఘవముతో నిరువదినాలుగురూపకంబులగునని పైశ్లోక
ములకు సరివచ్చుచున్నది.

"ప్రభావతీముకుటతాడితకాద్యాని భూరిశః।
రూపకాణి విచిత్రాణి భాసేన రచితానివై॥"

అనుశ్లోకంబుననున్న ప్రభావతి, ముకుటతాడితము మొదలుగాఁ
గలవికూడ భాసనాటకచతుర్వింశతిసంఖ్యనుబూర్తిచేయఁదోడ్పడుచున్నవి.

---

‡ భాషలలో సంస్కృతము రమ్యమైనది. అందును గావ్యము. అందును
నాటకము. అందును భాసునినాటకము. ధావకుఁడను నామాంతరముగలిగిన భాసుఁ
డు భగవంతుఁడిరువదినాలుగు తత్త్వములచేవలెనే తన యిరువదినాలుగు రూపకం
బులచేతను జగంబును బ్రకాశింపఁజేయుచుండెను. చూ॥ నాగానందపీఠిక.

మఱియు నీధావకాపరనాముఁడగు భాసుఁడొక యమకకావ్యమును రచించి దానిచివర “ఆలంబ్య చాంబుతృషితః కరకోశపేయం భావానురక్తవనితాసురతైశ్శపేయం। * జీయేత యేన కవినా యమకైః పరేణ తస్మై వహేయముదకం ఘటకర్పరేణ॥” అని ప్రతిజ్ఞయొనరింపఁగా దానింగనిన యితరకవులోర్వఁజాలక యతనికి ఘటకర్పరుఁడని పేరు పెట్టిరనియు నందుచే నాయమకకావ్యమునకు ఘటకర్పరకావ్యమని పేరు వచ్చినదనియు నది మిక్కిలి సరసంబైనదనియు—

$ “జీయేత యేన కవినా యమకైః పరేణ।
తస్మై వహేయముదకం ఘటకర్పరేణ।
శ్రుత్వేతి భాసకవినోక్త మనన్యపూర్వమాణాః।
ప్రాహుస్తమన్యకవయో ఘటకర్పరాఖ్యం॥”

† “ధావకేన కృతం రమ్యం యమకాద్యైరలంకృతం।
ఘటకర్పరకావ్యంహి సంతోషాయ నకస్యచిత్॥”

అను ప్రామాణికశ్లోకములుగూడ దృష్టాంతములగుచున్నవి.

ఈఘటకర్పరకావ్యమిప్పుడు మిగులఁబెద్దదియనితోఁచుచున్నదిగాని యిపుడొక్కసర్గముమాత్రమే ముద్రితమైయున్నది. పైరాజశేఖరకవివిమర్శాది సాక్ష్యమువలన నెంతయుఁ మేమింతప్రయాసపడుచుంటిమో యట్టిరత్నావళ్యాదికర్తయగు భాసుఁడే ధావకుఁడనియు నతఁడే ఘటకర్పరుఁడనియు నతఁడే—

* యమకములోనన్ను జయించినవానికి నేను గుండపెంకుతో నీళ్ళుమోసెదను.

$ ఈప్రతిజ్ఞనువిని పరులతనికి ఘటకర్పరుఁడని పేరుపెట్టిరి.

† ధావకుఁడు రచించిన యమకాదిభూషితమగు కావ్యమెవనికానందము గలిగింపదు?

$ "ధన్వంతరి క్షపణకామరసింహశంకు।
వేతాల భట్ట ఘటకర్పర కాళిదాసాః।
ఖ్యాతోవరాహమిహిరో నృపతే స్సభాయాం।
రత్నానివై వరరుచిర్నవవిక్రమస్య॥"

అను శ్రీహర్షవిక్రముని యాస్థానంబులోనున్న నవకవులలో నొకఁడనియు సులభంబుగఁ దెలియుటకంటె మహాప్రయోజనం బింకేమిగల దు? వీనికొక్క-నికీమూఁడుపేర్లున్నట్లీక్రింది ప్రామాణిక శ్లోకముగూడ నాధారమగుచున్నది.

"సజయతి కవికులతిలకో భాసకవిర్ధావకాన్య నామాయం।
సహృదయహృదయాహ్లాదీ ఘటకర్పరనామతః ఖ్యాతః॥"

ఈఘటకర్పరకవి రచించినట్లే నీతిసారమను మఱియొక కావ్యము కనుపడుచున్నది. ఏకవి స్వభావమైనను వానిగ్రంథములవలనఁ గనుఁగొనవచ్చుననుట నిశ్చయముగదా? నీతిసారంబునకు మొదటనున్న యీక్రింది మూఁడుశ్లోకంబులవలనను ఘటకర్పరుఁడు తన్ను సమకాలికకవులసహానంబున నెల్లిదంబుగఁజూచుచుండినట్లును గుణగ్రాహులకట్టి నీచాశయముండదు గావున నట్టి కొందఱితోఁ దనకు స్నేహముగలిగినట్లును దారిద్ర్యకష్టమనుభవింపలేక కవితాగౌరవంబునకాశపడక ధనాశ చేఁదనకృతులు శ్రీహర్షునిపేరఁబ్రకటించినట్లును స్వానుభవమును సూచించెను.

* "గిరా కలాపీ గగనే పయోదా।
లక్షాంతరేఽర్కశ్చ జలేషు పద్మాః।
ఇందుర్ద్విలక్షం కుముదస్య బంధుః।
యో యస్య మిత్రం నహి తస్య దూరం॥"

$ ఇందలి తొమ్మండ్రుకవులు విక్రముని సభలోనున్నవారని జ్యోతిర్విదాభరణము చెప్పుచున్నది.

* నెమలికి మేఘమును, పద్మములకు సూర్యుఁడును, కలువకుఁ జంద్రుఁడు నెంతదూరమందుండిరి? మిత్రులకు దూరమన్నమాట లేదుగదా?

§ "మాతా నిన్దతి నాభినందతి పితా భ్రాతా నసంభాషతే।
భృత్యః కుప్యతి నానుగచ్ఛతి సుతః కాంతాచ నాలింగతే।
అర్థప్రార్థనశంకయా నకురుతేఽప్యాలాపమాత్రం సుహృత్।
తస్మాదర్థముపార్జయస్వచ సఖే! హ్యర్థస్య సర్వే వశాః॥"

† "ధనైర్నిష్కులీనాః కులీనా భవంతి।
ధనైరాపదం మానవా నిస్తరంతి।
ధనేభ్యః పరో బాంధవో నాస్తి లోకే।
ధనాన్యార్జయధ్వం ధనాన్యార్జయధ్వం॥"

ఈక్రిందిప్రామాణికశ్లోకంబుగూడఁ బైసూచనంబును స్థిరీకరించుచున్నది.

"శ్రీహర్షవిక్రమారకస్య సభాయాం శుశుభేవ సః।
నవరత్నేష్వన్యతమో ఘటకర్పరనామతః॥"

భాసకాళిదాసులనుగూర్చిన యింకొకకథ తెలిపి యీకనీచర్చవిడిచెదము. దరిద్రుఁడు రాజానుగ్రహంబున ధనవంతుఁడును సరసనాటకకర్తయునగు తనయెడఁ గాళిదాసునకసహనముగలదని భావించియేకాఁబోలు భాసుఁడు తననీతిసారములోఁ, గాళిదాసుని కుమారసంభవములో మూఁడవదియగు "అనంతరత్నప్రభవస్య యస్య హిమం నసౌభాగ్యవిలోపిజాతం। ఏకోహి దోషో గుణసన్నిపాతే నిమజ్జతీందోః కిరణేష్వివాంకః॥" అనుశ్లోకంబులోని యర్థాంతరన్యాసము లోకానుభవముగలిగి చెప్పినదికాదని యధిక్షేపించునట్లుగా దానియుత్తరార్థమునే సరిగా

---

§ తల్లిదండ్రులు, సోదరులు, భార్యాపుత్రులు, మిత్రులుగూడ ధనములేనివారినాదరింపరు. ధనమందఱికివశపడుచును. కాపున ధనమార్జింపుఁడు.

† ధనమువలనఁ గులహీనులు సత్కులీనులగుదురు. దానివలనఁ గష్టములదాఁటవచ్చును దీనికంటె బంధువులేఁడు. కావున ధనమార్జింపుఁడు.

నెత్తికొని "ఏకో హి దోషో గుణసన్నిపాతే నిమజ్జతీందోరితి యో బభా-
షే। నూనం నదృష్టం కవినాపి తేన దారిద్ర్యదోషో గుణరాశినాశీ॥"
అని వ్రాసినట్లు కనుపడుచున్నది. గుణరాశిలో నొక్కదోషమణఁగిపోవునని
కాళిదాసు సత్యానుభవమే కలవాఁడయ్యెనేని యొక్కనిర్ధనుఁడను దోష
ముగాక మిగిలిన సద్గుణంబులకు గనియగు భాసునియెడ స్నేహభావమే
లచూపఁడు? కాళిదాసు తన్నుఁ బ్రేమించువాఁడనియుఁ గుమారసంభవ
ములోఁ జెప్పినట్లు లోకానుభవముగలవాఁడేయనియు నెఱింగినయెడల
ఘటకర్పరుఁడు నీతిసారములో నతనినాక్షేపించుట యెట్లుసంభవించు
ను? కావుననిది సత్యమైయుండనోపు. ఎట్లయిననిది భాసకాళిదాసులు స
మకాలికులని తెలుపుటచే మనచదువరులకు రుచింపకపోదు.

పైవిమర్శనంబువలన నింతవఱకు నిజముగా రత్నావళ్యాదులను
రచించినవాఁడు భాసుఁడనియు నతఁడే ధావకుఁడనియు నతఁడే ఘటక
ర్పరనామంబున విక్రమార్కబిరుదాంకితుఁడగు శ్రీహర్షుని యాస్థానం
బున నవకవిరత్నములలో నొక్కఁడై చతుర్వింశతిరూపకంబులను మఱికొ
న్నికావ్యంబులను రచించిన మహాకవియనియుఁ గాళిదాసుకంటెఁ బెద్ద
వాఁడై ముందుగాఁ గవియశస్సుగాంచినవాఁడయ్యుఁ గాళిదాసునకు స
మకాలికుఁడనియు మాలవికాగ్నిమిత్రములో "భాససౌమిల్లాదులగ్రంథ
ములుండగా వర్తమానకవికావ్యమునెడ సభకెట్లాదరముగల్గును? అని
యుండుటచేఁ గాళిదాసు మాలవికాగ్నిమిత్రము వ్రాయునప్పటికి బహు
నాటకకర్తయగు భాసుఁడు గతించియుండుననియు నకారణంబుననే
నిజముగా భాసునియెడ గౌరవంబుగలిగిన కాళిదాసు తనయేయితరనా
టకంబులలో లేనిక విస్మరణమిందొనరించియుండెననియునిశ్చయింపఁబడినది.

ఇఁకనెవ్వని యాస్థానంబున భాసుఁడుండెనని నిర్ణయించితిమో
యాశ్రీహర్షవిక్రమాదిత్యునికాలమునుగూర్చి విమర్శింపవలసియున్నది.

కాశ్మీరంబునఁ గొన్నివత్సరంబులు ప్రభువుగానున్న హర్షునియాశ్రితకవియగు మాతృగుప్తుఁడే కాళిదాసుఁడని భ్రమపడి యాతని కాలముతో సరిపుచ్చుటకై యనేకప్రయాసపడి యీశ్రీహర్షవిక్రమునిఁ గ్రీస్తుపూర్వమాఱవశతాబ్దంబునఁ జేర్చిన యొక ఘనవిమర్శకుని విమర్శనసారంబిందు ముందుగాఁ జూపుచున్నాఁడను.

రాజతరంగిణి మూఁడవతరంగంబు మొదటి భాగంబుననున్న "కాశ్మీరంబున ముప్పదిసంవత్సరముల రెండుమాసములు రాజ్యముచేసి సంతతిలేనివాఁడై హిరణ్యరాజు, కాలధర్మమునొందినపిదపఁ దన్మంత్రుల ప్రార్థనచే నరాజకంబగు కాశ్మీరరాజ్యమునకు, నక్కాలంబున నుజ్జయినిలోఁ జక్రవర్తిగానుండి శ్రీదేవి తన్నువరించినట్లు శ్రీబిరుదంబును నిరుపమానపరాక్రమంబున శకాది శత్రువులజయించినవాఁడగుట విక్రమార్కబిరుదంబును జెందిన హర్షుఁడు తనయాశ్రితకవియగు మాతృగుప్తుని రాజుగానొనరించె" ననుకథాభాగంబు నాధారంబుగాఁ జేసికొని యీమాతృగుప్తుఁడే జగద్గురుశంకరాచార్యులవారిశిష్యుండును హయగ్రీవవధకావ్యకర్తయునగు భర్తృమేంఠునాదరించెననియుఁ బైనిఁ జెప్పిన హర్షుఁడే యాకాలంబుననఁగాఁ గలియుగము ౨౫౫౦ అయినపిదపనఁగాఁ గ్రీస్తుపూర్వము ౫౫౨ లో శకులనుజయించి శకకాలమునిలిపెననియు నితఁడే రత్నావళ్యాదిరూపకములలోనున్న శ్రీహర్షుఁడనియు నితఁడే ధన్వంతర్యాదికవిరత్నములకాశ్రయుఁడనియు నేదోయొకవిధముగా లెక్కించివ్రాసి * మాతృగుప్తునిఁ గాళిదాసుగాఁ జేయుటయేకాక, నవకవులను శంకరాచార్యులను వారిశిష్యులను విక్రమార్కుని వీరినందఱిని గ్రీస్తుపూర్వము ౬ వ శతాబ్దంబులోని సమకాలికులనుగాఁ జేసెను. కాని, రాజతరంగిణిలోఁ గల్హణుఁడు, మాతృగుప్తునిఁ గాశ్మీరరాజుగాఁ జేసిన హర్షుఁడు నవకవిరత్న

* ఈవిషయము కాళిదాసజీవితములో వివరింపఁబడును.

ములకాశ్రయుఁడగు హర్షవిక్రమునికంటె నన్యుఁడైనట్లు వర్ణించియుండు టచేతను, మాతృగుప్తునిచే సన్మానింపఁబడిన భర్తృమేంఠునకును, వాని సహపాఠియగు రామిలునకును, గురుపాదులగు జగద్గురుశంకరాచార్యులవారికిని, ధన్వంతర్యాది కవులకును, హర్షవిక్రమునకును సమకాలికత్వమును స్థిరపఱచునే యితరప్రబలగ్రంథాద్యాధారంబులు కనుపడకుండుటచేతను, క్రీ॥ పూ॥ ౧౮౭ లోఁ బాటలీపుత్రమున రాజుగానున్న పుష్పమిత్రునికుమారుఁడగు నగ్నిమిత్రుఁడే విక్రమాదిత్యాశ్రితుఁడగు కాళిదాసుని మాలవికాగ్నిమిత్రమునకు నాయకుఁడగుటచేతను, క్రీ॥ పూ॥ రెండు మూఁడు శతాబ్దంబులలోఁబుట్టిన బృహత్కథలోని యుదయనోదంతమే భాసకృతంబులగు రత్నావళీ ప్రియదర్శికలకు మూలాధారమైయుండుటచేతను, హర్షనామంబులును విక్రమాదిత్యబిరుదనామంబులును గలరాజులనేకుండుటచే ఘటకర్పరకాళిదాసాదులకాశ్రయుఁడగు హర్షవిక్రముని కాలము నిర్ణయింపవిమర్శకులు భ్రమపడుచుండిరనుట తెల్లమగుటచేతను రత్నావళ్యాదులలోనున్న శ్రీహర్షుఁడు మాతృగుప్తునిఁ గాశ్మీరరాజుగాఁ జేసినవాఁడును క్రీ॥ పూ॥ ౬ వ శతాబ్దంబులోనివాఁడును గాఁడని నిశ్చయించి పైవిమర్శనమంతవిశ్వసనీయముగాదని యూహింపవలసియున్నది.

ఇదిట్లుండఁగాఁ గొందఱువిద్వాంసులీశ్రీహర్షవిక్రము నేడవశతాబ్దము మొదటఁజేర్చియుండిరని యిదివఱకే చదివియుంటిమిగదా? మఱికొందఱు క్రీ॥ శ॥ ౫౩౫ లో శకులనుజయించిన యశోవర్మయే యీశ్రీహర్షవిక్రమాదిత్యుఁడనియు నితఁడే నవకవిరత్నములకుఁ బోషకుఁడనియు వ్రాసియున్నారు. మఱికొందఱు ౩౯౫ లో శకయవనాది శత్రువులనోడించి విక్రమాదిత్యబిరుదమునొందిన రెండవచంద్రగుప్తుఁడే యితఁడనిభావించియున్నారు. శ్రీవిలియమ్సు కాళిదాసవిక్రమార్కులు ౩ వ శతాబ్దంబు ప్రారంభములోనివారని తెలిపియుండె. శ్రీలేసన్ను వీరిని రెండవశతా

బ్దమునడుమఁ జేర్చియుండెను. విల్సను తనపూర్వాభిప్రాయము మార్చికొని శ్రీహర్షవిక్రమకాళిదాసాదులు క్రీ॥ పూ॥ ౫౬ లో నుండిరని మఱియొకచోట వ్రాసియుండెను. ఇవన్నియుఁ జూడఁగా మనకుఁ గ్రీస్తుపూర్వమాఱవశతాబ్దంబు మొదలుగాఁ గ్రీస్తుశక మేడవశతాబ్దంబులోపుగానున్న భాస కాళిదాసాది కవిరత్న శ్రీహర్ష విక్రముల కాలనిర్ణయంబను క్షీరసాగరంబు నడుమ నోలలాడుట సంభవించినట్లు తోఁచుచున్నది. కౌను మన మెట్లయినను వీరియభిప్రాయంబులకు మధ్యస్థులమే. ఇటునటు నెవ్వరియెడను నపరాధంబొనర్పక మధ్యవర్తిగానుండుట మంచిదిగదా? కావున నాద్యంతవిమర్శకుల మధ్యకాలమును నిష్పక్షపాతబుద్ధితో నాలోచించి మనమాధ్యస్థ్యమును నిర్వహించుకొని యీ కాలనిర్ణయసాగరమును దరించితిమేని నిందాపాత్రులముగాము.

శ్రీహర్షవిక్రమాదిత్యుఁ డెప్పటివాఁడు? క్రీ॥ పూ॥ ప్రథమశతాబ్దమునకుఁ బైవాఁడు కాఁడని యిదివఱకే తేలియున్నది. § హిందూమైథాలజీలో నుదాహరింపఁబడిన పూర్వోక్తవిమర్శకుల భిన్నాభిప్రాయంబులే క్రీ॥ శ॥ ప్రథమశతాబ్దమునకుం దరువాతివాఁడు కాఁడని నిదర్శనములగుచున్నవి. ఇఁక నీవిక్రమార్కబిరుదాంకితుఁడగు రాజు క్రీ॥ పూ॥ ౫౬ లోనున్నవాఁడే కాని యింకెవ్వఁడును గానరాఁడు. కావున నతఁడే నవకవిరత్నములకాశ్రయుఁడగు శ్రీహర్షవిక్రముఁడని శ్రీవిల్సను మతమూఁతగాఁగల మనయభిప్రాయంబునకీక్రింది శ్రీనారాయణశాస్త్రిగారి శకకాలనిర్ణయంబుగూడ నాధారముకాఁగలదు.

" మనయాలోచనకుఁ బూర్వచరిత్రకర్తల వ్రాఁతలు సరిపడకపోయినపుడు వానినిఁ దప్పులని త్రోసివేయుటకంటె మనమే ప్రమాదపడితిమేమోయని భావించి తొంటి వ్రాఁతలయందు గౌరవముంచితిమేని యేవి

---

§ ౧౪౨. ౩౫౬. పు.

షయమందయినను నిజము దొరకకపోదు. పూర్వకవులు చరిత్రకాలనిర్ణయావసరంబునఁ దమశక్తికొలఁది యాథార్థ్యము నెఱింగియే వ్రాసియుందురని నమ్మవలసియున్నది. తనకుముందు క్షేమేంద్రాద్యనేకకవులు రాజచరిత్రలు వ్రాసిరనియు వానియందుఁబ్రమాదంబులఁగనుఁగొని శాసనాదులఁబరిశీలించి సవరించి రాజతరంగిణి వ్రాయుచుంటిననియుఁ బ్రతిజ్ఞచేసిన కల్హణునికంటె మనమెక్కువతత్త్వమెఱుఁగఁగలమా? కావున శ్రీహర్షవిక్రమునికాలనిర్ణయంబునకుఁగూడ, రాజతరంగిణిలోని శకకాలనిర్ణయమే సరియయినమార్గముఁ జూపఁగలదు.

(1) క్రీస్తుపూర్వము కలియుగాబ్దములు— ౩౧౦౨

(2) కలియుగములో ౨౪ సంవత్సరములు గతించినవెనుకఁ గాశ్మీరమునఁ బ్రారంభింపఁబడిన లౌకికాబ్దములు— ౩౦౭౮

(3) కలియుగములో ౪౬౮ సం॥ అయినపిదప నారంభింపఁబడిన యుధిష్ఠిరకాలాబ్దములు— ౨౬౩౪

(4) కలియుగములో ౨౫౫౦ సం॥ జరిగినపిదపఁ గాశ్మీరమున వెడలిన శకకాలాబ్దములు— ౫౫౨

(5) కలియుగములో ౩౦౪౬ సం॥ అయినపిదప విక్రమాదిత్యునిచేనారంభింపఁబడిన (సంవతు) మాలవశకాబ్దములు ౫౬

పైనిఁజెప్పినవానిలో నాల్గవదియగు శకకాలము, కాశ్మీరమున హర్షుఁడనురాజు శకులను జయించినపుడేర్పఱుపఁబడినది. ఇంతకుఁబూర్వము కాలనిర్ణయంబున శకపదమే లేదు" అని శకకాలనిర్ణయ మొనరించిరి.

ఇది శ్రీహర్షవిక్రమాదిత్యాదికాలనిర్ణయంబునకు సరిగానుండకపోయినను క్రీ॥ పూ॥ వెడలిన శకకాలమునుగూర్చి యుపయోగకరముగానే యున్నది.

ఈశకకాలములో "నవాధికపంచశతసంఖ్యే శాకే వరాహమిహిరో దివంగతః" $ అను బ్రహ్మగుప్తుని ఖండఖాద్యమునందలి యామసురాజురచించిన వ్యాఖ్యానమునను్న వాక్యమువలన ౫౦౯ వ సంవత్సరమున వరాహమిహిరుఁడు కాలధర్మముఁ నొందినట్లు తెలియుచున్నది. అనఁగా నీతనిస్మృతికాలము క్రీ॥ పూ॥ ౮౩ వ సంవత్సరమగుచున్నది. ఈవరాహమిహిరుఁడు శ్రీహర్షవిక్రముని యాస్థానమందలి నవీకవిరత్నములలోనివాఁడని పెక్కండ్రంగీకరించినవిషయమే. విక్రమార్క (మాలవ) శకప్రారంభానంతరముగూడ వరాహమిహిరుఁడు ౧౩ సంవత్సరములు జీవించియున్నట్లు పైవాక్యమువలన ధ్రువపడుచున్నది. అట్టియెడ వరాహమిహిరునకాశ్రయుఁడగు మనశ్రీహర్షవిక్రముఁడు క్రీ॥ పూ॥ ౫౬ లో మాలవశకమేర్పఱచెనన నాక్షేపణమేమిగలదు?

మఱియు నిందులకుఁదార్కాణముగా, విల్సనునభిప్రాయంబునకుఁదోడుగాఁ శ్రీకేలుపండితులుగూడఁ గాళిదాసకవిని, మందసారశాసనాదికమునను సరించి పరిశీలించి క్రీ॥ పూ॥ ౫౬ లోఁ జేర్చినట్లు తెలియుచున్నది. ఈమహాకవి కాళిదాసునకాశ్రయుఁడగు మనశ్రీహర్షవిక్రముఁడుగూడ శ్రీకేలుగారియభిప్రాయంబునఁ క్రీ॥ పూ॥ ౫౬ లోనివాఁడనుట నిస్సంశయంబుగ నిశ్చితంబగునుగదా?

మఱియుఁగావ్యప్రకాశములోని ‡"కాళిదాసాదీనామివ యశః శ్రీహర్షాదేర్ధావకాదీనామివ ధన" మ్మనువాక్యము నర్థముఁ వివరించిన బహువ్యాఖ్యాతలయభిప్రాయంబున దేహళీదీపన్యాయంబుగాఁ గాళిదాస ధావకులకు శ్రీహర్షుఁడాశ్రయదాతయైనట్లు ధ్రువమగుచున్నది. దీనింబట్టికూడ

$ కాళిదాసజీవితముననిది వివరింపఁబడినది.

‡ ఇదికూడ భాస (ధావక) కాళిదాసుల సమకాలికత్వమును స్థిరపఱుపనాధారంబు కాఁగలదు.

సర్వసమ్మతముగాఁ గాళిదాసునిపోషకుఁడైన విక్రమాదిత్యుఁడు శ్రీహర్ష విక్రమాదిత్యుఁడనియు నతఁడు భావక కాళిదాసాదికవిరత్నములకుఁ బోషకుఁడనియుఁ దెలియుచున్నది.

కావునఁ బైసర్వవిమర్శనంబునకనుగుణంబుగాఁ గ్రీ॥ పూ॥ ౧౭౮ లోఁ బాటలీపుత్రమున రాజుగానున్న యగ్నిమిత్రుఁడు కథానాయకుఁడుగాఁగల మాలవికాగ్నిమిత్రమునురచించినవాఁడును, క్రీస్తుశకము ప్రథమశతాబ్దము నంతంబుననున్న తనకవితాచ్ఛాయననుసరించిన యశ్వఘోషునకుఁగడుఁబూర్వుఁడునగు కాళిదాసునకాశ్రయుఁడగుటచేఁ గ్రీస్తుపూర్వశతాబ్దంబునకుఁ బూర్వుఁడును, గ్రీస్తుశకముపూర్వభాగంబునకుఁబరుఁడునుగాక, క్రీ॥ పూ॥ ౫౬ మొదలుగాఁ గ్రీ॥ శ॥ మొదటిశతాబ్దంబులోపల నింకొక విక్రమాదిత్యుఁడుగలఁడని యెవ్వరియభిప్రాయంబును గాకుండుటచే నప్పటివాఁడేయై క్రీ॥ పూ॥ ౭౩ వ వత్సరంబునందును జీవించియున్న బృహత్సంహితాకర్తయగు వరాహమిహిరకవిరత్నమునకుఁ బోషకుఁడగుటచేఁదప్పకయితఁడే మాలవశకకర్తయని నిర్ధారితుఁడై శ్రీవిల్సనుకేలుపండితులయభిప్రాయంబులఁ గాళిదాసాదికవిరత్నముల కాశ్రయుఁడగు విక్రమార్కుఁడే మాలవశకకర్తయని పరిష్కృతుఁడగు మనశ్రీహర్షవిక్రముఁడు క్రీ॥ పూ॥ ౫౬ లో నుజ్జయినీరాజ్యసింహాసనంబునధిష్ఠించినవకవిరత్నములతోనానందించియుండునని నాయభిప్రాయము.

<u>శ్రీహర్షుఁడు</u>:—ఇతఁడు శకజయంబున విక్రమాదిత్యబిరుదాంకితుఁడై విక్రమార్క నామంబున జగత్ప్రసిద్ధిఁగాంచిన యుజ్జయినీచక్రవర్తి. ఇతఁడు తానువిద్వాంసుఁడగుటయేకాక భాసకాళిదాసాది నవకవిరత్నంబులనుబోషించి సంస్కృతభాషాలతాంగిని బరిపాలించిన మహానుభా

ఈకాలనిర్ణయంబునుగూర్చి యింకను మిగిలియున్న ప్రబలాధారముల నీతని సమకాలికుఁడగు మహాకవికాళిదాసునిజీవితమున జూపుచున్నాఁడను.

పుఁడు. భాసుఁడు (ధావకుఁడు) లేక ఘటకర్పరుఁడు రచించి యీతని పేరిడినను రత్నావళీప్రియదర్శికానాగానందములకితఁడే కర్తయని చెప్పందగును. మృదుశైలికిని, సరసాభిప్రాయంబులకును, సార్థకపదరచనకును, రసౌచిత్యంబునకును, ప్రదర్శనీయతకును నీతనినిర్దుష్టంబులగు రూపకములు మిక్కిలితగియున్నవి. అందును నాగానందము మందానందసందాయకమనసందియము లేదు. మొదటి రెంటిలోఁ గథాసరిత్సాగరంబునను, విష్ణుపురాణంబునను వర్ణింపఁబడినట్లుగాఁ బాండవులకు సప్తమపురుషుండును ధీరోదాత్తుండును గౌశాంబీనాథుఁడును దక్షిణనాయకుఁడు నగునుదయనుండు కథానాయకుఁడు. మహారాజపుత్రికలును సహజసౌందర్యసౌశీల్యాదిసుగుణపేటికలునగు రత్నావళీప్రియదర్శికలు కథానాయికలు. తక్కినపాత్రలును నీచములుగాక యుత్తమంబులు. ఇందుఁ బ్రధానరసము శృంగారము. మూఁడవదానిలో భూతదయాళువును, బరోపకారపరాయణుఁడును, సత్వసముఁడును, స్వరాజ్యంబు మంత్రులయందిడి వానప్రస్థులగు జననీజనకులకు సేవసేయునుత్తమలక్షణలక్షితుఁడును, విద్యాధరచక్రవర్తియు ననుకూలనాయకుఁడు నగు జీమూతవాహనుఁడు కథానాయకుఁడు. సత్కులప్రసూతయు సకలసద్గుణవతియు నగు మలయవతి కథానాయిక. ఇందు శృంగారకరుణములు ప్రధానరసములు ఈరూపకత్రయంబున వృత్తియా? కైశికి. పాకమా? కదళీపాకము. వీనియందలివర్ణనంబులా? అప్రయత్నసిద్ధంబులైత తాత్కాలోపస్థితసులభపదఘటితంబులై సదలంకారాలంకృతంబులై యలరారుచున్నవి. ఈలక్షణంబులకుదాహరణముగాఁ గువలయానందకర్త యనుభయతాత్పర్యరూపకాలంకారమునకుఁ గైకొనిన యీక్రింది రత్నావళీపద్యము చాలును.

* "కింపద్మస్య రుచిం న హన్తి నయనానందం విధత్తే న కిం।
వృద్ధిం వా ఝషకేతనస్య కురుతే నాలోకమాత్రేణ కిం।
వక్త్రేందౌ తవ సత్యయం యదపరః శీతాంశురుజ్జృంభతే।
దర్పస్స్యాదమృతేన చేదిహ తవాప్యస్త్యేవ బింబాధరే॥"

మఱియు ముగ్ధాంగనాహృదయావస్థం దెలుపు నీక్రిందిపద్యమెంత మధురముగా స్వభావసిద్ధముగానున్నది?

† "హ్రియా సర్వస్యాగ్రే నయతి విదితాస్మీతి వదనం।
ద్వయోర్దృష్ట్వాలాపం కలయతి కథామాత్మవిషయాం।
సఖీషు స్మేరాసు ప్రకటయతి వైలక్ష్యమధికం।
ప్రియాప్రాయేణాస్తే హృదయనిహితాశంకవిధురా॥"

విషముత్రాగి బాధపడుతనసోదరియగు ప్రియదర్శికను రక్షింపుమని వాసవదత్త వేడుకొనఁగా రాజు ఖేదించుచుఁ జెప్పినయీక్రిందిపద్యము దయారసమొలికించుచు విషయనిగరణంబున నర్థాంతరన్యాసంబున నాయకుని ధీరోదాత్తలక్షణంబు దెలుపుచు నెంతనీతిదాయకముగానున్నది?

‡ "సంజాతసాంద్రమకరందరసాం క్రమేణ।
పాతుం గతశ్చ కలికాం కమలస్య భృంగః।

---

* మ॥ హరియింపంగను లేదె తమ్మిసిరి? నేత్రానందముం గూర్పదే? ।
స్మరతాపంబును బెంపదే మిగుల వీక్షామాత్ర? నీమోము చం ।
దురుఁడుండఁగ మఱిచంద్రుఁ డేటికి దివిం దోచుఁగ? విధుం డాసుధా।
కరతఁ గర్వమునొంద నద్దికలుగుం గానీదు కెమ్మోవిలోఁ॥

† ఉ॥ అకట! యందఱుం దెలిసిరంచు శిరంబును వంచు సిగ్గుచే ।
నెకటఁ నిద్దఱేమనిన నెంచుకొనుందన మాటగాఁగనా ।
చకిటని నెచ్చెలుల్ స్మితము సల్పిన నివ్వెఱగొందు జేలయై । [కం॥వీ॥
యకటమలాయతాక్షి హృదయంబునఁగల్గుభయంబు పెంపునన్ ॥

‡ తుమ్మెద మకరందపానము చేయఁ దామరపువ్వును జేరి ముంచుత గిలిపడిపోయినది. దైవము ప్రతికూలముగానుండఁగాఁ గోరికలు ఫలింపవుగదా?

దగ్ధా నిపత్య సహసైవ హిమేన చైషా।
వామే విధౌ నహి ఫలం త్వభివాంఛితాని॥"

నాగానందములోని యీక్రిందినవోఢాసమాగమవర్ణనంబు శృంగారరసవిషయంబున నీతిపథంబునతిక్రమింపక మృదుశైలిని విశదభావంబునను రసమాధుర్యంబునను స్వభావోక్తికిది పెట్టినది పేరన్నట్లుగానున్నది.

§ "దృష్టా దృష్టిమధో దధాతి కురుతే నాలాపమాభాషితా।
శయ్యాయాం పరివృత్య తిష్ఠతి బలాదాలింగితా వేపతే।
నిర్యాంతీషు సఖీషు వాసభవనాన్నిర్గంతు మేవేహతే।
జాతా వామతయైవ మేఽద్యసుతరాం ప్రీత్యై నవోఢా ప్రియా॥"

ఈక్రిందిపద్యము జీమూతవాహనుని ధైర్యసాహసౌదార్యంబులందెల్పుచు శాంతిమూర్తితమును గురిపించుచు జాతినైనం గరగించునట్లున్నది.

శిరాముఖైః స్యందత ఏవ రక్తమద్యాపి దేహే మమ మాంసమస్తి।
తృప్తిం న పశ్యామి చ తేను తావత్ కిం భక్షణా త్త్వం విరతో గరుత్మన్"

ఓపక్షిరాజా! నానరములనుండి నెత్తురు ప్రవహించుచునేయున్నది. ఇంకను నాదేహమునమాంసముగలదు. నీకడుపును నిండినట్లు కనుపడదు. ఏమిమహాత్మా! మాంసభక్షణము మానితివి?

దీనినే ధనంజయకవి ధీరోదాత్తలక్షణంబునకు నౌదార్యంబునకుంగూడ నుదాహరించెను.

---

§ నాయకుండు నాయికనుగూర్చి తనలోననుకొనును. నేనుజూచినపుడు తానుక్రిందికిఁజూచును. పలుకరించిన మాటలాడదు. శయ్యమీఁద వెనుకఁదిరిగి పండుకొనును. బలాత్కారముగాఁ గౌఁగిలించిన వణఁకును. చెలులు పడకయిల్లు విడువఁగాఁ దానును వెళ్ళఁగోరును. నాకీది ప్రతికూలురాలుగానున్నను ప్రీతినే కలిగించుచున్నది.

రసౌచిత్యంబునకు క్షేమేంద్రుఁడౌచిత్యవిచారచర్చలో నుదాహరించిన యీ క్రిందిపద్య మొక్కటియ చాలును.

“ఉద్దామోత్కలికాం విపాండురరుచిం ప్రారబ్ధజృంభాం క్షణా ।
దాయాసశ్వసనోద్గమై రవిరతై రాతన్వతీ మాత్మనః ।
అద్యోద్యానలతామిమాం సమదనాం నారీమివాన్యాం ధ్రువం ।
పశ్యన్ కోపవిపాటలద్యుతి ముఖం దేవ్యాః కరిష్యామ్యహం ॥”

ఇందుఁ గోమలాంగీసమానధర్మములు గలనవమాలికాలతకు విరహావస్థ నారోపించుటచే వాసవదత్తయందుఁ గనుపడు నీర్ష్యావిప్రలంభశృంగారరసమునకు నౌచిత్యచమత్కారకారిణియగు దీప్తి కల్పింపఁబడినది. మఱియు నితరులనాటకములందువలెఁగాక యీతనిరూపకములందన్నిరసములు సహజముగా వర్ణింపఁబడినవి.

రత్నావళినుండి క్షేమేంద్రుఁడు భయానకరసంబునకుదాహరించిన యీపద్య మెంతచక్కగానున్నది?

¶ “నష్టం వర్షవరై ర్మనుష్యగణనాభావా దకృత్వా త్రపా ।
మంతః కంచుకికంచుకస్య విశతి త్రాసాదయం వామనః ।
పర్యంతాశ్రయిభిర్నిజస్య సదృశం నామ్నః కిరాతైః కృతం ।
కుబ్జా నీచతయైవ యాంతి శనకై రాత్మేక్షణాశంకినః ॥”

రత్నావళీనాగానందములలోని యీ క్రింది రెండుశ్లోకములు శృంగారరసౌచిత్యమును, అవయవసహజసౌందర్యశోభావిశేషంబును, దెల్పు

¶ బంగరుగొలుసీడ్చుకొనుచు గుఱ్ఱపుసాలనుండి రాజగృహంబుచొచ్చి మదించిన కోఁతినిజూచి పురుషులలో లెక్కలేని కొజ్జావాండ్రు సిగ్గులేక తొలఁగిపోయిరి. పొట్టివాఁడు కంచుకికంచుకములో దూఱుచుండెను. ప్రక్కలనున్న కిరాతులు తమపేరునకుఁదగినట్లు పొలిమేరఁజూచిరి. కోఁతి తమ్ముఁజూచుననుశంకచే మఱుగుజ్జువాండ్రు మిక్కిలివంగి మెల్లగాఁబోవుచుండిరి.

చు హద్దుమీఱక, కవికిఁగలస్వభావపరీక్షణశక్తిని, వర్ణనసామర్థ్యమును విశదీకరించుచున్నవి.

§ "కృచ్ఛ్రాదూరుయుగం వ్యతీత్య సుచిరం భ్రాంత్వా నితంబస్థలే।
మధ్యేఽస్యాస్త్రివలీతరంగవిషమే నిష్పందతామాగతా।
మద్దృష్టిస్తృషితేవ సంప్రతిశనైరారుహ్య తుంగౌ స్తనౌ।
సాకాంక్షం ముహురీక్షతే జలలవప్రస్యందినీలోచనే॥"

‡ "ఖేదాయ స్తనభార ఏవ కిము తే మధ్యస్య హారోఽపరః।
తామ్యత్యూరుయుగం నితంబభరతః కాంచ్యానయా కిం పునః।
శక్తిః పాదయుగస్య నోరుయుగళం వోఢుం కుతో నూపురౌ।
స్వాంగైరేవ విభూషితాసి వహసి క్లేశాయ కిం మండనం॥"

ఈక్రిందిపద్యములు జీమూతవాహనుని సుగుణసంపదఁ దెల్పుచుఁ గరుణరసంబున నచేతనంబులకుఁగూడ నేడ్పుపుట్టించుచున్నవి.

† "నిరాధారం ధైర్యం కమివ శరణం యాతు వినయః।
క్షమః క్షాంతిం వోఢుం క ఇహ విరతా దానపరతా।
హతం సత్యం సత్యాం వ్రజతు చ కృపా క్వాద్య కృపణా।
జగజ్జాతం శూన్యం త్వయి తనయ! లోకాంతరగతే॥"

---

§ నాచూపు మిక్కిలికష్టమునఁ దొడలు దాఁటి కటిప్రదేశమునఁదిరిగి వళిత్రయమున నెచ్చుతగ్గుగానున్న మధ్యభాగమున నాగి దప్పికవడి మెల్లగా నెత్తయిన స్తనములెక్కి నీటిబిందువులు స్రవించునేత్రములను గోరికతోఁ జూచుచున్నది.

‡ ఓకాంతా! నీనడుమునకు స్తనభారమే చాలును. హారములబరువేల? నితంబభారమే తొడలకుఁ జాలును. మొలనూలేల? పాదములు తొడలనే మోయలేకున్నవి. అందెలేల? నీయవయవములే నీకువస్తువులుగానున్నవి. ఇంకను నగలేల?

† జీమూతవాహనుని మరణమునకువిచారించు తండ్రిమాటలు. ఓకుమారా! నీవులోకాంతరమేఁగఁగా ధైర్యము, వినయము, దానపరత్వము, సత్యము, దయ, యివియన్నియు నిరాధారములైనవి. జగమా? శూన్యప్రాయమైనది

$ “ చూడామణిం చరణయోర్మమ పాతయతా త్వయా ।
లోకాంతరగతేనాపి నోజ్ఝితో వినయక్రమః ॥ ”

ఈతని భాషాస్వాతంత్ర్యమునకును, కవితానైపుణ్యమునకును బదౌచిత్యమునకు నీక్రిందిరెండుపద్యములుదాహరణములుగాఁగలవు.

‡ “ అక్లిష్టబింబశోభాధరస్య నయనోత్సవస్య శశినఇవ ।
దయితాముఖస్య రేఖా సుఖయతినః ప్రథమదృష్టేయం ॥ ”

† “ కుసుమసుకుమారమూర్తిర్దధతీ నియమేన తనుతరం మధ్యం ।
ఆభాతి మకరకేతోః పార్శ్వస్థా చాపయష్టిరివ ॥ ”

ఆహా! ఈకవికిఁగల చిత్రకళాపరిజ్ఞానమును, ఉపమాప్రయోగసామర్థ్యమును, పదార్థతత్త్వజ్ఞానమును, సమయోచితపదస్ఫూర్తిని, వేయేల? సర్వకవితాధర్మములను దెల్పుటకింతకంటె నితరంబేమియుదాహరింపవలెను? ఒకముక్కుగాని, పెదవికాని, చెవిగాని చక్కగానుండి మిగినవియట్లుండకపోవుటకాక, సర్వావయవములు చెప్పినట్లుసమష్టిలోనుం

$ నాపాదములపై శిరోమాణిక్యమునువిడిచిననీవు లోకాంతరమేగియు వినయము విడువకుంటివి.

‡ చిత్రకారనైపుణిగలిగిన జీమూతవాహనుఁడై దురంగులుసేకరించి చంద్రకాంతశిలపైఁదనప్రియురాలిరూపము వ్రాయఁబోవుచు ముందుగా ముఖబాహ్యరేఖను జిత్రించిచూచి యిట్లానందించుచున్నాఁడు. మండలాకారశోభగలిగి కనుపడు ప్రతిపచ్చంద్రరేఖవలె దొండపండుఁబోలు క్రేఁబెదవిశోభగలిగి, కన్నులపండువుగానుండు సుందరిముఖరేఖ నన్నానందపెట్టుచున్నది.

† పుష్పసుకుమారమైనట్టి మూర్తిదాల్చి ।
తనుతరంబగుమధ్యంబు తనరుచుండఁ ।
గమ్మవిల్తునిపార్శ్వభాగముననున్న ।
కుసుమచాపమువలె దేవి కొమరుమీఱె ॥

డుట యెట్లు సౌందర్యమనఁబడునో యట్లే యొక్కమార్దవముగాని, పదగుంఫనముగాని, యలంకారముగాని యధికముగానుండి తక్కుంగలవట్లుండకపోవుటకాక, యెల్లకావ్యధర్మములు యథోక్తముగా నుచితస్థితిలో నుండుట కవితాసౌందర్యమనఁబడును. అట్టివియే తాదృశసంస్కృతమహాకవుల కవితాసారస్యమనుభవైకవేద్యముగాని వాఙ్మాత్రగోచరముగాదు. అయిననీమహాకవి కవిత్వనైపుణికి దిక్ప్రదర్శనముగాఁగొన్ని పద్యములు దాహరించితిని. ఇంతమాత్రముచేఁగూడ స్థాలీపులాకన్యాయంబుగ సారస్యముఁగ్రహించుసరసుల కీకవిప్రతిభావిశేషంబు గోచరముగాకపోదు.

మఱియు సమకాలికంబులగు నీతని నాటకంబులందును మహాకవి కాళిదాసనాటకములందును సమానాభిప్రాయంబులుగల పద్యంబులనేకంబులుగలవు రుచిచూపుట కీక్రింది వారిరెండుశ్లోకంబుల నుదాహరించుచున్నాఁడను.

" నఖలు నఖలు ముగ్ధే సాహసం కార్యమీదృక్ ।
వ్యపనయ కరమేతం పల్లవాభం లతాయాః ।
కుసుమమపి విచేతుం యోనమన్దః సమర్థః ।
కలయతి సకథం తే పాశముద్బంధనాయ ॥ రత్నా "

" నఖలు నఖలు బాణస్సన్నిపాత్యోఽయమస్మిన్ ।
మృదుని మృగశరీరే పుష్పరాశావివాగ్నిః ।
క్వబత హరిణకానాం జీవితం చాతిలోలం ।
క్వచ నిశితనిపాతా వజ్రసారాశ్శరాస్తే ॥ శాకుం "

పైరెంటియందును గొంచెము విషయము భేదముగాని వృత్తంబును బదంబులును, అభిప్రాయంబును, హృదయావస్థయు సమానముగానున్నవి

జగత్ప్రసిద్ధంబులగు కాళిదాస నాటకములతిమనోరంజకంబులగుట సర్వవిదితమేకాని యీశ్రీహర్ష నాటకంబులును వానికెల్లవిషయంబులందీసిపోవుసరిగదా! భాషాసౌలభ్యంబునంగూడ దృశ్యప్రబంధములలో నెల్లనివియే మొదటివని తెల్లమగుచున్నది. ఈనాటకంబులకాలమున నింద్రజాలవిద్యకుం బ్రాచుర్యమధికముగానున్నట్లు కనుపడుచున్నది. శ్రీహర్షుండుభయమతసమ్మతుండును వివేకియు నగుచక్రవర్తియని స్వార్థపరిత్యాగము పరోపకారము ప్రధానముగాంగల నాగానందమే బోధించుచు జగంబునకు నీతిదాయకముగానున్నది. ఈనాటకంబులనుపయోగింపంబడిన సౌరసేనియును ప్రాకృతభాషకూడ మిక్కిలిమృదువై సంస్కృతంబును జక్కగాంబోలియున్నది. ఇట్టిప్రాకృతోపయోగమింకెవ్వరి నాటకంబులలోను లేదని విల్సనుకూడ దృఢాభిప్రాయపడియున్నాండు. ఇదికూడ వీనిప్రాచీనస్థితికి నొకకారణంబగును. ఇందలి కవిత్వ "మదోషౌ సగుణౌ సాలంకారౌ శబ్దార్థౌ కావ్య" మ్మను కావ్యలక్షణమునకు సరిపడి నిర్దుష్టమై పాణినీయసమ్మతమై యన్వయకాఠిన్యములేక సర్వజనాదరణీయముగా నున్నది. వేయేలని పద్యగద్యరత్నములప్రోవగుట రత్నావళి రత్నావళియనియు, దర్శనరమణీయంబగుటం బ్రియదర్శిక ప్రియదర్శికయనియు, నచేతనంబులకుంగూడ నీతికరుణౌదార్యములనుబోధించి సంతోషదాయకంబగుట నాగానందము నాగానందమనియుం జెప్పవచ్చును.

శుభమస్తు.

శ్రీ కాళిదాసమహాకవి.

మ॥ ధరణీచక్రవివేకిమానసగుహాంతర్యామి వాణీస్వయం।
వరవాల్మీకిమునిప్రణీతకవితాబ్రహ్మాండపూర్ణంబు ని।
త్యరసాత్మాత్మమహత్త్వబోధకకృతి వేదాంతైకవేద్యంబు స।
త్పరమానందము కాళిదాసకవిరాడ్బ్రహ్మంబు భావించెదన్ ॥

[ఈమహాకవి, శ్రీహర్షవిక్రమాదిత్యునిసభకలంకారభూతుండగు నవకవిరత్నశిరోరత్నమై క్రీస్తుపూర్వమేఁబదియాండ్లలోనున్నవాఁడను ఘనవిమర్శకులననుసరించిన నాయభిప్రాయంబిదివఱకే విదితమైయున్న నీతని కాలమునుగూర్చి యనేకులనేకవిధములుగా వ్రాసియుండుటచేఁ బరస్పరవిరుద్ధములగు వారి యభిప్రాయంబులను సంగ్రహంబుగా సవిమర్శముగాఁ జూపుచు జగద్విఖ్యాతిఁగాంచిన యీకవితల్లజుని జీవితము విపులముగా వ్రాయఁబూనితిని].

ఎల్లవిదేశీయభాషలలోనంతను విశేషముగా హూణభాషలో నీమహాకవి నీతనికావ్యములనుగూర్చిన యుపన్యాసములు పెక్కుగలవని వినికని యుంటిమిగాని మనదేశభాషలలోనంతను నాంధ్రభాషలో నీతనికవిత్వచరిత్రతత్త్వముం దెల్పునుపన్యాసమొక్కటైనఁగలదని కనివిని యెఱుంగము.

ఎవ్వనినామంబు భగవన్నామంబువలె సర్వభూవలయంబునకు ధ్యానగోచరంబగునో యెవ్వనిరూపమదృశ్యంబయ్యుఁ గీర్తిరూపంబున భరతఖండంబు చతురాశాకుడ్యంబులఁ జిత్రితంబగునో యెవ్వనికృతులు

సకలదేశభాషాధురీణులనిలయంబుల గృహాదైవంబులఁబోలి యారాధనీ
యంబులగునో యెవ్వనికావ్యామృతరస మనుభూతపూర్వంబయ్యె నెల్ల
నాగరికులకెప్పటికప్పుడు శ్రోత్రపేయమై యయసాంతశకలముమూడిక్క
హృదయాకర్షకంబగునో యెవ్వనిశ్రావ్యకావ్యపద్యపాదంబొకంటైననోటి
కిరానిచదువరి హిమాలయంబు మొదలుగాఁ గన్యాకుమార్యగ్రమువఱకు
ను గలయెల్లజానపదులలో లేఁడో యామహానుభావునిచరితము వ్రాయఁ
బూనునాసాహసంబును దెల్పికొని క్షమింప వివేకిలోకంబును బ్రార్థింపక
మున్నె యంతటివిసర్గజ్ఞుఁడే యహంకారిని గాసార్థంబు రఘువంశంబున
వ్రాసిన—

* " మందః కవియశఃప్రార్థీ గమిష్యామ్యుపహాస్యతాం।
ప్రాంశులభ్యే ఫలే లోభాదుద్బాహురివ వామనః ॥ "

అనుశ్లోకంబునుదలంచిననాకు హృదయవేపథంబు వొడముచున్న
ది అయిన నీతనికావ్యరసముగ్రహించిన యాబాలవృద్ధమెల్లరకునీమహా
నుభావుఁడెవఁడు? ఎప్పటివాఁడు? ఎక్కడివాఁడు? అనువిషయంబులనొ
క్కసారియైననాలోచింపమనస్సు తొందరపడకపోదనుట యెల్లరు నె
ఱింగినదేకావున నాశక్తికొలఁదిఁ బెద్దలఁబురస్కరించుకొని యీకవిచరిత
లేఖనంబునకుఁ గడంగెదను.

ఈమహాకవికాళిదాసుని జననంబున వన్నెకెక్కిన సుదినమేది? తనుపరిపూర్ణపుణ్యఫలంబుగా నీకీర్తికమారునిఁ గనుపారఁగన్నమన్నన గొనుజననీజనకులెవరు? ఈపావనుని చరణతలంబులఁబవిత్రంబగు ప్రదేశమేది? ఈవిద్వాంసుని విద్యాగురు వెవఁడు? ఈపురుషపుంగవుని జీవచరిత్ర యెట్టిది? ఈసుకృతిని జీవలోకమునుండి యెడఁబాపిన దుష్కాలమేది?

---

* ఎత్తయిన చోటనున్న ఫలమును గోరి చేతులెత్తినపొట్టివానివలెఁ గవియశస్సు గోరునేను బరిహాసపాత్రుఁడన గుదును.

యనునతికుతూహలంబున వెల్వడు నీప్రశ్నంబులకు యుక్తియుక్తంబగు ప్రతివచనమీతని కావ్యంబులలో మృగ్యంబై వాని వ్యాఖ్యానంబులలో శశవిషాణప్రాయంబై యేతదర్వాచీనగ్రంథంబులలో గగనకుసుమోపమంబై రాజచరిత్రలలో మరుమరీచికానీరసమంబై శాసనావళులం జింత్యంబై యింకనన్నివిధములశూన్యంబై శోచనీయంబై .. ఏమో " యనివచ్చుటచే నివియన్నియు నిష్ప్రయోజనంబులగు దరిద్రుని మనోరథంబులమాడ్కిఁ బొంగి వెంటనే క్రుంగవలసినవగుచున్నవి. ఇంతకును గారణంబు మనదేశంబునఁ బూర్వము దేశచరిత్రలు వ్రాయునాచారము లేకుండుటగదా? ఈతని కావ్యంబులకు లెక్కలేని యన్ని వ్యాఖ్యానములు వ్రాసినవారిలో నొకఁడైన నీతని కాలముఁ దెల్పెనా? ఈతని గ్రంథంబులఁ బెక్కుదేశభాషలలోనికి మార్చినకవులలో నొకఁడైననితనియుదంతంబు వ్రాయఁగడంగెనా? అనేకులాలంకారికు లీతనిపద్యరత్నంబులఁ దమపుస్తకంబులను దాహరించిరిగాని యొకఁడైననీతనికథాప్రసంగమెత్తెనా? ఇమ్మహాత్ముని కృతిరత్నంబులిపుడెట్లు దివ్యప్రభల విలసిల్లుచుండెనో తమజననకాలంబునఁ గూడనట్లే ప్రకాశించినట్లు పూర్వపూర్వకవుల ప్రస్తావనలే తెల్పుచున్నవి.

ఈపుంభారతికీర్తివాహనంబులగు కావ్యరాజహంసంబు లీభరతఖండమెల్లెడనెట్లు సంచారమొనరించుచున్నవో మొదటినుండియు నితరఖండంబులఁగూడ విహరించుచునేయున్నట్లు కనుపడుచున్నది. అయిన నీతనివృత్తాంతంబుఁ దెల్పు దృఢాధారమింతయైనఁ గనుపట్టదు. కాని యీతనిం గూర్చి జననంబాదిగా మరణమువఱకునుగల సర్వదినచర్యను దెల్పునన్నిపుక్కిటిపురాణగాథలు లోకంబునఁ జిరకాలమునుండి కర్ణపరంపరాయత్తములై వచ్చుచున్నవి. అవియన్నియు నిజమని నమ్ముదుమా? అసత్యమని త్రోసివేయుదుమా? అందుఁగొన్ని యమానుషచర్యలఁ జెప్పునవి యగుటచే నమ్మరానివై మఱికొన్ని నీతిదాయకములగుటచే విశ్వసనీయ

ములై సత్యాసత్యరూపములైన యాకథలు "అట్టిమానవుఁడు లోకము నజన్మించియుండునా" యనియు "ఆహా మహానుభావుఁడు కాళిదాసు భగవదవతారమే" యనియు రెండుతెఱంగుల బండితపామరలోకమును భ్రమపెట్టుచున్నవి. ఇదిట్లుండఁగా "నిరువురుముగ్గురు కాళిదాసులు న్నట్లు తెలియుచున్నది. వారిలో నెవఁడీతఁ" డను నొక్క గొప్పవిషయము మఱియు భ్రాంతినిగలిగించుచున్నది. దీనికిందోడు "కాళిదాసను పేరుగలకవియే లేఁడు. ఇదియొక బిరుదనామము కావచ్చు" నను నూతనమార్గము మిక్కిలి భ్రాంతిని గావించుచున్నది. ఇవన్నియుఁజూడఁగా మన కాళిదాసచరిత మార్గము పైకిబాగుగాఁగన్పడుచున్నను నడచినకొలఁదిని దొంగయూబిలోదింపునట్లుగానున్నది. అయిన నేబుధవరుఁడు విమర్శక యోగుల హృదయడోలాంతరంబులనూగుచుండె నేలోకజ్ఞుఁడు రసజ్ఞుల వదనంబు సదనంబుగావించుకొనియుండె నేసుశ్లోకుఁడు కోవిదులకర్ణంబులకు విందొనర్చుచుండె నేప్రతిభావంతుఁడు కాళిదాసనామవాచ్యులకాద్యుఁడయ్యె నేపూజ్యపాదునినామమే తరువాతివారిబిరుదనామమునకు నిదానమయ్యె నారఘువంశ శాకుంతలాది కావ్యనాటకకర్తయగుకవి సార్వభౌముఁడే మనకాళిదాసని నిర్ణయించి యొకదారిఁద్రొక్కెదము.

ఈమహాకవి కాళిదాసుఁడెవఁడు? ఎప్పటివాఁడు?

ఆంధ్రమహాకవియగు తెనాలిరామకృష్ణునికారోపింపఁబడు పరిహాసకథలఁబోలినకథలకాశ్రయుఁడై ధారానగరాధిపతియైన భోజమహారాజునకాశ్రితుఁడై సంస్కృతభాషలోని సంకలనగ్రంథమగు భోజప్రబంధమునందలి కవిపాత్రలలోనొకఁడై మనయాంధ్రభాషలోముద్రితములగు కాళిదాసచరిత్రలకునాయకుఁడగు విటసార్వభౌముఁడుకాఁడు.

౧౧ వ శతాబ్దంబులోని శ్రీభోజనరేంద్రుని పితామహుండును ౧౦ వ శతాబ్దంబు చివరిభాగంబుననున్నవాఁడు నగుముంజమహీపాలు

ని యాశ్రితుఁడగు ధనంజయుని దశరూపకమునఁ బేర్కొనఁబడినవాఁడును 7వ శతాబ్దంబు మొదట నుజ్జయినీ కన్యాకుబ్జంబుల నేలిన హర్షవర్ధనుని యాస్థానమందలి కవియగు బాణభట్టునిచే మిగులనుతింపఁబడినవాఁడునగు కాళిదాసు భోజరాజుకాలము నాఁటివాఁడనుట యెంతయు నసంగతము.

"హర్షచరిత్రలోఁ గవిస్తుతి చేయుచు బాణభట్టుఁడు, సూత్రధార కృతారంభములగు బహురూపకంబులచే భాసుఁడు కీర్తిఁబొందెనని భాసకవిని, మధురసాంద్రములైన కాళిదాసోక్తులయందెవనికానందము గలుగదని కాళిదాసుని వర్ణించుటలో భాసుని రత్నావళ్యాదిరూపకంబులకంటె మిక్కిలి మనోహరములై మహాయశస్సు గాంచిన కాళిదాసుని శాకుంతలాదినాటకంబులఁ బ్రశంసించక పోవుట చూడఁగా బాణుఁడు హర్షచరిత్ర వ్రాయునప్పటికిఁ గాళిదాసు నాటకములైనను వ్రాయకయుండవలెను లేదా? వ్రాసినను వానికాకాలమున మంచిప్రతిష్ఠ లేకుండవలెనని తోఁచుచున్నది గావునఁ గాళిదాసు బాణునకు సమకాలికుఁడు గాని యొక్కతరము పూర్వుఁడు గాని యైయుండవలె" నని మొదట గాదంబరీపీఠికలో వ్రాసిన డాక్టరు పేటర్సను "నేను గాదంబరిలోఁ జూపిన యభిప్రాయము ప్రమాదికము కాళిదాసు క్రీస్తుశకమునకుఁ గొంచెము పూర్వము నుండి వచ్చుచున్న విక్రమశకము మొదటివాఁడై యుండు" ననితన పూర్వాభిప్రాయంబును దరువాత మార్చుకొనెనని చెప్పుచుఁ గొందఱు విమర్శకులా పూర్వాభిప్రాయంబును గూడఁ గాళిదాసు నాఱవశతాబ్దములోఁ జేర్చుటకొక యాధారముగా గ్రహించియు నారే యది దుర్బలప్రమాణమని తలఁచియుండుటచే దానిని మనము పరిగణింపనక్కఱలేదు. ఇదిట్లుండఁగా—

§ "రఘువంశకావ్యమందున్న "తం భావాయ ప్రసవసమయాకాంక్షిణీనాం ప్రజానా। మంతర్గూఢం క్షితిరివ నభో బీజముష్టిం దధా

§ ప్రసవసమయమును గోరు ప్రజలయభీష్టంబుకొఱకు నిండుచూలాలయిన యగ్నివర్ణపత్ని సింహాసన మెక్కి రాజ్యమొనరించెను.

నా। మౌలైస్సార్థం స్థవిరసచివైర్హేమసింహాసనస్థా। రాజ్ఞీ రాజ్యం విధి
వదశిషద్భర్తురవ్యాహతాజ్ఞా॥”

యనుశ్లోకంబున వర్ణింపఁబడిన యగ్నివర్ణపత్నీగర్భస్థుఁడగు రాజకుమారునితోఁ గావ్యముసమాప్తిచేయుటవలన సూర్యవంశరాజులపరిపాలనకాలంబునుబట్టి చూడఁగా క్రీ॥ పూర్వమెనిమిదవ శతాబ్దంబులోనున్న యా రాజబాలునకుఁ గాళిదాసు సమకాలికుఁడాశ్రితుఁడునై యుండవలె” నని ఘోచిదారవారభిప్రాయపడిరిగాని యా బాలుని జననంబును నామంబునైనఁ దెల్పక యతఁడు గర్భస్థుఁడైయుండఁగాఁ దల్లి దేశపరిపాలనచేయుచుండెనని చెప్పి యాకథాభాగమును విడుచుటచేఁ దనకావ్యనిర్మాణము నాఁటికి జన్మమైన నెత్తనివానితోఁ గాళిదాసునకు సమకాలికత్వమూహించుట యసంభవమనియు నొకవేళ యతఁడు పుట్టిన వెనుకనే కాళిదాసతని నాశ్రయించియుండవచ్చునని యూహించినను దనయాశ్రయదాతవృత్తమును బిదపనైన దానికనుబంధముగా వర్ణింపకపోవుటచూడఁగా నట్టి యూహకవకాశమే లేదనియు, రఘువంశముయొక్క సమాప్తియు నైజముగా దరిదేలినట్లుగాను గాక మధ్యభాగమున విడువఁబడినట్లుండుటచేతను, వాయుపురాణము మొదలుగాఁగల కొన్నిగ్రంథములనుబట్టి గర్భస్థబాలుఁడు మొదలుగా ననేకరాజులు రాజ్యము చేసినట్లు కనుపడుచుండినను వారివృత్తాంతము వర్ణనీయము కాకపోవుటచేతనో కావ్యవిస్తరభీతిచేతనో యంతటితో సమాప్తి నొందించియుండునని యూహింపఁదగినదగుటచేతను గాళిదాసు క్రీ॥ పూ॥ ౮ వ శతాబ్దములోనివాఁడు కాఁడనియు సహజసిద్ధంబగు కాళిదాసనాటకశైలికిని శాకుంతలాదులవలెఁ బ్రసిద్ధిఁ గాంచిన భవభూతినాటకంబుల ప్రయత్నసిద్ధంబగు శైలికిని నడుమ నాలేడుశతాబ్దంబులకంటె నధికకాలముండియుండదని గ్రహింపఁదగినదగుటచేఁ గాళిదాసు క్రీస్తుశకప్రారంభమునకు దగ్గఱివాఁడైయుండుననియు వి

శ్వసింపవచ్చు" నని పాశ్చాత్యవారి యభిప్రాయంబును గండించిన †యస్. పి. పండితులయాశయంబును డాక్టరు భౌదాజీగారి కాళిదాసోపన్యాసము తెల్పుచున్నది. మఱియు జ్యోతిషగ్రంథప్రమాణమువలనఁ దెలియఁబడుచున్న (సంవతు) సాలవశకము క్రీ॥ పూ॥ ౫౬ లో స్థాపించిన విక్రమాదిత్యుని యాస్థానమందలి నవకవిరత్నములలోఁ గాళిదాసొకఁడని జ్యోతిర్విదాభరణమందలి కవిరత్నపద్యము చెప్పుచున్నది గావునఁ గాళిదాసు క్రీస్తుపూర్వము ప్రథమశతాబ్దమునను డియుండు" నని సర్ విలియమ్ జోన్సు నిశ్చయించినట్లు కూడఁ దెలుపుచున్నది.

కాని క్రీ॥ పూ॥ ౫౬ లో నుజ్జయినీరాజుగానున్న విక్రమాదిత్యుఁడే లేఁడనియుఁ గ్రీ॥ శ॥ ౫౪౪ లో జరిగిన కోరూరు యుద్ధములో నుజ్జయినీప్రభువగు విక్రమహర్షుఁడు కడపటిసారి మ్లేచ్ఛులను జయించెననియు నావిక్రమార్కు జయంబునకభిజ్ఞానంబుగ నిలుపఁబడిన శకము ౬౦౦ సంవత్సరములు వెనుకకు జరిపి ప్రారంభింపఁబడుటచేఁ గ్రీ॥ పూ॥ ౫౬ నుండి వచ్చుచున్నదనియు నందుచే విక్రమార్కుఁడప్పటివాఁడని తలంపఁగూడదనియు నతఁడు క్రీ॥ శ॥ ౬ వ శతాబ్దములోనివాఁడనియు విక్రమార్కశకనిర్ణయమును గూర్చి మొదట సాహసంబుగాఁ జెప్పిన ఫెర్గూసానుదొరయభిప్రాయంబు నేతరువాతఁ గొందఱు విమర్శకులు గ్రహించి కవిరత్నాశ్రయుఁడగు విక్రమాదిత్యుఁడాఱవశతాబ్దములోనివాఁడని వ్రాసియుండిరి. ఈయభిప్రాయముం గనిన మేక్సుమ్యుల్లరు పండితుఁడు మొదలుగా మఱి కొందఱు "క్రీ॥ శ॥ ౬ వ శతాబ్దములో నారంభింపఁబడిన విక్రమశకమెందుచే నాఱువందలవత్సరములు వెనుకకు జరుపఁబడినదో యెవరును సయుక్తికంబగు కారణమును జెప్పరైరి" యని దీని నాక్షేపించినట్లుగా శ్రీ నందర్గికారులు చెప్పుచు రాజతరంగిణ్యాదులం బట్టి యిద్దఱు ముగ్గురు విక్ర

† చూ. శ్రీనందర్గికారుల రఘువంశపీఠిక

మార్కులు కనుపడుటచే మాలవశకకర్తయెవఁడో నిర్ణయించుట కష్టసాధ్యమేయని సంశయించుచుండుదకుఁ గాళిదాసాశ్రయుఁడగు విక్రమాదిత్యుఁడు ౬ వ శతాబ్దములోనివాఁడేయని కోరూరుసిద్ధాంతము నవలంబించినట్లు కనుపడుచున్నది.

ఫెర్గూసాను యొక్క మతముననుసరించిన పైవిమర్శకుల యభిప్రాయమాలోచింపఁగాఁ గ్రీ॥ ౫౪౪ లో నున్న విక్రమార్కుఁడుగాక క్రీ పూ॥ ౫౬ లోఁ దనపేరవిక్రమార్క (మాలవ) శకమును నిలిపినరాజే లేఁడనియు, శకవ్యాప్తికై యాంబువంకలయేండ్లు వెనుకనుండిప్రారంభింపఁబడినదనితలంచుటచేఁ గ్రీ॥ పూ॥ ౫౬ మొదలుగాఁ గ్రీ॥ ౫౪౪ వ సంవత్సరములోపుగా మాలవవిక్రమార్క నామంబులతో నొకశకమేవ్యవహరింపఁబడియుండుటకవకాశము లేదనియు స్పష్టముగాఁ దెలియుచున్నది. కాని, యీక్రిందనుదాహరింపఁబడు శాసనములు పైవాదంబునకపవాదంబుగల్పించుచు నట్టిశకమొకటిగలదని ధ్రువపఱచుచున్నవి.

$ జయభటునికవి శాసనములో "విక్రమసంవత్ ४३०" అనియే దో యొకసందర్భమును దెల్పుచున్నట్లు తెలియుటచేతను డాక్టరుఫ్లీటు కనుపఱిచిన మందసారశాసనములోని—

"మాలవానాం గణస్థిత్యా యాతే శతచతుష్టయే।
త్రినవత్యధికేఽబ్దానా మృతౌ సేవ్యఘనస్వనే।
సహస్య మాసశుక్లస్య ప్రశస్తేఽహ్ని త్రయోదశే।
మంగలాచారవిధినా ప్రాసాదోఽయం నివేశితః॥"

అను శ్లోకమువలన "మాలవశకము ४९३" అనియున్నట్లుకనుపడుటచేతను గ్రీ॥ ౫౪౪ లో జరిగిన కోరూరుయుద్ధములోని విక్రమాది

$ చూ. ఇండియన్ ఆంటిక్వెరీ ౧౮౭౬.

త్యుని జయమునకుఁ బూర్వమే విక్రమార్క-మాలవనామములతో నొకశకమున్నట్లును క్రీ॥ పూ॥ ౫౬ నుండి వచ్చుచున్న సర్వసమ్మతమైనశకమదియే యైనట్లును స్పష్టమగుచున్నది.

మఱియుఁ గాళిదాసునుగూర్చివ్రాసిన డాక్టరు కేరన్ అనువిమర్శకుఁడు „ చైనాదేశస్థుఁడగుఫాహియాను ౪౦౫ లో హిందూదేశయాత్ర చేయవచ్చినపుడు గయలో నమరదేవనిర్మితమని యొకశిలాశాసనము చెప్పుచున్నగుడి లేదనియుఁ బిదప ౬౩౪ లో హుయన్‌త్సాంగువచ్చినపుడట్టిదేవాలయముగనుపడినదనియు వ్రాయఁబడియుండుటచే నీమధ్యకాలంబుననున్న యమరదేవునకు సమకాలికుఁడగు కాళిదాసు ౬ వ శతాబ్దంబుకడపటివాఁడైయుండు" నని యొకనూతనమార్గముం ద్రొక్కెను. దీనిపై మఱికొందఱువిమర్శకులు „ ఫాహియాను గయలోని యమరదేవుఁడుకట్టించినగుడిని జూడకపోవచ్చును. చూచినను దానినిగూర్చి వ్రాయకపోవచ్చును. లేదా? అతనియాత్రకుఁదరువాతనే యాగుడినిర్మింపఁబడినదనితలంచినను నాయమరదేవుఁడు నవకవిరత్నములలోనియమరసింహునికంటె నన్యుఁడుకావచ్చును. కాని యంతమాత్రముచేతనే నామలింగానుశాసనకర్తయగు నమరసింహుఁడే యాయమరదేవుఁడనియు నాతనికి సమకాలికుఁడగు కాళిదాసాఱవశతాబ్దములోనివాఁడనియుఁ జెప్పుటయుక్తముగా" దని దృఢాభిప్రాయముం దెల్పిరి.

మఱికొందఱు § „ బ్రహ్మగుప్తుని ఖండఖాద్యగ్రంథముయొక్క-వ్యాఖ్యానముననున్న „ నవాధికపంచశతసంఖ్యశాకే వరాహమిహిరాచార్యో దివంగతః" అనువాక్యమునందలి శాకపదమునకు శాలివాహనశకమనియర్థముచేసి శకకాలము ౫౦౯ అనఁగాఁ క్రీ॥ ౫౮౭ లో మృతి

§ సం. కా. ర. పీఠిక.

నొందిన వరాహమిహిరుఁడు నవరత్నములలోనివాఁడగుటచే నతనికిసమ కాలికుఁడగు కాళిదాసు ౬ వ శతాబ్దము రెండవభాగములోనివాఁడై యుండు" నని వ్రాసిరి. సరియేకానిండు. వరాహమిహిరుని మరణకాల మున ననుసరించి విక్రమాదిత్యాశ్రితుఁడగు కాళిదాసును క్రీ॥ ౫౮౭ ప్రాంతమునఁ జేర్చిన కోరూరుసిద్ధాంతమునవలంబించిన పైవారు, మాలవశకో ద్ధారకుఁడగు విక్రమార్కుఁడు ౫౪౪ లో శకులనుజయించి ౫౫౦ లో మృతిఁబొందెనని వ్రాయుచుండినను దదాశ్రితుఁడగు వరాహమిహిరుఁ డిఁక 32 సంవత్సరములు జీవించియుండెనని తలంచుట యాశ్చర్యముగా దుగావున నతనికి సమకాలికుఁడగు కాళిదాసు నాఱవశతాబ్దంబులోఁ జేర్చుటకై వరాహమిహిరమరణకాలబోధకంబగు శాకపదమునకు శాలివా హనశకమర్థము చేసిరిగాని యంతకుఁబూర్వమే 32 సంవత్సరములక్రింద ట మాలవశకమును నిలిపిన యతనిపోషకుఁడగు విక్రమార్కునిశకమనియే లయర్థము చేసిరికారో తెలియకున్నది. ఒకవేళ పైవాక్యము వ్రాసినవాఁ డామరాజు గదా? యతనియభిప్రాయము శాలివాహనశకమేయైయుం డుననితలంతురేని యతఁడయినను క్రీ॥ ౬౨౮ లో నున్నవాఁడని వారే తెలుపుచుండుటచే వరాహమిహిరమరణకాలంబునకు ౪౧ ఏండ్లుమాత్ర మే తరువాతివాఁడై యుజ్జయినీరాజ్యంబుననున్న యతఁడా మాలవశకము ను సంపూర్ణముగా వ్యవహరించుకొనుచుండి యావరాహమిహిరునకు మి త్రుఁడో శిష్యుఁడోయైయుండి కొంచెమించుమించుగా విక్రమాదిత్యునిఁ గూడ నతిబాల్యమునఁ జూచినవాఁడేయైయుండి విక్రమార్కశకమనునర్థ మునందే శాకపదమును బ్రయోగించియుండుననిమాత్రము తలంచి యా శాకపదమునకు మాలవశకమనియర్థమేల చెప్పరాదు? అట్లు చెప్పినయెడల ౫౮౭ లో గతించిన వరాహమిహిరునకును, నతనిపోషకసమకాలికులగు విక్రమాదిత్యకాళిదాసులకును నడుమ ౯౧ సంవత్సరములు వారితలంపు

నకుభంజకంబగు వ్యవధానముండెననీ వారెఱుంగరా? కావునఁ బైశాకపదమునకీరెండుశకములు నర్థముగాక శ్రీహర్షజీవితములో వ్రాసినట్లుగాఁ క్రీ॥ పూ॥ ౫౭ లోఁ బ్రారంభింపఁబడిన శకకాలమే యర్థమనియు, నికారణంబునఁ గాళిదాసునాఱవశతాబ్దములోనివాఁడని నిర్ణయింపఁగూడదనియు నాలోచింపవలసియున్నది.

మఱికొందఱు ౩౯౫ లో శకాదులనుజయించి విక్రమాదిత్యబిరుదమొందిన రెండవచంద్రగుప్తునినాఁటివాఁడు కాళిదాసని వ్రాసినదాని నిదిమిక్కిలి నిరాధారంబని కాళిదాసవిక్రమార్క కాలనిర్ణయకర్తలెల్లరు నిర్వచించియున్న నదికూడ విక్రమార్క కాళిదాసాదుల నాఱవశతాబ్దములోఁజేర్చిన కోరూరుసిద్ధాంతము సంశయాస్పదమనుటకుఁజాలును. అయిననేది యింతమందిని భ్రమపెట్టుచుండె నట్టికోరూరుయుద్ధమునకొక్కయాల్బరూనిమాటతక్క వేఱొక్కసాక్ష్యమేదియుఁ గనుపడనందుననిది విశ్వసింపఁదగినదికాదని యెల్లనవీనచరిత్రకర్తల యభిప్రాయము లేకీభవించుచున్నందుననిఁక దీనిపైవాదములు విమర్శింపక యితరాభిప్రాయములంగనుఁగొనెదము.

తమయాశయంబునకుఁగొందఱు వ్రాతల నాధారముగాఁదీసికొని కాళిదాసు బాణునకు సమకాలికుఁడో కొంచెముపూర్వుఁడో యైయుండునను నభిప్రాయముమనస్సులోనుంచుకొని యతని నాఱవశతాబ్దంబుతుదిభాగంబునఁజేర్చి రఘువంశపీఠికలో వ్రాసిన శ్రీనందర్గికారుల ప్రమాణంబులముందుగా విమర్శింపవలసియున్నది,

క్రీ॥ శ॥ ౬౩౪ లో ద్వితీయపులికేశిని వేశితంబగు నైహోలశాసములోనున్నదని „యేనాయోజిన వేఽశ్మ స్థిరమర్థవిధౌ వివేకినాజిన వేశ్మ, సవిజయతాం రవికీర్తిః కవితాశ్రిత కాళిదాసభారవికీర్తిః॥” అనుశ్లోకమునుదాహరించుటవలన భారవి కాళిదాసులు సమకాలికులై పైశాసన

కాలముననుండియుందురని వారియభిప్రాయమైనట్లు కనుపడుచున్నదిగాని వారుపైశ్లోకమునకర్థము వివరించియుండకపోవుటచూడఁగా లోకప్రసిద్ధుఁడగు మనకాళిదాసునకాపద్యార్థము సంబంధించదని వారికే సంశయముకలిగినట్లు తోఁచుచున్నది. ఆహా! యీశ్లోకము యమకప్రధానమై క్లిష్టార్థంబై యెవనిఁగూర్చి వెడలెనో వానివిక్రమౌదార్యములం దెల్ప నిరుపయోగంబై కాళిదాసువిక్రమాదిత్యునాదరణపాత్రుఁడను నెల్లవిమర్శకచరిత్రకర్తలయభిప్రాయంబునకును ధన్వంతర్యాదికవులకు సమకాలికుఁడను చాలమంది యాశయంబునకును భంజకంబై రవికీర్తికాశ్రితుఁడనియుభారవికి సమకాలికుఁడనియు నెవ్వరు నెపుడు నెఱుఁగని నూతనవిశేషముం దెల్పునట్లొకవిధముగా సర్థమైనదేమోకాని, కాళిదాసభారవికవులకీర్తివంటికీర్తిగల రవికీర్తియని కీర్తివిషయమై యుపమానంబుగా యమకమునకుసరిపడినట్లుగాఁ బ్రాచీనప్రసిద్ధుఁడగు కాళిదాసును నవీనప్రసిద్ధుఁడగు భారవినిగైకొనినట్లర్థమగునది పులికేశితో నెట్టిసంబంధముగలవాఁడో తెలియఁబడని రవికీర్తివర్ణనముం దెల్పుచుఁ గాళిదాసప్రశంస నేమియుఁ జెప్పనందునఁ గాళిదాసు భారవిసమకాలికుఁడై యాశాసనకాలమున నుండియుండుననితలంచుట యాశ్చర్యకరమగును. అట్లయినయెడలఁ గాళిదాసెవరికుపమానంబుగా నుదాహరింపఁబడిన నతఁడాకాలంబునవారికి సమకాలికుఁడై యుండునని చెప్పవలసివచ్చునుగదా? ఇదియుంగాక శాకుంతలాది శైలికిని బాషాణత్రయమని ప్రసిద్ధికెక్కిన మొదటిసర్గత్రయముగలిగిన కిరాతార్జునీయముశైలికిని భాషాకాలస్థితినిబట్టి యెన్నివందలసంవత్సరములయంతరముండవచ్చునో చదువరులే యూహింపసమర్థులు. పైశాసనపద్యము విమర్శింపఁగా నీకవులనిద్దఱి నొకకాలపువారనిచెప్పుధోరణియేకనుపడదు. ఒకవేళ వారట్లుతలంచిరేమోయని మనమనుకొనిన నందలి కాళిదాసు, తత్కాలంబున జ్యోతిషస్వరశాస్త్రముల కభివృద్ధివచ్చిన

ట్లుకనుపడుటచేత— “ఆసీత్కాశ్యపవంశజో౽ర్కతనయాతీరాధివాసో ద్విజః । శ్రౌతస్మార్తవిచారసారచతురశ్శ్రీభానుభట్టస్సుధీః । తత్పుత్రో హరిభక్తినిర్మలతనుర్జ్యోతిర్విదామగ్రణీః । శ్శాస్త్రం శత్రుపరాభవాఖ్యమకరోచ్ఛ్రీకాళిదాసః కవిః ॥” అనుపద్యమువలనఁ దెలియఁబడు శత్రుపరాభవశాస్త్రకర్తయగు మఱియొకకాళిదాసైనా నుండవచ్చునుగాని రఘువంశాదికర్తయు నవాజ్మనసగోచరపిత్రుగోత్రనివాసుఁడు నగుమనకాళిదాసు కాఁడని ధ్రువముగానమ్మవచ్చును. మఱియుఁ జైశాసనమును స్థాపించిన కర్ణాటమహారాష్ట్రదేశపాలకుఁడగు నారెండవపులికేశి ౬౩౦ లో నుజ్జయినీరాజగు హర్షవర్ధనునినోడించెనని చరిత్రలవలనఁ దెలియుటచేఁ క్రీ॥ ౭ వ శతాబ్దంబు మొదటనున్న హర్షవర్ధనుని యాశ్రయియగు బాణభట్టుఁడీషద్ద్వేషమ్ముగాఁ దననాఁటివాఁడు తనశత్రుపక్షమువాఁడు నిరుపమానకావ్యకర్తయు నగుకాళిదాసునెడ నసహనపడుటకుమాఱుగా హర్షచరిత్రలో— “నిర్గతాసు నవా కస్య కాళిదాసస్య సూక్తిషు । ప్రీతిర్మధురసాంద్రాసు మంజరీష్వివ జాయతే ॥” యనియత్యుదాత్తముగావర్ణించుటనెన్నటికి సంభవింపదని యెల్లరకుం దెలియుచుండుటచేఁ జైశాసనములోనివాఁడు మనకాళిదాసేకాకపోవలెను. లేదా? ఘనకీర్తికై ప్రాచీనకవులలో సుప్రసిద్ధుఁడగు నతఁడట్లుపమానంబుగా గ్రహింపఁబడియుండవలెనని తెలియుటయేకాక మనకాళిదాసప్పటికి మిక్కిలిప్రాచీనుఁడనికూడఁ దెలియుచున్నది.

క్రీస్తుపూర్వము ప్రథమదశయనియుఁ గ్రీస్తుశకము మొదలుగా నా అవశతాబ్దమువఱకు మధ్యమదశయనియు నప్పటినుండి యున్నతదశయనియు సంస్కృతభాషకు మూఁడుదశలనుగల్పించి చకారనిశ్శైలిలోఁ గావ్యములువ్రాసినకాళిదాసు భాషయొక్కయున్నతస్థితికాలమున విక్రమాదిత్యునితో నుండవచ్చునని వ్రాసిన మేక్సుముల్లరు నభిప్రాయంబునుగూడ

శ్రీనందర్గికారులు తమశాసనంబునకనుగుణంబుగా గ్రహించిరిగాని మే.
క్సిముల్లరుచెప్పినభాషాస్థితులు స్థూలదృష్టితోఁజూచిచెప్పినవిగాని సూక్ష్మ
పరీక్షతోఁ బరిగణించినవిగావనియు భాషకుచ్చనీచస్థితులెడనెడఁగొన్నివే
లయేండ్లనుండియే క్రమముగా వచ్చుచున్నవనియు వారుతలంచిన భాషా
మధ్యమదశలోఁగూడ గ్రంథంబులువెడలకుండఁగలేవనియుఁ బూర్వోక్తక
వితాశైలులంబట్టికూడఁ గాళిదాసకవిత, యామధ్యస్థితిప్రారంభకాలము
నకే తగియుండుననియు డాక్టరుపీటర్సను బహులరుమొదలుగాఁగలవా
రువ్రాయుటచే దీనితోఁగూడ నైహూలశాసనప్రమాణముగూడదుర్బల
మగుచున్నది.

మఱియు దిఙ్నాగాచార్యకాళిదాసులనుగూర్చి కింవదంతిగాఁ బం
డితపరంపరాయత్తమై వచ్చుచున్నయొకకథను బౌద్ధతార్కికులైన యా
ర్యాసంగవసుబంధులవృత్తాంతమును బొందుపఱిచి మనకాళిదాసాఱవ
శతాబ్దములోనివాఁడనిధ్రువపఱిచిన యింకొకప్రమాణమునుగూర్చి చర్చిం
పవలసియున్నది.

‡ క్రీ॥ పూ॥ ౩౫౯ లో నైనబుద్ధనిర్వాణమునకుఁ బిదప ౯౦౦
సంవత్సరములయినతరువాతననఁగాఁ క్రీ॥ శ॥ ౫౨౧ లో నార్యాసంగుఁడు
వసుబంధువుననియిద్దఱుబౌద్ధతార్కికులున్నట్లును వారియొద్ద దిఙ్నాగా
చార్యుఁడు ప్రమాణాదిశాస్త్రములఁజదివినట్లును టిబెట్టుదేశస్థుఁడగురత్న
ధర్మరాజు భగవద్బుద్ధజీవితములోవ్రాసినవాక్యమును, మేఘసందేశము
పదునాల్గవశ్లోకంబుననున్న “ స్థానాదస్మాత్సరసనిచుళాదుత్పతోదఙ్ము
ఖః ఖం దిఙ్నాగానాం పథిపరిహరన్ స్థూలహస్తావలేపాన్ । ” అనుదా
ని వ్యాఖ్యానమున ధ్వన్యర్థముగాఁ గాళిదాసునకు నిచుళుఁడను నొకమి

‡ బుద్ధనిర్వాణము క్రీ॥ పూ॥ ౪౭౭ లో జరిగినట్లిటీవలివారు శాసనాదులవల
నఁ గనుఁగొనియున్నారు.

త్రుఁడును దిఙ్నాగుఁడను నొకశత్రువును గలిగియుండ రని మల్లినాథసూరి వ్రాసిన వాక్యమును గలిపి యార్యాసంగవసుబంధులకు శిష్యుఁడగు నాదిఙ్నాగాచార్యుఁడే మేఘదూతలో నుపాలంభింపఁబడిన యాదిఙ్నాగుఁడనియుఁ గావున నాతనికి సమకాలికుఁడైన కాళిదాసాఱవశతాబ్దంబు పరభాగంబుననుండుననియు నిర్ణయించిరి. కాని యిట్లు లోకమును భ్రమపెట్టిన మల్లినాథసూరి ప్రమాదంబునకు నిదానంబగు దిఙ్నాగకాళిదాసుల వివాదంబు నిజస్థితి యీ క్రిందివిధముగాఁ దెలియనగును.

ఆర్యాసంగవసుబంధులకు శిష్యుఁడగు దిఙ్నాగాచార్యుఁడు బౌద్ధుఁడు తార్కికుఁడు నై పేరొందిన కాలమున వెనుకనుదాహరింపఁబడిన భానుభట్టుని పుత్రుఁడును జ్యౌతిషుకుఁడు నార్యమతస్థుఁడునగు కాళిదాసను నొకకవి గలఁడు. జ్యోతిశ్శాస్త్రమున విశ్వాసము లేని యాదిఙ్నాగునకు నీకాళిదాసునకును మతభేదముచేతనే కాక శాస్త్రప్రమాణభేదముచేఁగూడ గొప్పశత్రుత్వము సంభవించియుండును. కావుననే గణకుఁడైన యీకాళిదాసకవి— "నత్వా సురాసురశిరోమణిరత్నరశ్మి। చిత్రీకృతాంఘ్రియుగళం హరిమాదిదేవం। శ్రీకాళిదాసగణకస్స్వరశాస్త్రసారం వక్ష్యామ్యహం ప్రబలశత్రుపరాభవాఖ్యం॥" అను శ్లోకమువలన శత్రుపరాభవమను పేరుగల స్వరశాస్త్రగ్రంథమును రచించినట్లు కనుపడుచున్నది ఇది నిజస్థితియై యుండఁగాఁ గాలక్రమమునఁ గర్ణపరంపరాయత్తమై వచ్చుచున్న పైవృత్తాంతమును విన్నవాఁడు నాల్గుశతాబ్దముల క్రిందటి మల్లినాథసూరి "దిఙ్నాగానాం పథిపరిహరన్ స్థూలహస్తావలేపాన్।" అనుచో దిఙ్నాగపదమును జూచినంతనే దిఙ్నాగకాళిదాసుల వివాదకథను స్మృతికిఁ దెచ్చుకొని యర్థసందర్భమును బట్టి దిఙ్నాగాచార్యు నధిక్షేపించుటకుఁ దగినట్లుగా ధ్వన్యర్థము సరిపడుటచే శత్రుపరాభవశాస్త్రంబు నెఱుంగక కాళిదాస నామసామ్యంబునఁ బ్రమాదపడి మనమహాకవి కాళిదాసునకు

దిఙ్నాగాచార్యుఁడను నొకశత్రుఁడు గలఁడని మొదట వ్రాసెను. పిదప నిప్పుడు రత్నధర్మరాజు వ్రాఁత ననుసరించిన కొందఱు విమర్శకులు కాళిదాసు నాఱవశతాబ్దములోఁ జేర్చుతమయభిప్రాయంబున కనుగుణంబుగా మల్లినాథసూరి వ్రాఁత నాధారంబుగాఁ జేసికొనిరి. కాని యీ దిఙ్నాగాచార్యునకాఱు వందలయేండ్లు వెనుక నున్న మనకాళిదాసు సమకాలికుఁడని యూహించుట యసంగతమనియు, మేఘమాతలోనున్న దిఙ్నాగపదము వర్ణసామ్యంబున ధ్వన్యర్థకమై దిఙ్నాగాచార్యపరముగుటకనుకూలముగానుండుటచే నట్లు వ్రాసినమల్లినాథసూరి యాలోచనంబు ప్రామాదికంబనియు ౬ వ శతాబ్దములోని దిఙ్నాగాచార్యునకు శత్రువగువాఁడు గణకుఁడైన కాళిదాసనియు నిరాక్షేపముగా విశ్వసింపవచ్చును. దీనినే మిక్కిలి పరిశీలించి వ్రాసిన ప్రొఫెసరు ఆప్టే మొదలగువారియభిప్రాయముగూడ ధ్రువపఱచుచున్నది.

మూలగ్రంథమగు రామాయణములో నెక్కడను వర్ణింపఁబడని హూణరాజులను రఘువంశములో వర్ణించుటచూడఁగాఁ గాళిదాసు పంజాబు కాశ్మీరరాజ్యములలో హూణులుండుటయుఁ గ్రీ॥ ౫౩౨ ప్రాంతమున హూణరాజగు మిహిరకులుని యశోధర్మబలాదిత్యులోడించుటయు నెఱిఁగియుండుననిదోఁచుచున్నది. కావున నతఁడు క్రీ॥ ౬ వ శతాబ్దములో నుండునని వ్రాసిన కె. బి పాఠకులయభిప్రాయము, ౧. మహాభారతములోని హూణరాజవర్ణనము చూడి కాని క్రీ॥ పూ॥ ౩ వ శతాబ్దము మొదలుగాఁ గ్రీ॥ మొదటిశతాబ్దముకడపటివఱకుఁ బూర్వహిందూదేశమునకు మిక్కిలి దగ్గఱగానున్న బ్యాక్ట్రియాలో హూణులు రాజ్యము చేయుట నెఱింగి కాని కాళిదాసు రఘువంశమున హూణుల వర్ణించియుండు" నను ప్రొఫెసరు ఆప్టిగారి యభిప్రాయంబున ఖండింపఁబడుటచేఁగూడఁ గాళిదాసాఱవ శతాబ్దములోనివాఁడు కాఁడని తేలుటయేకాక పూర్వోక్తవిధముగా నితఁడు క్రీ॥ పూ॥ ౫౬ లోనివాఁడని స్పష్టపడుచున్నది.

ఇట్టియు మహాకవిమూర్ధన్యుఁ డగు కాళిదాసు పరకవితాఛాయ ననుసరించెననుట విశ్వాసార్హముకాకుండుటచేతను, కవియశస్సుఁగోరని సుజ్ఞానియై పూజ్యుఁడగుబుద్ధునియందలిభక్తిచే నతనిచరితముమాత్రము వ్రాసిన యశ్వఘోషుఁడు కాళిదాసకవితాఛాయననుకరించెననుట నింద్యముకాకుండుటచేతను, సవిమర్శముగా బుద్ధచరితముచదివినవారికెల్ల నందంచు రఘువంశాదికావ్యంబులలోని వర్ణనాభిప్రాయంబులయనుకరణము సరిగాఁగనుపడుటచేతను గ్రీ॥౭౮ ప్రాంతఁబున నున్నయశ్వఘోషుని కంటెఁ గాళిదాసుప్రాచీనుఁడైనట్లుకనుపడుచున్నది. డాక్టరు పీటర్సనుకూడనిట్లేయభిప్రాయపడి కాళిదాసు క్రీస్తుశకము౧కుదగ్గఱివాఁడై యుండునని వ్రాసెను.

డాక్టరుభౌదాజీపండితులు తమకాళిదాసోపన్యాసమున నుదాహరించిన జైనపండితుఁ డగు మేరుతుంగాచార్యునిపాతావళిలోని యీక్రింది వాక్యములుగూడ నితనికాలనిర్ణయమునకాధారములగుచున్నవి.

“నభోవాహనునితరువాత గర్దభిల్లుఁడుజ్జయినిని ౧౩ సంవత్సరములేలెను. అతఁడు కాలికాచార్యునిచెల్లెలగు సరస్వతినవమానపఱిచినందున నాయాచార్యుఁడు కినిసి శకులను రావించి గర్దభిల్లునోడింపఁజేసియాస్థానమునవారినినిలిపెను. ఆశకులు ౪ వత్సరములుజ్జయినినేలిరి. పిదప గర్దభిల్లునికొడుకు విక్రమాదిత్యుఁడాశకులనుజయించి రాజ్యముసంపాదించి తనపేరవిక్రమ (సంవతు) శకమునుస్థాపించెను. ఈశకస్థాపనము వీరనిర్వాణానంతరము ౪౭౦ సం॥లకు జరిగినట్లుగానున్నది. ఆవిక్రమాదిత్యుఁడు నిరుపమానపరాక్రమశాలియై భూదేవేంద్రుఁడన ౬౦ వత్సరములు రాజ్యముచేసెను. తరువాతనాతనిపుత్రుఁడగు వీరచరితుఁడు లేక ధర్మాదిత్యుఁడు.

౪౦ ఏండ్లు ప్రభుత్వమొనరించెను. అతనికిఁబిదప భైల్లుఁడు, నైల్లుఁడు, నాహడుఁడు నను మువ్వురుక్రమముగా ౧౧, ౧౪, ౧౦ వర్షములుజ్జయిని నేలిరి అటుతరువాత శాలివాహనశకమువచ్చినది " అని పాఠావళిలోనున్న వాక్యములనుబట్టిచూడఁగాఁ క్రీ॥ ౭౮ లో వెడలిన శాలివాహనశకమునకుఁ బూర్వము ౧౩౫ సంవత్సరములక్రిందటనఁగాఁ క్రీ॥ పూ॥ ౫౭ లో విక్రమాదిత్యుఁడుజ్జయిని నేలినట్లు నతఁడు తనపేరశకమునిలిపినట్లును దెల్లమగుచున్నది ఈశకకాలమునే పెక్కండ్రు ౫౬ అనివ్యవహరించుచుండిరి దీనిచేఁగూడఁ క్రీ॥ ౫౪౪ లోని కోరూరుయుద్ధమునకుఁబూర్వము విక్రమశకవ్యవహారము లేదనువారివాదముతో మిగిలిన చిన్నవాదములన్నియునడుగంటుటయేకాక విక్రమ (మాలవ) శకకర్తయు ననన్యసామాన్యపరాక్రముఁడు కవితాపోషకుఁడునగు విక్రమాదిత్యుఁడు క్రీ॥ పూ॥ ౫౬ లోనుండెనను వారివాదములెల్ల నిరంకుశముగాఁ దలయెత్తుచున్నవి. కావునఁగాళిదాసుని జ్యోతిర్విదాభరణములోని నవరత్నపద్యమందలి కవిరత్నములచే నలంకృతుఁడగు ధరావరశిరోరత్నమా విక్రమాదిత్యుఁడేయనియు నాతనికిఁ బ్రాణమిత్రుఁడై మహాకవి కాళిదాసుఁ డాకాలముననుండెననియు నిస్సంశయముగా విశ్వసింపవచ్చును. "ఈవిషయంబున జ్యోతిర్విదాభరణము కాళిదాసుచేసినదికాదని కొందఱుతలంచుచుండిరిగాని, „ రూమదేశప్రభువునుజయించినవాఁడును, శంక్వాదిపండితులను, ఘటకర్పరాదికవులను వరాహమిహిరాదికాలతంత్రకవులను, బోషించువాఁడు నుజ్జయినీచక్రవర్తియు నగువిక్రమాదిత్యునిసభలోనివాఁడు విక్రమార్కునిస్నేహితుఁడును రఘువంశాదికావ్యకర్తయునగు కాళిదాసుఁడు కలియుగము ౩౦౬౮ (అనఁగాఁక్రీస్తుపూర్వము ౩౪) వ సంవత్సరమున నీజ్యోతిర్విదాభరణమును రచించె " నని దాని ౨౨ వయధ్యాయములోఁ గాళిదాసువ్రాసికొనిన

ష్టున్న § శ్లోకములవలనఁదప్పక మనకాళిదాసే క్రీ॥ పూ॥ ౩౮ లో నీగ్రంథమును రచించియుండునని ప్రబలాధారమాగ్రంథమువలననే కనుపడుచున్నది. మఱియు “ మత్వా వరాహమిహిరాదిమతైరన్యైః ” త్రిఖేందుభిః (౧౦౩) విక్రమభూపతేర్మితే శాకేన్వితీహ క్షయమాసకోభవేత్ ॥ అనియు, ౧-౮ అధ్యాయములలో నున్నవచనములంబట్టి విక్రమశకము ౧౩ లో వరాహమిహిరుఁడుపోయిన వెనుకనే యీగ్రంథముపుట్టియుండునని యు, ఈవిక్రమశకమున ౧౦౩ వ సంవత్సరమున నొక క్షయమాసము రాఁగలదనియుండుటచే నంతకంటెఁదప్పక పూర్వమేయుండవలసినయీ గ్రంథముననుసరించి యీకాళిదాసవిక్రమాదిత్యులు క్రీ॥ పూ॥ ౫౬ లో నివారనుట నిశ్చయమనియుఁ దేలుచున్నది. ఒకవేళ “ ఇదికాళిదాసుచేసినదిగాదు. ఎవఁడోరచించి యీతనిపేరుపెట్టియుండును ” అనికొందఱు తలంచినను నిదికాళిదాసవిక్రమాదిత్యులకాలము నెఱింగినయొకకవిరచించిన జ్యోతిషగ్రంథముగాని చాటుపద్యసంగ్రహముగాదని యీగ్రంథ

---

§ యోరూమకేశాధిపతిం శకేశ్వరం జిత్వా గృహీత్వోజ్జయినీం మహాహవే ।
ఆనీయ సంభ్రామ్య ముమోచ తంత్వహో శ్రీవిక్రమార్కస్సమసహ్యవిక్రమః ॥
శంక్వాదిపండితవరాః కవయస్త్వనేకే జ్యోతిర్విదస్సమభవంశ్చవరాహపూర్వాః ।
శ్రీవిక్రమార్కనృపసంసది మాన్యబుద్ధిస్తైరప్యహం నృపసఖాకిల కాళిదాసః ॥

కావ్యత్రయం సుమతికృద్రఘువంశపూర్వం ।
పూర్వంతతస్సనృతిహితం శ్రుతికర్మవాదం ।
జ్యోతిర్విదాభరణకాలవిధానశాస్త్రం ।
శ్రీకాళిదాసకవితో హితతోబభూవ ॥

వర్షైస్సింధురదర్శనాంబరగుణైః (౩౦౬౮) యాతే కలౌ సమ్మితే ।
మాసే మాధవసంజ్ఞికేచ విహితో గ్రంథక్రియోపక్రమః ॥
ధన్వంతరిక్షపణకామరసింహశంకు వేతాలభట్టఘటకర్పరకాళిదాసాః ।
ఖ్యాతోవరాహమిహిరోనృపతేస్సభాయాం రత్నానివైవరరుచిర్నవవిక్రమస్య ॥

ముగనినయెల్లవారికిఁ దెలియుచుండుటచే నందలికవిరత్నపద్యము నేమియు నాధారములేకుండఁగా నూరక కట్టుకథయని పుక్కిటిపురాణమని త్రోసి వేయువారిమాటలఁ బాటింపక నవకవిరత్నభూషితుఁడగువిక్రమార్కుఁడితఁడేయనియు నమ్మఁదగియున్నది.

మఱియుఁ గాళిదాసును క్రీ॥ పూ॥ ౫౬ లోఁ జేర్చిన డాక్టరుభాదాజీమొదలుగా నొకరిద్దఱుకొన్నియేండ్లు కాశ్మీరరాజుగానున్న మాతృగుప్తుఁడే యీకాళిదాసని భ్రమపడిరిగాని రాజతరంగిణినిబట్టి యతఁడు వేఱొకకవియని తెలియఁబడుటచేత నేకాక, క్షేమేంద్రుఁడుతనయౌచిత్యవిచారచర్చలో మాతృగుప్తునిదనియుఁ గాళిదాసునిదనియు నాయాసందర్భముల వేఱువేఱుగా శ్లోకంబులనుదాహరించుటచేఁగూడఁ గాళిదాసు మాతృగుప్తునికంటెనన్యుఁడని ధ్రువమగుచున్నది.

మఱియుఁ బైకాలమును స్థిరపఱుప శాకుంతలనాటకమునుండి యొక్కయుదాహరణమునుజూపి యింతటితోనితని కాలనిర్ణయంబునుముగించుచున్నాఁడను. శాకుంతలమాఱవయంకములో రత్నాంగుళీయకముతోఁబట్టుపడిన ధీవరునిప్రసక్తిలోఁ జోరునకుమరణదండనము వైధమగునట్లు చెప్పఁబడినది. అనపత్యుఁడై మృతినొందిన ధనమిత్రునకు భార్యయున్నను నతనియర్థంబునకు రాజేకర్తయైనట్లు వచింపఁబడినది. చోరదండనవితంతుకర్తృత్వంబులయెడదారుణముగానున్న యీరెండాచారములును గాళిదాసకాలంబున మన్వాపస్తంభవసిష్ఠస్మృతులు మిక్కిలి వ్యవహారములోనున్నట్లు చెప్పుచున్నవి. ఈపైధర్మసూత్రములు బృహస్పతిశంఖయాజ్ఞవల్క్యాదిస్మృతులలోఁ గడుమార్పును జెందుటఁజూడఁగాఁ క్రీస్తుమొదటిశతాబ్దంబులోని బృహస్పతిస్మృతికంటె శాకుంతలనాటకమేప్రాచీనమైనట్లు తేలుచున్నది.

‡ ఈయభిప్రాయంబునే ప్రొఫెసరుఆప్టిగారు మిక్కిలి నొక్కి వక్కాణించిరి. కావున సర్వవిధములఁ బైయెల్లవిమర్శకులయభిప్రాయముం బట్టి కాళిదాసు విక్రమాదిత్యునియాస్థానమందలివిద్వత్కవిరత్నమై (ధావక) ఘటకర్పరాదులకు సమకాలికుఁడై క్రీ॥ పూ॥ ౫౬ మొదలుగాఁ గ్రీస్తుశకప్రారంభమువఱకునున్న మధ్యకాలంబున జీవించియుండునని నాయభిప్రాయము.

మహాకవికాళిదాసప్రశంస.

హిందూదేశకవితారహారంబునకు నాయకమణియగు నీమహాకవినిజచరిత్ర మనకేమియుఁ దెలియదు. ఈతఁడు మొదట విద్యాహీనుఁడై భార్యయుపదేశమునఁ గాళికాలయమునఁ బ్రవేశించి యాదేవినిఁ గొలిచి యామెచేఁ దననాలుకపై వ్రాయఁబడిన బీజాక్షరంబులమహిమచేఁ గవితానైపుణిఁ బడసెననునది మొదలుగా ననేకకథలీతనిచర్యలం దెల్పుచున్నవిగాని లోకములో మిక్కిలిగొప్పవానినిఁ గూర్చి యట్టియద్భుతకథలు వెడలుట స్వాభావికముగావున నవి పామరాదరణీయము లగునుగాని పండితగ్రాహ్యములు గాఁజాలవు. ఇతఁడు స్మార్తుఁడగుసారస్వతబ్రాహ్మణుఁడని యొకరిద్దఱువ్రాసిరి. రఘువంశశాకుంతలాదికృతుల మంగళాచరణశ్లోకములంబట్టి యితఁడు శివభక్తుఁడు నద్వైతమతస్థుఁడు నైనట్లుగోచరమగుచున్నది. శిప్రానదిని, మహాకాలదేవుని, ఉజ్జయినీపురంబును, జక్కఁగా వర్ణించుటచే నితఁడుజ్జయినీపురనివాసుఁడనియు, రాజ్యంబును, రాజలక్షణంబులను, రాజసభలను, సానుభవముగా వర్ణించుటచేనితఁడు విక్రమాదిత్యపూజితుఁడనియు, హిమాలయాదిపర్వతంబులను, రఘుమహారాజుదిగ్విజయయాత్రను, గంగాదిమహానదులను, గాశ్మీరైకస్థితజీవకుంకుమ

‡ శ్రీ, రామచంద్రకాళే శాకుంతలపీఠిక.

పుష్పంబును సవిమర్శముగా వర్ణించుటచూడఁగా నీలోకజ్ఞుఁడుస్వయము గాఁ బ్రాచీనోత్తరహిందూస్థానమంతయుఁ జూచినవాఁడనియు ధ్రువమగు చున్నది.

ఇతఁడు సంస్కృతవాఙ్మయంబున సర్వజ్ఞుఁడనుటకంటె శ్రుతిస్మృతిశాస్త్రపురాణాదులను జదివినవాఁడనుట స్వభావోక్తిగాదు. పైయెల్లవిషయంబులకుఁ గ్రమముగా నుదాహరణములఁ జూడఁగలము. ఈతనికావ్యములంబట్టి విశేషవిత్తవంతుఁడనికాని గర్భదరిద్రుఁడనిగాని మనమేమియు గ్రహింపఁజాలముకాని, మహదాశ్రయుఁడగుటచేనితఁ డుదారహృదయుఁడై నిర్విచారముగాజీవించినట్లుమాత్రముతోఁచకమానదు. ఈతనిప్రవర్తనముమిక్కిలిపరిశుద్ధమై యిప్పటికిప్పటికినిగూడ నెల్లరకు ననుకరింపఁదగినదనుటకు శాకుంతలపంచమాంకములోని "అనిర్వర్ణనీయం పరకళత్రం" పరభార్య చూడఁదగినదిగాదను నొక్కవాక్యముచాలును. ఈవిద్వత్కవిపుంగవుని కవిత్వపాండిత్యమహిమాతిశయంబుపారంబుగానక యనేకులీక్రిందివిధముగాఁ బొగడియుండఁగ వానిలోఁ దగనుంగొన నేరికిశక్యము? ఈతనికావ్యంబులకుఁ గల్పాంతస్థాయినియగు సంజీవినీవ్యాఖ్యవ్రాసిన మహామహోపాధ్యాయమల్లినాథసూరి— "కాళిదాసగిరాం సారం కాళిదాసస్సరస్వతీ। చతుర్ముఖోఽథవా సాక్షాద్విదుర్నాన్యేతుమాదృశః॥" అనియు, మీమాంసాశాస్త్రకర్తయగు భట్టపాదుఁడు—"కవయః కాళిదాసాద్యాః కవయో వయమప్యమీ। పర్వతే పరమాణౌచ పదార్థత్వం వ్యవస్థితం॥" అనియు, కొండొకప్రాచీనాలంకారికుఁడు—"తస్మాదాలోచితాశేషలోకశాస్త్రేణ ధీమతా। కర్తవ్యం కాళిదాసాదేః కావ్యానాం పరిశీలనం॥" అనియు, నొకానొకసరజ్ఞుఁడు— "కాళిదాసకవితా నవం వయో। మాహిషం దధిసశర్కరం పయః। ఏణమాంసమబలాచకోమలా। సంభవంతు మమ జన్మజన్మని॥" అనియు, గోవర్ధనాచా

ర్యుఁడు—"సాకూతమధురకోమలవిలాసినీ కంఠకూజితప్రాయే। శిక్షా
సమయేఽపి ముదే రతలీలా కాళిదాసోక్తిః॥" అనియు, నింకొకయర్థా
ర్థవాది—"పురాకవీనాం గణనాప్రసంగే కనిష్ఠికాధిష్ఠితకాళిదాసా।
అద్యాపి తత్తుల్యకవేరభావా దనామికా సార్థకనామధేయా॥" అని
యు నింకనుబలువురు పలుతెఱంగులనీతనిఁ గొనియాడిరని విని కనియుం
టిమి. ఈలోకోపకారిరచించినవని లోకమునఁ బెక్కు గ్రంథములు కనుప
డుచున్నవిగాని వానిరచనాక్రమముమాత్రము సరిగాఁదెలియకున్నది. అ
యినను శైలినిబట్టి యొకదానితోనొకటిసరిచూడఁగా ఋతుసంహారము
కుమారసంభవము, మాలవికాగ్నిమిత్రము, విక్రమోర్వశీయము, మేఘ
దూత, శాకుంతలము, రఘువంశము, ననుకృతులీతఁడు క్రమముగా రచిం
చియుండునని యెల్లవిమర్శకులంగీకరించియున్నారు. శ్రుతబోధ, శృంగా
రతిలకము, శృంగారరసాష్టకము, సేతుబంధము, జ్యోతిర్విదాభరణము
ననునైదుకావ్యములకర్తృత్వము నీకాళిదాసునకారోపింపఁబలువురుసంశ
యించియుండిరి. ఇఁకనీతనిపేరనేయున్న కర్పూరమంజరి, శ్యామలాదం
డకము, పుష్పబాణవిలాసము, ప్రశ్నోత్తరమాల, కుంతేశ్వరదౌత్యము,
రాక్షసకావ్యము, నవరత్నమాల యనునివి మనకాళిదాసువ్రాసినవిగావ
ని కొందఱునిశ్చయించియున్నారు. ఎల్లకవితాలక్షణంబులలోను గొంచె
ముకొంచెముగా ఋతుసంహారాదులనుసరివచ్చుటచే సంశయాస్పదము
గానున్నయైమకృతులీకాళిదాసు చేసినవేయని యూహింపదగిన నామూ
లాగ్రమొక్క విధముగా సుబోధకంబై ప్రవాహరూపంబగు మృదుమధుర
శైలికిని గీర్తికిని నించుకయైన రఘువంశాదులఁబోలకుండుటచేనివి యీ
కాళిదాసునవియగునా కావాయని సంశయింపఁదగినవేయగుటచేతను, సే
విషయంబునను మేఘదూతాదులతోఁ బోలకుండుటచేఁ గర్పూరమంజ
ర్యాదులీతనివిగావని నిశ్చితంబగుటచేతను, మొదటియేడుకావ్యములే

యీకవిరచించినవని మనమునువిశ్వసింతము. వానిలో ఋతుసంహారము కూడ మిగిలినవానితోఁబోల్చినయెడల నీతనిది కాదేమో యనుటకుం దగినట్లుగానున్నదిగాని యది బాల్యప్రయత్నమగునను వారిమాటల విశ్వాసముంచి పరిశీలించితిమేని సుకవితాసుందరి, ఋతుసంహారమున బాలయై కుమారసంభవంబున ముగ్ధయై మాలవికాగ్నిమిత్ర విక్రమోర్వశీయంబులమధ్యయై మేఘదూతరఘువంశశాకుంతలంబులఁ బ్రౌఢయై యీడై జోడై యన్వర్థంబగు నిర్జరవాణీసంజ్ఞంబడసి యీకాళిదాసకవిబ్రహ్మతో బిన్నటనాఁటనుండియు విహరించియుండెనని యూహింపఁగడంగుదుము.

శృంగారరసప్రధానంబై గ్రీష్మాది షడృతుధర్మంబులబోధించుచు నూటనలువదిమూఁడుశ్లోకంబులతో నలరారుచున్న ఋతుసంహారమొక నాయికకు నాయకుఁడు చెప్పినట్లుగానున్నది. ఇందు సార్వత్రికముగా స్త్రీవర్ణనంబును దత్తత్కాలానుగుణంబుగాఁ బశుపక్షితరులతాపుష్పాదివర్ణనంబులును గలవు ఇది నిర్దుష్టంబైనను, విచిత్రకల్పనాలంకారరమ్యంబై పాఠకులకత్యాదరముగలిగించునదిగాకుండుటచే నీతనిప్రథమకృతియనవలసి వచ్చినది. ఇందుండియొకపద్యము నుదాహరించెదను.

‡ "స్త్రీణాం విహాయ వదనేషు శశాంకలక్ష్మీం ।
కామంచ హంసవచనం మణినూపురేషు ।
బంధూకకాంతిమధరేషు మనోహరేషు ।
క్వాపి ప్రయాతి సుభగా శరదాగమశ్రీః ॥"

కుమారసంభవము హిమవంతునికిఁ బార్వతిజన్మించుటయు నామెనీశ్వరుండు పరిణయంబగుటయు నతనికిఁ గుమారస్వామిజనించుటయు

---

‡ శరత్కాలలక్ష్మి చంద్రకాంతిని గాంతలమోములందును, అంచలపలుకులను బడఁతులయందెలయందును, బంధూకపుష్పశోభను వెలదులక్రేవిపెదవులయందును [illegible]

నతఁడు తారకాసురుని సంహరించుటయు ననుకథాభాగంబున శివపద్మపురాణములలోని గాథలననుసరించి యతివిచిత్రకల్పనవర్ణనములతో నున్న పదియేడుసర్గల కావ్యము. ఇందు మొదటి పదియేడుశ్లోకంబులలోనున్న హిమాలయవర్ణనము చూడఁగా దానియౌన్నత్యము నందలి గంగానదియుత్పత్తిని, దానదీపములవలెఁ బ్రకాశించు నోషధులను, నందలి వృక్షమృగవిశేషంబులను గాళిదాసు స్వయముగాఁ జూచినవాఁడని. తెలియుచున్నది. మొదటిసర్గలోని పార్వతీయౌవనవర్ణనంబును నెనిమిదవసర్గలోని శివసమాగమవర్ణనంబును గూఢశృంగారరసమర్యాదనునీతిపథంబు నతిక్రమింపక యుక్తపదప్రయోగహృద్యంబులై శ్రావ్యంబులగుటయేకాక యాతనికవితాగౌరవమును వేనోళ్లఁ జాటుచున్నవి. ఇందులకు— „ఏతావతా నన్వనుమేయశోభి కాంచీగుణస్థానమనిందితాయాః।" (అనఁగా) తరువాతదీని నీశ్వరుఁడు తనయంకభాగమున నెక్కించుకొనుననుటచేతనే పవిత్రురాలగు పార్వతి నితంబప్రదేశమూహింపఁదగినశోభగలది యగుచున్నది యనుచో ననిర్వచనీయంబగు తత్సౌందర్యాతిశయమును వ్యంగ్యముగాఁ దెల్పు „నను మేయశోభి" పదంబును, „వీక్షితేన పరిగృహ్య పార్వతీ మూర్ధకంపనమయముత్తరం దదౌ।" సరససల్లాపంబునకై యేదోయడుగునట్టి యీశ్వరుని ప్రశ్నంబులను బార్వతీ చూపుచేతనే గ్రహించి తలయూపుటచేతనే యుత్తరము చెప్పెననుచో విహృతంబను లజ్జానుభావము స్ఫురింపఁబడుటయు, „ప్రేక్ష్య బింబమనుబింబమాత్మనః కానికాన్యపి చకార లజ్జయా।" అద్దములో ముఖమందలి నఖక్షతాదిచిహ్నములఁ జూచుకొను పార్వతి తనకుఁ దెలియకుండఁగ వెనుకఁ గూరుచున్న భర్తనీడను దనప్రతిబింబమునకు వెనుకఁ జూచి సిగ్గుపడి యేమేమో చేసెననుచో నవయువసంవరణాదిచేష్టలతిమార్దవముగా నిర్వహింపఁబడుటయు మొదలుగా ననేకోదాహరణములుగలవు. మఱియును—

నమస్త్రిమూర్తయే తుభ్యం ప్రాక్సృష్టేః కేవలాత్మనే ।
గుణత్రయవిభాగాయ పశ్చాద్భేదముపేయుషే ।
తిసృభిస్త్వమవస్థాభిర్మహిమానముదీరయన్ ।
ప్రళయస్థితిసర్గాణా మేకః కారణతాం గతః ।
జగద్యోనిరయోనిస్త్వం జగదీశో నిరీశ్వరః ।
జగదాదిరనాదిస్త్వం జగదంతో నిరంతకః ।
ఆత్మానమాత్మనా వేత్సి సృజస్యాత్మానమాత్మనా ।
ఆత్మనాకృతినా చ త్వమాత్మన్యేవ ప్రలీయసే ॥
ద్రవస్సంఘాతకఠినస్థూలస్సూక్ష్మో లఘుర్గురుః ।
వ్యక్తో వ్యక్తేతరశ్చాసి ప్రాకామ్యం తే విభూతిషు ।
త్వామామనంతి ప్రకృతిం పురుషార్థప్రదాయినీం ।
తద్దర్శినముదాసీనం త్వామేవ పురుషం విదుః ।
యోగినోయం విచిన్వంతి క్షేత్రాభ్యంతరవర్తినం ।
అనావృత్తిభయం యస్య పదమాహుర్మనీషిణః ॥

అనిసృష్టిక్రమంబును సగుణనిర్గుణబ్రహ్మలక్షణంబును దెల్పునీశ్లోకంబులు మన్వాదిస్మృతులను భగవద్గీతలను స్మరింపఁజేయుచు నౌపనిషదపురుషజ్ఞానముపదేశించుచు నాహా యీమహాత్ముఁడు విద్వద్వరిష్ఠుఁడే యని ఘోషించుచున్నవి.

ఆయాసందర్భంబులనన్నిరసములు నీకావ్యమునఁగనుపడుచున్నవి గాని నాల్గవసర్గలోఁ గరుణరసమును జివరిరెండుసర్గలలో వీరభయానకరసములును మిక్కిలివర్ణింపఁబడినవి. పతివియోగదుఃఖమోర్వఁజాలక చావఁదలంచిన రతీదేవివాక్యముగానున్న—

† "శశినాసహ యాతి కౌముదీ సహమేఘేన తటిత్ప్రలీయతే ।
ప్రమదాః పతివర్త్మగా ఇతి ప్రతిపన్నంహి విచేతనైరపి ॥"

† చంద్రునితోఁ జంద్రికయు, మేఘముతో మెఱుపును, బోవుచున్నవి. సతులు పతులననుగమింతురనుట యచేతనములకుఁగూడఁ దెలిసినదిగదా?

అనుశ్లోకము కాళిదాసకాలమున సహగమనాచారముగలదని తెలుపుచున్నది.

పార్వతీవివాహవిషయంబుననున్న " అశోచ్యాహి పితుః కన్యా సత్పాత్రప్రతిపాదితా । సుతాసంబంధవిధినా భవ విశ్వగురోర్గురుః ॥ " అనునాంగిరసవాక్యమును, శాకుంతలమందలి, " గాంధర్వేణ వివాహేన బహ్వ్యో రాజర్షి కన్యకాః । శ్రూయంతే పరిణీతాస్తాః పితృభిశ్చాభినందితాః ॥ " " అస్మాన్ సాధు విచింత్య సంయమధనా నుచ్చైః కులంచాత్మన స్త్వయ్యస్యాః కథమప్యబాంధవకృతాం స్నేహప్రవృత్తించతాం । " అను దుష్యంతకణ్వవాక్యంబులను, రఘువంశములోని యిందుమతీస్వయంవర విధిని, బరిశీలించినయెడల నీకవికాలంబునకే మనువసిష్ఠాదిస్మృతులును, నాపస్తంభాదిసూత్రములును మిక్కిలివ్యవహారంబులో నున్నవనియు, క్షత్రియులలోనున్నట్లుగా బ్రాహ్మణులలో గాంధర్వాదివివాహములు లేవనియుఁ బుత్రికకుఁదగినవరుని సంపాదించుభారమిప్పటివలెనే యప్పుడు గూడఁ దండ్రిదేయనియు, " ప్రాయేణ గృహిణీ నేత్రాః కన్యార్థేషు కుటుంబినః । " అనువాక్యమునఁ గూఁతురిపెండ్లివిషయమున భార్యయాలోచనంబే భర్తకుముఖ్యముగాఁ గావలసియుండునదియనియుఁ దెలియుచున్నది. మఱియుఁ బార్వతీవివాహమెంతయు సరసస్వభావముగావర్ణింపఁబడినది అందుండియొకశ్లోకముదాహరించెదను.

‡ " కంపేన మూర్ధ్నశ్శతపత్రయోనిం వాచాహరిం వృత్రహణం స్మితేన।
ఆలోకమాత్రేణసురానశేషాన్ సంభావయామాసయథాప్రధానం "

---

‡ అనఁగాఁ దన పెండ్లికి దేవతలందఱు రాఁగా నీశ్వరుఁడు బ్రహ్మదేవునిఁ జూచి సానందముగాఁ దలయాడించియు, విష్ణుమూర్తినిజూచి దయచేసితిరాయని యడిగియు, నింద్రునిఁజూచిచిఱునవ్వునవ్వియు, మిగిలినయమరులనొకొక్కసారికన్నులారఁజూచియు, నెవరికెట్లుతగునోయట్లు గౌరవించెనని భావము.

మేఘసందేశము. ఇదియొక యమూల్యకావ్యరత్నము. దీనిసారస్యమును బలుతెఱంగుల వెల్లడించు వ్యాఖ్యాతలు ముప్పదిమందికంటె నధికముగాఁగలరనుటకంటె దీనిఘనతను వేఱుగానుతింపనక్కఱలేదు. హనుమత్సందేశమును మనస్సులోనుంచుకొని కాళిదాసీ మేఘసందేశమును వ్రాసెనని పూర్వవ్యాఖ్యాతలూహించియున్నారు. అదిసత్యమే యయినను దానికి దీనికిని సందేశముమాత్రమే తుల్యమగునుగాని మిగిలినయీతనికృతులకాధారములగు నితివృత్తములున్నట్లుగా దీని కేమూలకథయుఁ గానరాదు. కేవలకల్పితకవితాకల్పలతకాద్యఫలఁ బనఁదగునిది నూటపదియేనుపద్యముల చిన్నకావ్యమైనను భావప్రధానంబై యక్షీణరసభరితంబై సార్వజనీనంబగుచున్నది. ఈకావ్యంబున రసము విప్రలంభశృంగారము. పాకము, ద్రాక్షాపాకము. వృత్తి, కైశికి. రీతి, వైదర్భి. అలంకారము, స్వభావోక్తి. పెక్కేలని సర్వకావ్యాలంకారములకిదిగని. అనేకకవులు దీనిని బెక్కుదేశభాషలలోనికి మార్చిరనుట దీనిరుచిని, సర్వసమర్థుఁడగు మల్లినాథసూరి మేఘసందేశములోను మాఘకావ్యములోనునా వయఃకాలముగడచినదనుట దీనిభావగాంభీర్యమును బ్రకటించుచున్నవి. కుబేరునిశాపముచే భార్యావియుక్తుఁడై చిత్రకూటపర్వతమునఁ దనశాపకాలము నొక్కసంవత్సరమునుగడపుచున్న యొకానొకయక్షుఁడలకాపురంబుననున్న తనప్రియురాలికిఁ దనవార్తనెఱింగింపుమని మేఘునితోఁ జెప్పుటయను కథాభాగముగలదియగుటచే దీనికి మేఘసందేశమనుపేరువచ్చినదని కావ్యధోరణిని వ్యాఖ్యాతలయభిప్రాయంబునను నిర్వచింపఁబడుచున్నదిగాని యట్టివార్తయిచ్చియని యొకవ్యాఖ్యాతయువ్రాసియుండలేదు. దీనిపైమహాకవియగుకాళిదాసు తనయీ కావ్యోద్యమంబునకుఁ బ్రధానప్రయోజనంబగునట్టి సందేశమును దెల్పకయే కావ్యమునుసమాప్తినొందించెనా? లేక దీనిం దెల్పుచివరిభాగమునశించెనా? కాకయట్టిసందే

శమిందే మద్గ్రహంబై యుబిడియున్నదా? అనిపలుతెఱంగుల వెడలినసం దియంబుల కుత్తరముగా నుత్తరమేఘములోని నలువదిరెండవశ్లోకంబున ర్థమే యీకావ్యనిగూఢఫలంబగు సందేశమని తెలియుచున్నది. మృదుమ ధురసరసంబగు నాశ్లోకమునిందుదాహరించెదను.

"త్వామాలిఖ్య ప్రణయకుపితాం ధాతురాగైశ్శిలాయాం।
మాత్మానం తే చరణపతితం యావదిచ్ఛామి కర్తుం।
అస్రైస్తావన్ముహురుపచితై ర్దృష్టిరాలుప్యతే మే।
క్రూరస్తస్మిన్నపి నసహతే సంగమం నౌ కృతాంతః॥"

ఓప్రేయసీ! ప్రణయకలహమునఁ గోపగించినట్లున్న నీయాకార మును రాగద్రవ్యములతో ఱాతిపలకమీఁదఁ జిత్రించి నీపాదములమీఁదఁ బడినట్లుగా నాయాకృతిని జిత్రింపఁబోవునంతలోఁ బొరలిపొరలివచ్చుక న్నీళ్లచే నాదృష్టికప్పఁబడిపోయినది. అకటా! పాడుదైవము చిత్తరువు లోఁగూడ మనసమాగమమును సహింపకుండెను. అనితనభార్యనుగూర్చి యక్షుఁడు పంపఁబోవువార్తయయినట్లు తెల్లమగుచున్నది.

ఈతఁడీకావ్యమునఁ జిత్రకూటమార్గమధ్యమునందున్న పర్వతముల ను నదులను దేవక్షేత్రంబుల నీక్రిందివిధముగా వర్ణించి ప్రాచీనోత్తరహిం దూదేశస్థితిని బ్రకటించెను.

"ఓయుత్తమకులసంభూతుఁడవైన మేఘుఁడా! కుబేరశాపము వలన వియోగదుఃఖమనుభవించుచున్న నావార్త నలకాపురంబుననున్న నాభార్యకుఁజెప్పుటకై నీవు వెళ్లవలసినమార్గము నుముందుగావిని తరువాత (త్వామాలిఖ్యయనుపద్యమందలి) నావార్తనువిందువుగాక. నీవీచిత్రకూ టశిఖరమునుండి యుత్తరదిక్కుగాబయలువెడలి మాలవమను నెత్తయినక్షే త్రము నెక్కి యక్కడనుండియుత్తరముగానాషాఢమాసమునఫలించుమా మిడిచెట్లుగల యామ్రకూటపర్వతముననేగి పిదప రేవా (నర్మద) నదిని

జూచి క్రమముగా దశార్ణదేశములనుబొంది వానిరాజధానియగు విదిశాపురమునుజేరి యచటవేత్రవతీనదీజలముద్రాగి యచటికిదగ్గఱగానున్న నీచైరాఖ్యపర్వతమున నలసటదీర్చుకొని క్రమముగా వననదీతీరభూములఁదడుపుచు నిర్వింధ్యానదికిఁ బశ్చిమముగా నుత్తరదిక్కునకుఁబోవునీ కానదికిఁ దూర్పుగానున్న యుజ్జయినీపురమునకుఁబోవుట చుట్టుదారియైనను దప్పక యానిర్వింధ్య (సింధునది) మార్గమునుబట్టి యవంతిదేశములను బొంది వానిరాజధానియు శిప్రానదీతీరస్థమునగు నుజ్జయినికి వెళ్లి యాపురశోభంగని దానిసమీపముననున్న గంధవతీనదీతీరమందలి మహాకాలక్షేత్రమునుజేరి మహాకాలనాథుని సాయంతనపూజ నెఱవేర్చుకొని మరలివచ్చి యుజ్జయినిలో నారాత్రిగడపి యుదయమున నేపయనమై గంభీరానదిమీఁదుగా దేవగిరిఁజేరి యందుఁగుమారస్వామిని సేవించి బయలుదేరి చర్మణ్వతీనదినిదాఁటి బ్రహ్మావర్తదేశముసరసి యర్జునుని శరవర్షమునకుఁజోటైన కురుక్షేత్రమునుజూచి పిదప నతిరుచ్యమగు సరస్వతీజలముద్రాగి పిదపఁ గనఖలపర్వతముకద్దఱగాఁ బ్రవహించు గంగానదినడ్డముగా దాఁటి యంతహిమాలయంబుం జేరి యందలివిశేషంబులెల్లంగని యందుండి వెడలి క్రౌంచరంధ్రమునుండి యుత్తరముగాఁబోయి కైలాసపర్వతమునకతిథివై మానససరస్సుఁగని యాగిరిపైనున్న గంగాదుకూలయగు నలకానగరినిజూడఁగలవు" అనిపూర్వమేఘమున మార్గమువర్ణించి యుత్తరమేఘమున నలకాపురంబును యక్షునిగృహంబును జక్కఁగావర్ణించెను. ఇట్లుచిన్నకథాబీజమునంకురింపఁజేసి శృంగారరసముపోసి చక్కఁగాఁబెంచి యీకావ్యకల్పతరువుగాఁజేసిన యీకవి కవితాచాతుర్యమనుభవైకవేద్యము. ఇతఁడీకావ్యమున ౪౯ వ శ్లోకమున సురయనునర్థమున హాలాయను దేశభాషాపదమును బ్రయోగించెను. దీని నమరసింహుఁడుగూడ "సురాహాలిప్రియాహాలా" యనినుడివెను. మఱియు నితఁడు రఘువం

శము ౪ వ సర్గ ౬౭ వ శ్లోకమున నితరపూర్వకవులెవరును వర్ణింపని కా
శ్మీరదేశములోని సింధునదీతీరభూములలోనున్న కుంకుమపుష్పమును వర్ణిం
చెను. ఈతనిసమకాలికుఁడగు నాయమరసింహుఁడే ''అథకుంకుమం. కా
శ్మీరజన్మాగ్నిశిఖం వరం బాహ్లీకపీతనే'' యనివచించెను. పూర్వహిందూ
దేశనాగరికతకుఁదార్కాణమై శ్రావ్యమందాక్రాంతావృత్త భాసురంబై
సదభిప్రాయమంజులంబైన యీకావ్యము సంస్కృతభాషావధూటికిఁది
లకమని నమ్మఁదగినది

రఘువంశము. ఇదియాబాలవృద్ధము జగమెఱిఁగినకావ్యము. గ
ణించిన పందొమ్మిదిశతాబ్దములనడుమ నెల్లవిధముల దీనింబోలినకావ్య
మింకొకటిలేదనుట యెల్లచదువరులకు ననుభవసిద్ధముగుటచే దీనికిదియే
సాటియనవచ్చును. ఆసులభశైలి కాపదమార్దవమున కారసపుష్టి కాచి
త్రకల్పనమున కాస్వభావవర్ణనమున కాభావగ్రహణమున కాయూదిత్వ
మున కానైపుణి కాప్రౌఢిమకు జన్మభూమియగు నిఖిలలోకజ్ఞానమున కాద
ర్శముగానున్నది. దీనిపై నలువదివ్యాఖ్యానములవఱకును గలవుగాని వా
నిలో మల్లినాథసూరిసంజీవినీటీక మిక్కిలిప్రాచుర్యమును జెందియున్నది
ఉత్తమకవితాపారంగతుఁడగు శ్రీకాళిదాసు తనయేయితరకావ్యమున లేని
స్వకథనంబును బ్రౌఢకవిలక్షణంబునకన్నుగుణంబుగా నహంకారనిరాస
పూర్వకంబుగా నిందిట్లొనరించెను.

క్వసూర్యప్రభవో వంశః క్వచాల్పవిషయా మతిః।
తితీర్షుర్దుస్తరం మోహాదుడుపేనాస్మి సాగరం॥

పందొమ్మిదిసర్గలుగల యీమహాకావ్యము భాషాభివృద్ధికై పఠించుట
కేకాక పుణ్యపురుషులకథలు వినుటకును నుత్తమనాయికానాయకసత్పా
త్రలంగనుటకును రాజచరిత్రలఁదెలియుటకును జతుర్వర్గసాధనంబెఱుంగు
టకును నీతిసారంబుగ్రహించుటకును దేశకాలపాత్రవిశేషాంశంబుల నూ

హించుటకును లోకంబునను పయోగపడుచున్నది. ఈప్రబంధమున దిలీపుఁడు మొదలుగా నగ్నివర్ణునివఱకును గలసూర్యవంశరాజులగు నయోధ్యా ప్రభువులచరిత్రముఁదెల్పుచుఁ గాళిదాసు వాల్మీకి రామాయణకథను జక్కఁగా వివరించెను.

దిలీపుఁడు, రఘువు, అజుఁడు, దశరథుఁడు, రాముఁడు, కుశుఁడు, రాజాతిథి, నిషధుఁడు, నలుఁడు, నభస్సు, పుండరీకుఁడు, క్షేమధన్వుఁడు దేవానీకుఁడు, అహీనగుఁడు, పారియాత్రుఁడు, శిలుఁడు, ఉన్నాభుఁడు వజ్రనాభుఁడు, శంఖణుఁడు, వ్యతిషాశ్వుఁడు, విశ్వసహుఁడు, హిరణ్యనాభుఁడు, కౌసల్యుఁడు, బ్రహ్మిష్ఠుఁడు, పుత్రుఁడు, § పుష్యుఁడు, ధ్రువసంధి, సుదర్శనుఁడు, అగ్నివర్ణుఁడు నను నిరువదితొమ్మండుగురు రఘువంశరాజులయవిచ్ఛిన్నమైన పురుషక్రమమిందుఁ జూపఁబడినది.

రామాయణములో సీతావివాహసందర్భముననున్న “ పతివ్రతా మహాభాగా ఛాయేవానుగతా సదా ” యనునుపమానంబును గ్రహించి యీకవి దిలీపుఁడు నందినీధేనువు ననుసరించుసందర్భంబున ‡“స్థితస్థ్సితా ముచ్చలితః ప్రయాతాం నిషేదుషీ మాసనబంధధీరః। జలాభిలాషీ జల మాదదానాం ఛాయేవ తాం భూపతిరన్వగచ్ఛత్ ॥ ” అనుచో మిక్కిలి సరసముగా వివరించి ప్రయోగించినట్లు కనుపడుచున్నది. దిలీపుని స్త్రీలింగముగుఛాయతోఁబోల్చుటదోషముగాదని “ లౌకిక్యుపమాకులింగవచనము లతోనిమిత్తములే ” దను వామనునివాక్యము చేసమర్థించి యీయుపమ నిరుపమానమని చారిత్రవర్ధనుఁడు తనవ్యాఖ్యానమునవ్రాసెను.

---

§ వీరిలోఁ బుత్రరాజకుమారుఁడగు పుష్యుఁడు బ్రహ్మవేత్తయగు జైమినిముని కి శిష్యుఁడై మోక్షప్రాప్తికి యోగవిద్యనభ్యసించెనని వర్ణింపఁబడినది.

‡ దిలీపుఁడు, నందినీధేనువు నిలిచినపుడు నిలిచి, పడుకొనినపుడు కూరుచుండి, నీరుత్రాగినపుడు నీరాని, నీడవలెనే దానిననుగమించెను.

మఱియు రఘుమహారాజు దిగ్విజయయాత్ర చేయుసందర్భంబున
నాల్గవసర్గలోఁబూర్వహిందూదేశస్థితిచక్కఁగాఁ దెలుపఁబడినది. చతురం
గబలసమేతుఁడగు రఘుచక్రవర్తిముందుగాఁ దూర్పుగా బయలువెడలి
ప్రాచ్యరాజులజయించి సముద్రప్రాంతంబునకువచ్చి సుహ్మదేశీయులవశపఱ
చుకొని క్రమముగా వంగదేశీయులనోడించి గంగాద్వీపములలోజయస్తం
భములనాటి పిదపఁ గపిశానదినిదాఁటి యుత్కలదేశరాజులు తనకుమార్గ
దర్శకులుకాఁగాఁగలింగదేశమునకువచ్చి మహేంద్రాద్రిపైనారాజును గెలి
చిపిదపసముద్రతీరముననే దక్షిణదిక్కుగావచ్చి కావేరీనదిదగ్గఱగామలయ
పర్వతప్రాంతమునఁ గొంతవిశ్రమించి పిదపఁ బాండ్యదేశభూపతులకుఁ
బ్రతాపముచూపి తామ్రపర్ణీనదిం గని మలయదర్దురపర్వతములనెక్కి క్ర
మముగా సముద్రమునకుదూరమందున్న సహ్యాద్రినతిక్రమించి కేరళదేశ
రాజులనణఁచి పిదప నపరాంతదేశప్రభువులవలనఁ బన్నుగ్రహించి త్రికూ
టాద్రిని జయస్తంభముగాఁగావించి పిదపఁ బారసీకులజయింప మెట్టదా
రిని వెడలి యశ్వసాధనులగు యవనులఁబెక్కండ్రఁ దుములయుద్ధమున
హింసించి మిగిలినవారినిరక్షించి పిదపనుత్తరదిక్కుగావచ్చి యుత్తరదేశీ
యులనుద్ధరించుచు సింధునదీతీరంబులసంచరణంబున శ్రమతీర్చుకొనుచుఁ
గ్రమముగా హూణరాజులనుదమణఁచి పిదపఁగాంభోజులజయించి తరు
వాత హిమాలయంబునధిరోహించి లౌహిత్యానదినిదాఁటి ప్రాగ్జ్యోతిష
జనపదేశ్వరునిగొట్టి కామరూపదేశనాథునిసేవఁబడసి దిగ్విజయసంపన్నుఁ
డై యయోధ్యకువచ్చెను. ఈదేశయాత్రను సవిమర్శముగా నెల్లవిశేషం
బులం దెల్పుచు వర్ణించుటచూడఁగాఁ గాళిదాసియాత్రయంతయుఁ జేసిన
వాఁడనితోఁచకపోదు. ఇందలిసర్గలన్నియు రసభరితంబులై మనోహరం
బులుగానున్నవిగాని సీతాపరిత్యాగరూపమగు పదునాల్గవసర్గమాత్రము
వానినెల్లమించియున్నది. సీతను విడుచు రామునియాక్రింది వాక్యమా రా
జధర్మమునకే యా దృష్టాంతనైపుణికేమి పెట్టినది పేరుగానున్నది.

"అన్వేమి చైనామనఘేతికింతు లోకాపవాదోబలవాన్మతో మే।
ఛాయాహి భూమేశ్శశినోమలత్వే నారోపితా శుద్ధిమతఃప్రజాభిః"

ఆహా! అడవిపాలగుసీత రామునకువర్తమానించిన యీక్రింది వాక్యములు కరుణరసమొలికించుచుఁ బతివ్రతాలక్షణంబులగు క్షమాధైర్యములం దెల్పుచు నెంతసరసముగానున్నవి?

§ వాచ్యస్త్వయామద్వచనాత్సరాజా వహ్నౌవిశుద్ధామపియత్సమక్షం।
మాం లోకవాదశ్రవణాదహాసీః। శ్రుతస్య కిం తత్సదృశం కులస్య॥

† సాఽహం తపస్సూర్యనివిష్టదృష్టి రూర్ధ్వం ప్రసూతేశ్చరితుం యతిష్యే।
భూయోయథా మేజననాంతరేఽపి త్వమేవభర్తా నచ విప్రయోగః॥

నాటకములు:—భాసుని రత్నావళితో సరిచూచుచు నీతనిమాలవికాగ్నిమిత్రముకథను శ్రీహర్షజీవితములోఁగనియుంటిమి. ఊర్వశీపురూరవస్సులు కథానాయకులుగాఁగలుగుట విక్రమోర్వశీయమనియు, శకుంతలయుదంతముఁదెలుపుట శాకుంతలమనియుఁ బేరువడసిన రెండునాటకములును బురాణప్రసిద్ధవృత్తములే. మాలవికాగ్నిమిత్రములోనికథ క్రీ॥పూ॥ రెండవశతాబ్దమునడుమ మగధదేశరాజుగానున్న యగ్నిమిత్రునికథను దెల్పునదిగానున్నది. వీనిలో విక్రమోర్వశీయము "సప్తాష్టనవపంచాంకం దివ్యమానుషసంశ్రయం। త్రోటకంనామ తత్ప్రాహుః ప్రత్యంకం సవిదూషక" మ్మను లక్షణంబునకు సరిపడుటచేఁ ద్రోటకమనిపిలువఁబడుచున్నది. శృంగారరసాశ్రయంబులగు నీమూఁడురూపకంబులలోనేకాక లోకములోని యితరనాటకములకంటెఁగూడ శాకుంతలముత్తమమనుచ

---

§ † నీదగ్గఱనే యగ్నిశుద్ధియైనను లోకాపవాదముచేనన్ను విడిచితివి. ఇది నీకులమునకును శాస్త్రమునకును దగియుండునుగదా? నేనో ప్రసవమయినపిదప జన్మాంతరమందైనను నీవేభర్తవుగాఁ గలయును వియోగము రాఁగూడదు. అనిసూర్యునిఁగూర్చి తపస్సొనరించెదను.

దుపరులయభిప్రాయంబును "కావ్యేషు నాటకం రమ్యం నాటకేషు శకుంతలా" అనులోకోక్తి స్థిరపఱచుచున్నది. ఇదియెల్లకవితాలక్షణంబులకును స్వభావాదివర్ణనంబునకును సాత్వికాదిభావములకును నుచితంబగు రసంబునకును గనియై స్వదేశీయులహృదయంబునేకాక పరదేశీయులచిత్తంబునుగూడ రంజింపఁజేసి వన్నెకెక్కినది. గేటియనుజర్మనీదేశపండితుఁడీనాటకమును జదివి యానందముపట్టఁజాలక మైమఱచి నాట్యమొనరించెనని వాడుకగలదు. స్వభావవర్ణనమీతనిసొమ్మని ప్రతికావ్యమామూలాగ్రముగా బోధించుచుండ నెన్నియుదాహరణములు చూపుదును? అయిననొకటి. శాకుంతలప్రథమాంకములోని రథవేగవర్ణనము

* యదాలోకే సూక్ష్మం వ్రజతి సహసా తద్విపులతాం ।
యదర్ధే విచ్ఛిన్నం భవతి కృతసంధానమివ తత్ ।
ప్రకృత్యా యద్వక్రం తదపి సమరేఖం నయనయో-
ర్న మే దూరే కించిత్ క్షణమపి నపార్శ్వే రథజవాత్ ॥

అనన్యసామాన్యోపమాలంకారరత్నములకుఁ బేటికయగు నీతనిఁగూర్చి "ఉపమా కాళిదాసస్య" యనునార్యోక్తి చాలదుగావున నుపమాలంకారమేయితఁడని చెప్పిన బాగుగానుండును. చూడుఁడు.

* చరణాంకనివేశితాం ప్రియాయాస్సరసాం పశ్యవయస్య! రాగలేఖాం ।
ప్రథమామివ పల్లవప్రసూతిం హరదగ్ధస్య మనోభవద్రుమస్య ॥

---

* దూరమందేది చిన్నదిగాఁగనుపడినదో యదివేగముగాఁబెద్దదియగుచున్నది. ఏది నడుమ నెడముగలిగియున్నదో యదిసరిగాఁ గనుపడుచున్నది. ఈరథవేగమువలన నాకు దూరమందుఁ బార్శ్వమందుఁగూడ నేదియు నిమిషమైనను దృష్టిగోచరముగాకున్నది.

* మిత్రుఁడా! శివునిచేఁగాల్చఁబడిన మన్మథవృక్షముయొక్క మొదటి క్రొత్తచిగురువలెనే సరసముగానున్న ప్రియురాలిపాదాంతమునఁదలి రాగరేఖను జూడుము.

§ గచ్ఛతి పురశ్శరీరం ధావతి పశ్చాదసంస్తుతం చేతః । [మాలతిఅం
చీనాంశుకమివ కేతోః ప్రతివాతం నీయమానస్య ॥ శా. ౧

† నాతి శ్రమాపనయనాయ నచ శ్రమాయ ।
రాజ్యం స్వహస్తధృతదండమివాతపత్రం ॥ శా. ౫

‡ భ్రమరఇవ విభాతే కుందమంతస్తుషారం ।
నచఖలు పరిభోక్తుం నైవశక్నోమి హాతుం ॥ శాకుం. ౫

ఈతని కావ్యామృతసరస్సునుండి లెక్కించిమెన్నియుపమాబిందువులంద్రాఁగి తృప్తినొందగలము? ఎన్నిసారులుచదివినను నెప్పటికప్పుడభినవరసోదయముగానుండు నీతని శాకుంతలము నేమనివర్ణింతును? సంస్కృతాక్షరములువచ్చినవారి కెల్ల నోటికివచ్చెడు దీనినాల్గవయంకములోని సరసములగు నాలుగుశ్లోకములనునిందు వ్రాయుట చర్వితచర్వణమగును గావున వానివిడిచి యిఁకనీతనికవితావిశేషంబులకు దిక్ప్రదర్శనముగానుదాహరణంబులఁజూపుచున్నాఁడను. ఈక్రింది స్త్రీరూపవర్ణనముచూచినయెడల ననితరకవిజనానుమేయంబగు కవితాప్రపంచనిర్మాణమున నీతనిప్రతిభాసామర్థ్యమెంతవఱకుఁబోయినదో మనమూహింపఁజాలము. వీనిభావంబును భాషారసజ్ఞులకనుభవైకవేద్యముగాని వచనైకగోచరముగాకున్నది. ఆహా యేమివర్ణనము?

§ గాలికెదురుగాఁ గొనిపోఁబడు ధ్వజముయొక్క పట్టుగుడ్డవలెనే ముందుశరీరము నడచుచున్నది. వెనుక హృదయము పఱుగెత్తుచున్నది.

† తనచేతితోఁబట్టుకొనిన గొడుగువలెనే రాజ్యము, అతిశ్రమనుబోఁగొట్టదు శ్రమనుగలిగింపదు. (అనఁగా) కష్టముతోఁగూడిన సుఖమునిచ్చునని భావము.

‡ మంచుతోఁగూడినమల్లెమొగ్గను దుమ్మెదవలెనే, యీశకుంతలను విడువఁజాలను, పరిగ్రహింపఁజాలను.

§ చిత్రే నివేశ్య పరికల్పితసత్త్వయోగా।
రూపోచ్చయేన విధినా మనసా కృతాను।
స్త్రీరత్నసృష్టిరపరా ప్రతిభాతి సా మే।
ధాతుర్విభుత్వమనుచింత్య వపుశ్చ తస్యాః॥

† అస్యాస్సర్గవిధౌ ప్రజాపతిరభూచ్చంద్రోనుకాంతిప్రద।
శ్శృంగారైకరసస్స్వయంను మదనో మాసోనుపుష్పాకరః।
వేదాభ్యాసజడః కథంనువిషయవ్యావృత్తకౌతూహలో।
నిర్మాతుం ప్రభవేన్మనోహరమిదం రూపంపురాణోమునిః॥

‡ ఆభరణస్యాభరణం ప్రసాధనవిధేః ప్రసాధనవిశేషః।
ఉపమానస్యాఽపి సఖే ప్రత్యుపమానం వపుస్తస్యాః॥ వి. ౨

ఇవిచూడఁగా మూఁడవపద్యములోని వర్ణనమువలెనే వీనికివియే సాటియని తోఁచుచున్నది.

ఈతనికృతులలో నర్థకఠినములును రసహీనములు నగుశ్లేషచిత్రయమకాములులేవనియే చెప్పవచ్చును. అయిననీతని విక్రమోర్వశీయము

---

§ బ్రహ్మదేవుఁడు చకచిత్రనియ్యాకారమును జిత్తరువులో వ్రాసి ప్రాణముపోసి శకుంతలను నిర్మించెనో? లేక, సేకరించిన కాంతిసమూహముతో మనస్సుచేతనే నిర్మించెనో? విధాత సృష్టిసామర్థ్యమును, దానిశరీరలావణ్యమును జూడఁగా, నీస్త్రీరత్నసృష్టి యింతకంటెను వేఱయినదనియే నాకుఁదోఁచుచున్నది.

† ఈయూర్వశినిర్మింపఁ గాంతిప్రదుఁడైన చంద్రుఁడు స్రష్టయగును. లేదా? శృంగారరసనిలయుఁడగు మన్మథుఁడుగావలయును. కాదా? పుష్పాకరమైనవసంతము గావలయును. కానియెడల, వేదజడుఁడు, విషయసుఖముల నెఱుఁగనివాఁడును బ్రాచీనమునియునగు బ్రహ్మ యిట్టిమనోహరరూపమును నిర్మింపనెట్లు సమర్థుఁడగును?

‡ దానిదేహము ఆభరణమున కాభరణము; అలంకారమున కలంకారము; ఉపమానమునకు నుపమానముగానున్నది.

నాల్గవయంకములో నతిమధురము నతిసులభము నతిసరసమును బ్రశ్నోత్తరరూపంబునగు త్రిగతమను పేరుగలశ్లిష్టచిత్రకవిత్వమునకొక్క యుదాహరణముగలదు. ఎట్లనఁగా—

" సర్వక్షితిభృతాం నాథ! దృష్టా సర్వాంగసుందరీ।
రామా రమ్యే వనాంతేఽస్మిన్ మయా విరహితా త్వయా॥ "

ఓసర్వక్షితిభృన్నాథ! యీవనాంతమున నాచేవిడువఁబడిన సర్వాంగసుందరి నీచేఁజూడఁబడినదాయని పర్వతంబునడిగిన రాజుప్రశ్నంబునకామాటలచేతనే యోసర్వక్షితిభృన్నాథ! యీవనాంతముననీచే విడువఁబడిన సర్వాంగసుందరి నాచేఁజూడఁబడినది యని ప్రశ్నముయొక్క ప్రతిధ్వనియేయుత్తరము గావచ్చును. ఇదిసంస్కృతములోనేకాక తెలుఁగులోనట్లువచ్చుటకనుకూలపడదు.

సహజసౌందర్యవర్ణనకొక్క యుదాహరణము.

* " సరసిజమనువిద్ధం శైవలేనాపి రమ్యం।
మలినమపి హిమాంశోర్లక్ష్మ లక్ష్మీం తనోతి।
ఇయమధికమనోజ్ఞా వల్కలేనాపి తన్వీ।
కిమివహి మధురాణాం మండనం నాకృతీనాం॥ శా. ౧

శాస్త్రజ్ఞానము. ఇతఁడెఱుంగనిశాస్త్రము లేదనియిదివఱకే చదివితిమి. ఈకవి పాణినీయమునేకాక చాంద్రాదివ్యాకరణములనుగూడ నెఱింగినవాఁడని యీతనిపదప్రయోగమే తెల్పుచున్నది. పాణినీయవిరుద్ధములనఁబడుచు మల్లినాథాదులచే సమర్థింపఁబడిన యొకటిరెండుప్రయోగములఁజూపెదను. " త్రియంబకం సంయమినందదర్శ " యనుచోఁ

---

* పద్మము నాఁచుతోఁగూడినను రమ్యముగానేయుండును. నల్లగానున్నను చిహ్నము చంద్రునకు శోభనేచేయుచున్నది. ఈశకుంతలయో నారబట్టకట్టినను మిక్కిలి చక్కగానేయున్నది. సుందరాకారంబులకేవి యలంకారములుగావు?

దప్పక రావలసినయణాదేశమునకుమాఱుగా నిమిత్తమాధారమునులేని « ఇయజ్ఞా " దేశమువచ్చినది. పాణినీయవిరుద్ధమైనను బద్మపురాణస్థితంబైన యీప్రయోగము మహాకవి చెప్పినదగుటచే నట్లంగీకరింపఁబడినది యనియు, « తత్రవిశ్రామహేతోః " అనుచో హ్రస్వము రావలసియుండఁగా దీర్ఘముండుట యపాణినీయమే యని కొంద ఱనిరిగానియిది « విశ్రామోవా " యనుచాంద్రవ్యాకరణంబున సాధువనియు, మల్లినాథుఁడువ్రాసెను.

మఱియు « ఛాయాహి భూమేశ్శశినోమలత్వే నారోపితా శుద్ధిమతఃప్రజాభిః " అనఁగాఁ జంద్రునిపైఁ బ్రతిఫలించినభూమియొక్కనీడనే నలుపని ప్రజలుచెప్పుచున్నారనిభావము. దీనింబట్టి చంద్రునిలోని నైల్యమును భూఛాయయనువారిభావన నితఁడు ఖగోళజ్ఞానంబునఖండించినట్లు కనుపడుచున్నది.

మఱియు « అథౌషధీనా మధిపస్య వృద్ధౌ తిథౌచ జామిత్రగుణాన్వితాయాం " అనుసీతావివాహముహూర్తంబుచేఁగూడ నితఁడుజ్యోతిశ్శాస్త్రభాగంబు నెఱింగినవాఁడనవచ్చును.

« వీర్యవంత్యౌషధానీవ వికారో సాన్నిపాతికే। కు, ౧౧.

అనుయస్తు రతిరాగసంభవః॥ ర. ౧౯ స. సంగవస్తు భిషజామనాశ్రవః। రాజయక్ష్మపరిహానిరాయయౌ। వైద్యయత్నపరిభావినంగదం మహౌషధం నక్తమివాత్మభాసః॥ (కు. ౧) భోగీవ మంత్రౌషధిరుద్ధవీర్యః (ర. ౧౨) తేనహి దంశచ్ఛేదః పూర్వాకృత్యేతి శ్రూయతే. ఛేదోదంశస్య దాహోవా క్షతేర్వా రక్తమోక్షణం। ఏతాని దష్టమాత్రాణామాయుషః ప్రతిపత్తయః॥ (మాల. ౪. అం.) అనియు ననేకవిధములుగా నీతనికావ్యములలోనున్న యౌషధిరోగచికిత్సావిషయక వాక్యములవలన నీకవికాలమున సుశ్రుతచరకాదిసంహితలును నౌషధితత్వశాస్త్రంబును

నభివృద్ధిలోనున్నవని తెలియుచున్నది. మఱియు నీసర్వజ్ఞుఁడు హస్త్యాయుర్వేదజ్ఞానంబును వాత్స్యాయనాది కామసూత్రజ్ఞానంబును నందంబుఁబ్రకటించెను.

విశేషాంశము:— "సంతానకాకీర్ణమహాపథం తచ్చీనాంశుకైః కల్పితకేతుమాలం" చీనాంశుకమివ కేతోః, కథం సముద్రవ్యవహారీ సార్థవాహో ధనమిత్రోనామ నౌవ్యసనే విపన్నః, అనేనసార్ధం విహారాంబురాశే స్తీరేషు తాలీవనమర్మరేషు। ద్వీపాంతరానీతలవంగపుష్పైరపాకృతస్వేదలవామరుద్భిః॥" అనియునుండుటచేఁ గాళిదాసకాలంబున హిందూదేశమునకుఁ జీనాదేశమునుండి యితరద్వీపములనుండి కొన్నిసరకులువచ్చుచుండెడివనియు నీదేశస్థులు సముద్రముపై నోడలమూలముగా సండాదీవులకును దగ్గఱ చిన్నచిన్నదీవులకునుబోవుచు వాణిజ్యము చేయుచుండెడివారనియుఁ దెలియుచున్నది. ఆహా యీయంశము సముద్రయానము నిషిద్ధముకాని యప్పటిమనదేశనాగరికతను విద్యాసంపద గలిగియు దారిద్ర్యమనుభవించుచున్న యిప్పటిమనదేశదురవస్థను దెలిపి యొకసారి సంతోషవిచారములు గలిగింపహేతువగుచున్నది. మహామహుఁడగు నీతనికావ్యములు చదివినంగాని యిట్లుగొన్నియంశములు చూపినంతమాత్రమునఁ దృప్తితీరదనియింతటితో నీవిమర్శనముముగించెదను.

అశ్వఘోషుఁడు.

ఇతఁడుత్తమకవియశస్సుగాంచినవాఁడుకాకపోయినను సంస్కృతభాషలో మంచిపాండిత్యముగలవాఁడై బుద్ధచరితమనునొకకావ్యమురచించినకవి. ఈకవి బౌద్ధమతస్థుఁడని బుద్ధచరితములోని "శ్రియం పరార్ధ్యాం విదధద్విధాతృజి। త్తమోనిరస్యన్నభిభూతభానుభృత్। నుదన్నిదాఘం జితచారుచంద్రమా। స్సవంద్యతేఽర్హన్నిహయస్యనోపమా॥" యనుమంగళాచరణశ్లోకమే చెప్పుచున్నది.

మొదటనీతఁడు పాటలీపుత్రమున వసించినవాఁడయ్యుఁ బిదపని పుఁడు పేషావరనిపిలువఁబడు పురుషపురమునవసించినవాఁడనియుఁ గనిష్కమహారాజునకు మతగురుఁడనియుఁ దెలియుచున్నది. ఈయంశముతోఁగూడ నీతనికాలము బహువిమర్శకులకభిమతంబగు ప్రొఫెసరుకౌల· గారియభిప్రాయంబున నీక్రిందివిధముగా ధ్రువపడుచున్నది.

"అతిప్రతిభావంతుఁడగు నొకమహాకవిశైలి ననుకరించుటకుఁదరువాతికవులు ప్రయత్నపడుటసహజముగాని వారికాశైలియలవడుట దుర్లభము సరిగదా పైగాదానివలనఁ గొంతవికృతిగూడసంభవించును. ఒకవేళ వారట్లుపాటుపడియనుకరించినను నెవరికవిత్వము ననుసరించిరో దానినిదెలిసికొనుటసులభము. బుద్ధచరితమునందుఁ బెక్కుతెఱంగులఁ గాళిదాసుకావ్యములనుండి గ్రహింపఁబడిన యభిప్రాయములు కల్పనములు వర్ణనములు వాక్యములు సరిగాఁగన్పడుచున్నవి. బుద్ధచరితమునుండియే కాళిదాసట్లుగ్రహించెనేమోయని కొందఱనవచ్చునుగాని వీరియిద్దఱికావ్యములఁజదివిన యేస్వల్పబుద్ధియుఁ, గవితాజన్మభూమియు స్వతంత్రకవియునగు కాళిదాసునకట్టియపవాదమారోపింపఁడని నామతము. అదిగాక కాళిదాస కావ్యముల శైలిసహస్రాంశ లేశమైనను బుద్ధచరితమంత వెదకిచూచినఁ గనుపడదు. రఘువంశ మేడవసర్గలోని పురంధ్రీవర్ణనము కుమారసంభవము మూఁడవసర్గలోని కామవర్ణనమును బుద్ధచరితము మూఁడుపదుమూఁడుసర్గలలోఁ గ్రమముగా సరిగాఁగన్పడుచున్నవి. కావున నశ్వఘోషుఁడు కాళిదాసునికావ్యత్రయమును ముందుంచుకొని తనకావ్యమునురచించెనని తప్పకయూహింపవచ్చును. బుద్ధునియందలిభక్తిచేఁ బ్రయత్నపూర్వకముగాఁ గావ్యమువ్రాసిన ధర్మతత్త్వజ్ఞానియగు నశ్వఘోషుఁడు కవితల్లజుఁడగు కాళిదాసుననుకరించెననుట యాశ్చర్యకరము

గాదు. కావునఁ క్రీ॥ ౭౮ దికిఁబైనున్న కనిష్కమహారాజునకు గురువుగానున్న యశ్వఘోషునికంటెఁ గాళిదాసు క్రీశ శతాబ్దమైనను బూర్వుఁడైయుండునని యిదివఱకే నిశ్చయింపఁబడినదగుటచే నశ్వఘోషుఁడు క్రీ॥ శ॥ ప్రథమశతాబ్దముపరభాగములోనివాఁడైయుండు" యని బుద్ధచరిత్రపీఠికలో వీరియిరువురకవిత్వశైలినిసరిచూచుచు నిఁకనునమితముగా వ్రాసిన శ్రీకాలుగారియభిప్రాయమునుబట్టిచూడఁగా నితఁడు క్రీ॥ ౭౦—౧౫౦ లోపలనున్నవాఁడని తెలియుచున్నది.

కుశనవంశజుఁడును బౌద్ధుఁడును గాశ్మీరాదిదేశములజయించిన వాఁడును నగు రాజకనిష్కుఁడు పాటలీపుత్రమందున్న బౌద్ధాచార్యుఁడగు నశ్వఘోషునిఁ దనపురుషపురమునకుఁ దీసికొనిపోయి గురువుగానొనర్చుకొనెనని దేశచరిత్రలవలనను దెలియుచున్నది.

బుద్ధచరితము పదియేడుసర్గలకావ్యము. దీనిలో మొదటిపదునాలుగుసర్గలు నితఁడువ్రాసినవనియుఁ దరువాదిమూఁడుసర్గలు నేపాలదేశస్థుఁడు బౌద్ధుఁడు నగునమృతానందుఁడు వ్రాసినవనియుఁ గొందఱూహించియున్నారు. ఈయూహకుఁ దగినంతతృప్తికరమగు కారణమేదియుఁగనుపడదు. ఇతఁడురచించినదీకావ్యమేకాక మఱియొకటేదియులేదు. దీనినుండి కొన్నిపద్యములను రఘువంశాది కావ్యపద్యములతోఁ బోల్చుచు నిందుదాహరించెదను.

సమానపదప్రయోగంబునకుదాహరణములు.

రఘువంశము.	బుద్ధచరితము.
దిశః ప్రసేదుర్మరుతో వవుస్సుఖాః	దిశః ప్రసేదుః ప్రబభౌ నిశాకరః
కుమారసంభవము.	
వాతావవుస్సౌఖ్యకరాః ప్రసేదుః	వాతావవుస్స్పర్శసుఖామనోజ్ఞాః

సమానాభిప్రాయంబునకుదాహరణము.

అరిష్టశయ్యాం పరితో విసారిణా
సుజన్మన స్తస్య నిజేన తేజసా।
నిశీథదీపాస్సహసా హతత్విషో బభూ
వురాలేఖ్య సమర్పితా ఇవ ॥౧.౩ ౫౫.

సహిష్ణు గాత్రప్రభయో జ్జ్వలన్త్యా।
దీపప్రభాం భాస్కరవన్ముమోచ।
మహోహ్ణ జాంబూనదచారువర్ణో।
విద్యోతయామాస దిశశ్చ సర్వాః॥
౧, ౩౨.

మేఘసందేశము. ౨. ౪౬

కస్యైకాంతం సుఖముపనతం దుఃఖ
మేకాంతతోవా నీచైర్గచ్ఛ త్యుపరిచ
దశా చక్రనేమిక్రమేణ।

అతో౽పి నైకాంతసుఖో౽స్తి కశ్చి
న్నైకాంతదుఃఖః పురుషః పృథివ్యాం

ఈకావ్యమునిర్దుష్టమై బౌద్ధమతధర్మములను నీతిని వస్తుతత్త్వము
ను దెల్పుచు లోకోపకారకముగానున్నది. ఇందులకీ క్రిందిపద్యము లు
దాహరణములుగాఁజాలును.

‡ నావజానామి విషయాన్ జానే లోకం తదాత్మకం।
అనిత్యంతు జగన్మత్వా నాత్ర మే రమతే మనః॥
జరా వ్యాధిశ్చ మృత్యుశ్చ యది నస్యాదిదం త్రయం।
మమాపిహి మనోజ్ఞేషు విషయేషు రతి ర్భవేత్॥
యత త్త్వత్పరమం బ్రహ్మ నిర్లింగం ధ్రువమక్షరం।
యన్మోక్షమితి తత్త్వజ్ఞాః ప్రవదంతి మనీషిణః॥

---

‡ లోకము విషయాత్మకము ననిత్యముననితెలిసి యందునామనస్సు ప్రవే
శింపకున్నది. వ్యాధిజరామరణములులేనియెడల నాకుఁగూడ మనోహరంబులగు వి
షయసుఖంబుల బుద్ధిప్రవేశించును. తత్త్వజ్ఞులగువారు దేనిని మోక్షమనిచెప్పెదరో,
అది యంతములేనిదియు, లింగములేనిదియు, నిత్యమైనదియు నగుపరబ్రహ్మము
(జ్ఞేయమనిభావము).

చంద్రకకవి.

-:0:-

ఇతఁడు గొప్పకవియనియుఁ గాశ్మీర నివాసుఁడనియుఁ దుంజీన రాజుకాలంబుననున్నవాఁడనియు రాజతరంగిణి రెండవతరంగములోని "నాట్యం సర్వజనప్రేక్ష్యం యశ్చక్రేసమహాకవిః। ద్వైపాయనమునేరంశస్తత్కాలేచంద్రకోఽభవత్ "॥ అను శ్లోకమువలనఁ దెలియుచున్నది. ఒక్కకనింగుహాముమతమున మాత్రమే యీతుంజీనకుఁడు క్రీ॥ ౩౧౮ లో రాజ్యమునకువచ్చినట్లున్నదిగాని మిగిలిన యెల్లరు నీతఁడు క్రీ॥ ౧౦౩ లోఁ గాశ్మీరరాజ్యసింహాసనమెక్కినట్లు భావించుటచే నీతనికి సమకాలికుండగు మన కవి క్రీ॥ ౧౦౩—౧౫౦ నడుమ నున్నవాఁడని భావింపవచ్చును.

ఇతఁడురచించిన నాట్య ప్రబంధము నాకు సంభవింపలేదుగాని యీతని కవితాధోరణి తెల్పుటకు క్షేమేంద్రుఁడౌచిత్యవిచారచర్చలో నుదాహరించిన శ్లోకము నిందు వ్రాయుచున్నాఁడను. ఇదిక్షాత్రతేజంబును దెల్పుచు మిక్కిలి సరసముగానున్నది.

§ యుద్ధేషు భాగ్యచపలేషు నమే ప్రతిజ్ఞా।
దైవం నియచ్ఛతి జయంచ పరాజయంచ।
ఏషైవ మే రణగతస్య సదా ప్రతిజ్ఞా।
పశ్యంతి యన్నరిపవో జఘనం హయానాం॥

§ (తా) భాగ్యచంచలములగు సంగ్రామంబుల నాకే ప్రతిజ్ఞయులేదు. జయాపజయములను దైవమే విధించును. కాని, యుద్ధరంగమున కేగిన నా గుఱ్ఱముల వెనుకటి భాగమునుమాత్రము శత్రువులుచూడరని నిత్యప్రతిజ్ఞనొనరింతును.

భర్తృహరి.

-:0:-

ఇతఁడు విక్రమార్కుఁడను రాజునకు సోదరుఁడని చెప్పునొక కథయు నీతని వైరాగ్యమునుగూర్చి యొక నింద్యమైనకథయు వాడుకలోనున్నవి. కాని నిరాధారములైన యాకథలువిశ్వసనీయములుగావు.

పలువురు పలుతెఱంగుల నీతనిఁ గ్రీ॥ ౪వ శతాబ్దము మొదలుగా ౮వ శతాబ్దంబులోపుగా నాయాకాలములఁ జేర్చిరిగాని యీతని కాలనిర్ణయమునుగూర్చి యీతనిభట్టి కావ్యములోని కడపటి శ్లోకంబును బంచతంత్రమును సరిగాఁజెప్పఁగలవని నావిశ్వాసము.

కాని, భట్టి కావ్యము భర్తృహరి చేసినది యగునా కాదా యని లోకములో నొకసంశయముగలదు. ఇదివట్టిప్రవాదమే కాక దాని వ్యాఖ్యాతలభిన్నాభిప్రాయంబులంగూడ స్థిరపడుచున్నది. ఈకావ్యమునకు జయమంగళుఁడనువాడు జయమంగలావ్యాఖ్యానంబును భరతసేనుఁడనువాఁడు ముగ్ధబోధినీ వ్యాఖ్యానంబును వ్రాసిరి. వీరిలో మొదటివాఁడు వ్యాఖ్యాముఖంబున "శ్రీస్వామిసూనుః కవిర్భట్టినామా రామకథాశ్రయంమహాకావ్యంచకార" యనియు వ్యాఖ్యాంతగద్యంబున "వలభీవాస్తవ్యస్య శ్రీస్వామిసూనోర్భట్టిమహాబ్రాహ్మణస్య మహావైయాకరణస్య" యనియు వ్రాసెను. ఇఁక రెండవ వ్యాఖ్యాతటీకాముఖంబున "భర్తృహరి ర్నామకవిశ్శ్రీరామకథాశ్రయంమహాకావ్యంచకార" యనియు వ్యాఖ్యాంతంబున "ముగ్ధబోధిన్యాం భట్టిటీకాయాం" అనియు వ్రాసెను. ఇతఁడు కావ్యాంతమందలి నాలుగుశ్లోకములకు వ్యాఖ్యానము వ్రాసినట్లుకనుపడదు. ఆనాలుగుశ్లోకములు కావ్యప్రశంసను దెల్పుచున్నవిగాని కథకుసంబంధించినవిగావు. అవిప్రక్షిప్తములుగాని యీకావ్యము

లోనివికావేమోయనుకొనెదమవినఁ గడపటి శ్లోకము కావ్యకారక నాయకులను దెల్పునది గానున్నది. కావున నవి ప్రక్షిప్తములుగావనియుఁ గేవల కావ్యఫలబోధకంబులగుటచే వానికి వ్యాఖ్యానము ముఖ్యముగాదని భరతసేనుఁడు విడిచియుండవచ్చునవియు మనమునన్నవచ్చును. ఈ వ్యాఖ్యాతలలో మొదటివానియభిప్రాయంబునుబట్టిచూడఁగా భట్టియనువాఁడు బ్రాహ్మణుఁడనియు నతఁడు రచించినకావ్యముగావున దీనికిభట్టికావ్యమని పేరువచ్చినదనియుఁ దెలియుచున్నది. కాని మిక్కిలినవీనుఁడగు నితఁడు కవినామమే కావ్యమునకువచ్చినదని భ్రమపడి చివరిశ్లోకంబునర్థంబునఁ బ్రమాదపడి యిట్లువ్రాసెనేమోయని సంశయములో నింకొకసంశయమువొడముచున్నది. ఇఁక రెండవ వ్యాఖ్యాత యభిప్రాయంబున భర్తృహరి యీకావ్యమునకుఁగర్తయని తెలియుచున్నవితఁడు కృతికర్తనుగృతినాయకునిఁదెలుపు చివరిశ్లోకంబునకర్థమువ్రాయకపోవుటచే నిన్నమొన్నటిముద్రణంబులలోనున్న యీచివరినాలుగుశ్లోకంబులనితఁడు నిజముగా నెఱుఁగఁడేమోయనియు నెఱిఁగియుండినఁగవినామములం దెల్పునదిపద్యమునకైన నర్థమువ్రాయకుండునాయనియు జనించుశంకలతో నితనికీకావ్యకర్త భర్తృహరియని యెట్లు తెలిసెను? ఈకావ్యమునకు భట్టికావ్యమని పేరెట్లువచ్చెను? అని యిఁక రెండుసందేహములుత్పన్నములగుచున్నవి. ఆహా? తీఁగతీసినకొలఁదిని డొంకకదలునన్నట్లిట్లాలోచించినకొలఁదిని సంశయపరంపరవచ్చుచునేయుండును. కావున నీవ్యాఖ్యాతలలోఁ బ్రమాదమెవనిది? ఈసందేహములనిర్మూలించుసమాధానమేది? అను రెండువిషయంబులనుగూర్చి ప్రసంగింపుముందుగా భట్టికావ్యములోని చిట్టచివరిశ్లోకంబునకర్థమువిమర్శింతము. "కావ్యమిదం విహితం మయావలభ్యాం। శ్రీధరసూనునరేంద్రపాలితాయాం। కీర్తిరతోభవతాన్నృపస్య తస్య। క్షేమకరః క్షితిపోయతః ప్రజానాం॥" దీనికి జయమంగళుఁడు వ్రాసినయర్థ

మేనునఁగా శ్రీధరుఁడను వానికొమారుఁడైన నరేంద్రునిచేఁ బాలింపఁబడు వలభీపురమునందు నేను (కవి పేరు లేదు) ఈకావ్యము వ్రాసితినిగావున నీ కావ్యరచనకీర్తి ప్రజాసంరక్షకుఁడగు నా రాజునకగుఁగాక యని యాశీర్వాదపరముగా నర్థము వ్రాసెను. కాని వ్యాఖ్యాముఖంబున భట్టిపదమునకు విశేషణముగా లేని మహాబ్రాహ్మణపదము వ్యాఖ్యాంతగద్యంబున లేఖక ప్రమాదంబుననో ముద్రాపకులప్రమాదంబుననో క్రొత్తగాఁ జేరినదిగాని జయమంగళుఁడు వ్రాసినదిగాదని మనము విశ్వసించితిమేని పైపద్యార్థము భట్టికావ్యమని పేరువచ్చుటకును దీనికర్తృత్వము భట్టిభర్తృహరులకిద్దఱికి నారోపించుటకును దగినకారణమును మనకు బోధించును. ఈవిషయంబున నీపద్యములోనిపదములకును వ్యాఖ్యానములోని పదములకును గొన్ని మార్పులుగలవుగాని యట్టిస్వల్పదోషములకుఁబోరాడక దీనిభావమాలోచింతము.

శ్రీధరసూనునరేంద్రపాలితయగు వలభీపురములో నేనీకావ్యము వ్రాసితినిగావున నీకావ్యకర్తృత్వయశస్సు జనపాలకుఁడగు నా రాజునే పొందుఁగాకయనిదీనికవి యీకావ్యకర్తృత్వయశస్సు నారాజునకిచ్చినట్లు తెలియుచున్నది. ఈభావమునుబట్టి యీకావ్యమా రాజుపేరఁ బరగుచున్నదనుట నిశ్చయముగావున శ్లోకములోని యానరేంద్రుఁడు భట్టియని తేలుచున్నది. కావ్యకర్తృత్వకీర్తినిజెందిన యా రాజుపేర నీకావ్యముపరగుచున్నదిగావున దీనికవి భట్టి యనివ్రాయుట జయమంగళుని దోషముగాదు. ఈయర్థంబున శ్లోకములోని శ్రీధరపదమునకు శ్రీస్వామి యర్థముగావచ్చునుగావున భట్టి శ్రీస్వామిసూనుఁడని సరిపోవుచున్నది. ఇఁక నైహికసుఖదూరుఁడు నహంకారశూన్యుఁడు పరతత్త్వజ్ఞానియునగు భర్తృహరి నిస్పృహుఁడై లోకహితకరముగాఁ గావ్యములనురచించి తనయేకావ్యములోను స్వవిషయము దెల్పకపోయినను నామహాత్ముని కవి

త్త్వకీర్తి వాక్యపదీయభట్టికావ్యసుభాషితనామంబులతో గంటలుగట్టుకొని జగమంతటసంచార మొనరించి దిగంతముల విశ్రమించియున్నదనుట యందఱకును దెలిసినదియే కావున దీనికవి భర్తృహరియని వ్రాయుట భరతసేనునిదోషమును గాదు. కావున దీనింబట్టి భర్తృహరియే యీకావ్యము రచించి వల్లభీపురరాజగు భట్టిభూపాలునిపేరఁ బ్రకటించియుండునని మనమూహింపవచ్చును. ఇఁకనీవలభీపురరాజెవఁడో యెప్పటివాఁడో తెలిసిననమనకవికాలముఁగూడఁ దెలియఁగలము.

షాహరాజులయనంతరమున సౌరాష్ట్ర (గుజరాత్) దేశమును బాలింప వల్లభీరాజులువచ్చినట్లును వారిలో భట్టారుకుఁడను రాజు తమ వంశనామంబున వల్లభీపురము రాజధానిగాఁజేసికొని ౫ వ శతాబ్దము పూర్వభాగంబున రాజ్యమొనరించినట్లును దేశచరిత్రలు చెప్పుచున్నవి. ఈషద్వైషమ్యముగానున్న నామసామ్యమునుబట్టి యీభట్టారుకుఁడేభట్టియని మనము విశ్వసించితిమేని భర్తృహరి యయిదవశతాబ్దపూర్వభాగంబుననున్నవాఁడనిస్పష్టమగును. మఱియు నెనిమిదవశతాబ్దముపరభాగమందున్న విష్ణుశర్మ పంచతంత్రములో నితనిసుభాషితములోనిపద్యము లుదాహరింపఁబడుటఁగూడ నితఁడంతకుఁబూర్వుఁడని తెలియుచున్నది. ఈతనిమూఁడుగ్రంథంబులను వానిలో విశేషంబుగా వైరాగ్యశతకంబును జదివినయెడల నితఁడుచిరకాలము గురుకులవాసముచేసి వేదవేదాంతములయందును సమగ్రమైన శబ్దశాస్త్రమందును సాంఖ్యయోగతర్కశాస్త్రములయందును బరిజ్ఞానముసంపాదించిన బ్రాహ్మణోత్తముఁడని తెలియకపోదు. పతంజలిభాష్యముపై వాక్యపదీయమను వ్యాఖ్యానమువ్రాసిన యీమహావైయాకరణశిరోరత్నము శబ్దశాస్త్రజ్ఞానంబునకై లక్ష్యలక్షణరూపకంబుగా రామకథను నిరువదిరెండుసర్గల పద్యప్రబంధముగావ్రాసి వల్లభీపురరాజగు భట్టిభూపాలునిపేర భట్టికావ్యముగాఁబ్రకటించినట్లుపై

ప్రమాణమువలనఁ గనుపడుటచే నితఁడాసౌరాష్ట్రదేశమందలి వల్లభీపురమున నివసించినవాఁడనియుఁ గొంతకాలము భట్టిభూపాలునియాస్థానమునలంకరించినవాఁడనియుఁ దేలుచున్నది. ఇదిట్లుండఁగా—

భర్తృహరి కొంతొకదేశమును బాలించునపు డొకబ్రాహ్మణుఁడచటికివచ్చి యొకయమూల్యమైనఫలము నారాజునకిచ్చెననియు నతఁడు దానిని దనభార్యకిచ్చెననియు నామెతనయుపభర్తకిచ్చెననియు వాఁడుతనభార్యకిచ్చెననియు నది యాపండుచేతఁగొనిపోవుచుండఁగా రాజుచూచి యావృత్తాంతమంతయుఁ గ్రమముగాఁగనుఁగొని సంసారమునుబరిత్యజించి విరాగియై యపుడు సుభాషితమును రచించెననియుఁ జిరకాలమునుండియొకకింవదంతి కర్ణపరంపరాయత్తమైవచ్చుచున్నది.

ఈకథ యంతయు సత్యము కాకపోయినను భర్తృహరికొక బ్రాహ్మణుఁడు ఫలమిచ్చుటమాత్రము సత్యమైనట్లు సుభాషితమునకు రామచంద్రపండితుఁడు వ్రాసినవ్యాఖ్య మొదటనున్న ,, సకలవిద్యాపారంగతుఁడై స్త్రీలోలుఁడై యున్నభర్తృహరికొక బ్రాహ్మణుఁడొకఫలమొసంగెను. అతఁడద్దానిభక్షించి జ్ఞానముగలిగి విరాగియై సంసారమోహము విడనాడి సుభాషితమువ్రాసె ” నను శ్లోకతాత్పర్యమునఁదెలియుచున్నది. ఇదియైనను నైకథను రామచంద్రపండితుఁడు వ్రాసినపాఠాంతరముగానున్నది. నీచులని నిందించుటకుఁగాకపోయిన మహాత్ములనినుతించుటకైనను వాల్మీకునిఁ జండాలుఁడనియుఁ గాళిదాసునెఱుకులవాఁడనియుఁజెప్పినట్లుగా నుత్తమప్రతిష్ఠంజెందిన కీర్తికాయులయెడ నేదోయొకదోషంబునో యద్భుతకథనో కల్పించుట లోకంబునకు స్వభావసిద్ధంబగుటచే నుత్తమవైరాగ్యమునొందిముముక్షువైన మనభర్తృహరియెడఁ గూడ నాతనివైరాగ్యంబునకిది ప్రధానకారణంబైయుండునని లోకమూహించియుండవచ్చునుగాని యిట్టికథలు పండితలోకమునకు నమ్మఁదగినవి

కావు. ఎట్లయిననితఁడు కొంతకాలము యథేచ్ఛముగా విషయలోలుఁడై పిదప గొప్పవైరాగ్యమును జెందెననుటకు సుభాషితమే నిదర్శనముఁగా గలదు.

ఇతఁడు మొదట వాక్యపదీయమును పిదప దానికి లక్ష్యముగా భట్టికావ్యమును దరువాత నైహికాముష్మికనీతిజ్ఞానఖని యగుసుభాషితత్రిశతినిరచించియుండును. ఇతఁడద్వైతమతవేత్త, జ్ఞానయోగి, శివభక్తుఁడుననియీక్రిందిపద్యములు చాటుచున్నవి.

"దిక్కాలాద్యనవచ్ఛిన్నానంత చిన్మాత్రమూర్తయే।
స్వానుభూత్యేకమానాయ నమ శ్శాంతాయ తేజసే॥
మహేశ్వరేవా జగతామధీశ్వరే జనార్దనేవా జగదంతరాత్మని।
నవస్తుభేదప్రతిపత్తిరస్తి మే తథాపి భక్తి స్తరుణేందుశేఖరే॥"

ఈశాస్త్రకర్త వాక్యపదీయమునకు లక్ష్యగ్రంథముగా శ్రీరామవృత్తము నిరువదిరెండుసర్గలుగాఁ బ్రకీర్ణ, అధికార, ప్రసన్న, తిఙన్తకాండములను పేర్లతోఁ బద్యకావ్యముగా రచించెను. ఈకవిత్వము శైలిచేఁగాని మనోహరములగు కల్పనవర్ణనములచేఁగాని యంతగా రుచించునదిగాదు. కాని పాణినీయశబ్దజాలమువల్లెవేయుటకు మిక్కిలియనుకూలముగానున్నది. ఇందుండియొకపద్యముదాహరించెదను.

"పపాత రాక్షసో భూమా ररాటచ భయంకరం।
తుతోద గదయాచారిం తం దుర్ధావాద్రిణా కపిః॥"

లోకవిఖ్యాతింగాంచిన యీతనిసుభాషితములోని కాలమహిమవర్ణనమగు—"సా రమ్యా నగరీ మహాంత్సనృపతి స్సామంతచక్రంచతత్పార్శ్వే తస్యచ సా విదగ్ధపరిష త్తాశ్చంద్రబింబాననాః। ఉద్వృత్తస్సచరాజపుత్రనివహ స్తేవందిన స్తాఃకథా। సర్వం యస్య వశాదగాత్స్మృతిపథం కాలాయ తస్మై నమః॥" అనుపద్యము పూర్వోక్తవిధముగానితఁ

డు గొంతకాలము వల్లభీపురరాజుసభలో నధికగౌరవము పొందినవాఁడ
నుటకు నిదర్శనమగుచున్నది. ఈకావ్యము బాలురకుంగూడఁ దెలియునం
తటిసులభశైలిలో సర్వవేదశాస్త్రసారంబున కాదర్శముగానున్నది. ఇం
దులో నీతిశతకమైహికజ్ఞానమును, వైరాగ్యశతకమాముష్మికజ్ఞానంబును
బోధించుచు నెట్టిమూఢునిహృదయంబునైనను గరగించునట్లుగానున్నవి.
మూఁడవదిపేరునకు శృంగారశతకమైనను నీతివైరాగ్యముల రెంటినిబో
ధించుచు నడుమనాయకమణివలె నలరారుచున్నది. ఇంతకంటెనీతివైరా
గ్యముల నేవియుపదేశింపఁగలవు. చూడుఁడు!

† స్మృతా భవతి తాపాయ దృష్టా చోన్మాదకారిణీ।
స్పృష్టా భవతి మోహాయ సానామ దయితా కథం॥
వేశ్యాసౌ మదనజ్వాలా రూపేంధనవివర్ధితా।
కామిభిర్యత్ర హూయంతే యౌవనాని ధనానిచ॥
కశ్చుంబతి కులపురుషో వేశ్యాధరపల్లవం మనోజ్ఞమపి।
చారభటచోరచేటక విటనటనిష్ఠీవనశరావం॥"

మఱియు నీక్రిందిశ్లోకమితఁడే తప్పక భట్టికావ్యమురచించినవాఁ
డనుటకును వైరాగ్యబోధకునుగూడ నుదాహరణమగును.

"అశీమహి వయం భిక్షా మాశావాసోవసీమహి।
శయీమహి మహీపృష్ఠే కుర్వీమహి కిమీశ్వరైః॥"

---

† వేశ్య, తలఁచుకొనినఁ దాపముచేయును. చూచిన వెఱ్ఱిపుట్టించును. తాఁకి
న మోహముగలిగించును. అదియెట్లు దయితయగును? కామవంతులెందుజవ్వనము
ను ధనమును హోమముచేయుదురో యావేశ్య రూపమనుపుల్లలచేవృద్ధిఁబొందుమద
నాగ్నియే. చోరభటచేటవిటనటులుమియునట్టి మూఁకుఁడు (పీకిదాను) అయిన వే
శ్యయధరోష్ఠము నేకులపురుషుఁడు చుంబనముచేయును?

జగంబున గృహదైవతమువలెనుండు నీకావ్యమునుగూర్చి యింక విస్తరించి వ్రాయక యొక శ్లోకముదాహరించెదను.

"వ్యాఘ్రీవ తిష్ఠతి జరా పరితర్జయంతీ।
రోగాశ్చ శత్రవఇవ ప్రహరంతి దేహం।
ఆయుః పరిస్రవతి భిన్నఘటాదివాంభో।
లోకస్తథాప్యహిత మాచరతీతి చిత్రం॥"

సర్వసమర్థుఁడగునితఁడీ సుభాషితత్రిశతి స్వయముగా వ్రాసియుండుననుమాట నిర్వివాదమేకాని, కాలవశంబున నిందలిపద్యములుగొన్నిలోపించుటయు వానిస్థానంబులఁ గాళిదాస శాఖదత్తాదికవులవి శ్లోకంబులు చేరుటయు సంభవించినదని యెఱుఁగవలయును.

బాలసరస్వతి, లక్ష్మణకవిమొదలగువారు తెలిఁగించిన యీశ్లోకములు సుప్రసిద్ధములుగావున నర్థమువివరింపలేదు.

భారవి.

-:O:-

ప్రాచీనమహాకవులలో నొకఁడగు నితఁడేకాలమున నెందువసించెనో యది తెలిసికొనుటకష్టసాధ్యమేయగును. కాని యీతనికాలమునుగూర్చి జార్మన్యదేశీయుఁడగు యాకోబీపండితుఁడోరియంటల్ జర్నల్ అను త్రైమాసికపత్రికమూఁడవభాగములో ‹. ఎట్లయినను మాఘు వియాఅవశతాబ్దము మధ్యభాగమునకుఁ బైవాఁడుకాఁడని స్థిరపడుటచే నీతనికంటెఁ బూర్వుఁడగు భారవి యాఅవశతాబ్దప్రారంభముననుండుటనిస్సంశయము" అనివ్రాసినదానింబట్టి యితఁడు క్రీ॥ శ॥ ౬ వ శతకము మొ

దటనుండియుండునని తెలుచున్నది. మఱియు ౬౩౪ లో రెండవపులకేశి
చేఁబ్రతిష్ఠింపఁబడిన యైహొలశాసనములోనున్నట్లుగాఁ దెలియుచున్న
"యేనాయోజిన వేశ్మ స్థిరమర్థవిధౌ వివేకినాజినవేశ్మ। స విజయతాం
రవికీర్తిః కవితాశ్రితకాళిదాస భారవికీర్తిః॥" అనుశ్లోకమువలన నప్పటికే
సుప్రసిద్ధుఁడై రవికీర్తికుపమానభూతుఁడుగానున్న భారవి తప్పక యొక
శతాబ్దముక్రిందటివాఁడైయుండు నని మఱికొందఱువ్రాసిరి. కావునని
హేతువులంబట్టి భారవి క్రీ॥ శ॥ ౫౫౦ ప్రాంతమునఁ గిరాతార్జునీయకా
వ్యమునువ్రాసియుండునని గ్రహింపవచ్చును. ఇతనిదేశమేదో సరిగాఁదె
లియదుగాని కొందఱు దక్షిణహిందూస్థానములోనివాఁడని యభిప్రాయ
పడియున్నారు. నిజమయినదికాకపోయినను నితనిఁగూర్చి మనదేశమునఁ
గింవదంతిగావచ్చునొకకథ హాస్యరసముగానుండును గావున దానినిందు
వ్రాయుచున్నాను.

భారవి చిన్నతనముననే మంచిసాహిత్యము నేర్చి పాణినీయమున
నధికసమర్థుఁడై చక్కనికవిత్వము చెప్పుచున్నకాలమున నపుడపుడు కొం
దఱు పెద్దమనుష్యులాతనితండ్రిదగ్గఱకువచ్చి భారవిని బొగడుచుండ నతఁ
డు "వానికేమి తెలియును జిన్నవాఁడు మీరంతగానుతింపఁదగిన గొప్పత
నమేమియులే" దని ప్రత్యుత్తరము చెప్పుచుండెడివాఁడఁట. ఆమాటలువి
నుచున్న భారవి తనవిద్యాసంపదఁజూచి తండ్రియసహనపడుచుండెనని
భావించి యీవృత్తాంతము తల్లితోఁ జెప్పుచుఁ దండ్రినిజంపినఁగాని తన
కుఁబ్రతిష్ఠరాదని కృతనిశ్చయుఁడై యొకనాఁడు తండ్రిభోజనము చేయు
చున్నకాలమున నొకపెద్దతిరుగలిరాయితీసికొని తండ్రినెత్తికి సరిగాఁబై
నున్నదూలముపైఁ గూరుచుండి యారాయివిడువవలెనని తలంచునంతలో
నాతనితల్లి భర్తనుగూర్చి "ఏమండి మనపిల్లవానినెవరైననుతించినపుడు
వానికేమి తెలియును వానిముఖమునినిందించెదరఁట. వాఁడందునకువ్యస

నపహుచుండె" నని పలుకరించెనఁట. అంతనావృద్ధుఁ "డోసీ వెఱ్ఱిదానా! పిల్లవానిసామర్థ్యము నేనెఱుఁగనా మనపిల్లవానినిమనము పొగడుకొనుట వానికిశ్రేయస్సుగాదని యట్లుచెప్పుచుంటినుగాని వానిమీఁదనాకుఁ గోపముకొంటివా" యనిబదులుచెప్పెనఁట. అంతనామాటలువినుచున్నభారవి పాపభీతచేతస్కుఁడై వారికిఁదెలియకుండఁగా వేఱుచోటినుండిక్రిందికి దిగివచ్చి నాయనా! పూజ్యులగుపెద్దలకేరికైన హాని చేయనుంకించువానికి దండనమేమియనియడిగెనఁట. అంతనతఁడు, కుమారా! యట్టివారాఱు నెలలత్తవారియింటనుండినఁజాలునని బదులుచెప్పెనఁట. అపుడు భారవి తనదుర్వృత్తి తెలిసియే యిట్లు సూక్ష్మదండనము విధించెనని యనుకొని మాఱుమాటాడక నేనేయట్టివాఁడనని చెప్పి సాష్టాంగదండప్రణామంబు గావించి తనదుష్టప్రయత్నమెఱిఁగించి క్షమింపవేడుకొని తనభార్యతోఁ గూడ వెంటనే పయనమై వెళ్లి యత్తవారియింటనుండెనఁట. వారును విద్వాంసుఁడగుజామాతవచ్చెనని మొదాఱుదినములకు గౌరవముచేసియెప్పటికినాతఁడింటికిఁ బ్రయాణముకాకుండుటచూచి క్రమక్రమముగా నతనియెడ ననాదరణముచూపుచుండెడివారఁట. అంతనతఁడు పశ్చాత్తప్తుఁడై "శ్వశురగృహనివాస స్స్వర్గతుల్యో నరాణాం యది వసతి దినాని త్రీణి పంచాథ సప్త। దధిమధుఘృతభక్ష్య క్షీరసారప్రవాహా స్తదుపరిని వసేచ్చేదన్నసారప్రవాహః॥" యనితలంచుకొనుచు నొకమాసముగడపెనఁట. పిదపమామగారు బావమఱఁదులు నతనికిఁ బలువిధములగు పనులనియోగించుచుఁ దుదకుఁ బొలములో జొన్నచేనికాపునియోగించిరఁట. భారవియుఁ దండ్రివిధించినయీదండనముకంటె మరణమే మేలనియెంచికొని నిత్యము భార్యయన్నము తెచ్చిపెట్టుచుండఁ బొలములోనే కిరాతార్జునీయమువ్రాసికొనుచుఁ జేనుకాయుచునుండెనఁట. ఇట్లుండ నెప్పటివలెనే భార్యవచ్చి నేఁడువ్రతదినము మాయింటనందఱు నోచుకొనుచు

న్నారు నాకుడబ్బు లేదేమి చేయుదు ననికన్నీరువిడువ నతఁడు నీవువిచారింపకుమని చెప్పి స్వానుభవపూర్వకముగాఁ గథాసందర్భమునకనుకూలముగా నపుడే వ్రాయుచున్న రెండవసర్గలోని—

* “సహసా విదధీత నక్రియా మవివేకః పరమాపదాం పదం ।
వృణతే హి విమృశ్యకారిణం గుణలుబ్ధాః స్వయమేవ సంపదః॥”

అనుశ్లోకము నొకతాటియాకుపై వ్రాసియిచ్చి దీనిని విక్రయించినయెడల నీకుఁగావలసినసొమ్ము వచ్చునని చెప్పిపంపఁగా నామెయు నింటికేగి యాపద్యము నొకవర్తకునకు విక్రయింప నతఁడానందించి నూఱువరాలిచ్చెనఁట. పిదప నతఁడిట్లాఱుమాసములను గడపి మహాపాతకవిముక్తుఁడై యింటికివచ్చెనని యొకకథగలదు.

తల్లిదండ్రులఁగొట్టియో తిట్టియో యింటినుండి వెడలఁగొట్టియో యపూర్వయశస్సునొందిన విద్యాభిమానులు నహంకారశూరులు పరశ్రేయస్సహనదూరులు నగు పండితమల్లు లప్పుడుకా దిప్పటికిని గొందఱుగలరుకాని లోకంబునకు నీతిగఱపు మహాకావ్యము వ్రాసినభారవి యంతటి జ్ఞానహీనుఁడగుననుట విశ్వసనీయముగాదు. కావున నీకథగూడఁగాళిదాసాదులకథలవంటిదేయని యూహింపఁదగును.

ఇతఁడు భారతములోని పాండవులయరణ్యావాసకథను దీసికొని దుర్యోధనుని రాజ్యపద్ధతిని, రాజనీతిని జక్కఁగా వివరించుచుఁ దుదకుఁ గిరాతవేషధారియగు శివునకు నర్జునునకు జరిగినయుద్ధము కిరీటికి మహేశ్వరుఁడు పాశుపతాదికము నొసంగుట యనుకథాభాగంబును బ్రధానముగాఁ జేసికొని కిరాతార్జునీయమను పేరుతోఁ బదునెనిమిదిసర్గల మహాకావ్యము రచించెను. ఇంతకంటె నితఁడు వ్రాసిన గ్రంథమేదియుఁ గనుపడదు.

* తొందరపడి యెట్టి కార్యము చేయరాదు. అవివేక మెల్ల యాపదలకు మూలము. ఆలోచించి పనిచేయువానిని గుణాధీనములైన సంపదలు వరించును.

ఇందు మొదటిమూఁడుసర్గలకుఁ బాషాణత్రయమని వ్యవహారముగలదు. ఈకవిత్వము నారికేళపాకమై యర్థగాంభీర్యముగలదని « నారికేళఫలసమ్మితం వచో భారవేః సపది తద్విభజ్యతే। స్వాదయంతు రసగర్భనిర్భరం సారమస్య రసికా యథేప్సితం ॥ " అను మల్లినాథసూరివచనంబును, « ఉపమా కాళిదాసస్య భారవేరర్థగౌరవం " అనులోకోక్తియుఁ జెప్పుచున్నవి. ఈకావ్యమునకు నేకనాథుఁడు, జోనరాజు, నరహరి, మల్లినాథుఁడు మొదలుగా ననేకులువ్యాఖ్యానములు వ్రాసిరి. కాని వీనిలో మల్లినాథసూరి లిఖించినఘంటాపథవ్యాఖ్యయే లోకములోను ప్రసిద్ధముగానున్నది

భారవి బ్రాహ్మణుఁడు; పాణినీయవ్యాకరణంబునను నీతిశాస్త్రంబునను నధికసమర్థుఁడు; చిత్రయమకబంధకవిత్వప్రియుఁడు. ఇతఁడు పదియేనవసర్గలో నతిక్లిష్టంబుగ బంధకవిత్వమునుగూర్చెను. ఈతనికవిత్వశైలి కఠినమయినదయినను సవిమర్శముగాఁ జదువువారికి మిక్కిలిరుచికరముగానుండును. చిరకాలమునుండి కాళిదాసత్రయమునకుఁ దరువాతఁ బఠనకావ్యముగా వ్యవహరింపఁబడు నీకావ్యమునుగూర్చి రసజ్ఞులకు వేఱుగాఁ దెలుపనక్కఱలేదు. శైలి తెలియుటకై దీనినుండి నీతిజ్ఞానంబులకనువగు రెండుపద్యములనుదాహరించెదను.

§ శుచిభూషయతి శ్రుతంవపుః ప్రశమస్తస్య భవత్యలంక్రియా।
ప్రశమాభరణం పరాక్రమస్స నయాపాదితసిద్ధిభూషణః ॥

‡ జీయతాం దుర్జయా దేహే రిపవశ్చక్షురాదయః।
జితేషు నను లోకోఽయం తేషు కృత్స్నస్త్వయా జితః ॥

---

§ చక్కనినీతిశాస్త్రము దేహమునలంకరించును. దానిని శాంతి యలంకరించును. దానిని పరాక్రమమలంకరించును. దానిని నీతిసిద్ధి యలంకరించును.

‡ దేహములోనున్న చక్షురాదిశత్రువులను ముందుగా జయింపవలయును. వానిని జయించిన యెడల లోకమంతయు గెలువవచ్చును.

మాఘుఁడు.

——:o:——

సంస్కృతభాషలోని యెల్లగొప్పకవులను భోజమహారాజునాఁటివారని చెప్పుబల్లాలపండితసంకలితం బగుభోజప్రబంధమువలెనే కొన్నియంశంబుల మేరుతుంగాచార్యునిప్రబంధచింతామణియుఁ బ్రభాచంద్రునిప్రభావకచరితంబును గూడవిశ్వసింపఁదగినవిగావనియుఁ గాలనిర్ణయావసరంబుల వీనినాధారములుగాఁదీసికొనఁగూడదనియుఁ బ్రాచ్యపాశ్చాత్యవిమర్శకులెల్లరు నిర్ణయించుటచే మాఘుఁడు భోజరాజునాశ్రితుఁడనిచెప్పునీమూఁడుగ్రంథంబులు నీతనికాలనిర్ణయంబునకుఁ బ్రమాణంబులుగాఁ జాలవు. అయినను బ్రభావకచరిత్రమువలనఁ దెలియుకొన్నిక్రొత్తయంశములనిందు వ్రాయుచున్నాను. "గూర్జరదేశమందు మాలమనుపురవరంబు గలదు. అందాదేశమును బాలించు శ్రీవర్మలాతుఁడను రాజుగలఁడు. అతనికి సుప్రభదేవుఁడను నొకబ్రాహ్మణమంత్రిగలఁడు. ఆతనికి దత్తకుఁడు, శుభంకరుఁడు ననునిరువురుకుమారులుగలరు. వారిలోఁ బెద్దవానికిఁబుత్రుఁడును భోజరాజునకు బాల్యస్నేహితుఁడు నగుమాఘుకవి శిశుపాలవధకావ్యమునురచించెను. రెండవవానితనయుఁడగు సిద్ధకవి యుపమితిభవప్రపంచకథయనుకావ్యమునురచించెను." అనియున్నది. ఈసిద్ధకవి తనకావ్యముచివర "గ్రంథనిర్మాణసంవత్సరములు ౯౬౨" అనివ్రాసినట్లుకొందఱుచెప్పుచున్నారు. దీనింబట్టి యితఁడు క్రీ॥ ౧౦౮౦ లో నున్నట్లుతేలుచుండుటచే నీతనిపెత్తండ్రికుమారుఁడగు మాఘుఁడుకూడ నప్పటివాఁడేయైయుండునని జర్మనీదేశస్థుఁడగు డాక్టరుక్లాటుమొదలగుకొందఱభిప్రాయపడియుండిరి. కాని, మాఘుఁడు పత్నీసహితుఁడై దారిద్ర్యముచే భోజరాజును యాచింపవచ్చెనని తెల్పుపైరెండుగ్రంథంబులకును, మాఘుకవి యాగర్భశ్రీమంతుఁడగుమంత్రిపుత్రుఁ డని తెల్పుదీనికిని బరస్పరవిరోధము

మెండుగాఁగనుపడుటచేతను, మాఘునకు సిద్ధర్షి, పితృవ్యపుత్రుఁడని తెల్పు నే యితరాధారంబులు లేకుండుటచేతను, ప్రభాచంద్రుఁడు తనకావ్యంబు మొదటనే వ్రాసిన "బహుశ్రుతమునీశేభ్యః ప్రాగ్గ్రంథేభ్యశ్చ కానిచిత్ । ఉపశ్రుత్యేతి వృత్తాని వర్ణయిష్యే కియంత్యపి॥" యనుశ్లోకమే యిందలికాలనిర్ణయాదులు సంశయాస్పదములని తెలుపుటచేతను పైకథ కింవదంతియని విశ్వసింపఁదగినది. మఱియుఁ గ్రీస్తుశకమునవమశతాబ్దము త్తరభాగంబుననున్న, కాశ్మీరదేశవాసియగు నానందవర్ధనాచార్యుఁడు ధ్వన్యాలోకంబున శిశుపాలవధలోనిశ్లోకంబులనుదాహరించుటచేఁగూడఁ పైకథ యవిశ్వసనీయంబనియు మాఘుఁడంతకంటెఁగూడఁ గడుఁబూర్వుఁడనియుఁ దేటపడుచున్నది. ఇదియిట్లుండఁగా, భారవిజీవితములో వ్రాసినట్లుగా జెర్మన్యదేశీయుఁడగు యాకోబీపండితునియభిప్రాయంబు ననిత్తఁడు తప్పక యాఱవశతాబ్దము మధ్యభాగములోనివాఁడని తెలియుచున్నది. మఱియుఁ దారానాథతర్కవాచస్పతివాచస్పత్యకోశంబున మాఘపదంబున కర్థము వ్రాయుచు "తావద్భాభారవేర్భాతి యావన్మాఘస్య నోదయః" (మాఘకవిపుట్టునంతవఱకు భారవికీర్తిప్రకాశించుచున్నది) అనియుద్భటుఁడు చెప్పినట్లు వ్రాయుటచేఁగూడ మాఘుఁడు భారవికి వెనువెంటనే బయలుదేఱినవాఁడని ధ్రువపడుచున్నది. కావున మాఘకవి ౬౭౦ ప్రాంతమున శిశుపాలవధకావ్యము రచించియుండునని విశ్వసింపవచ్చును.

ఈకవి బ్రాహ్మణుఁడు; ఉత్తమవంశసంభూతుఁడు. కావ్యాంతమున వ్రాసికొనిన స్వవంశవర్ణనపద్యములంబట్టి యితఁడు § శ్రీవర్మలరాజు రాజ్యంబున సర్వాధికారపదమునొందిన సుప్రభదేవునకుఁ బౌత్రుఁడును

---

§ ఈరాజుపేరు కొన్నికొన్నిపుస్తకములలో ధర్మనాభుఁడు, ధర్మలాతుఁడు, వర్మనాముఁడునని నానావిధములుగానున్నది. మల్లినాథుఁడాచివరిశ్లోకంబులకర్థము వ్రాయలేదు. కావుననవి సంశయాస్పదములని కొందఱనుచున్నారు.

సత్యసంధుఁడు నుదారుఁడు నగుదత్తకునకుఁబుత్రుండునని తెలియుచున్నది. ఇతఁడు తననివాసస్థానమును జెప్పకపోయినను బెక్కండ్రుతలంచినట్లు గూర్జరదేశస్థుఁడని చెప్పవచ్చును. కవిత్వమునుబట్టి యీతఁడు శబ్దతర్కవేదాంతశాస్త్రములయం దధికసమర్థుఁడనియూహింపవచ్చును.

ఇక్కవి మస్తశిక్షకుఁడగు శ్రీకృష్ణుఁడు శిశుపాలునిఁజంపుటయను భాగవతగాథను జక్కగావివరించి ప్రౌఢశైలిలో నిరువదిసర్గలమహాకావ్యమును రచించెను. ఇంతకంటెనితఁడువ్రాసినమఱియొకకావ్యమేదియుఁగనుపడదు. కాని, క్షేమేంద్రుఁడుతనయౌచిత్యవిచారచర్చలో మాఘునిదనియుదాహరించిన ,, బుభుక్షితైర్వ్యాకరణం నభుజ్యతే పిపాసితైః కావ్యరసో నపీయతే। నవిద్యయా కేనచిదుద్ధృతం కులం హిరణ్యమేవార్జయ నిష్ఫలాః కలాః॥ " అనుశ్లోకమును, వల్లభదేవుఁడు సుభాషితావళిలో మాఘునిదనివ్రాసిన ,, శీలం శైలతటాత్పతత్వభిజనస్సందహ్యతాంవహ్నినా। మాశ్రౌషం జగతిశ్రుతస్యపిఫలక్లేశస్య నామాప్యహం। శౌర్యేవైరిణి వజ్రమాశునిపతత్వర్థోఽస్తు మేసర్వదా। యేనైకేనవినాగుణాస్తృణబుసప్రాయాస్సమస్తాఇమే ॥ నారీనితంబఫలకే ప్రతిబధ్యమానా హంసీవ హేమరశనా మధురం రరాస। తన్మోచనార్థమివ నూపురరాజహంసాశ్చక్రందురార్తముఖరం చరణావలగ్నాః॥ " అనుపద్యములును నితఁడురచించినయింకొకగ్రంథమేదయినఁగలదేమోయను సంశయమును గలిగించుచున్నవి. కాని వీనిలో రెండవశ్లోకము భర్తృహరినీతిశతకములోఁగూడఁ గనుపడుటచేతను క్షేమేంద్రవల్లభదేవులు భర్తృహరిమాఘులకుఁ బెక్కుశతాబ్దములతరువాతివారగుటచేతను వాడుకనుబట్టి పైనీతిపద్యములకర్తృత్వమెవరికెవరిప్రమాదంబుననారోపింపఁబడినదో మనమూహింపఁజాలము. ఒకవేళనిజముగాఁ బైమూఁడుపద్యములు మాఘకవిరచించినవేయనియూహింపదగినయెడల రెండవనీతిపద్యము భర్తృహరినీతిశతకములోఁదరువాతనెవ్వరో యధికముగాఁజేర్చియుందురని నమ్మవలసియుండును.

ఈతనిశిశుపాలవధకావ్యమునకు వల్లభదేవుఁడు, రంగరాజు, ఏక నాథుఁడు, చారిత్రవర్ధనుఁడు, మల్లినాథుఁడు ననునేకరుండ్రు వ్యాఖ్యానములు వ్రాసిరి. కాని మల్లినాథసూరి సర్వంకషావ్యాఖ్య హిందూదేశమంతటను వల్లభదేవుని సందేహవిషౌషధవ్యాఖ్య కాశ్మీరదేశంబునను బ్రఖ్యాతిచెందియున్నవి. ఈతనికవిత్వము కఠినమైనదైనను సారస్యము నర్థగాంభీర్యమునుగలదియని "ఉపమా కాళిదాసస్య భారవేరర్థగౌరవం। దండినః పదలాలిత్యం మాఘేసంతి త్రయోగుణాః॥ నవసర్గగతే మాఘే నవశబ్దో నవిద్యతే।" యనుపండితవచనంబులును, "మాఘే మేఘే గతంవయః" అనుమల్లినాథసూరివచనంబును దెల్పుచున్నవి. లోకంబునఁ బఠనపాఠవ్యవహారంబునఁ బంచకావ్యములలో నన్నెకెక్కినయీకావ్యమును గూర్చి యధికమేమియు వ్రాయనక్కఱలేదు. ఇతఁడు భారవివలెనే చిత్రయమకబంధకవిత్వప్రియుఁడై భాషలోఁదనకుఁగలయధిక పాండిత్యమును వెల్లడించెను. ఈకావ్యంబున యదునందనుఁడు నాయకుఁడు. శృంగారాదిరసములతోఁగూడిన వీరము ప్రధానరసము. మహాకావ్యలక్షణంబులగునష్టాదశవర్ణనంబులు సిద్ధంబులు. ఇంద్రప్రస్థగమనాద్యపాయవిషయింబైన శిశుపాలవధ ఫలము. అట్టియికావ్యమెవరిహృదయంబు నాకర్షింపకపోవును? రుచిచూచుటకిందుండి రెండుపద్యముల నుదాహరించెదను.

‡ అన్యదా భూషణం పుంసాం శమో లజ్జేవ యోషితాం।
పరాక్రమః పరిభవే వైయాత్యం సురతేష్వివ॥
† మాజీవన్ యః పరావజ్ఞా దుఃఖదగ్ధోఽపి జీవతి।
తస్యా జననిరేవాస్తు జననీక్లేశకారిణః॥

‡ సురతవ్యతిరిక్తకాలమున స్త్రీలకులజ్జవలెనే పరాభవములేనియెడఁ బురుషులకు శమమే భూషణము. సురతకాలమున స్త్రీలకు ధార్ష్ట్యమువలెనే పరాభవమునఁ బురుషులకుఁ బరాక్రమముభూషణము.

† పరునివలన నవమానింపఁబడినవాఁడు నింద్యజీవనముచేయుచున్నాఁడు. తల్లికిఁగష్టముగలిగించినయట్టివాఁడు పుట్టకపోయినను మేలే.

ఆచార్యదండి.

-:0:-

" జాతే జగతి వాల్మీకౌ కవిరిత్యభిధాభవత్ ।
కవీఇతి తతో వ్యాసే కవయస్త్వయి దండిని ॥ "

అనులోకోత్తరప్రశంసకుఁ బాత్రుఁడగు నీమహాకవికాలముగాని జీవచరిత్రగాని సరిగాఁ దెలియఁజేయు నాధారము లేవియు లేవుగాని, మేగ్డోనలు, విలియము మొదలగు పాశ్చాత్యులును, నందర్గికారులు, దుర్గాప్రసాదపండితులు మొదలగు మనదేశీయులునుగూడ నీకవి యాఱవశతాబ్దము నంతంబుననుండియుండునని భావించిరి వారయినను సరియయిన ప్రమాణము లేవియునుజూపియుండలేదు. కాని ౯ వ శతకముత్తరభాగంబుననున్న రాజశేఖరునిదని సుభాషితహారావళిలోనున్న " త్రయోఽగ్నయస్త్రయో వేదా స్త్రయోదేవా స్త్రయోగుణాః। త్రయో దండిప్రబంధాశ్చ త్రిషులోకేషు విశ్రుతాః ॥ " అనుశ్లోకంబువలనను, ౮ వ శతాబ్దముత్తరభాగంబుననున్న వామనపండితుఁడు తనకావ్యాలంకారసూత్రవృత్తిలోనీతనిమతముద్ఘాటించినట్లుండుటవలనను వారికిఁ బ్రాచీనుఁడైయితఁడు పైని జెప్పినకాలంబుననేయుండునని విశ్వసింపవలసియున్నది.

ఈకవి రచించినవిమూఁడు గ్రంథములని లోకములోఁ బ్రసిద్ధిగలిగియుండఁగా దశకుమారచరితము కావ్యాదర్శము నను రెండుకోశములే యాతనిపేరఁగనుపడుచున్నవి. కాని కావ్యాదర్శముఖంబున " ఛందోవిచిత్యాం సకలస్తత్ప్రపంచో నిదర్శితః " అనియుండుటచే నీతఁడు రచించిన ఛందోవిచితియనుగ్రంథము గలదనికొందఱును వ్యాఖ్యాతలుదీనికిఁ బింగళకృతచ్ఛందస్సని యర్థము వ్రాయుటచేనిది యాతనిదిగాదని మఱికొందఱును, కవిహృదయమను కావ్యమొకటి యాతనిదిగలదని యొకరిద్దఱును,

దాదృశకావ్యమే లోకమున వినఁబడ లేదని కొందఱును, మల్లికామారుత మీతనిదని కొందఱును, అది యుద్దండాపరనాముఁడగు రంగనాథకవిదని యిఁకఁ గొందఱును, శూద్రకరాజు పేరనున్న మృచ్ఛకటికమీతనిదేయని కొందఱును, వీరిగుఱించు కాలికత్వాదులం దెల్పు నాధారములు లేవనిమఱికొందఱు నివ్విధముగా భిన్నాభిప్రాయులయియుండిరి. ఎట్లయిన నీతని మూఁడవకావ్యమిద్దియని నిర్వచింప నెవరికిని శక్యముగాకున్నది.

కావ్యాదర్శము సర్వకావ్యధర్మములను దెల్పునట్టి లక్షణగ్రంథము. ఈతనికిఁ బూర్వమే లోకములో నిట్టి గ్రంథములు గలవని యీతని ప్రతిజ్ఞారూపకముగానున్న “పూర్వశాస్త్రాణి సంహృత్య ప్రయోగానుపలభ్య చ। యథాసామర్థ్యమస్మాభిః క్రియతే కావ్యలక్షణం॥” అనుశ్లోకమే చాటుచున్నది. దండికవి యీగ్రంథము రచించి యెవరికో రాజపుత్రులకు స్వయముగాఁ జెప్పెనని యొకకింవదంతి గలదు. ఇది మూఁడుపరిచ్ఛేదములు గలది. మొదటిదానిలో గద్యపద్యాత్మక కావ్యంబుల వృత్తులు రీతులు మొదలగునవియు, రెండవదానిలో నర్థాలంకారాదిధర్మంబులును, మూఁడవదానిలో శబ్దాలంకారాదిలక్షణంబులును నిర్వచింపఁబడినవి.

ఇతఁడు లోకమునకుఁ బ్రసాదించిన మహాకావ్యము దశకుమారచరితము. ఇది యెనిమిది యుచ్ఛ్వాసములు గలది. దీనికనుబంధముగా, నైదు చిన్నయుచ్ఛ్వాసములు గల గ్రంథోపక్రమరూపంబగు పూర్వపీఠికయు, నొకటియుచ్ఛ్వాసముతో నుపసంహారరూపంబగు నుత్తరపీఠికయుఁ గలవు. ఎల్లవచనకావ్యంబులలో నింత మృదుమధురశైలిగలదింకొకటి లేదనుటకు “దండినః పదలాలిత్య” మ్మనులోకోక్తియే ప్రమాణము.

ఇది పదిమంది యుత్తమబాలురచరిత్రను దెల్పు నొకచక్కని యాఖ్యాయిక. ఇందు మగధదేశమందలి పుష్పపురము రాజధానిగాఁ గల రాజహంసుని కుమారుఁడైన రాజవాహనుఁడను రాజబాలుఁడు ప్రధాననా

యకుండు. చమత్కృతిజనకంబగు నీకథయంతయుఁ జదువవలయు నుగాని సంగ్రహించివ్రాసినంతమాత్రమున రుచింపదు. ఈవచనంబునడుమ రత్నమువలెనున్న యొకపద్యమిందువ్రాసెదను.

§ కిం క్రూరం స్త్రీహృదయం।
కిం గృహిణః ప్రియహితాయ దారగుణాః।
కః కామస్సంకల్పః।
కిం దుష్కరసాధనం ప్రజ్ఞా॥

---

§ క్రూరమైనదేది? స్త్రీలమనస్సు. గృహస్థునకిష్టమైనదేది? భార్యగుణము. కామమేది? సంకల్పమే. కష్టమైనపనులసాధించునదేది? బుద్ధి. అనిప్రశ్నోత్తరములు.

శూద్రకరాజు.

-:0:-

ఈకవికాలము నెవ్వరు నింతవఱకు స్థిరపఱచియుండలేదు. కాని, యమ్. విలియమ్సు, విల్సను పండితులిరువురునుగూడ నితనిఁ గ్రీ॥ ౨ వ శతాబ్దములోఁజేర్చిరి. ఇందులకుఁ గలియుగము 3300 ల కాలమున శూద్రకుఁడనునొకరాజు దేశపరిపాలనచేసినట్లు స్కాందపురాణములోనున్న వాక్యమే ప్రమాణముగాఁగనుపడుచున్నది. మేక్డోనలుపండితుఁడు, మృచ్ఛకటికమును దండిరచించి శూద్రకుని పేరుపెట్టియుండుననియు నీరాజు క్రీ॥ ౬౦౦ ల ప్రాంతముననుండియుండుననియువ్రాసెను. వీనిలో నెద్దానినైనను స్థిరీకరించి మృచ్ఛకటికకర్తయితఁడనినిర్వహింప నేగ్రంథాధారమును వారుచూపియుండలేదు. మఱియుఁ గాదంబరిలో బాణుఁడు వర్ణించిన శూద్రకరాజొకఁడుకనుపడుచుండెను. ఇతఁడెప్పటివాఁడో కనుఁగొనుటకునునాధారములేదు. కావున మనకవియగుశూద్రకుఁడేకాలంబు

న నెందుండెనో నిర్ణయింపఁదగినయాధారంబులేవియయినఁ గనుపడువ
అకును క్రీ॥ ౨——౬ శతాబ్దములనడుమవాఁడనితలంచెదము. ఎట్లయిన
ను క్రీ॥ ౮ వ శతాబ్దమునుత్తరభాగంబుననున్న వామనునికావ్యాలంకా
రసూత్రవృత్తిలో నీమృచ్ఛకటికములోనిశ్లోకములుండుటచేఁ దత్కర్తయ
గు శూద్రకుఁడంతకుఁబూర్వుఁడైయుండునని మాత్రము తెలియుచున్నది.

ప్రస్తావనలోని ,, గజగమనుఁడు, చకోరనేత్రుఁడు, పూర్ణచంద్రాననుఁడు, సురూపుఁడు, క్షత్రియముఖ్యుఁడు, విశేషసత్త్వుఁడు, సమరవ్యసనుఁడు, తపోధనుఁడు, వేదవేత్త, ప్రమాదరహితుఁడు, ఋగ్వేద సామవేద గణిత హస్తిశిక్షావిశారదుఁడు నగుశూద్రకరాజు కుమారునకు రాజ్యమిచ్చి యశ్వమేధయాగ మొనరించి నూఱుసంవత్సరముల పదిదినములయాయుర్దాయమువడసి యగ్నిప్రవేశము చేసెను " అనువాక్యముంబట్టి యీకవి తననాటకము తనయనంతరమభినయింపఁదగినదను భావముతో జాతకాదిగణనంబునఁ దనజీవనసమయంబునుగూడ నిందుఁ దెల్పెననియు, నగ్నిప్రవేశముగూడ శరభంగమునికిఁబోలి సర్వస్వారనామకయజ్ఞవిశేషంబున విధివిహితమైయొప్పుననియు నిందువలన ,, గ్రంథకర్తయనంతరము గ్రంథమెట్లుజన్మించిన " దనునాక్షేపణకవకాశములేదనియు దీనివ్యాఖ్యాతలువ్రాసియుండిరి. కాని, పైవర్ణనధోరణిఁబట్టిచూడఁగాఁ గవిస్వయముగాఁ దన్నట్లువర్ణించుకొనఁడనియు నినాటకము రచించి గతించిన యీకవియనంతరమీప్రస్తావనమాత్రమొకఁడెవఁడో రచించియుండుననియు నూహింపనగుచున్నది. పైయంశములంబట్టి యీతఁడు క్షత్రియుఁడనియుఁ బ్రభువనియుఁ దెలుచున్నదితఁ డేదేశమును బాలించినవాఁడో తెలియుటకీ నాటకంబునఁ గంఠోక్తంబగు నాధారమేమియుఁ గనుపడదు. కాని, యీ నాటకంబునఁ బ్రధానముగాఁ బ్రసంగింపఁబడిన యవంతీపురవర్ణనము చూడఁగా నీతఁ డుజ్జయినీప్రాంతరాజ్యము నేలెనేమోయని సంశయము గలుగుచున్నది.

ఈకవి రచించినది మృచ్ఛకటికముగాక యితరంబేమియు లేదు. ఇది పదియంకములనాటకము (ప్రకరణము) ఇందు శృంగారము ప్రధానరసము. ధీరశాంతుఁడగు చారుదత్తుఁడు నాయకుఁడు. గుణానురక్తయు వేశ్యయునగువసంతసేనకథానాయిక. ఈనాటకమాఱవయంకములో సువర్ణశకటికకై విలపించు చారుదత్తునికుమారుఁడగు రోహసేనునకు దాసియగురదనిక క్రీడార్థముగా మృత్తికాశకటికనిర్మించి యిచ్చెననుకథాభాగంబునే ప్రధానముగాఁజేసికొని కవిదీనికి మృచ్ఛకటికమను పేరుపెట్టినట్లు కనుపడుచున్నది. కాని కథమాత్రము విశేషముగాదీనికేమియు సంబంధింపక యతివిచిత్రముగానున్నది. కథాకల్పనలో దీనికిఁబోలినది ముద్రారాక్షసముగాక మఱియొకటి లేదనవచ్చును.

ఉజ్జయినిలో నుదారుఁడు సత్యవాదియు యశోరాశియు సుగుణవంతుఁడు నగుచారుదత్తుఁడను బ్రాహ్మణుఁడు వాణిజ్యంబున ధనముగోల్పోయి పరమదరిద్రుఁడయియున్నయెడ నీతనిసుగుణసంపదవిని యీతనియందనురక్తయైన యప్పురనివాసినియు వారనారీమణియు నగువసంతసేన, యధికధనమొసంగెదనని నిర్బంధపెట్టు గుణహీనుఁడు రాజశ్యాలకుఁడు నగుసంస్థానకునకువశపడక స్వయముగానీతనియింటికివచ్చి యీతనిపైఁబ్రేమచూపి తనయాభరణంబులదాఁచు నెపంబున నితనిచేతికిచ్చి వెళ్ళును. వసంతసేనచేటిక యగుమదనికనువరించిన శర్విలకుఁడను బ్రాహ్మణచోరుఁడు చారుదత్తునియింటనర్థరాత్రంబునఁ గన్నమువేసి ప్రవేశించి యావస్తువులనపహరించి తెచ్చి వసంతసేనకిచ్చి మదనికనువిడిపించితీసికొనిపోవును. మఱునాఁడు చారుదత్తుఁడు పరధనమునుపోఁగొట్టితి నేమిగతి యనివిచారించు వేడ నాతనిభార్య పతిసత్యభంగముగాకుండఁగాఁ దనమెడలోనిరత్నహారమునుదీసియిచ్చెను. దానినతఁడు వసంతసేనవస్తువులకు బదులుగాఁబంపును. అంతవసంతసేన చారుదత్తునియింటికివచ్చి తనవస్తు

పులవృత్తాంతము చెప్పి రత్నహారమును మరల నిచ్చి యాతని వరించి నాఁటిరాత్రి యందుండి మఱునాఁ డుదయమున జీర్ణోద్యానంబున కేగిన చారుదత్తునిఁ గలిసికొనఁ బయలు వెడలి ప్రమాదవశమున వీథిలో సిద్ధముగా నున్న రాజశ్యాలకుని బండి యెక్కి యాతని నందనంబునకు వెళ్ళెను. అంత వాఁడు దానిని మిక్కిలి నిర్బంధించి వశపడమిని దాని మెడ పిసికి పడవైచి చచ్చినదని తలంచి "వసంతసేనను జారుదత్తుఁడు చంపె" నను లోకప్రవాదము కల్పించి శిక్షాధికారులకు విన్నవింప నేగెను. అంతఁ బూర్వము చారుదత్తుని సేవకుఁడు నొకసారి వసంతసేనవలనఁ గాపాడఁబడినవాఁడు నిపుడు బౌద్ధశ్రమణకవేషంబున నున్నవాఁడు నగు సంవాహకుఁడను వాఁడా దారిని వచ్చి యపుడే మూర్ఛ దేఱిన వసంతసేనను జూచి లేవనెత్తి మెల్లగాఁ దీసికొని వెళ్ళెను. పిదప రాజశ్యాలకుని మాటవిని వసంతసేన తల్లినిఁ జారుదత్తుని రావించి విచారించి యధికరణికులు నాయకుని యెడ దోషము మోపి పాలకుఁడను తమ రాజున కెఱింగించి యాతని యానచే నతనికి శూలారోపణశిక్ష విధించిరి. అంతఁ జండాలు రతనిని వధ్యస్థానమునకుఁ దీసికొనివచ్చి చంపను ద్యమించునంతలో శ్రమణక వసంతసేన లచటికి వత్తురు. ఆతని మరణము తప్పెను. అంతలో దుర్వినీతుఁడగు పాలకరాజును జంపి పూర్వము నాయకునిచే నుపకృతి నొందిన యార్యకుఁడను వాఁడు రాజై చారుదత్తునికిఁ గొంత రాజ్యభాగమిచ్చెను. పిదపఁ జారుదత్తుని భార్యాపుత్రులు, వసంతసేన, నాయకునితో సుఖముగా నుందురు. ఇది కథాసారసంగ్రహము. ఇందు దారిద్ర్యము దానివలని కష్టములు; జూదము దాని యనర్థములు; చౌర్యము అందలి నైపుణి; వ్యవహారము దాని దుష్టత్వము; ప్రభుత్వము అందలి యవివేకము; సత్యము దాని యుపయోగము; వేశ్య దాని సునీతి; దుర్మార్గులు వారి స్వభావములు; అనునవి లోకజ్ఞానదాయకములుగా నభివర్ణింపఁబడినవి. ఈకవి మహారాజయ్యు నింతయతీతముగా లేమి నెట్లు వర్ణించెనని యాశ్చ

ర్యముగలుగును. దీనింగూర్చి చారుదత్తునివాక్యములఁ దెలుఁగుననిందువ్రా
సెదను. "కటికిచీఁకటిలో దీపదర్శనమువలె దుఃఖములలో సుఖముచ
క్కఁగనేయుండును. కాని, చిరకాలముసుఖమనుభవించి దరిద్రుఁడగువాఁ
డు జీవన్మృతుఁడేయనఁదగును. అల్పక్లేశకరము మరణము. అనంతదుఃఖ
కరము దారిద్ర్యము. ఈ రెంటిలోమరణమేయుత్తమము. అదృష్టవశమున
ధనమువచ్చును. పోవును. అందులకువిచారములేదుగాని సంపదతొలఁగఁ
గానే మైత్రినుండిమిత్రులుగూడఁదొలంగుదురనునిదియె దుఃఖకరముగా
నున్నది. లేమివలన సిగ్గును, దానివలనఁదేజోహానియు, దానిచేనవమాన
మును, నద్దానమనోవైకల్యము, దానిచే బుద్ధిరాహిత్యము, దాన నాశన
మునంభవించును. ఆహా! నిర్ధనత్వమెల్లయాపదలకుమూలముగదా! బం
ధువులు మాటాడరు. మిత్రులాదరింపరు. విపత్తులుచుట్టుకొనును. అక
టా! దరిద్రునిగతియేమి? ఇతరులుచేసిననేరమునకుఁగూడఁదానే యాస్ప
దమగును. దరిద్రునితో నెవ్వఁడునుఁజెలిమిచేయఁడు. ధనికులగృహంబు
లకుత్సవంబులఁజేరిన నతని వారుతృణప్రాయముగాఁజూతురు. వస్త్రాద్య
లంకారములులేనికారణమున గొప్పవారికిదూరముగానుండవలసివచ్చును
వేయేల? లేమి యాఱవమహాపాతకమే."

మఱియు, వేశ్యాదూషణవచనంబులిట్లెంతయు నీతిప్రదములుగా
నున్నవి. "వేశ్యలలో శుచిత్వమనునదియసంభవము. ధనమనెడుఫలము
లుగలసత్పురుషులనెడువృక్షములు వేశ్యలనెడుపక్షులచే భక్షింపఁబడిని
ష్ఫలత్వమునొందుచున్నవి. వారకాంతలు ధనకారణంబున నవ్వుదురు;
ఏడ్చుదురు. నమ్మింతురు. తామునమ్మరు. కావునవారిని శ్మశానపుష్పము
లవలె విడువఁదగును. వెలవెలఁది మనస్సులోనొకనినిఁదలఁచి మఱియొ
కనిఁజూపుచేఁబిలిచి యింకొకనియెడననురాగముచూపి తుదకొక్కనిశరీ
రంబునఁగామించును". మఱియు నాయకునిసచ్చరిత్రకొకటిరెండుదాహ

రణములు — మొదట వసంతసేనవచ్చి తనయెదుట నిలువఁబడినపుడు చారుదత్తుఁడు, "శరన్మేఘమునఁగప్పఁబడిన చంద్రలేఖవలెనున్నది ఈమెయెవతె?" అనుకొని "పరభార్యచూడఁదగినది కాదుగదా" యని మరలెను. పిదపబోగముదియని తెలిసి "కాపురుషునికోపమువలెనే యేకాంతమూలముగా జనించినకామము ధనహీనుఁడనగు నాగాత్రములయందే యణఁగుచున్నదో యీవసంతసేనయా?" యనిమరల ననురాగంబునఁ జూచెను. వసంతసేనవస్తువులు దొంగయపహరించినపిదప మఱియు నితఁడు "బిచ్చమెత్తియైనను సంపాదించి దానివస్తువులకుబదులుగా ధనమిచ్చెదనుగాని, నాసచ్చరిత్రకుభంగముగలుగ సత్యము ననువిడువను" అనెను.

మఱియుఁ జారుదత్తునివరించిన వసంతసేనమాటలెంతయు వేశ్యాజాతికేకాక లోకమునకుఁగూడ మంచినీతినిచ్చుచున్నవి. తన్నునిర్బంధించు రాజశ్యాలకునుగూర్చి నాయిక— "ఓదుష్టచరిత్రా! పవిత్రురాలను సచ్చరిత్రగలదానను నన్నేల ధనముచేనాశపెట్టెదవు? సువాసనయు మకరందమునుగలిగిన పద్మమును మధుపములువిడిచిపెట్టునా? కులశీలములు గలవాఁడు దరిద్రుఁడైనను బ్రయత్నమునఁబొందఁదగును. తమకుఁదగినవారినిబడయుటయనునది పణ్యస్త్రీలకుఁ బరమశోభగదా?"

ఈతఁడుపయోగించిన యుపమానంబులు మిక్కిలిలోకానుభవమును బోధించుచున్నవి. చూడుఁడు.

1 "అసత్పురుషసేవేవ దృష్టిర్విఫలతాం గతా।"

(అనఁగా) చీఁకటిలోదృష్టి కాపురుషునిసేవవలెనే వ్యర్థమగుచున్నది.

2 "అదృశ్యరూపా చపలాజరేవ యా మనుష్యసత్త్వం పరిభూయ వర్తతే।" (అనఁగా) కనుపడనిదై చంచలమై ముసలితనమువలెనే నిద్ర మనుష్యునిశక్తి నతిక్రమించి క్రమ్ముచున్నది.

ఈనాటకకాలమున బౌద్ధమతమభివృద్ధిలోనున్నట్లే కనుపడుచున్నది.

* "వర్షోదకముద్గిరతా శ్రవణాంతవిలంబినా కదంబేన ।
ఏకః స్తనోభిషిక్తో నృపసుతఇవ యౌవరాజ్యస్థః ॥"

మఱియు లోకానుభవంబునకింకొకయుదాహరణము.

§ "ధనైర్వియుక్తస్య నరస్య లోకే కిం జీవితేనాదితఏవ తావత్ ।
యస్య ప్రతీకారనిరర్థకత్వాత్కోపప్రసాదా విఫలీభవంతి ॥"

---

* వర్షబిందువులవిడుచుచుఁ జెవితుదనున్న కదంబపుష్పముచే, యువరాజ
రాజబాలునివలెనే వసంతసేన స్తనమొకటి యభిషిక్తమైనది.

§ లోకములో ధనములేనివానిజీవనమేల? అతనికోపంబును, అనుగ్రహంబు
గూడఁ బ్రతిక్రియాశూన్యంబులై వృథాయగునుగదా?

బాణభట్టుఁడు.

—:0:—

ఇతఁడు బ్రాహ్మణుఁడు; ఆపస్తంభసూత్రుఁడు. వాత్స్యాయన ంశసంభూతుఁడు; శోణానదికిదక్షిణముగానున్న ప్రీతికూటమనుగ్రామ తని మొదటినివాసస్థలము; ఈతనితండ్రి చిత్రభానుఁడు. తల్లిరాజదేవి. తనికిఁ జంద్రసేనమాతృషేణు లను పారశవులగు నిరువురుభ్రాతలుగల . పారశవుఁడనఁగాఁ బెండ్లియాడినశూద్రస్త్రీయందు బ్రాహ్మణునకుజ ంచినవాఁడనియర్థము. దీనింబట్టి కొన్నివందలసంవత్సరములక్రిందటివఱ ను మన్వాదిధర్మశాస్త్రానుసరణముగా బ్రాహ్మణాదులు తమక్రిందిజా కన్యలనుగూడఁ బెండ్లిచేసికొనుచుండిరని తెలియవచ్చుచున్నది. భా కవియగు నీశానుఁడీతనికిఁ బరమమిత్రుఁడు. ఇంకనీతనివంశంబును వి న్మిత్రపరిచరవర్గంబును వివరముగా వర్ణింపఁబడినది. ఈయెల్లయంశం లకు నీతనిహర్షచరిత్రమేప్రమాణము. ఇతఁడతిభూధనసంపన్నుండయ్యు

బాల్యంబుననే యధీతవేదవేదాంగుఁడై గార్హస్థ్యసుఖములనుభవించుచు స్వగ్రామంబునయున్నకాలంబునఁ దనకవిత్వపాండిత్యాతిశయంబువినిన శ్రీహర్షమహారాజునాజ్ఞచే నతనిసోదరుఁడగు § కృష్ణభూపాలుఁడు తనకై యొకసందేశహరునిఁబంప నితఁడాతనిమాటనతిక్రమింపఁజాలక శ్రీహర్షచక్రవర్తియాస్థానమునకువచ్చినట్లు హర్షచరిత్రలోఁగనుపడుటచే నీబాణుఁడాహర్షునకు సమకాలికుఁడై యాతనిసంస్థానంబున నున్నవాఁడని స్పష్టపడుచున్నది.

ఈశ్రీహర్షుఁడే హర్షవర్ధనుఁడనియు ద్వితీయశిలాదిత్యుఁడనియువ్యవహరింపఁబడినట్లు దేశచరిత్రలు వాకొనుచున్నవి. తూర్పునఁ గళింగదేశమును దక్షిణమున నర్మదానదివఱకును బశ్చిమమున వల్లభీరాజ్యమును నుత్తరమున నేపాళరాజ్యమును స్వాధీనపఱచుకొని యవ్యాహతముగ శత్రురాజులనణఁచి వీరాతివీరుఁడని ప్రసిద్ధికెక్కిన యీసార్వభౌముఁడు క్రీ॥ ౬౦౬ మొదలుగా ౬౪౮ వఱకుఁ గన్యాకుబ్జంబు రాజధానిగా నుత్తరహిందూదేశ మేలినట్లు కనుపడుచున్నది. బాణుఁడీతనియుదంతము నేవ్రాసినకతనెల్లవిమర్శకుల నిశ్చితాభిప్రాయమగుటచేనీకవి క్రీ॥ ౭ వ శతాబ్దంబుపూర్వభాగంబున శ్రీహర్షచక్రవర్తియాస్థానమలంకరించి కాన్యకుబ్జంబున నివసించియుండెనని విశ్వసింపవచ్చును.

ఈకవి ప్రథమవయస్సునఁ జండీశతకపార్వతీపరిణయనాటకంబులను, సకలసామ్రాజ్యలక్షణలక్షితుఁడగు హర్షుఁడు కృతినాయకుఁడుగాఁగలిగి మృదుశైలీవిభాసితంబగు హర్షచరిత్రమును మధ్యమవయస్సునను, విద్వజ్జనవదనసదనంబై సుకవికంఠభూషణంబై కుకవిమనశ్శల్యంబై "బాణోచ్ఛిష్టం జగత్సర్వ" మ్మను పండితలోకోక్తికినిదానంబై యుత్తమశైలీనిబద్ధంబగు కాదంబరీపూర్వభాగంబునంతిమవయస్సునను గ్రమము

§ ఇతఁడుగూడ హర్షవర్ధనుని భ్రాతయయినట్లున్నది.

గారచించినట్లు తోఁచుచున్నది. కాని యీతని యితరగ్రంథములలోవలె రసపుష్టియు వర్ణనానైపుణంబును దీనియందు లేకపోవుటచేతను, ప్రసిద్ధాలంకారగ్రంథములలో దీనిపేరెక్కఁడ నుదాహరింపఁబడకపోవుటచేతను దీనికథ కేవలము శబ్దార్థంబులఁ గుమారసంభవకావ్యమునకనుకరణమైనాటకోచితకల్పనంబు లేనిదియగుటచేతను, పార్వతీపరిణయనాటకంబీబాణునిది కాదనియు దీనినిరచించినవాఁడు వామనబాణుఁడను నింకొకకవియై యుండవచ్చుననియు నేతదితరప్రబలాధారశూన్యంబుగ వ్రాసినయొకపండితునియభిప్రాయంబుపై « పార్వతీపరిణయనాటకము సరసముగా లేదు. గావుననే తప్పక బాణభట్టునిదనినమ్మఁదగును. ఏమనఁగా—చండీశతకమును హర్షచరితీయపద్యములను జూచినయెడల నీతనిపద్యకవిత్వమంతరుచికరముగాదనియే తెలుచున్నది. ఇదియుంగాక దృశ్యశ్రవ్యకావ్యములరీతిభిన్నముగానుండుననుట నిర్వివాదము. దీర్ఘపదవాక్యభూయిష్ఠంబగు మహావర్ణనము గద్యకావ్యమునకుంబోలెఁ బద్యకావ్యమునకు నరిపడదుగదా. మఱియుస్వకపోలకల్పితంబు సరసవర్ణనంబునగు శృంగారభూషణమును రచించిన వామనబాణున కీనీరసనాటకకర్తృత్వమారోపించుట యనుచితంబు. కావున బాణభట్టుఁడు పార్వతీపరిణయంబురచించెనని చిరకాలమునుండివచ్చుచున్న ప్రవాదమునుల్లంఘనీయ" మని వ్రాసిన యొకానొకవిమర్శకునియభిప్రాయంబు మూలచ్ఛేదికాకుండుటచేతను, కాదంబరీశైలికిఁబాటువడినకొందఱికీరూపకమీతనిదిగాదనుతలంపుగలుగుట సహజమేయగునప్పటికిని, హర్షచరిత్రకాదంబరులలోవలె దీనిప్రస్తావనలోఁగూడ « అస్తి కవిసార్వభౌమో వాత్స్యాయనవంశసంభవో బాణః" యనుకవిస్వకథనంబు సమానార్థకంబుగానుండుటచేతను, వయోఽవస్థాభేదంబునఁ గవితాశైలీభేదంబుగూడఁ గలుగుననుటసత్యమేయని కాళిదాసాదిమహాకవికావ్యపరిశీలకులకనుభవపూర్వసిద్ధంబగుటచేతను, పరిశీలిం

చిచూడఁగాఁ గల్పనయందు వర్ణనమందును శైలియందును బాకమునం దును రసమునందు నౌచిత్యమునందునుగూడ నపరిపక్వంబగు నీనాటకము తప్పక యీతనిబాల్యప్రయత్నమైయుండుననుభావంబును హిమవంతుఁడు మేనకతోఁ దమపుత్రికయగు పార్వతికిఁ బెండ్లివయస్సువచ్చినదని వర్ణించి చెప్పిన లౌకికజ్ఞానబాహ్యంబగు „ ఆభోగశాలి కుచకుట్మల మాయతా క్ష్యా। వక్షో౽వకాశమభివాంఛతి సన్నిరోద్ధుం। అప్యస్తి నాస్తి వచ సాం విషయే౽వలగ్నే। తన్వీసముల్లసతి కాచనరోమరేఖా ॥ ” అనుపద్య మేనకకుబోధించుచుండుటచేతను, కాదంబరివంటి ఘనకావ్యమువ్రాసిన మహాకవికీసామాన్యరూపకకర్తృత్వమారోపింపమా యనునభిమానంబు ననుమానంబునువిడిచితిమేని తప్పకబాణుఁడే బాల్యంబునఁ బార్వతీపరి ణయంబురచించియుండునని నిశ్చయింపవచ్చును.

ఇదినైదంకములనాటకము దీనిశైలికఠినమైనదికాకపోయినను గల్పనవ ర్ణనాదులయందును సదలంకారములయందును, ప్రౌఢముగాక సరసజన రంజకంబుగాలేదని యుపమానాదులయెడ నసంఖ్యముగాఁగ్రహింపఁబడిన చంద్రచంద్రికాచంద్రకలాశబ్దంబులే వాకొనుచున్నవి. అయిన దీనినుండి యొకపద్యముదాహరించెదను.

† „ అవలోకనాయ లోలా దృష్టిరియం మృగదృశో నివృత్తిమతీ।
గత్వా ప్రతిప్రవాహం రాజతి శఫరీ నివర్తమానేవ ॥ ”

హర్షచరిత్రమెనిమిదియుచ్ఛ్వాసముల గద్యకావ్యము. ఇదిబాణభ ట్టహర్షరాజులయొక్క వంశవర్ణనంబునకును జీవనచరిత్రకును నాదర్శ ముగానున్నది. మొదటిరెంటిలోను బాణకవినిహర్షుఁడురప్పించుట, యతఁ డు రాజసభకేగుట. రాజతనియెడ మనస్సులోననురాగముగలవాఁడయ్యె

† భర్తనుజూడవెడలిన పార్వతిదృష్టి సిగ్గుచే మరలినదై ప్రవాహమునకెదు రేగి మరలిన చేఁపవలెనే ప్రకాశించుచున్నది.

మొకటఁ బైకి ననాదరభావముచూపుట పిదపఁ గ్రమముగా నత్యంతమైత్రిఁ గనఁబఱచుట మొదలుగాఁగల వృత్తాంతము వివరింపఁబడినది. మూఁడవదానిలో—బాణకవియొకనాఁడు బంధుగృహంబునకేగి సకలజ్ఞాతివర్గంబుతో నాసీనుఁడై యుండ సుదృష్టియనువాఁడు వాయుపురాణంబుఁ జదువుట, వంది యదివిని యీపురాణము హర్షచరిత్రకంటె భిన్నముగా లేదనిచెప్పుట, దానిపై బాణునిపినతండ్రికొడుకు శ్యామలుఁడు “హర్షరాజు మూలపురుషుఁడు మొదలుగా భార్గవవంశంబును దెల్పుచు హర్షచరిత్రవర్ణింపు” మని బాణుని వేఁడుట, యంతనతఁడావంశవర్ణనకుపక్రమించుటయను కథాభాగము వర్ణింపఁబడినది. నాల్గవదానిలో—పుష్పభూపతిపుత్రుఁడగు ప్రతాపశీలుఁడను నామాంతరంబుగల ప్రభాకరవర్ధనుఁడు రాజ్యము చేయుట, యతనికి యశోవతియను ధర్మపత్నియందు రాజ్యవర్ధనుఁడు హర్షుఁడునను పుత్రులును రాజ్యలక్ష్మియను పుత్రికయు జన్మించుట, సంప్రాప్తయౌవనులగు కుమారులకుఁ దండ్రి నీతినుపదేశించుట, కుమారికకుఁ బెండ్లిసేయుటయను భాగములు వర్ణింపఁబడినవి. అయిదవదానిలో—జనకుని యానతిచే రాజ్యవర్ధనుఁడు హూణరాజులపైఁ దండెత్తనుత్తరదిక్కునకుఁ బోవుట, యశోవతీప్రభాకరవర్ధనులమరణము హర్షునివిచారము చెప్పఁబడినవి. ఆఱవదానిలోఁ బితృమరణదుఃఖితుఁడగు రాజ్యవర్ధనుఁడువచ్చి తానురాజ్యమునొల్లనని యస్త్రసన్న్యాసమొనరించి తమ్మునకు రాజ్యమిచ్చుట, హర్షుఁడు కడువిచారించి మాలవరాజు తమబావమఱదినిజంపి తమచెల్లెలిని గాన్యకుబ్జంబునఁ జెఱలోఁ బెట్టెనని విన్నవించుట, యదివిని యతఁడుద్దీపితకోపుఁడై మరలఁ గృపాణపాణియై మాలవరాజుకులమున్మూలింపవెడలి తత్సైన్యంబును సంహరించి యస్త్రము విడిచియున్నకాలంబున మోసంబున నాగౌడాధిపుఁడతనిని జంపుట, యావృత్తాంతమువిని హర్షుఁడు కాలానలోగ్రుఁడై “కొన్నిదినములలో గౌడవంశమును నిర్మూలింప

కపోయితినేని యగ్నిలోఁబడి మృతినొందుము" నని కఠినప్రతిజ్ఞ చేయుటయను నవి విశదీకరింపఁబడినవి. ఇఁక సప్తమాష్టమ భాగంబులలో హర్షుఁడు తన ప్రతిజ్ఞ నెఱవేర్చి కాన్యకుబ్జంబు నాక్రమించుట, కారాగారమునుండి తప్పించుకొని సపరివారముగా వింధ్యాటవికిఁ బోయిన తనసోదరిని వెదకి పట్టుకొనుట, యొకమునివలన నేకావళి యనుమౌక్తికహారమును బడయుట, సర్వదిగ్విజయజిగీష యనువిషయంబు లభివర్ణింపఁబడినవి. ప్రతిప్రకరణములోని సారమాయాభాగముల మొదట నొకటి రెండుపద్యములలో వ్రాయఁబడినది. స్వాశ్రయభూతుఁడగు సార్వభౌముని చరితము వర్ణించుటయందును, పూర్వకవి కావ్యముల సగౌరవముగా వర్ణించుటయందును నుత్తమపదవికి నర్హుఁడగు నీకవి యీకావ్యముఖంబున వ్యాస, భట్టారహరిచంద్ర సాతవాహన ప్రవరసేన భాసకాళిదాసాఢ్యరాజకవులను, వాసవదత్తాబృహత్కథలను గొనియాడెను.

కాదంబరి—ఈ పేరుగల స్త్రీ కథానాయికగాఁ గలుగుటఁ గవి దీనికీపేరు పెట్టియుండును. కాని, ముఖ్యపాత్రసూచనము గ్రంథాదినుండి యుండుట యాఖ్యాయికలకు నావశ్యకమగు రసకారణమైయుండఁగా నిందుఁ గథలోఁ జాలభాగము గతించిన వెనుక దానితో నేసందర్భము లేనట్లుగాఁ గాదంబరీప్రవేశము మధ్యభాగమునఁ గనుపడుటచేతను, గ్రంథమాద్యంతము కథానాయకుఁడగు చంద్రాపీడుని యుదంతము చెప్పుచుండుటచేతను, దీనికిఁ జంద్రాపీడచరితమని పేరున్న బాగుగా నుండునని తోఁచుచున్నది. అయిన నీకథ గుణాఢ్యుని బృహత్కథలోని కాదంబరికథ ననుసరించి వ్రాయఁబడినది గావునఁ గవి యీపేరు పెట్టియుండునని మనము సమాధానము చేసికొనవచ్చును. సంస్కృతభాషలో లెక్కకు మిక్కిలి తక్కువగా నున్న వచనప్రబంధములలో దీనికున్న గౌరవము మఱియొకదానికిని లేదు. బాణభట్టకవిబ్రహ్మ తనయనన్యసామాన్యంబగు పరిశీలనశక్తి, కల్పనాచా

తుర్యము, వర్ణనాసౌందర్యము, సాహిత్యసంపద, భాషాస్వాతంత్ర్యము ననునైదురంగులతోఁ జిత్రకలానైపుణ్యంబునఁ గాదంబరినిరచించి సార్వ జనీనం బగునీతి యనుజీవంబువోసెనో యనఁదగునీకావ్యము సంస్కృతి వాఙ్మయంబున ఘనయశస్సుగాంచినదనుటకు, ‹‹ కాదంబరీ రసజ్ఞానామాహారోఽపి నరోచతే ›› యనుపండితలోకోక్తియేనిదర్శనము. కాని, యతి కఠినసూతనపదంబుల నుపయోగించుట సమాసము ...దీర్ఘములై రెండర్థములతో దుర్గ్రాహంబులుగానుండుట, కొన్నిచోట్లఁ రెండవయర్థమునిరర్థకముగానుండుట, మఱికొన్నిచోట్లఁ గర్తృపదంబునకు మూఁడునాలుగు పుటలుదాఁటినవెనుకఁగాని క్రియాపదముతోనన్వయములేకుండుట, విశేష్యంబుల విశేషణంబులును, విశేషణంబుల విశేషణంబులును వానివిశేషణంబులునుగలిసి యన్వయకాఠిన్యమునుగలిగించుట, కథగూడ నమానుషచర్యలం దెలుపుచు నైజముగానుండకుండుట మొదలుగాఁ గొన్నియంశంబులు కవిపాండిత్యప్రకర్షమును దెలుపుటకుమాత్రమే యుపయోగపడుచుఁ గథాసారస్యమునకు భంగముగలిగించుచున్నవని కొన్నియాక్షేపములుచూపుచు సర్వసాధారణంబులగు మనుష్యావస్థలను, బ్రాసాదములను బురంబులను, మున్యాశ్రమంబులను, వనంబులను, హిమాలయంబును, అచ్ఛోదసరస్సును, మహాశ్వేతాప్రస్తావమును, మిగులనైజముగావర్ణించి దీనియందుఁ గవియసాధారణప్రతిభాచాతుర్యంబుఁజూపెనని వీబరుమొదలుగా నన్యదేశీయవిమర్శకులుగూడ నీకావ్యమునధికముగాఁబ్రశంసించిరి. పరిశీలింపఁగా నీతనికవితాశైలి వక్రముగానున్నదనుటకు రాఘవపాండవీయకర్తయగు కవిరాజుచెప్పిన ‹‹ సుబంధుర్బాణభట్టశ్చ కవిరాజఇతిత్రయః। వక్రోక్తిమార్గనిపుణా శ్చతుర్థో విద్యతేనవా॥ ›› యనుశ్లోకమే ప్రమాణము.

ఈకావ్యంబున శృంగారరసముప్రధానము. కథానాయకులగు కా

దంబరీచంద్రాపీడుల పరస్పరానురాగము చక్కగాం గ్రమక్రమప్రవర్ధనముగా నీతిదాయకముగా వివరింపఁబడినది. తక్కంగలపాత్రలవర్ణనంబు గూడఁబ్రాపంచికజ్ఞానంబునకుదాహరణముగాఁజాలును. మనోహరంబగు కథకాలవాలమై గీర్వాణభాషలోనియెల్లపదములకు నిఘంటువై యుత్తమశైలీరచనంబై పండితహృదయప్రాసాదమలంకరించిన యీకాదంబరినిగూర్చి యిఁకనధికముగాఁవ్రాయక తారాపీడునికుమారుఁడగు చంద్రాపీడునకు యౌవరాజ్యపట్టాభిషేకసమయమునకుముందుగా మంత్రియగు శుకనాసుఁడుపదేశించిన నీతిసారసంగ్రహమిందుఁ దెలుఁగున లిఖించెదను.

"నాయనా! చంద్రాపీడ! అఖిలశాస్త్రములనభ్యసించిననీకుపదేశింపఁదగినదేదియును లేదు. యౌవనంబు గాఢాంధకారము. ధనసంపత్తి దారుణంబు. అగర్భరాజత్వ మభినవయౌవనత్వ మసమానరూపత్వ మమానుషశక్తిత్వ మనునిది గొప్పయనర్థపరంపర. ఎంతచదివినవానికిని జవ్వనంబునబుద్ధి కాలుష్యమొందకపోదు. చంద్రోపలంబుల శశికిరణంబులు చొరునట్లు ధీరునిచిత్తంబునకు గురూపదేశముచక్కగా నెక్కును. అదియే యభాగ్యునిచెవులకు సలిలమువలెనే పీడఁగలిగించును. కావున బాలా! విషయసుఖంబులెఱుంగనినీ కీసమయ ముపదేశయోగ్యము దుస్స్వభావంబునకు వంశంబును వినయంబునకుఁ జనవును గారణంబులుగావు. చందనతరువునఁబుట్టు నిప్పుగాల్పదా? శాంతపఱచుజలమున్నను బడబానలముగ్రముగాదా? గురూపదేశముయోగ్యులకు నిర్మలజలస్నానము. అస్వర్ణకర్ణాభరణము. అహంకారదాహజ్వరపరీతయగుప్రకృతిగలరాజులకిది ముఖ్యావశ్యకము. కుమారా! లక్ష్మిమిక్కి చంచలురాలు. లభించియు లభింపకయుఁగూడ దుఃఖముగలిగించును. కులమునుజూడదు. శీలంబును గాంచదు. విద్యను వినదు. ధర్మమునుననుసరింపదు. త్యాగము నాదరింపదు. జ్ఞానమును విచారింపదు. గుణమునుగోరదు. పౌరుషమును బాటింపదు.

మానమును మన్నింపరు. ఇట్టిలక్ష్మినిబరిగ్రహించి రాజులు సకలదుర్వినయంబులకుఁ బాత్రమగుదురు. పట్టాభిషేకసమయంబుననే దాక్షిణ్యము జరాసరణము, పరలోకచింత, సత్యవాదిత్వము వారి నెడఁబాయును. సప్తవ్యసనంబులను సద్గుణంబులనివారు తలంతురు. అనువర్తులమాటలాదరింతురు. దర్శనమిచ్చుటయే యనుగ్రహమనియూహింతురు. ఆలోకనంబె యత్యుపకారమనుకొందురు. పలుకేబంగారమనిభావింతురు. ఆజ్ఞయే వరదానమనిస్మరింతురు. దేవతలకు నమస్కరింపరు. బ్రాహ్మణులనర్చింపరు. మాన్యులమన్నింపరు. ఎవఁడు రాత్రిందివ మున్నపిలేనివి విపరీతముగాఁజెప్పుచుఁ జేతులుగట్టుకొని యనుసరించియుండునో యతనిమాట యొట్టిదైన నాలకింతురు. ఓకుమారా! అతికష్టచేష్టాదారుణంబగు రాజ్యతంత్రంబునను మహామోహకారణంబగు జవ్వనంబునను సర్వజనసమ్మతంబుగాసంచరింపఁబ్రయత్నింపుము. ఎట్టివిద్వాంసునైన నెట్టిధీరునైన నెట్టిసత్కులప్రసూతునైన లక్ష్మి దుర్మార్గునిఁగాఁజేయు నన్నమాటమాత్రము మఱచిపోకుము".

---:0:---

భూషణభట్టుఁడు.

ఇతఁడు బాణభట్టునికుమారుఁడు. తండ్రియనంతరమున, నసమాప్తంబగు కాదంబరీకావ్యమును దానుసంపూర్తిగావించినట్లుగాఁ గాదంబర్యుత్తరభాగముఖంబునవ్రాసిన ‹‹ యాతేదివంపితరి తద్వచసైవసార్ధం విచ్ఛేదమాప భువి యస్తు కథాప్రబంధః। దుఃఖంసతాం తదసమాప్తికృతం విలోక్య ప్రారబ్ధఏవ సమయానకవిత్వదర్పాత్ ॥ " అనుపద్యమువల

నఁదెలియుటచే నితఁడు ౭వ శతాబ్దంబు మధ్యభాగంబున నున్నవాఁడని నిశ్చయమగుచున్నది.

ఈయుత్తరభాగము పూర్వభాగమంత ప్రౌఢముగా లేదుగాని యితఁడు దీనినిసరసముగాఁ గ్రమముగా సమాప్తిఁ గొందించుటలో నెల్లవిధములఁ దండ్రి నేయనుకరించినట్లు కనుపడుచున్నది.

చంద్రాపీడుఁడు గంధర్వరాజపుత్రియగు కాదంబరియొద్దనుండి వచ్చినపత్రలేఖవలనఁ బ్రియురాలివృత్తాంతమువినుచుండఁగా బాణుఁడీకథనుండి విరమించినట్లు కనుపడుచున్నది. భూషణభట్టాతరువాతివృత్తాంతమునందుకొని ప్రియవిరహపీడిత యగుకాదంబరివచనములను బత్రలేఖ చంద్రాపీడునకుఁ వినిపించుట యను కథాభాగముతోఁ గాదంబరీకావ్యమునుత్తరభాగమారంభించెను. ఈభాగంబునఁ గాదంబరీచంద్రాపీడులు పెక్కుకష్టములంబడి తుదకుమృతినొంది మరలజీవించుట, కాదంబరీచంద్రాపీడులవివాహము, మహాశ్వేతాపుండరీకులసమాగమము, వారిమహిమానువర్ణనము, చక్కగావిశదీకరింపఁబడినవి. కథ శుభాంతముగాముగిసినది.

ఎంతగొప్పకవియైనను దనంతఁదాను సరసకథలఁగల్పింపఁగలఁడుగాని యొకనియభిప్రాయమనుసరించి పూర్వోత్తరసందర్భవిరోధములేకుండ రసభంగముగాకుండ మధ్యభాగమందుకొని కథనుసమాప్తిచేయఁజాలఁడు. అట్టియెడ నిట్టిదురూహ్యంబగు కథోపరిభాగంబు నీషద్వైషమ్యములేకుండఁగ నొక్కమనస్సునఁబన్నినట్లుగా సయుక్తికముగాఁబెంచి పూరించుట, తండ్రివచనరచనానైపుణిని గథాశయంబును బ్రత్యక్షముగా నెఱింగినకొడుకునకుఁదగునుగాని యింకెవ్వనికిశక్యమగును? ఆహా? పండితలోకభూషణుండగు భూషణభట్టునిఁ గన్నబాణభట్టునిభాగ్యమే మనవచ్చును?

మయూరకవి.

—:o:—

సూర్యశతకకర్తయగు మయూరుఁడు బాణభట్టునకు శ్వశురుఁడనియొకఁడును శ్యాలకుఁడనియొకఁడును జెప్పుచు నీతఁడుజ్జయినీరాజగు వృద్ధభోజునిసభలోనున్నవాఁడని మానతుంగాచార్యుఁడు భక్తామరస్తోత్రవ్యాఖ్యలోను, మేరుతుంగాచార్యుఁడు ప్రబంధచింతామణిలోను వ్రాసిరి. ఇట్టివి కాలనిర్ణయంబునకు సరిపడవని యిదివఱకే తెలిపియుంటిమి. కాని మొత్తముమీఁద మయూరుఁడు బాణునకుబంధువని నమ్మవచ్చును.

ఇతఁడు బాణభట్టునకు సమకాలికుఁడై కాన్యకుబ్జంబున హర్షవర్ధనుఁ డను శ్రీహర్షునియాస్థానంబుననున్నట్లుగా శార్ఙ్గధరపద్ధతి మొదలగువానిలోఁ బ్రసిద్ధముగానున్న రాజశేఖరుని “ అహో ప్రభావో వాగ్దేవ్యా యన్మాతంగదివాకరః । శ్రీహర్షస్యాభవత్సభ్య స్సమో బాణమయూరయోః ॥ ” అనుపద్యమును, నవసాహసాంకచరితము రెండవసర్గలోఁ బరిమళకాళిదాసు వ్రాసిన “ సచిత్రవర్ణవిచ్ఛిత్తిశాలినో రవనీపతిః । శ్రీహర్షఇవ సంఘర్షం చక్రే బాణమయూరయోః ॥ ” అనుపద్యమును దృఢాధారములు కాఁజాలును. కావున మయూరకవి హర్షవర్ధన బాణభట్టులతో ౭ వ శతాబ్దము పూర్వభాగంబున నున్నట్లు నిశ్చయింపవచ్చును.

ఇతఁడురచించినది సూర్యశతకము దక్క మఱొకటేదియుఁగానరాదు. మయూరకవిరచించినవని సుభాషితావళ్యాదులలో సూర్యశతకాతిరిక్తము లగుకొన్నిశ్లోకములుకనుపడుచున్నవిగాని యట్టిగ్రంథమేదియులభింపలేము. రాజశేఖరుఁడీతనిఁబ్రశంసించినపద్యమొకటి సూక్తిముక్తావళిలో నిట్లున్నది.

“ దర్పం కవిభుజంగానాం గతా శ్రవణగోచరం ।
విషవిద్యేవ మాయూరీ మాయూరీ వాఙ్నికృంతతి ”

ఈతనిశతకంబునకు వల్లభదేవాదులైదుగురు వ్యాఖ్యానములు వ్రాయుటయే దీనిఘనతను దెల్పుచున్నది. ఈకవియే తనశతకంబునుగూర్చి కట్టకడ నిట్లు ప్రశంసించెను.

‡ శ్లో॥ శ్లోకాలోకస్య భూత్యై శతమితిరచితా శ్రీమయూరేణ భక్త్యా।
యుక్తశ్చైతాం పఠేద్య స్సకృదపి పురుష స్సర్వపాపై ర్విముక్తః।
ఆరోగ్యం సత్కవిత్వం మతి మతులబలం కాంతిమాయుః ప్రకర్షం।
విద్యామైశ్వర్యమర్థం సుతమపి లభతే సోఽత్రసూర్యప్రసాదాత్॥

ఈతనికవిత్వము మిక్కిలిమృదుమధురమై భక్తజనహృదయరంజకంబుగా నుండును.

---

‡ మయూరుఁడురచించిన యీనూఱుశ్లోకములు పఠించిన వారికి సూర్యానుగ్రహంబున నాయురారోగ్యవిద్యాబలైశ్వర్యములు గలుగును.

-:0:-

భవభూతి.

ఈమహాకవియే తననివాసాదులఁగూర్చి తననాటకంబులలోనిట్లు వ్రాసికొనెను. “దక్షిణాపథంబున విదర్భదేశంబునఁ బద్మాపురమనునగరముగలదు. దాన వేదవేదాంగవేత్తలు తైత్తిరీయశాఖాధ్యేతలు పంచాగ్నులు క్రతుకర్మతులు సత్కర్మాచరణులు కాశ్యపగోత్రులు నగునామంబరులనిపిలువఁబడు బ్రాహ్మణులుగలరు. వారిలో వాజిపేయయాజియగు మహాకవియనువానికి నైదవపురుషుఁడును, భట్టగోపాలునకుఁబౌత్రుండును, జ్ఞాననిధియనుపాధ్యాయునకు శిష్యుండును, శ్రీకంఠపదలాంఛనుండును, బదవాక్యప్రమాణజ్ఞుండు నగుభవభూతియనుకవి గలఁడు.”

వింధ్యపర్వతంబునకు దక్షిణంబుగా నార్యులేతెంచినమార్గమునకు దక్షిణాపథమని పేరుపెట్టిరి. విదర్భదేశమనఁగా నిప్పటి Bedar అని గ్రహింపనగును. దీనినే మనపూర్వులు వెలనాడనివ్యవహరించుచువచ్చిరి. కావుననే మనదేశమందలి వెలనాటిబ్రాహ్మణులకు విదర్భజులని నామాంతరము గలదు. వీరచ్చటినుండియే కృష్ణాగోదావరీతీరంబులకు వచ్చియుందురు. ఈయర్థంబును దలంచియే కాఁబోలు డాక్టరుభాండారుకారు, భవభూతి తెలుఁగుసీమను జన్మించినవాఁడని వ్రాసియుండెను. ఈ పైయంశములనుబట్టి యీకవి విదర్భజుఁడగు వైదికబ్రాహ్మణుఁడనియుఁ గృష్ణయజుశ్శాఖీయుఁడనియుఁ గ్రతులోలుఁడగుస్మార్తాద్వైతియనియుఁ గాశ్యపగోత్రుఁడనియు స్పష్టమగుచున్నది. ఈకవి తనవంశ్యులయుత్తమత్వమునుగూర్చి—"* తే శ్రోత్రియా స్తత్త్వవినిశ్చయాయ। భూరిశ్రుతం శాశ్వతమాద్రియంతే। ఇష్టాయ పూర్తాయచ కర్మణేఽర్థాన్। దారానపత్యాయ తపోఽర్థమాయుః॥" అనివర్ణించుకొనెను.

§ శ్రీకంఠబిరుదాంకితుఁడగునీతనికాలనిర్ణయమునుగూర్చి యెల్లవిమర్శకులైకమత్యము గలిగియుండుటచే విశేషించి వ్రాయనక్కఱలేదు. రాజతరంగిణిలోని "కవిర్వాక్పతిరాజ శ్రీభవభూత్యాదిసేవితః। జితో యయౌ యశోవర్మా తద్గుణస్తుతివందితాం॥" అనుశ్లోకమునుబట్టి లలితాదిత్యనృపాలుఁ డుజ్జయినీకన్యాకుబ్జంబులకుఁ బ్రభువగుయశోవర్మను

* వేదజ్ఞులగువారు బ్రహ్మజ్ఞానముకొఱకు శాస్త్రములను, యాగాదులకును తటాకాదినిర్మాణములకును ధనమును, సంతానముకొఱకు భార్యలను, తపస్సుకొఱకు నాయుర్దాయమును గోరుచుందురు.

§ ఇదివఱకువిపులముగా వ్రాసి ముద్రించిన యీతనిజీవితమునిందు సంగ్రహించితిని. అందుదాహరించిన కవులకాలనిర్ణయంబులుగూడఁ గొన్నియీసంస్కృతకవిజీవితములో నందందుకూర్చఁబడినవి.

జయించి తదాస్థానకవి యగుభవభూతిని గాశ్మీరమునకుఁ దీసికొని వెళ్ళినట్లు తెలియుచున్నది. రాజతరంగిణినిబట్టి లలితాదిత్యనృపాలునికాలముతో సరిచూడఁగా యశోవర్మ క్రీ॥ శ॥ ౭౩౦ వఱకు నుజ్జయిని నేలినట్లుకనుపడుచున్నది. మఱియు ౮ వ శతాబ్దమునడుమనున్న వామనుఁడు కావ్యాలంకారసూత్రవృత్తిలో మహావీరచరితాదులను బేర్కొనుటచేఁగూడ నీతనికంటె మనకవిపూర్వుఁడైనట్లుస్థిరమగుచున్నది. కావున మనకవి క్రీ॥ శ॥ ౭౩౦ ప్రాంతమునజీవించియుండెననుట నిశ్చయము.

కృతివిమర్శనము—సంస్కృతవాఙ్మయంబున భవభూతిమహాకవిపేరు సుప్రసిద్ధమైనిలిచియున్నది. శబ్దార్థగౌరవంబగు కిరాతార్జునీయము మొదలుగాఁ గవికర్ణరసాయనంబై కల్పనాచాతుర్యవిలసితంబై యుత్తమశైలీనిబద్ధంబగు కాదంబరివఱకును స్వభావవర్ణనావిభూషితంబులగు రత్నావళీప్రియదర్శికలు మొదలుగా నిరుపమానోపమానస్వభావాలంకృతంబై సకలసరసహృదయరంజకంబై విలసిల్లు కాళిదాసకృతిజాతంబువఱకునుగల కావ్యనాటకాదులనిర్మించిన ప్రాచీనకవుల యెల్లకవితాధర్మంబులునుగల కృతిరత్నత్రయంబును నిర్మించినభవభూతినిబోలినవాఁడర్వాచీనకవులలో నింకొకఁడు లేఁడు. మాలతీమాధవములోని యీక్రిందిపద్యంబు నీతనిలోకోత్తరపాండిత్యంబును సర్వతంత్రస్వతంత్రతను వెల్లడించుచున్నది. దీనికి నిదర్శనంబు లాయావిమర్శనభాగంబుల ముందుగనుఁగొనవచ్చును.

† “యద్వేదాధ్యయనం తథోపనిషదాం సాంఖ్యస్య యోగస్య చ।
జ్ఞానం తత్కథనేన కిం నహి తతః కశ్చిద్గుణో నాటకే।

† నాటకంబున సారస్యములేదేని వేదశాస్త్రములఁ జదివితినని చెప్పనేల? ఇందేమయిన నర్థగౌరవాదికవితాసారస్యము గలదా? అదియే నాపాండిత్యనైపుణ్యముల దెలుపును.

యత్రౌఘత్వముదారతాచ వచసాం యచ్చార్థతో గౌరవం।
తచ్చేదస్తి తత స్తదేవ గమకం పాండిత్యవైదగ్ధ్యయోః॥"

మఱియు నీతనివిద్వత్కవితాసారస్యంబు నెఱింగిన నీలకంఠదీక్షితాదులీతనియం దత్యంతగౌరవముచూపుచు నీక్రిందివిధముగా వర్ణించుటయు నిందుల కుదాహరణముగానున్నది.

‡ "ప్రాచేతసేన యాఽఽనీతా పాలితా భవభూతినా।
సర్వతశ్చర్వ్యతే వాణీ సైవాద్య కవిమానిభిః॥"॥

"భవభూతేస్సంబంధా ద్భూధరభూరేవ భారతీభాతి।
ఏతత్కృతకారుణ్యే కిమన్యథా రోదితి గ్రావా।
భవభూతికవేర్వాచ స్స్వదంతే రసరంజితాః।
సుమనోభ్యస్సుధాస్యంది బంధమాధుర్యబంధురాః"

"భభూవవల్మీకభవః కవిః పురాతతః ప్రపేదే భువి భర్తృమేంఠతాం।
స్థితఃపునర్యో భవభూతిరేఖయా సవర్తతే సంప్రతి రాజశేఖరః॥

ఈమహాకవి క్రమముగా మాలతీమాధవము, మహావీరచరితము, ఉత్తరరామచరితమును మూఁడునాటకంబులురచించెను. భవభూతివిరచితంబులని శార్ఙ్గధరపద్ధతిలో— "నిరవద్యాని పద్యాని యది నాట్యస్య కాతుతిః। భిక్షుకక్షాపినిక్షిప్తః కిమిక్షుర్నీరసో భవేత్॥" అనియొకపద్యమును గదాధరభట్టుని రసికజీవనములో—

† "కిం చంద్రమాః ప్రత్యుపకారలిప్సయా।
కరోతి గోభిః కుముదావబోధనం।

‡ వాల్మీకిమూలముగావచ్చి భవభూతిచేఁబెంచఁబడిన వాణినే తక్కుఁ-కవులందఱునను సరించుచుండిరి.

† చంద్రుఁడు ప్రత్యుపకారమునుగోరి కలువలకు వికాసమొసంగుచుండె నాని లేదు. పరోపకారమునందే తమజీవితమును వినియోగించుటయనునది గొప్పవారికి స్వభావము.

స్వభావ ఏవోన్నతచేతసాం సతాం ।
పరోపకారవ్యసనంహి జీవితం ॥ ”

అనియొకపద్యమును గనుపడుటచే నితఁడురచించిన మఱియొక గ్రంథముగలదేమోయని కొందఱనుమానించుచున్నారుగాని, దానిపేరయిన శ్లోకమందింతవఱకుఁ దెలియఁబడకపోవుటచేతను బై పద్యములు చాటుపద్యములవలెనుండుటచేతను నట్టిగ్రంథమొకటిగలదని చెప్పసాహసింపఁజాలను.

పైమూఁడు నాటకంబులలోఁగూడ నొకదానిలోని పద్యములు వచనములు నింకొకదానిలో సమానముగాను గొంచెముమార్పులతోను వేఱువేఱుసందర్భంబుల నన్నియంకములందును సామాన్యముగా నుండుటచే నేదిముందురచింపఁబడెనోయని యనుమానము గలుగుచున్నదిగాని యుత్తరరామచరితము మూఁడవదియును నిర్వివాదాంశమునకుఁబోక మహావీరచరితము మొదటిదియనుకొందఱి యభిప్రాయమునకు భిన్నముగా మాలతీమాధవము మొదటిదనివిశ్వసింతము. ఇదిప్రథమప్రయత్నమగుటచేత నేకాఁబోలు సమకాలికజనరంజకంబగునోకాదో యనుసంకోచంబు సూచించునట్లుగా 'వ్యాజవినయంబుదోఁప నీక్రిందిపద్యమీనాటకంబుననే వ్రాయుటయు దీనిప్రథమత్వమును స్థిరీకరించుచున్నది.

“ యేనామ కేచిదిహనః ప్రథయంత్యవజ్ఞాం ।
జానంతి తే కిమపి తాన్ప్రతి నైషయత్నః ।
ఉత్పత్స్యతే మమతు కో౽పి సమానధర్మా ।
కాలోహ్యయం నిరవధి ర్విపులాచ పృథ్వీ ॥ ”

ఎవరునన్ను నిరసింతురో యట్టి బ్రహ్మజ్ఞానులకొఱకుఁగాదీ ప్రయత్నము. నాకుఁదగినవాఁడు ముందుపుట్టఁగలఁడు. కాలమా? నిరవధియైనది. భూతలమా? విశాలమయినది.

మాలతీమాధవము పదియంకములనాటకము. దీనినే ప్రకరణమం దురు. ఇందలికథమిక్కిలి మనోరంజకంబుగా శృంగారరసప్రధానంబుగాఁ బ్రదర్శనయోగ్యంబుగా లోకనీతిదాయకంబుగా నవనవోన్మేష ప్రతిభాచాతుర్యంబునఁ గల్పింపఁబడినది.

విదర్భరాజుమంత్రి యగుదేవరాతుఁడును బద్మావతీరాజుమంత్రి యగు భూరివసువును గామందకియను సన్న్యాసినియు నొకగురువునొద్ద విద్యనేర్చిరి. కథాసందర్భంబును బాత్రసంభాషణంబును బట్టిచూడ వీరు మువ్వురు బ్రాహ్మణజాతివారని తెలియుచున్నది. విద్యాభ్యాసకాలంబున నామంత్రులిరువురు " మనము పరస్పరమపత్యసంబంధము చేసికొనవలయు " నని ప్రతిజ్ఞయొనరించుకొనిరి పిదపఁ గొంతకాలంబునకు దేవరాతుఁడు తనపుత్రునాన్వీక్షికీవిద్య నేర్చుకొనుటకుఁ బద్మావతికిఁ బంపెను. ఆసమయంబుననే పద్మావతీరాజు తననర్మసచివుఁడగు నందనునకు మాలతినీయవలయునని మంత్రియగు భూరివసువునుగోరుచుండెను. ఇట్లుండ మాధవుని సౌందర్యాది సుగుణగణంబును మాలతీమాధవుల పరస్పరానురాగంబును రహస్యంబుగ నెఱింగిన భూరివసువు పైకేమియు నెఱుంగనివానివలెనుండి మాలతీమాధవులకుఁ జౌర్యవివాహము జరిగింపవలయునని కామందకిని బ్రోత్సాహపఱిచెను.

కామందకి వారిపరస్పరానురాగంబునకుఁ దగినప్రయత్నములు చేయుచుండెను. మాధవునిరూపంబును మాలతిచిత్రఫలకంబున వ్రాయుట, మదనోద్యానవిహారము, పరస్పరప్రేమగలిగిన పరిచారకులగు మందారికాకలహంసలు వీరికన్యోన్యవార్తలఁ దెలుపుట, ప్రియస్నేహితుఁడగు మకరందుఁడు మాధవునకనుకూలవర్తియైయుండుట, మాలతీమాధవుల వకులమాలాచిత్రఫలకవినిమయము, పరస్పరవిరహతాపమునను నివిచకర్రగాఁగల్పింపఁబడెను. పిదప నఘోరకంటుఁడు మాలతినపహరించి దేవత

కుబలియాయనెంచుట, మహామాంసవిక్రయమున కచటికేగినమాధవుఁడు దాని నెఱింగి యాకాపాలికునిజంపుట, యంతఁగపాలకుండలయను నాతనిశిష్యురాలు మాలతినెత్తికొనిపోవుట, మాధవుఁడందులకు విచారించుచు నడవులకేగుట, మాలతీదొరకుట, వారిపరిణయము ననుకథాభాగముతో నీనాటకము శుభాంతముగా సమాప్తమగును.

నాటకవిశేషములు—ఆత్మహత్యావిషయమై జాతిగుణశీలాదులకనుగుణంబుగా మహామాంసవిక్రయ మనునద్భుతోపాయమును నితఁడే కాక యింకెవ్వరును గల్పించియుండలేదు. మహామాంసమనఁగా "నిష్పటమైనదియు శస్త్రప్రాణముగానిదియుఁ బురుషదేహమునుండితీయఁబడినదియు" ననియర్థము. మఱియు మాలతి కామందకికి వశ్యురాలగుట ననూర్చివర్ణించిన-

* "వ్రజతి విరహే వైచిత్ర్యం నః ప్రసీదతి సన్నిధౌ।
రహసి రమతే ప్రీత్యా వాచం దదాత్యనువర్తతే।
గమనసమయే కంఠే లగ్నా నిరుధ్య నిరుధ్య మాం।
సపది శపథైః ప్రత్యావృత్తిం ప్రణమ్యచ యాచతే॥

అనుశ్లోకంబున దూతికావశీభూతనాయికాలక్షణంబు స్వభావానుగుణంబుగా వర్ణింపఁబడినది. మాధవుఁడు గాపాలికునితోఁ జెప్పినయీ క్రిందిపద్యము మాలతీసౌందర్యవర్ణనాగర్భితంబగు కరుణరసంబును దెల్పుచు నెంతయుశ్రావ్యముగానున్నది.

---

* నేను విడిచినపుడు కలఁతపడును. దగ్గఱనున్నయెడ నెమ్మదిగానుండును. ఏకాంతమునఁ జక్కఁగా మాటాడుచున్నది. ప్రేమతోఁ బ్రత్యుత్తరమిచ్చుచున్నది. అన్నివిధముల నుపచారము చేయుచున్నది. నేను బయలుదేరునపుడు మెడపట్టుకొని యాపి యొట్లు పెట్టించుకొని మ్రొక్కి నేనుదిరిగివచ్చుటను గోరుచున్నది.

§ "అపారం సంసారం పరిముషితరత్నం త్రిభువనం।
నిరాలోకం లోకం మరణశరణం బాంధవజనం।
అదర్పం కందర్పం జననయననిర్మాణ మఫలం।
జగజ్జీర్ణారణ్యం కథమసి విధాతుం వ్యవసితః॥"

మఱియు భవభూతికాలంబున నతిదుష్టంబగు కాపాలికమతంబును నరబలియు నభివృద్ధిలోనున్నవని తెలియుచున్నది. మఱియు మేఘసందేశకావ్యంబున యక్షుఁడు మేఘునిఁ బ్రార్థించినట్లుగా మాధవుఁడు "మాలతినిజూచినయెడల నామెకు నాయవస్థనుదెల్పు" మని మేఘునిఁ బ్రార్థించుసందర్భంబున మందాక్రాంతాఛందోబద్ధంబగు—

† "దైవాత్పశ్యేర్జగతి విచరన్ మత్ప్రియాం మాలతీం చే।
దాశ్వాస్యాదౌ తదనుకథయేర్మాధవీయామవస్థాం।
ఆశాతంతుర్నచ కథయతాత్యంతముచ్ఛేదనీయః।
ప్రాణత్రాణం కథమపి కరోత్యాయతాక్ష్యాస్సఏకః॥"

అనునీపద్యము భవభూతి సగౌరవంబుగాఁ గాళిదాసకవితాచ్ఛాయ ననుసరించినట్లు తెల్పుచున్నది.

పూర్వోత్తరసందర్భవిరోధంబును బాత్రప్రయోగభంగంబును లేకుండ నాటక మొకవిధముగా నీతిదాయకముగానున్నది. మాధవునిమొ

§ ఈసుందరిని హింసించి సంసారంబు నసారంబుగాను, ముజ్జగంబును రత్నములేనిదిగాను, లోకమును దృష్టిలేనిదిగాను, మన్మథుని గర్వహీనునిగాను, జననేత్రనిర్మాణమును నిష్ఫలముగాను, జగంబును జీర్ణాటవిగాను నెట్లు చేయఁదలంచితివి?

† ఓమేఘుఁడా! నీవుతిరుగుచు దైవవశమ్మున నాప్రియురాలగు మాలతిని జూచితివేని ముందుగా నామెనూఱడించి పిదప నాయవస్థనుజెప్పుము. కాని నాయాశయనుదారమునుమాత్రము బొత్తిగాఁ ద్రెంపివేయకుము. ఆమెకదియొకటియే ప్రాణరక్షణమగుచున్నది.

డ మాలతికిని మకరందునియెడ మదయంతికిని ననురాగంబెన్నఁడువికలముకాలేదు. తనప్రయత్నంబునకెన్నియభ్యంతరములువచ్చినను గామందకి వెనుదీయక తనపట్టునిర్వహించెను. ప్రాజ్ఞులగువారు యుక్తవిషయంబులఁబట్టువిడుతురనుటకు మొదట విపరీతబుద్ధిగలిగిన రాజనందనులు చివరకాయుద్వాహంబుల మంచిబుద్ధితోనంగీకరించిరి. ఈనాటకకాలంబునఁ గూడ రాజులయొక్క బ్రాహ్మణులే మంత్రులుగా నుండిరనుట నిక్కము. ఏమనన? భూరివసుదేవరాతులు బ్రాహ్మణజాతికిఁ దగినట్లు గురుకులవాసము చేసిన శిష్యులై రాజనీతినెఱిఁగిన మంత్రులై వర్ణింపఁబడుటయు రాజులతోసంబంధబాంధవ్యములుగలవారని వర్ణింపఁబడకపోవుటయు క్షత్రియచిహ్నవస్త్రాదిపదవాచ్యులు కాకపోవుటయు. నఘోరఘంటుఁడు దేవరాతుపుత్రుఁడగు మాధవుని "అరే బ్రాహ్మణడింభ" యనిసంబోధించుటయు మొదలుగాఁగల వర్ణనంబులెల్లఁ బూర్వోక్తంబును స్థిరపఱచుచు మాననాటకంబున నాయికానాయకులగు మాలతీమాధవులు బ్రాహ్మణులని తెలుపుచున్నవి మఱియు నీనాటకమంతయు విమర్శింపఁగా భవభూతి కాలంబున స్త్రీలు విద్యావతులై శిల్పకలాది చిత్రవిద్యలనేర్చుచుండిని యుఁ బ్రాజ్ఞలగుటచే సత్యప్రేమగలవారై తమకనుకూలురగు వరులవరించుచుండిరనియు బ్రాహ్మణులలోఁ గూడ రజస్వలావివాహముగలదనియుఁదెలియుచున్నది. కన్నెలకుఁ బతిపరిణయంబున స్వాతంత్ర్యముగలదను గొప్పనీతిని బాల్యవివాహములపాలై దుఃఖభాజనులుగాక వధూవరులొకరిగుణసంపదనొకరెఱుఁగునంతవఱకు వివాహితులుగాకుండిరను మంచియాచారమును మనకీనాటకము బోధించుటకంటె వ్యభిచారప్రకారమేమున్నది? ఇట్లు చెప్పుటచేఁ గన్నియలు జనకులనతిక్రమించి స్వయముగాఁ గావలసిన వరులవరించుచుండిరని కాని, లజ్జ పరిత్యాగముచేసి పరపురుషులతో సంభాషించుచు రచ్చకొట్టములఁ జేయుచుండిరని కాని తెలిసికొనరా

ను. ఇప్పటివలెనె స్త్రీలకే కాంతస్థితియు స్వాతంత్ర్యానుగుణ్యపుగాని యుం తమన్నయముగా బాల్యవివాహములుగాని, నిర్బంధవివాహములుగాని లే వనినాయభిప్రాయము. మఱియు నాల్గవయంకమునందు వర్ణింపఁబడిన తెల్లపట్టుబట్టలు పైకుపయోగించు బంగరుబళ్లాలు పూలచెండులు మొదలుగాఁగల యనురాగరసజనకంబగు వైవాహిక నేపథ్యము భవభూతికాలంబున మనదేశము మంచినాగరికత ననుభవించినట్లు చెప్పుచున్నది.

ఈమహాకవి రెండవకృతి మహావీరచరితము. ఇది శ్రీరాముఁడు విశ్వామిత్రయజ్ఞసంరక్షణమునకేగుట మొదలుగా రావణవధానంతరము రాముపట్టాభిషేకమువఱకుఁ గల రామాయణకథను దెల్పునట్టి యేడంకముల నాటకము. ఇందు వీరరసము ప్రధానము. మహావీరుఁడనఁగా నతిపరాక్రమశాలియగు రాముఁడనియర్థము.

ఇంకను భాగీరథీపరివేష్టితంబగు చిత్రకూటము, గోదావరీతీరమందలి పంచవటి, కావేరీపరివేష్టితంబగు మలయగిరి, పంపాసమీపస్థమగు ఋష్యమూకము మొదలినదీస్థలీభాగంబులన్నింటి సరిగా నుత్తరదిక్కునుండి దక్షిణదిక్కునకుఁబోవు రామమార్గమును దెల్పుచు విపులీకరించు దేశపటమునకనుగుణముగానున్నవి. ఈమలయగిరియే యిప్పుడు నీలగిరియని పిలువఁబడుచున్నది. మఱియు రాముని యయోధ్యాగమనము పుష్పకయాన మార్గంబుగ వర్ణించుచును భవభూతి నాటి బుద్ధిమంతులు ప్రసిద్ధభాషలో గొడుగనిపిలువఁబడుచు మిక్కిలియుత్తమమగు విమానపర్యటనంబును గా సినతెఱఁగు వర్ణించి దేశస్థిజ్ఞానమును బ్రకటించెను.

ఈకవిశిఖామణికృతులలో నుత్తరరామచరిత్రము మిక్కిలి ప్రసిద్ధము. శ్రీరామపట్టాభిషేకానంతరకథను దెల్పునట్టి దీనిని మహాకవి పిదప వ్రాసినట్లుగ దేశను గని దీనిని పెక్కు రు చెప్పుదురు. అయినను

రామచరితనాటకములలో నెల్లనిది యుత్తమమయినదని యుత్తరశబ్దము నకు శ్లేషార్థకత్వమును మనముగల్పించుకొనిన బాగుగానుండును. ఇది కరుణరసప్రధానమయిన యేడంకములనాటకము. భవభూతి వాల్మీకిమహార్షికృతమగు నుత్తరకాండములోని ముఖ్యపాత్రలమాత్రము దీసికొని తన ప్రౌఢకవితాచాతుర్యంబును బ్రతిభావైశద్యంబునుపయోగించి కల్పించి కథాసన్నివేశము నేర్పఱచెను. అత్యుత్తమకథాగ్రథితంబును మృదుమధురపదలలితంబును బ్రతిరంగసభారంజకంబును మూర్ఖజనహృదయపాషాణంబులనైన నవనీతంబుగాఁ జేయుచు దర్శకులకుఁ దన్మయత్వంబు గల్పించు నీనాటకరాజంబుఁబోలినది ప్రాచీనరూపకంబులలో వేఱొండు లేదని "ఉత్తరే రామచరితే భవభూతిర్విశిష్యతే" యనులోకోక్తి ప్రసిద్ధమై యుండఁగా నేనుమరల వ్రాయనక్కఱలేదు. ఏతాదృశనిరుపమానరూపకంబు రచించినభవభూతికూడ "ఏగతిరచియించిరేని సమకాలమువారలు మెచ్చరే కదా" (యనిపింగళసూరకవిచెప్పినట్లుగాఁ) దనకాలంబున నసహనశీలు రగుకుకవులమూలముగాఁ దననాటకంబులకుఁ బ్రసిద్ధిలేమిం గాఁబోలు నటసూత్రధారసంభాషణరూపకంబుగా సీతాపవాదంబు సూచించునట్లుగా—

* "సర్వథా వ్యవహర్తవ్యం కుతో హ్యవచనీయతా।
యథా స్త్రీణాం తథా వాచాం సాధుత్వే దుర్జనో జనః॥"

అనితనసంకోచంబును నిరంకుశకవితాప్రాశస్త్యంబును బ్రౌఢముగా వెలిపుచ్చెను. కాని యేనాటకశిరోభూషణంబు భవభూతికృతంబు

* పలుతెఱంగుల వ్యవహరింపఁగవలయుఁ। దప్పులేకుండునట్లని చెప్పనగును।
మగువలకుఁబోలె వాక్కులమంచితనము। నందులోకంబు దుర్జనమగునుజుమ్మి॥
(ఇందుదాహరింపఁబడి తాత్పర్యసంగ్రహము వ్రాయఁబడిన శ్లోకంబులకు సరియయిన నా తెలుఁగుపద్యములుచూడనగును).

లనుటంజేసి తొలిరెండునాటకంబులఁ జదివింపఁజేయునదియే కాక యెప్పటికప్పుడు నవనవోన్మేషసారస్యంబుఁ గురిపించుచు నైహికకాములగు మానవుల యాంతరంగిక సుఖదుఃఖవికారంబులఁ బ్రదర్శించి యాముష్మికంబు సమకూర్చు తత్త్వదర్శనంబగునో యీయుత్తరరామచరిత్రంబును జదివితీఱవలయునుగాని వేనోళ్ళబొగడినం దనివోఁదు.

ఈనాటకమంతయు సీతనిందుమూలాలగుట మొదలుగాఁ గుశలవులు ద్వాదశాబ్దంబులవారై తలిదండ్రులఁ గలిసికొనినయనంతవఱకు నైన పండ్రెండువత్సరంబులలోని విచిత్రకథను దెల్పుచున్నది. ఈకథాభివేశంబు సర్వజనసామాన్యంబుగాదుగావున ముందుగాఁ గథాసంగ్రహంబు వ్రాసి పిదప విమర్శనంబునకుఁ గడంగెదను.

శ్రీరామపట్టాభిషేకోత్సవమునకరుదెంచిన జనకచక్రవర్తి మరల మిథిలకరుగఁ దండ్రి నెడఁబాసినందులకు విచారించుచున్న సీతను రాముఁ డూఱడించుచుండెను. ఆసమయంబున నష్టావక్రమహర్షివచ్చి కౌసల్యాదులతో ఋష్యశృంగసత్రయాగమునకేగిన వసిష్ఠమహాముని చెప్పిన యాశీర్వచనంబులను రాజకార్యాలోచనంబులను దెల్పెను. అంతసీతకానందముఁగలిగింపఁ జిత్రింపఁజేసిన పూర్వరామాయణకథయొక్క చిత్తరువును జూడరావచ్చునని లక్ష్మణుండువచ్చి విన్నవించెను. పిదప రామలక్ష్మణులు సాభిజ్ఞానంబుగ సీతకుఁజిత్రవృత్తాంతముఁ దెల్పుచుండ సీత మరల భాగీరథిని జూడవలయుననికోరెను. రాముఁడరదము రావింపుమని సౌమిత్రిం బంపెను. జానకియు నిండుచూలాలగుటచే నలసియొకగదిలో రాముని బుజముపై నిద్రించెను. అప్పుడు దుర్ముఖుఁడను నంతఃపురసంచారివచ్చి వైదేహీవిషయమగు లోకాపవాదంబును రామునకుఁ దెల్ప నతండుమిక్కిలిశోకించి సీతాపరిత్యాగంబు నిశ్చయించుకొని యామెనువిడిచిపోయెను. తరువాత సౌమిత్రివచ్చి సీతను రథమెక్కించి తీసికొనిపోయి యర

ణ్యంబునవిడిచివచ్చెను. అంతఁగఠోరాంతర్వత్నియగుమైథిలి దుఃఖమా
లినయై ప్రసవవేదనసహింపఁజాలక గంగలోదిగెను. అంతఁగంగావసుంధర
లు సీతను నీటిలోఁగన్నబిడ్డలనుదీసి సీతనుదమయొద్దనుంచుకొని యాశి
శువుల వాల్మీకికినొప్పగించిరి. ఆతండును వారికిసకలవిద్యల నేర్పుచుఁ
బెంచుచుండెను. ఇట్లుండ హిరణ్మయసీతనుగూడి యశ్వమేధంబొనరింప
యత్నించు శ్రీరాముఁడు లక్ష్మణపుత్త్రుండగుచంద్రకేతువును ససైన్యము
గా గుఱ్ఱముతోఁబంపి తానొకబ్రాహ్మణపుత్త్రుని యథస్మరణంబునకుఁ
గారణమగు శూద్రమునితపస్సువిని దండకారణ్యంబునకు రథారూఢుండైవ
చ్చి యాశంబూకుని సంహరించెను. అంతఁబూర్వమరణ్యావాసంబున సీ
తకుఁజెలికత్తెయగు వాసంతి రామునిఁజూచి సీతావియోగంబునకు దుః
ఖించి పూర్వముభార్యతోఁగూడఁ దిరిగినప్రదేశంబులనాతనికిఁ జూపుచుం
డెను. ఈవృత్తాంతమువిని భాగీరథి "సీతావియోగదుఃఖితుండగు రాఘ
వునకీవనవిహారము ప్రమాదకర" మనియెంచి తమసయనుయోగినితో జానకి
నచ్చటకుఁబంపెను. కాని సీతయు నామెసంభాషణంబును రామునకుఁగనఁ
బడదు వినఁబడదు. రాముఁడు నాతనిసంభాషణంబును సీతకుఁగనఁబడును
వినఁబడును. అంతరఘుపుంగవుఁడాయాభాగంబులు చూచుచు సీతను
స్మరించుచు మాటిమాటికి మూర్ఛిల్లుచు సీతవచ్చిస్పృశింపలేచుచు సీత
యేతన్ను నిజముగాఁ దాఁకెదనియుస్వప్నమును మరల నొడలెఱుంగకుం
డును. ఇట్టిదర్శనస్పర్శనంబుల సవిచారసంతోషులగు సీతారాములయభి
నయంబెంతసభారంజకంబుగానుండునో చూచియానందింపవలెను. ఇట్లు
వారందఱు గొంతసేపుండి యథాపూర్వంబుగానేగిరి. ఇదిట్లుండ జన
కచక్రవర్తి పుత్త్రికాదుఃఖంబునోర్వఁజాలక రాజ్యంబు పరిత్యజించి భూప్ర
దక్షిణంబొనరించుచు వాల్మీకియాశ్రమంబునకువచ్చెను. సీతయవస్థను వి
నిన వసిష్ఠుండు నయోధ్యకుఁబోవనిచ్చగింపక యరుంధతీ కౌసల్యా కైకే

యుగా సుమిత్రలతో నచ్చటకే వచ్చెను. వీరందఱు లవునిఁ జూచి సీతాపుత్రునిగా నెఱింగి దుఃఖించుచుండిరి. ఆసమయంబుననే రామునియజ్ఞతురగము రాఁగా లవుఁడు దానిని గట్టించెను. చంద్రకేతువువచ్చి యశ్వమునకై లవునితోఁ బోరాడెను. ఇందలి వీరిసంభాషణంబు శ్రవణానందకరంబై యుండెను. అంత దండకారణ్యమునుండి వెడలివచ్చిన రాముఁడు వీరియుద్ధమును విని యిటకువచ్చి సంగరమును వారించెను. అంత భరతాశ్రమంబున నచ్చరలచే రామనాటకమాడింప నేగిన కుశుఁడు సంగరంబు విని వచ్చి గర్వించుచుండఁ దమ్ముఁడు శ్రీరామవృత్తాంతము సెప్పి శాంతపఱిచెను. తనపుత్రులేమో యని పూర్వపక్షసిద్ధాంతములొనరించుకొను రామునకును దండ్రి యని యెఱుంగని కుశలవులకును జరిగిన సంభాషణంబు విని తీఱవలెను. అంత శ్రీరాముఁ డాయా యానవాళ్ళం బట్టి వారిని దనపుత్రులుగా నెఱిఁగి విచారించుచుండ వసిష్ఠాదులు రామునిఁ జూడవచ్చిరి. వాల్మీకియు సీతను విడిచినవెనుక జరిగినవృత్తాంతము నాటకరూపంబుగఁ దెలిపి సర్వజగంబునకు సీతారాములయెడ భక్తి గలిగించెను. అరుంధతియు సీతను బుత్రులతో శ్రీరామునకొప్పగించెను. ఇట్లు శుభాంతముగా నాటకము సమాప్తమగును. —— ౪

ఇఁకఁ గృతివిమర్శనంబునఁ గవితావిశేషంబుల నెఱింగించెదను.
౧ వ యంకము. వసిష్ఠుని యాశీర్వచనంబును వినిన శ్రీరాముఁడు సీతతోఁ జెప్పినట్లుండిన——

* "లౌకికానాం హి సాధూనామర్థం వాగనువర్తతే।
ఋషీణాం పునరాద్యానాం వాచమర్థోఽనుధావతి॥"

---

* సద్గుణులు లౌకికులునగు సాధుజనుల।
నుడువులర్థంబు వెనువెంటనడచుచుండు।
ననఘులాద్యులునగు మహామునులు పలుకఁ।
బలుకు వెనువెంట నర్థంబు పరుగులెత్తు॥

యనుపమ్యమైహికాముష్మికజ్ఞానులవాక్ ఛుద్ధితారతమ్యముం దెల్పు ననుత్తమభావగర్భితమై యలరారుచున్నది. మఱియు వసిష్ఠుఁడు శ్రీరామునకు వర్తమానించిన—

§ ‘‘ జామాతృయజ్ఞేన వయం నిరుద్ధా।
త్వం బాలఏవాసి నవంచ రాజ్యం।
యుక్తః ప్రజానా మనురంజనేస్యా।
స్తస్మాద్యశో యత్పరమం ధనం వః॥ ’’

అనుశ్లోకము రాజనీతిసారభూయిష్ఠంబై భవభూతి యశోవర్మాదులయాస్థానంబుననున్నట్లు చాటి చెప్పుచున్నది.

ఈమహాకవి పూర్వనాటకంబులందో నెందును నదృష్టచరంబగు చిత్రప్రదర్శనంబను నూతనమార్గంబు నీనాటకంబునఁద్రొక్కెను. అయ్యది పూర్వరామాయణకథాసంగ్రహద్యోతకంబై యయ్యయిపట్లశృంగారవీరకరుణాద్భుతరసంబుల సభారంజకంబగు మఁగథకుసూత్రమై యుత్తరాంకంబునకుమూలమై ప్రతిపద్యసరసమై ప్రథమాంకంబు నలంకరించుచున్నది ఈభాగంబు సాంతంబుగాఁ జదివినంగాని స్థాలీపులాకన్యాయంబుగ విమర్శించినంతమాత్రంబున మనోరంజకంబుగాదు. గోదావరీతీరమందలి తమరహస్యవర్తనములఁ దలంచుచుంటివాయని సీతను రాముఁడడుగుసందర్భంబుననున్న, † ‘‘ కిమపి కిమపి మందం మందమాసక్తియోగా దవిరళితకపోలం జల్పతోరక్రమేణ। అశిథిలపరిరంభవ్యాపృతైకైకదోష్ణో

---

§ మేమల్లుని యజ్ఞములోనున్నాము. నీవుచిన్నవాఁడవు పెద్దలయాచారము ననుసరించి ప్రజానురాగంబునకుఁ బ్రయత్నింపుము.

† ఓప్రేయసీ! మనము బుజములుకలిపికొని గట్టిగాఁగౌఁగిలించుకొని పరుండి యత్యనురాగంబున నేమేమో చెప్పుకొనుచుండగా రాత్రి తెలియకుండగావెళ్ళిపోయినదిగదా?

రవిదితగతయామా రాత్రిరేవ వ్యరంసీత్ ॥" అనుషక్తమంజలి స్వభావ వర్ణితంబగు ననుకూలదాంపత్యానురాగరసమనుభవైకవేద్యము గాని వచనైకగోచరముగాదు. తనభుజముపైనిద్రించి పలవరించుజానకింగని శ్రీరాముఁడు దాంపత్యమున కవిచ్ఛిన్నసౌఖ్యముం గోరుచు వర్ణించిన,

‡ "అద్వైతం సుఖదుఃఖయోరనుగతం సర్వాస్వవస్థాసుయ,
విశ్రామో హృదయస్య యత్ర జరసా యస్మిన్నహార్యోరసః।
కాలేనావరణాత్యయాత్ పరిణతే యత్ప్రేమసారే స్థితం।
భద్రం తస్య సుమానుషస్య కథమప్యేకంహి తత్ప్రార్థ్యతే ॥"

అనుశ్లోకంబాత్మైకత్వవిజ్ఞానము బోధించుచు భవభూతియొక్క యద్వైతమతపారంగతత్వము బ్రకటించుచున్నది. దుర్ముఖునివలన సీతాపవాదంబునువిని దుఃఖించుచుండు రాముని హృదయావస్థనువర్ణింప నాకవిశేఖరునకే చెల్లునుగాని యనమిట్టిదని మరల వ్రాయఁజాలము. బ్రహ్మవిద్యపఠించు నాత్రేయివర్ణనముగూడ మాలతీమాధవవిమర్శనములోఁ జెప్పినట్లుగా నీకవిరాజుకాలమందలి స్త్రీవిద్యాప్రాచుర్యముం దెల్పుచున్నది.

శ్రీరామాయణకావ్యరచనకుముందుగా వాల్మీకిమహర్షి యాకస్మికప్రతిభావిశేషంబున నుచ్చరించిన "[1] మానిషాద! ప్రతిష్ఠాం త్వమగమశ్శాశ్వతీస్సమాః। యత్క్రౌంచమిథునాదేక మవధీః కామమోహితమ్ ॥" మ్మను శ్లోకమునను వాదించి దానింగూర్చి "[2] చిరమామ్నాయాదన్యత్ర మాతనశ్ఛందసామవతార" యనియు "[3] అథ భగవాన్ ప్రాచేతసః ప్ర

‡ సకలావస్థలయందును సుఖదుఃఖములను ముసలితనమునందును నైక్యంబున ననురాగంబుగలిగియుండు దాంపత్యమునకు భద్రముగలుగుఁగాక.

[1] ఓనిషాద! క్రౌంచమిథునములలో నొకదానిని జంపితివిగావున నీవు చిరకాలము బ్రతుకకు. [2] వేదములకుఁదరువాత చందస్సుల నూతనజననము చిత్రముగానున్నది. [3] వాల్మీకిమహర్షి భూలోకమునందుమొదటిదగు రామాయణకావ్యమురచించెను.

థమం మనుష్యేషు శబ్దబ్రహ్మణస్తాదృశం వివర్తమితిహాసం రామాయణం ప్రణినాయ" యనియువర్ణించుటచే సంస్కృతభాషలో రామాయణమే ఛందోబద్ధంబగు నాదికావ్య మనుమహాకవి భవభూతినమ్మకమే మనకు మార్గదర్శకముగానున్నది.

ఏవి సభ్యులహృదయంబుల నాకర్షించునట్టి పూర్వరామాయణకథాభాగంబులనుద్ఘాటించుచు, గోదావరి, పంచవటి, ప్రస్రవణము మొదలుగాఁగలవాని మిక్కిలివర్ణించుటచూడ భవభూతి పోలవరము మొదలు భద్రాచలమువఱకుఁగల గోదావరీతీర కాననప్రదేశంబుల స్వయముగాఁ జూచి యానందించినవాఁడని తోఁచుచున్నది.

శంబూకవధార్థము జనస్థానంబునకేతెంచిన శ్రీరాముఁడు పంచవటిదర్శింపవచ్చుటయు నాసమయంబుననే సీత తమసతోఁగూడఁ దనకుమారులకు ద్వాదశవత్సరపూర్తియగుట సూర్యునారాధింప నచ్చటికే వచ్చుటయు రామునిఁజూచి యాతనిమాటలువిని సీతదుఃఖించుటయు నామె చేతితో స్పృశింపనానందించి యామెకనుపడమికి రాఘవుఁడు వగచుటయు ననుకథాభాగంబు మిక్కిలి ప్రౌఢముగాఁ గల్పింపఁబడినది. ఈ సందర్భంబునఁ బూర్వము మైథిలి పెంచిన గజమృగమయూరవృత్తానులవర్ణనంబు సహజముగానున్నది. ఇందు సీతారాముల పరిదేవనంబు భవభూతి యనుభవసిద్ధంబుగా వర్ణించినాఁడాయను నంతస్వాభావికంబుగా నధికవిచారవంతుల హృదయావస్థందెలుప నుదాహరణంబుగా నున్నది. మఱియు మూఁడవయంకముచివరనున్న—

* « ఏకోరసః కరుణఏవనిమిత్తభేదా ।
ద్భిన్నః పృథక్ పృథగివాశ్రయతే వివర్తాన్ ।

---

* నీరొకటియే సుడి, బుడగ, మొదలుగాఁగల వికారములను బొందినట్లుగాఁ గరుణరసమొకటియే నిమిత్తభేదమువలన వేఱువేఱురూపములఁజెందును.

ఆవర్త బుద్బుద తరంగమయాన్వికారా।
నంభోయథా సలిలమేవహి తత్సమస్తం॥

అనుశ్లోకము జానకీరాఘవసమాగమ వృత్తాంతమున కనురూపము గానుండుటయే కాక నాటకంబునకు వీరశృంగారములలో నేదైన నొకరసము ప్రధానముగానుండవలయు ననినభరతనాట్యశాస్త్రమునకు విరుద్ధముగా నున్నయీనాటకమందలి కరుణరసంబును సాధించుచు "శృంగారఏకఏవరస" యనుశృంగారప్రకాశకారాదిమతంబు ఖండించుచు రాగివిరాగిసాధారణం బగుకరుణరసమే సర్వరసప్రకృతియని నిర్ధారణ చేయుచుం గావ్యనాటకలక్షణంబుల భవభూతికిం గలస్వాతంత్ర్యమును ఘోషించుచున్నది.

ఇంక నాల్గవయంకము మొదలుగా నాటకాంతమువఱకుంగల కథ వాల్మీకియాశ్రమమున జరిగినట్లున్నది. విదూషకునకు బదులుగా సౌధాతకి యనువాల్మీకిశిష్యుని ప్రవేశము చతుర్థాంకమునంగలదు. మఱియునీయంకము త్తమ స్త్రీపురుషపాత్రప్రవేశంబై రాజమర్యాదలను, దసఃప్రభావంబును, మహారాజకాంతలసుగుణసంపదను, దెల్పుచు సశాంతకరుణరసమొలికించుచు లోకంబునకు నీతిదాయకముగానున్నది. ఇందొకచోం గౌసల్యావిషయకంబుగా "పురంధ్రీణాం చిత్తం కుసుమసుకుమారం హి భవతి" యనియు నింకొకచో సీతావిషయకంబుగా "గుణాఃపూజాస్థానం గుణిషు నచ లింగం నచ వయః" అనియు స్త్రీసామాన్యంబుగా నర్థాంతరన్యాసములు చెప్పుటచేతను మాలతీమాధవమందలి స్త్రీపాత్రప్రజ్ఞావిశేషవర్ణనంబుచేతనుగూడ భవభూతి కవిసామాన్యులవలె స్త్రీజాతిమాత్రనిందకుండు కాండు సరిగదా గుణదోషవిమర్శనంబుగల స్త్రీపక్షపాతియని తోంచుచున్నది.

జనకాదులసమీపించునపుడు లవుని సంభాషణంబు రాజలక్షణం

బులకనుగుణంబుగా గంభీరంబునుదారంబును బాల్యచిహ్నమున కనురూపంబుగా హృదయాహ్లాదకరంబు యుక్తియుక్తంబునై యశ్వరక్షకుల మాటలు వినునపుడు క్షత్రధర్మంబున కనుసరణంబుగా సధైర్యశౌర్యంబునైయాపాత్రమున కెంతయుం దిగియున్నది.

ఒకనిఁజూచి యొకఁడు మనంబున నానందించుచు నొకనినొకఁడు పొగడుకొను రామలక్ష్మణకుమారు లగులవచంద్రకేతువుల సంభాషణంబున హృద్యంబై వీరకరుణరసమిశ్రం బైనయీపంచమాంక మీనాటక కల్పభూజంబునకు ఫలకల్పంబుగానున్నది. లవునిఁజూచివిచారించు సుమంత్రునిమాటయగు—

* "మనోరథస్య యద్బీజం తద్దైవేనాదితో హృతం।
లతాయాం పూర్వలూనాయాం ప్రసవస్యోద్భవః కుతః॥"

అనునది సాభిప్రాయమై నిష్కారణసీతాపరిత్యాగమందలి విచారముంబ్రకటించుచు రామాదులు సీతావిషయకవార్త యెఱుంగమిందెల్పుచు నర్థగౌరవముగానున్నది. మఱియు రామపరశురాములంగూర్చి లవునియెత్తిపొడుపుమాటలగు—

"[1] సిద్ధం హ్యేతద్వాచి వీర్యం ద్విజానాం।
బాహ్వోర్వీర్యం యత్తు తత్ క్షత్రియాణాం।
శస్త్రగ్రాహీ బ్రాహ్మణో జామదగ్న్యః।
తస్మిన్ దాంతే కాస్తుతిస్తస్య రాజ్ఞః॥"

---

* హృదయమా! నీకోరికకు బీజమగు సీతను దైవము మొదటనే హరించెను. మొదలు తెగిన తీఁగకు మొగ్గలుపుట్టునా?

[1] విప్రులకు వాక్కునందు రాజులకు భుజములందు వీర్యము సిద్ధము. పరశురాముఁడు శస్త్రముపట్టిన బ్రాహ్మణుఁడు. ఆతనిజయించినాఁడని రామున కేమిగొప్ప?

"[2] వృద్ధాస్తేనహ్యవిచారణీయచరితా స్తిష్ఠంతు హుంవర్తతే।
సుందస్త్రీదమనేప్యఖండయశసో లోకే మహాన్తోహియే।
యాని త్రీణికుతోముఖాన్యపిపదాన్యాసన్ ఖరాయోధనే।
యద్వా కౌశలమింద్రసూనుమథనే తత్రాప్యభిజ్ఞో జనః॥"

అనుశ్లోకములెంతయు సరసంబులై కవిచాతుర్యమును వెల్లడించుచున్నవి. ఇఁకనాఱవయంకము విష్కంభంబున లవచంద్రకేతువులయుద్ధము సరసంబుగ వర్ణింపఁబడినది. మహామహిముఁడగు శ్రీరామచంద్రమనిఁ గనిన కుశలవులవినయసంతోషములను నాయము యానవాళ్ళచే నాబాలురఁ దనపుత్రులు గాశంకించుకొను రామునిహృదయావస్థనువర్ణింపనామహాకవిభవభూతికే చెల్లును. రాముఁడు కుశలవులఁ జూచితినలో—

"[1] భూయిష్ఠంచ రఘుకులకౌమారమనయోః పశ్యామి......
అయే నకేవల మసద్వంశసంవాదిన్యాకృతిః ......
నను పువరివ తన్నే గోచరీభూతమ్మక్ష్ణో।
రభినవశతపత్రశ్రీమదాస్యం ప్రియాయాః......
శుచ్యాచ్ఛదంతచ్ఛవిసుందరేయం।
సైవోష్ఠముద్రా సచ కర్ణపాశః......

అని సీతనుదలంచుకొని కన్నీరువిడువ లవుండు మహారాజా! యేలవిచారించుచుంటివనియడిగెను. అంతఁగుశుండు లవునితో—

"[2] వినాసీతాదేవ్యా కిమివ నచ దుఃఖం రఘుపతేః।

---

[2] తాటకనుజంపి గొప్పకీర్తిపొందిన యాపెద్దలనుండనిమ్ము. ఖరాసురునిఁజంపునపుడు మూడడుగులు వెనుకకువేయుటయు వాలినిజంపిన నేర్పును జగద్విదితమే.

[1] కేవలము మాపోలికయే కాదు. సీతపోలికకూడ బాగుగాఁగలదు.

[2] తమ్ముఁడా! ప్రాణప్రియురాలయిన సీతపోఁగా రామునకు దుఃఖమేలరాకుండును? వారిస్నేహమా? యట్టిది. ఈవియోగమా? యిట్టిది. రామాయణము చదువనివానివలె నిట్లడిగెదవేమి?

ప్రియానాశే కృత్స్నం కిల జగదరణ్యం హి భవతి ।
సచ స్నేహస్తావా నయమపి వియోగో నిరవధిః ।
కిమేవం త్వం పృచ్ఛస్యనధిగతరామాయణ ఇవ ॥ ”

అని చెప్పిన సమాధాన మెంత సభారంజకంబై కరుణరసపూరితంబు గానున్నదో చదువరులకే తెల్లము. ఇవ్విధంబుగాఁ దాను తండ్రియని తెలియని కుమారులతో సంభాషించుచు సవిచారానందముం బొందుచు రాముఁడు వసిష్ఠాదులఁ జూడ నేగె నిట్లాఱవయంకము ముగిసినది.

పిదప వాల్మీకిమహర్షి యానతిచే లక్ష్మణుఁడు గంగాతీరంబున సభాసన్నివేశంబు గావింప, సకలపౌరజానపదులు రామాదులును సభ్యులుగా నుండ, సీతాపరిత్యాగంబాదిగా సీత భూవిలయ మగునంత వఱకును గల వాల్మీకికృతం బగు నాటకంబు నచ్చరలభినయించి సీతాసచ్చరిత్ర మహిమంబును కుశలవులజననవర్ధనంబులను లోకమునకుఁ బ్రకటించిరి.

ఇట్లు నాటకంబులో నంతర్నాటకంబు కల్పించి సకలకవిజనసంస్తవనీయులైనవారిలో భవభూతియే మొదటివాఁడు. పిదప నరుంధతి పరమపవిత్రయగు సీతాదేవిని సర్వజనమనోహరులగు కుశలవులను శ్రీరామునకొసంగెను. ఇట్లు శుభోదర్కంబుగా నాటకము సమాప్తంబగును.

ఈకవికిఁ బాణినీయశాస్త్రంబున నపారప్రజ్ఞ గలదని యితని నాటకంబులఁ జదివినవారెల్ల గ్రహింతురు. మఱియుఁ బద్యాంతంబుల నతిరమ్యంబుగా నొక్క విశేష్యంబునకు రెండుక్రియాపదంబుల నర్థభేదంబుగఁ బ్రయోగించు నైపుణ్యము పెక్కుచోట్లఁ గన్పట్టుచున్నది.

ఒకపద్యంబున నిద్దఱు సంభాషించుటయుఁ బద్యమధ్యభాగంబున దానిభావంబును మార్చి యింకొకవిధముగా ద్రిప్పుటయు మొదలుగాఁగల కవితాచాతుర్యంబునకు ముందీకవికావ్యము లేమార్గదర్శకములగుచున్నవి. మఱియు “ అమృతామాత్మనః కలాం ” మను నాందీభాగమును,

"విద్యాకల్పేన మరుతా మేఘానాం భూయసామపి। బ్రహ్మణీవ వివర్తానాం క్వాపి విప్రలయఃకృతః॥" అను శ్లోకంబును వేదవేదాంతజ్ఞాని యగు భవభూతి యద్వైతశాస్త్రంబునకుదాహరణంబుగాఁజాలును.

ఈకవి సామాన్యముగా నెల్లవృత్తంబులను వ్యవహరించెనుగాని శిఖరిణీవృత్తంబును బెక్కుచోట్ల రసవద్భాగంబులవాడుటచే నీఛందస్సితనికి మిక్కిలి ప్రియంకరమయినట్లు కనుపడుచున్నది.

-:0:-

భట్టనారాయణకవి

వేణీసంహారనాటకకర్త యగునీబ్రాహ్మణుఁడు క్రీ॥ ౧౦౭౭ లోఁ గాన్యకుబ్జంబునుండి వంగదేశమునకువచ్చినట్లు కొండఱువంగదేశీయులభిప్రాయపడిరని తెలియుచున్నది. § కొందఱుపురాణవిమర్శకులీతఁడు ౯వ శతాబ్దము ప్రథమభాగములోనివాఁడనివ్రాసిరి. కాని, యీతనినాటకములోని శ్లోకము లానందవర్ధనునిధ్వన్యాలోకంబునను, వామనునికావ్యాలంకారసూత్రవృత్తియందునుగూడఁ గనుపడుటచేనితఁడు వారికిఁ బూర్వుఁడైనట్లు స్పష్టపడుచున్నది. మఱియునితఁడు తననాటకప్రస్తావనలో నవనాటకమనివ్రాసికొనుటచేఁగూడ భారతకథానాటకరచనంబునఁ జిత్రభారత బాలభారత పాండవానందాది నాటకంబులకంటె నీనాటకము ప్రాచీనమని తెలియుచున్నది. కావున నెట్లయిన నితఁడు, ఎనిమిదవ శతాబ్దంబుపూర్వభాగములోనివాఁడనఁగా భవభూతికిఁగొంచెముతరువాతివాఁడో సమకాలికుఁడో యైయుండునని యూహింపవచ్చును

§ చూ॰ ఇండియా ఇంపీరియల్ గెజటీరు.

ఇతఁడు రచించినది వేణీసంహార మొక్కటియే కనుపడుచున్నది. ఇచట వేణియనఁగా శిరోజములు వానిని సంహారమనఁగా ముడుచుట యనియర్థము. ఇంమమాయజూదంబున నోడినపాండవుల ధర్మపత్నియగు ద్రౌపదిని గొప్పుపట్టి దుశ్శాసనుఁడు సభలోనికీడ్చుకొనివచ్చినపుడు విడిపోయిన తలవెండ్రుకలను, వనవాసానంతరము భీముఁడు యుద్ధమున దుర్యోధనునితొడలు తెగఁగొట్టి వానిరక్తమునఁదడిసిన చేతులతో ముడివేయుటయను కథాభాగము వీరరసోద్రేకముగా వర్ణింపఁబడినది. మఱియుఁ గథానాయకుఁడగు భీమసేనునిచేఁ గౌరవశతమును సంహరించుట, యందు దుశ్శాసనునిపొట్టచీల్చి రక్తము ద్రాగుట, దుర్యోధనునితొడలు తెగఁగొట్టుటయను ఘనప్రతిజ్ఞ లతిఘోరముగా నిర్వహింపఁబడినవి.

ఇది కేవలవీరరసప్రధానంబైనను దీనిశైలిమాత్రము సులభముగా నేయుండి యాపాతమధురముగానుండును. వీరరసరూపకములలో దీనిం బోలినప్రదర్శనరంజకంబగు నాటకంబొండు లేదు. ఈక్రిందిభీమవచనమీ నాటకసారమంతయుఁ దెలుపుచున్నది.

† "చత్వారో వయమృత్విజ స్సభగవా న్కర్మోపదేష్టా హరిః।
సంగ్రామాధ్వరదీక్షితో నరపతిః పత్నీ గృహీతవ్రతా।
కౌరవ్యాః పశవః ప్రియాపరిభవక్లేశోపశాంతిః ఫలం। [౧॥అం॥
రాజన్యోపనిమంత్రణాయ రసతి స్ఫీతం యశోదుందుభిః॥"

ఈక్రిందికథాభాగమెంతయు హృదయరంజకంబుగా నుండును. భీముఁడు దుశ్శాసనునినెత్తురు ద్రాగి దుర్యోధనునిఁజంపి యాతనిరక్తము

† ఈయుద్ధయజ్ఞంబున మేము నల్వురము ఋత్విక్కులము. కృష్ణుఁడు అధ్వర్యుఁడు. ధర్మరాజు యజమానుఁడు. ద్రౌపది వ్రతదీక్షాపరురాలు. కౌరవులు ఛాగపశువులు, ప్రియురాలిపరాభవశాంతి ఫలము. రాజులను బిలుచుటకు కీర్తిదుందుభి మ్రోగుచున్నది.

మేనఁబూసికొని “‡ ఊరూకరేణ పరిఘట్టయతస్సలీలం। దుర్యోధనస్య పురతోఽపహృతాంబరాయాః। దుశ్శాసనేన కచకర్షణభిన్నమౌళిః। సా ద్రౌపదీ కథయత క్వపునః ప్రదేశే॥” అని ద్రౌపదిం బేర్కొనుచు వెదకుచుఁ బరుగెత్తివచ్చుచుండ, ధర్మరాజాతని జూచి దుర్యోధనుఁడని భ్రాంతిపడి సవేగముగాఁ గౌఁగిటంబట్టి, ఓమరాత్మా! దుర్యోధనా! ఉండుండుము. అనినిలిపి యిట్లుపలికెను. “§ ఆశైశవాదనుదినం జనితాపరాధః। మత్తో బలేన భుజయోర్హతరాజపుత్రః। ఆసాద్య మేఽన్తరమిదం భుజపంజరస్య। జీవన్ప్రయాసి నపదాత్పదమద్యపాపః॥” పిదప భీముఁడని తెలియుటయు నందఱుసంతసించుటయు ద్రౌపదిశిరోజముల నతఁడు ముడుచుటయు ననుకథాభాగముతో నాటకము ముగియును.

---

‡ చేతితోఁ దొడలుతట్టుచున్న దుర్యోధనునియెదుట విప్పఁబడిన చీరగలదియు దుశ్శాసనుఁడు పట్టియీడ్వఁగా విడినకొప్పుగలదియు నగుద్రౌపది యెచ్చటనున్నది?

§ ఓరిపాపీ దుర్యోధనా! చిన్ననాటనుండి పెక్కుతప్పులుచేయుచు నాతమ్ములఁబలుబాధలఁబెట్టుచున్ననీవు నేఁటికి నాభుజపంజరమునఁ జిక్కితివి. ఇఁకఁబ్రాణముతో నడుగుతీసి యడుగుపెట్టిపోఁగలవా? ౬. అం.

-:0:-

సుబంధుకవి.

ఇతనికాలమును నిర్ణయించుటకుఁదగిన సదాధారంబు లేవియుఁగనుపడవు. కాని, కొందఱుపూర్వవిమర్శకులవ్రాఁతలననుసరించి మనదేశీయులుగూడ నొకరిద్దఱుభ్రమపడి “ వాసవదత్తలో సుబంధువా అవశతాబ్దము తుదిభాగముననున్న దండికవి రచించినఛందోవిచితియను గ్రంథంబును, దిఙ్నాగాచార్యాదులచే దూషింపఁబడినవాత్స్యాయనమునిన్యాయసూత్రభాష్యము నుద్ధరింప న్యాయవార్తికంబురచించిన యీఅవశతా

బ్దములోని న్యాయవిద్యావిశారదుఁడగు నుద్యోతకరుని, ధర్మకీర్తియనువా నిని స్మరించుటచే వారికిఁబరుఁడై ౭ వ శతాబ్దము పూర్వభాగమందున్న బాణభట్టునిచే నుతింపఁబడిన వాసవదత్తగలవాఁడగుటచేతను, రాఘవపాండవీయకర్తయగు కవిరాజుచే "సుబంధుర్బాణభట్టశ్చ కవిరాజ ఇతిత్రయః" అనుశ్లోకంబున బాణునికంటె ముందుగా నిర్దేశింపఁబడినవాఁడగుటచేతను, బాణునికంటెఁబూర్వుఁడునైయుండు" ననియింకనేవేవో కారణంబులిట్టివేచూపుచు సుబంధుని ౬ వ శతాబ్దంబు తుదిభాగంబునఁజేర్చిరి.

ఈసందర్భమున వారుచూపిన కారణములంత ప్రబలములు కాకపోయినను సుబంధువు దండ్యాదులకంటెఁ దరువాతివాఁడనుట మనకాతంకమును గలిగించునదిగాదుగాని బాణుఁడు ప్రశంసించిన వాసవదత్త సుబంధువురచించినదనునదిమాత్రము నిస్సంశయముగనంగీకరింపఁదగినదిగాదు. ఈవిషయము శ్రీహర్షవిక్రమాదిత్యజీవితములో వివరింపఁబడినను మరలనిందు విమర్శింపఁదగియున్నది. బాణుఁడు హర్షచరిత్రలోఁ బ్రశంసించిన వాసవదత్త సందర్భమునుబట్టి సుబంధువాసవదత్తాకథకంటె భిన్నమయిన యొకయాఖ్యాయికయనియు నదియ్యదియిపుడు లోకవ్యవహారములోనున్న దృశ్యశ్రవ్యకావ్యములన్నిటికంటె మిగులఁబ్రాచీనమైనదనియు, మహాభాష్యకర్తయగుపతంజలిమహర్షియుఁ గైయటాచార్యులునుగూడ "లుబాఖ్యాయికాభ్యోబహులం, ఆఖ్యానాఖ్యాయికేతిహాసపురాణేభ్యశ్చ" అనువార్తికములయర్థము వివరించుటలోఁ గ్రమముగా నాఖ్యాయికాపదంబునకు వాసవదత్తాపదంబు నుదాహరించుటయే ధ్రువపఱచుచున్నది. కాని, యట్టివాసవదత్తమఱియొకటియుండవచ్చునుగాని బాణుఁడుస్మరించినది సుబంధుకృతిగాదనుటలో బలవత్ప్రమాణమేమనియడుగుదురేని బాణుఁడు, హరిచంద్ర సాతవాహన ప్రవరసేన భాసకాళిదాసా

ములఁ బేర్కొని సుబంధుని పేరెత్తకపోవుటయు, సరసవచనరచనయందధిక చాతుర్యముఁ జూపినయతఁడు గాళిదాసాదులఁగూడ నట్లునుతింపక, యతిక్లిష్టశిష్టవాక్యరచనగల సుబంధువాసవదత్తను "కవీనామగలద్దర్పోనూనం వాసవదత్తయా। శక్త్యేవ పాండుపుత్రాణాం గతయాకర్ణగోచర" మ్మని యత్యుత్తమముగా నుతించు ననుట నమ్మఁదగినది కాకపోవుటయుఁ దగినప్రమాణంబులు కాఁజాలును.

ఇదియిట్లుండఁగాఁ బైని వ్రాసిన "కవీనామగలద్దర్ప" యనుశ్లోకము కలకత్తా ముద్రితపుస్తకములలోఁ దక్కఁ దక్కినయాంధ్రలిఖితముద్రితవాసవదత్తాపుస్తకములలోఁ జివరఁగనుపడుచుండుటచే నిది సుబంధుకృతమై హర్షచరితలోఁ గవిప్రశంసాపద్యములలోఁ జేరినదా? లేక బాణకృతమై లోకపరంపరాగతమై క్రమంబుగవాసవదత్త తుదకుఁ జేరినదా? యనిగొప్పసంశయమొకటి సంభవించుచున్నది. కాని పైశ్లోకము వాసవదత్తాపుస్తకంబులలోఁ గొన్నిటిలోమాత్రమే యుండుటచేతను, స్వోత్కర్షపరంబుగ సుబంధుఁడురచించినదీనిని బాణుఁడపహరించి తన కవిస్తుతిలోఁగూర్చెననుట యనుచితమగుటచేతను, తానప్పుడే గ్రంథసమాప్తిచేసి యింకనులోకములో వ్యాపింపకమునుపే తనవాసవదత్తచే నెల్లకవులగర్వమణఁగిపోయినదని సుబంధువు కావ్యాంతమున వ్రాసికొనె ననుటగూడ నసంభవము నసమంజసమునగుటచేతను, నది సుబంధునిపద్యముగాదనియుఁ బతంజల్యాదులచే నుదాహరింపఁబడిన ప్రసిద్ధప్రాచీన వాసవదత్తనుగూర్చి బాణుఁడట్లు ప్రశంసించియుండఁగా దానిలోనివాసవదత్తాపదంబును గనిననవీనులు నామసామ్యంబుననో సుబంధునియందలిగౌరవంబుననో యాశ్లోకమును వాసవదత్తను దామువ్రాసికొనువెడఁ జివరఁ జేర్చియుందురనియు నిస్సంశయముగ విశ్వసింపవచ్చును. ఇంకఁ గవిరాజు బాణునికంటె సుబంధుని ముందుగా నిర్దేశించుటయుందురా?

స్పర్థికావ్యమునకుఁ గడంగినయతఁడు ప్రత్యక్షరశ్లేషవిధానదక్షుఁడను గౌరవంబుచేతనో యాదృచ్ఛికంబుగానో యట్లు చెప్పియుండును గాని యంతమాత్రముననే వారిపౌర్వాపర్యంబు నెఱింగి యట్లు చెప్పియుండుననియు నిట్టివి కవికాలనిర్ణయంబున కాధారంబులనియుఁ దలంపనగునా? అట్లయిన నీసుబంధువునే వామనబాణాదులు బాణభట్టునికంటెఁ బరునిఁగా నిర్దేశించిరి. అందుచే ననేకాభిప్రాయానుసరణంబుగాఁ బరుఁడేలకాఁగూడదు? సరియే. అట్లయిన నాప్రాచీనవాసవదత్తయేదని మరలనడుగుదురేని, పేరయినఁ దెలియని భట్టారహరిశ్చంద్రుని గద్యకావ్యముతోఁ గవిపేరయినఁ దెలియని యాప్రసిద్ధవాసవదత్త సుఖముగా నెచ్చటనో నిద్రించుచున్నదని యుత్తర మీవలసివచ్చును. ప్రసక్తానుప్రసక్తంబుగ నేదో వ్రాసితిమిగాని యింతయేల? ఈతనికంటెఁ బూర్వుఁడగు భవభూతి యెనిమిదవశతాబ్దంబు మొదటివాఁడని భవభూతి శ్రీహర్షజీవితములలోఁ జదివియుండఁగా నితఁడు బాణునికంటెఁ దరువాతివాఁడనుట కనుమానమేమున్నది? ఇఁకనొక పరిశీలింపఁగాఁ గావ్యాలంకారసూత్రవృత్తిలో నుత్కలికాప్రాయంబునకుదాహరణంబుగా † నీవాసవదత్తలోని వాక్యమొకటి గనుపడుటచే నెనిమిదవశతాబ్దంబుపరభాగములోనివాఁడగు వామనాచార్యునికంటె నితఁడు పూర్వుఁడైనట్లు తేలుచున్నది. కావున నేవిధముగా నాలోచించిన ననేకసమ్మతంబుగా సుబంధుకవి ౭ వ శతాబ్దంబు మధ్యభాగంబున నుండియుండు నని నిశ్చయింపవచ్చును.

ఈకవి నివాసజీవనచరిత్రాదులేమియుఁ దెలియవు. కాని యితఁడు జ్జయినీప్రాంతమువాఁడేమోయని కొందఱూహించిరి. ఇతఁడు బ్రాహ్మ

---

† కులిశశిఖర ఖరనఖరప్రచయప్రచండ చపేటాపాటితమత్తమాతంగకుంభస్థలగలన్మదచ్ఛటాచ్ఛురితచారుకేసరభారభాసురముఖే కేసరిణి.

ఖుఁడు. కథాముఖంబున సమానభక్తితోఁగావించిన శివకేశవస్తుతియే యాతని దద్వైతమతజ్ఞుని తెల్పుచున్నది. వాసవదత్తయను గద్యకావ్యము దక్క నితనిది మఱేమియుఁగానరాదు. దీనింగూర్చి కవియే కావ్యాంతమునని ట్లువ్రాసికొనెను.

« ప్రత్యక్షరశ్లేషమయప్రపంచ విన్యాసవైదగ్ధ్యనిధిః ప్రబంధం ।
సరస్వతీదత్తవరప్రసాద శ్చక్రే సుబంధుస్సుజనైకబంధుః ॥ »

కేరళభూపాలునిచే నొసంగఁబడిన « అభినవబాణభట్టశబ్దార్థాలంకారభూషణ » యనుబిరుదంబు వడసినశ్రీకృష్ణసూరి దీనికి విమర్శినీ వ్యాఖ్యరచించెను. కాదంబరీదశకుమారచరితలవలె దీనికిపి శేషప్రచారము లేకపోవుటకుఁగారణము కవిత్వమక్షరశ్లేషకఠినమై దుర్గ్రాహ్యంబుగా నుండుటయేయని దీనిచదువరులు గ్రహించియుందురు. ఈకథ ప్రసిద్ధవాసవదత్తాకథలకంటె భిన్నముగాఁగనుపడుచున్నది. కాళిదాసునిమేఘసందేశంబునను, శ్రీహర్షుని రత్నావళీప్రియదర్శికలలోనుగూడ వాసవదత్తతండ్రి యుజ్జయినీరాజగు ప్రద్యోతుఁడని నిర్వచింపఁబడినది. గుణాఢ్యునిబృహత్కథకుఁ బరివర్తనములగు బృహత్కథామంజరీ కథాసరిత్సాగరములలోఁ జండమహాసేనుఁడని నిరూపింపఁబడినది. ఈకావ్యంబుననో కుసుమపురరాజగు శృంగారశేఖరుఁడని చెప్పఁబడినది. వీనికన్నిటికినిమూలాధారమగు బృహత్కథయోనెట్లున్నదో యెవరికిని దెలియదు. కొన్నిటిలోఁ దండ్రి కనుమతమనియు, మఱికొన్నిటిలో నభిమతముగాదనియుఁగనుపడుచున్నదిగాని యెట్లయినను వాసవదత్త యాత్మమనోహరుండును గౌశాంబీనాథుఁడునైన యుదయనుని బెండ్లియాడెననుటలోనన్నియు నేకీభవించుచున్నవి. ఈకావ్యముననో తండ్రి తన్నుఁ బుష్పకేతున కీయఁదలంచియుండఁగా వాసవదత్త కందర్పకేతుని వరించి యాతనిచేఁగొనిపోఁబడెననియున్నది. కాని, కథామధ్యభాగంబునఁబ్రకటించిన « అపూర్వాబ్ర

హత్కథా మయా శ్రుతా ప్రత్యక్షీకృతాచ" అను వాక్యమువలన నీకవి బృహత్కథ వెలయించినవాఁడే మోయని సంశయముగలుగుచున్నది. ఇందలి కథమాత్రము ప్రసిద్ధవాసవదత్తాకథకు భిన్నముగానున్నను సరసముగానే పెంచఁబడినది. దానినిమిక్కిలి సంగ్రహించి యిందు వ్రాసెదను. సంప్రాప్తయౌవనుండును, చింతామణిరాజసూనుండును, గథానాయకుఁడును గు కందర్పకేతువొక్కనాఁడు స్వప్నంబున మనోహరాంగియగు పదునెనిమిదియేండ్లవయస్సుగల యొకకన్యనుజూచి తదేకధ్యానుండై యొకనాఁడు తనమిత్రుఁడగు మకరందునితోఁగూడ వింధ్యాటవికిఁబోయి నిశాపమయంబున నొకజంబూవృక్షముక్రింద విశ్రమించియుండెను. ఆసమయమున నానేరెడుచెట్టుమీదనున్న శారిక యపుడేవచ్చిన యాత్మప్రియుఁడగు శుకంబునుజూచి యింతప్రొద్దుపోవువఱకు నెచ్చటనుంటివని యతికోపముతోనడిగెను. అంతనాశుకము కోపింపకుము బృహత్కథవినుటచే జాగయినదని చెప్పెను. అంతనాశారికప్రార్థింప శుక మాకథ నుపక్రమించి కుసుమపురరా జగుశృంగారశేఖరునిపుత్రికయు సంప్రాప్తయౌవనయు నగు వాసవదత్త యతిమనోహరాంగుఁడగు నొకరాజపుత్రునిఁ గందర్పకేతువనునతనినామాత్కురంబులను స్వప్నంబునఁగని విని యాతనిమెడబద్ధానురాగయై యాతనిభావమెఱుంగఁ దమాలిక యనుశారికనుబంపుట యదియు నాచెట్టుక్రిందనేయుండుట యనునంతవఱకుఁ జెప్పెను. అంతమకరందుఁడాతమాలికనుబిలిచి యావద్వృత్తాంతముంగనుఁగొనెను. పిదపవారిరువురయనురాగము సమాగమము నతినిపుణంబుగ నతివివరంబుగ వర్ణింపఁబడినది. కొన్నికొన్నిచోట్ల నుపమానంబులు నిదర్శనంబులు కటువుగానున్నను గథచక్కఁగాఁ బెంపువడసి హృదయరంజకంబుగాఁ బండితగ్రాహ్యంబుగానున్నది.

దామోదరగుప్తుఁడు.

ఇతఁడు నిరుపమానపరాక్రముఁడును సంస్కృతభాషాపోషకుఁడును శబ్దశాస్త్రిస్వతంత్రుఁడును గాశ్మీరరాజునగు (జయాదిత్యుఁడు) జయాపీడునియాస్థానమునఁ బ్రధానమంత్రియు విద్వత్కవియునై ప్రసిద్ధికెక్కిన వాఁడు.

జయాపీడభూపాలుఁ డుద్భటుఁ డనుగొప్పపండితునిఁ దనవిద్వత్సభకగ్రాసనాధిపతినిఁగావించెననియు, బలిచక్రవర్తి కవిని (శుక్రాచార్యుని) మంత్రిగా నేర్పఱచుకొనినట్లీతఁడు దామోదరగుప్తునిఁ దనదివాణమునఁ బ్రధానమంత్రిగా నొనరించుకొనెననియు, నీతనితో వామనపండితుఁడు మొదలుగా ననేకవిద్వన్మంత్రులును, మనోరథుఁడు, శంఖదత్తుఁడు, చటకుఁడు, సంధిమంతుఁడు, మొదలుగాఁగవులును దదాస్థానంబుననుండిరనియు, ‡ రాజతరంగిణి నాల్గవతరంగమువలనఁ దెలియుచున్నది. ఈ రాజతరంగిణినిబట్టి లెక్కింపఁగా జయాపీడుఁడు క్రీ॥ శ॥ ౭౫౧ మొదలుగా ౭౮౨ వఱకుఁ గాశ్మీరము నేలినట్లు కనుపడుచున్నదని చరిత్రకారులు నిర్ణయించిరి. కావున నీదామోదరగుప్తకవి యీకాలంబుననే కాశ్మీరంబునఁ దదాస్థాన మలంకరించియుండు నని విశ్వసింపవచ్చును.

ఇతఁడు బ్రాహ్మణుఁడు. రాజనీతిని జక్కఁగా నెఱింగినవిద్వత్కవి. ఈతఁడురచించినది కుట్టనీమతమను కావ్యముదక్క నింకేదియుఁ గానరా

‡ స దామోదరగుప్తాఖ్యం కుట్టనీమత కారిణం ।
కవింకవిం బలిరివ ధుర్యం ధీసచివం వ్యధాత్ ।
మనోరథశ్శంఖదత్త శ్చటక స్సంధిమాం స్తథా ।
బభూవుః కవయ స్తస్య వామనాద్యాశ్చ పండితాః ॥ ౪—౪౯౬—౯౭.

డు. ఈగ్రంథమైనను చిరకాలములోకంబున లుప్తప్రాయమైయుండఁగా డాక్టరు పేటర్సనుమహాశయుఁడు ౧౮౮౩ లో ఖంబాతునగరములో శిథిలమై తాళపత్రలిఖితమైయున్నయొకప్రతిని సేకరించినట్లు కావ్యమాలాధిపతులు తెలిపియుండిరి. ఇది యాదిమధ్యాంతముల నక్కడక్కడజీర్ణమై యసంపూర్ణముగా నేయున్నది. అయినను బోయినపిపోఁగా ౯౨౭ ఆర్యాశ్లోకములతోనున్న యీప్రాచీనకావ్యము కావ్యమాలలలోఁ బ్రకటింపఁబడినందుల కెంతయు సంతసింపఁదగియున్నది కుట్టనియనఁగా నాయికానాయకులనుగూర్చునట్టి దూతిక యనియర్థము. దానిస్వభావమును దెలుపునట్టి యీగ్రంథము కుట్టనీమతమను పేరరచింపఁబడినది. రాజుల వేశ్యాలంపటత్వమునుగనిన యీకవి వారికి నీతిదెలుపుటకీగ్రంథమునురచించినట్లుకనుపడుచున్నది. వేశ్యలచేష్టలను, వేశ్యమాతలమాయలను, కుంటెనకత్తెలచాతుర్యమును, జారులదురవస్థలను లోకంబునకుబోధించునట్టి యిట్టి నీతికావ్యము ప్రాచీనకావ్యములలో లేదని నొక్కి వక్కాణింపవచ్చును.

వారాణసీనగరనివాసిని యగుమాలతి యనువారాంగన యొకనాఁడు మేడపైనుండి సమీపంబుననొకగాయకుఁడు ప్రసంగవశమున బఠించిన "యౌవనసౌందర్యమదం దూరేణాపాస్య వారవనితాభిః। యత్నేన వేదితవ్యాః కాముకహృదయార్జనోపాయాః॥" అనుశ్లోకంబునువిని మేడదిగివచ్చి యప్పురంబున దూతికాకృత్యంబునఁ బ్రసిద్ధివహించి కామిజనులఁ దనగృహంబునబంధించియుంచిన వికరాల యనుముదుసలికుంటెనకత్తెయింటికేగి యభీష్టవిటుల వశపఱచుకొను నుపాయంబుదెల్పుమనిప్రార్థింప నప్పుడది యుత్తమవిటవశీకరణోపాయంబులను సోపాఖ్యానముగ సోదాహరణముగవివరించి యనుభవపూర్వకంబుగా నుపదేశించెను. ఈ కావ్యము చదివిన కామి వారకాంతలమాయలనెఱింగి మోక్షకామికాక పోఁడు. దీనియుపసంహారమెట్లున్నదో తెలియదుగాని దీనిధోరణిచూడఁ

గా నెట్టివిద్యాధనసంపన్నులయ్యును దుర్మైత్రికి శీఘ్రముగాలోఁబడుదురనియు నెంతటిలోకజ్ఞానులయ్యును బయోముఖవిషకుంభములవంటి వేశ్యామాతలకపటవచనముల విశ్వసింతురనియు నొకమాఱు వెలయాండ్రతగులంబునకొడఁబడినవాఁడు ధనమానహానియయినను వారినివిడువఁజాలఁడనియు, విటులు వెలవెలఁదులకుటిలవర్తనంబులఁ గనుఁగొనఁజాలక వారి తేనెమాటల మోసపోవుదురనియు లోకంబునకునీతిగఱపుటకే యీకావ్యముద్దేశింపఁబడినదని తెలియుచున్నది. అకటా! యిట్టికావ్యము సొంతముగానుండక యున్నభాగ్యమైననింతదాఁక ప్రజలమొగమెఱుంగక యడుగఁటియుంటకు హిందూదేశముచేసికొన్నపాపమేమో తెలియకున్నది.

ఈకావ్యశైలి యతిపేశలమై హృద్యంబై పండితపామరసుగమంబై యున్నది. ఇందలిసుందరసేనోపాఖ్యానము సరసజనరంజకంబుగా నీతిదాయకముగానున్నది. పాటలీపుత్రనివాసియు యజ్వయు నగుపురందరవిప్రోత్తమునిపుత్రుఁడు నధీతవేదశాస్త్రుఁడు నగుసుందరసేనుఁడు వయఃకాలంబు సమీపించినతఱిని గుణపాలితుఁడనుమిత్రునితో దేశాటనంబు సలుపనేగి తుదకు నర్బుదంబనుపర్వతంబు నెక్కి యందుసంచరించుచు రెండవరతీదేవియోయనఁదగునొకగంధర్వాంగనంగాంచి దానిమాయకులోఁబడి యిల్లుమఱచియుండుట, అంతఁదండ్రి యాసంగతినెఱిఁగి యొకపత్రికవ్రాసి పరిచరునిచేతనచ్చటికిఁబంపుట, వారిపరస్పరానురాగవియోగాదులును సహజముగావర్ణింపఁబడినవి. పురందరుఁడు వ్రాసినపత్రికలోనినీతులు నిరుపమానములు. కథాంతరంబులనందందుఁగూర్చిన నీతిపద్యరత్నంబు లభూతపూర్వంబులు. వానిలోనొకటిరెండుదాహరించెదను.

§ దేశాంతరేషు వేషస్వభావభణితాని యే నబుధ్యంతే ।
సముపాసతే నచ గురూన్ విషాణవికలాస్త ఉష్ట్రాణః ॥

---

§ ఎవరుదేశాంతరంబునఁ బరులవేషభాషాస్వభావంబులను దెలిసికొనలేరో పెద్దలనుసేవింపరో వారుకొమ్ములులేనియెద్దులనఁదగుదురు.

† క్షణదృష్టనష్టవల్లభజన్మజరావ్యాధిమరణపరిపూర్తే।
పరివర్తిని సంసారే కః కుర్యాదాగ్రహం మతిమాన్ ॥

† జన్మజరావ్యాధిమరణపూరితమై నిమిషములోఁగనుపడి నశించునట్టి సంసారమందు బుద్ధిమంతుఁడైనవాఁడెవఁ డభిమానము పెట్టికొనును?

———:O:———

వామనపండితుఁడు.

కావ్యాలంకారసూత్రవృత్తికర్త యగునీవామనుని, నీతనికాలము నుగూర్చి రాజతరంగిణియాధారముగాఁ బెక్కండ్రమత మేకీభవించుచునే యున్నది. కాని, యొకవిమర్శకుఁడు “మాఘుని శిశుపాలవధలోని పద్యముల నీతఁడుదాహరించినవాఁడగుట నవమశతకోత్తరభాగంబుననున్న మాఘునికంటె నితఁడు తరువాతివాఁడుగావలసియుండు” నని వ్రాసినసంశయాభిప్రాయమునకు సమాధానమింతకుమున్నె మాఘుఁడాఱవశతాబ్దములోనివాఁడని యెఱిఁగినచదువరులకుఁ దెలుపనక్కఱలేదు.

చీనాదేశమునుండివచ్చిన హుయన్‌సాంగు హిందూదేశయాత్ర చేయునప్పటికే వ్యాకరణగ్రంథ మగుకాశికా*వృత్తి పఠనపాఠవ్యవహారములోనున్నదని యాతనియాత్రావర్ణనగ్రంథంబువలనఁ బాశ్చాత్యులు తెలిపియుండుటచేఁ దత్కర్త యగువామనాచార్యునికంటె నీకవియన్యుఁడని తెలియుచున్నది అతఁడే యీతఁడేలకాఁగూడదని సంశయముగలుగవచ్చునుగాని యెనిమిదవశతాబ్దంబు మొదటనున్న భవభూతినాటకములలోనిపద్యము లీతనిగ్రంథంబుననుండుటచే నీవామనుఁడు భవభూతికంటె నర్వాచీనుఁ డనుటకు సందేహ మేమున్నది?

మఱియు నభినవగుప్తాచార్యుఁడు ధ్వన్యాలోకలోచనంబు ప్రథమోద్యోతంబున వ్రాసిన ‡ వాక్యమునుబట్టి ధ్వన్యాలోకకర్త యగు నానందవర్ధనాచార్యునికంటె నీవామనుఁడు ప్రాచీనుఁడైనట్లు తెలియుచున్నది. ఈయానందవర్ధనుఁడు ౯ వ శతాబ్దముత్తరభాగంబునఁ గాశ్మీరము నేలిన యవంతివర్మరాజునకు సమకాలికుఁడైయుండెనని రాజతరంగిణి చెప్పుచున్నది. దీనింబట్టి భవభూత్యానందులకు నడుమవాఁడైన వామనుఁడొకఁడు కాశ్మీరకుఁడేయని పెక్కండ్రభిప్రాయపడుచున్నారు.

కావున రాజతరంగిణినిబట్టి దామోదరగుప్తజీవితమున వ్రాసినట్లుగా నితఁడాతనికి సమకాలికుఁడై కాశ్మీరరాజగు జయాపీడునియాస్థానంబున విద్వన్మంత్రియై క్రీ॥ శ॥ ఎనిమిదవశతాబ్దంబునుత్తరభాగంబుననే యుండియుండు నని నమ్మవచ్చును.

ఇతఁడుత్తమకులసంభూతుఁడై రాజమిత్రుఁడై పండితగౌరవపాత్రుఁడైన సాహిత్యచక్రవర్తి సాహితీకలలోఁ గావ్యాలంకారసూత్రవృత్తియను పేరఁ గావ్యలక్షణంబులకు నుత్తమనిబంధనంబులగు సూత్రములు రచించి వానియర్థము స్వయముగా వివరించినయుత్తమాలంకారిక సార్వభౌముఁడు, ఈతనికిఁబూర్వముకూడ భరతదండిభామహాదుల గ్రంథములు గలవుగాని యవి దీనివలె ఘంటాపథములు గావని యేతదర్వాచీనాలంకారికులే వాకొనిరి.

ఈగ్రంథ మైదధికరణములుగా నిర్మింపఁబడినది. మొదటిదానిలోఁ గావ్యముయొక్క దృష్టాదృష్టప్రయోజనాదులు నిర్ణయింపఁబడినవి. ౨లో, పదార్థదోషవాక్యార్థదోషాదులు నిరూపింపఁబడినవి. ౩లో, కావ్యగుణం

‡ (తెలుఁగు) వామనునియభిప్రాయంబుననిది యాక్షేపాలంకారము. భామహాభిప్రాయంబున సమాసోక్తి. ఈయాశయంబునుదలంచియే యానందవర్ధనుఁడు రెండలంకారముల కొక్కయుదాహరణమిచ్చెను.

బులు తెలుపఁబడినవి. ౪లో, శబ్దార్థాలంకారాదులు వర్ణింపఁబడినవి. ౫లో, శబ్దశుద్ధికావ్యసమయాదులు నిర్ణయింపఁబడినవి. సంస్కృతభాషలో నిదియలంకారగ్రంథముగా నేకాక విమర్శనకావ్యముగాఁగూడ నుపయోగపడుచున్నది. శబ్దతర్కాలంకారశాస్త్రములయం దధికసమర్థుఁడగునీకవి పండితలోకమండనం బగునీకృతియేకాక వేఱొకటిరచించినట్లు కనుపడదు. నిర్గుణపరబ్రహ్మధ్యానపరంబగు కృత్యాదిశ్లోక మీతనిజ్ఞానంబును గావ్యప్రతిజ్ఞ నిట్లు తెల్పుచున్నది.

“ప్రణమ్య పరమం జ్యోతి ర్వామనేన కవిప్రియా।
కావ్యాలంకారసూత్రాణాం స్వేషాం వృత్తిర్విధీయతే॥”

-:0:-

రుద్రభట్టుఁడు.

శృంగారతిలకకర్త యగునీకవి యేదేశస్థుఁడో తెలియదుగాని బ్రాహ్మణుఁడనిమాత్రము నామమే చెప్పుచున్నది. ఈతనికాలమైన నిదమిత్థమ్మని నిర్వచింప నాధారములేదుగాని పంచతంత్రకర్త యగువిష్ణుశర్మకంటె నితఁడు ప్రాచీనుఁడనిమాత్రము తెలియుచున్నది. ఏమనఁగా?—ఈతనికావ్యములోని “సార్ధం మనోరథశతైస్తవ ధూర్తకాంతా” ఇత్యాది శ్లోకమును లబ్ధనాశనప్రకరణంబున విష్ణుశర్మ యుదాహరించెను.

మఱియు నీతఁడు పంచతంత్రప్రథమభాగంబునఁ గ్రీ॥ ౭౫౫—౭౮౪ నడుమనున్న దామోదరగుప్తుని కుట్టనీమతములోని “పర్యంకస్స్వాస్తరణః పతిరనుకూలో మనోహరం సదనం” అనుపద్యము నుదాహరించినవాఁడగుటచే ౮ వ శతాబ్దముచివరివాఁడని విశదమగుచున్నది.

కాఁబట్టి యీరుద్రభట్టుగూడ ౧౦ వ శతాబ్దములోనివాఁడని యూహింపవచ్చును. మఱియు గ్రంథముఖంబుననున్న "ప్రాయో నాట్యం ప్రతిప్రోక్తా భరతాద్యైర్రసస్థితిః। యథామతి తథాప్యేషా కావ్యం ప్రతినిగద్యతే॥" అనుపద్యమున "నాట్యరసంబును భరతాదులు దెల్పిరి. కావ్యరసంబును నేను దెల్పెద" నని ప్రతిజ్ఞ చేయుటచేఁ గూడఁ గావ్యాదర్శకర్తయగు నాచార్యదండికంటె నర్వాచీనుఁడగుననితోఁచుచున్నది. ఈగ్రంథాంతముననున్న "త్రిపురవధాదేవగతాముల్లాసముమాం సమస్తదేవనుతాం। శృంగారతిలకవిధినా పునరపి రుద్రః ప్రసాదయతి॥" అనుపద్యమువలన నితఁడు త్రిపురవధమనునింకొక కావ్యమును రచించినట్లు గోచరమగుచున్నది.

ఈతఁడు రచించిన శృంగారతిలకము కావ్యరసాలంకారకావ్యము. ఇందు సంభోగశృంగారము, విప్రలంభశృంగారము, హాస్యాదిరసనిరూపణము ననుమూఁడుపరిచ్ఛేదములుగలవు. ఇందలి వివిధనాయికానాయకరసాదిలక్షణంబులకు స్వీయముగా లక్ష్యంబులు రచించినయీతనికవిత్వశైలి మృదుమధురంబై కర్ణరసాయనంబగుచున్నది. శృంగారహాస్యకరుణరసంబులఁ గైశికీవృత్తిప్రయోగింపఁదగినదని చెప్పుచు ప్రయోగించినయుదాహరణమిందుఁజూపెదను.

§ "సౌందర్యం శశలాంఛనస్య కవిభి ర్మిథ్యైవ తద్వర్ణ్యతే।
సౌభాగ్యం క్వను పంకజస్య రజనీసంభోగభగ్నత్విషః।
ఇత్యాలోచ్య చిరాయ చారురుచిమత త్త్రస్యత్కురంగీదృశో।
వీక్ష్యేతే నవయౌవనోన్నతముఖౌ మన్యే స్తనావాననం॥"

§ కవులు చంద్రునికి సౌందర్యముగలదని యసత్యముగా వర్ణించుచున్నారు. రాత్రులయందుఁ గళాహీనంబగుపద్మమునకు శోభయెక్కడిది? అని చిరకాలమాలోచించి కురంగాక్షియొక్క నూతనయౌవనోన్నతముఖములగు కుచములు నిత్యసౌందర్యముగలిగిన ముఖమును జూచుచున్నవని తలంచెదను.

విష్ణుశర్మ

ఇతఁడు [illegible] జేసిన వాఁడు. ఈయంశంబు నీక్రింది గ్రంథాదిపద్యములు ధ్రువపఱచుచున్నవి. "మనవే వాచస్పతయే శుక్రాయ పరాశరాయ ససుతాయ। చాణక్యాయచ విదుషే నమోఽస్తు నయశాస్త్రకర్తృభ్యః॥ సకలార్థశాస్త్రసారం జగతి సమాలోక్య విష్ణుశర్మేదం। తంత్రైః పంచభిరేతచ్చకార సుమనోహరం శాస్త్రం॥"

అర్థశాస్త్రపరిజ్ఞాతయై పంచతంత్రమను నీతికావ్యము వ్రాసినయీ కవి తనకావ్యకథాముఖంబున "దాక్షిణాత్యంబగు మహిలాపురంబునఁ బ్రభువుగా నున్నయమరశక్తిభూపాలుఁడు దుర్వినీతు లగుతనపుత్రులకు నీతిఁగఱపఁ దనయాస్థానమందలి తక్కుంగలపండితుల ప్రోత్సాహంబునఁ దన్నునియోగింపఁ దానీనీతిశాస్త్రము నురచించినట్లుగా వ్రాసికొనినదాని "నిది కేవలము కథకుపోద్ఘాతము గాఁజెప్పినదిగాని నిజవృత్తాంతముగా" దనిమనము తలంపకుంటిమేని యీవిష్ణుశర్మ దాక్షిణాత్యంబగు మహిలాపురమున నివసించినవాఁడనియు నమరశక్తిరాజునకాశ్రితుఁడనియు నూహింపవచ్చును. ఈకవి పైశాచిభాషలోనున్న గుణాఢ్యుని బృహత్కథలను జాలవఱకుగ్రహించి వచనరూపకముగా వ్రాయుచు నడుమనడుమ నీతిసార నీతిప్రదీప మన్వాదిస్మృతులలోనినీతిపద్యంబులఁ బొందుపఱచి చక్కనిమృదుశైలిలో వినసొంపుగాఁ జదువనింపుగా నీకావ్యమునురచించినట్లు కనుపడుచున్నది

క్రీ॥ శ॥ ౫ వ శతాబ్దము పూర్వభాగములోనివాఁడని నిర్ణయింపఁబడిన భర్తృహరి సుభాషితనీతిశతకములోని "దౌర్మంత్ర్యాన్నృపతి

ర్వినశ్యతి యతిస్సంగాత్సుతోలాలనా, ద్విప్రోఽనధ్యయనాత్కులం కుత
నయాచ్ఛీలం ఖలోపాసనాత్ । హ్రీర్మద్యాదనవేక్షణాదపి కృషిః స్నేహః
ప్రవాసాశ్రయా । మైత్రీచాప్రణయాత్సమృద్ధిరనయా త్త్యాగాత్ప్రమాదా
ద్ధనం ॥" అనుపద్యమొకటి రెండుపదములభేదముతోఁ బంచతంత్రముమొ
దటితంత్రంబునఁ గనుపడుటచేనితఁడు భర్తృహరికిఁ దరువాతివాఁడనుట
నిశ్చయము. ఇదిట్లుండఁగా నాఱవశతాబ్దముమధ్యభాగంబుననే యీపం
చతంత్రము నౌషరువానను పారసీకరాజుకాలంబున మొదటఁ బారసీక
భాషలోనికి మార్చఁబడినదగుట నంతకుఁబూర్వుఁడుగాఁదగిన విష్ణుశర్మ
౫ వ శతాబ్దంబునంతంబుననో యాఱవశతాబ్దంబుమొదటనో యుం
డునని నిశ్చయించి పేటర్సను మొదలగువారీతని నాఱవశతాబ్దము మొద
టఁజేర్చిరి. కాని, ౮ వ శతాబ్దములోనివారగు దామోదరగుప్త రుద్రభ
ట్టులపద్యము లీపంచతంత్రములోఁ గనుపడుచుండుటచే వారికంటె నితఁ
డు తప్పకపరుఁడై ౮ వ శతాబ్దముచివరివాఁడైయుండునని తోఁచుచున్న
ది. దీనింబట్టి పారశీకభాషలోనికి మార్చఁబడినకాలము తప్పనఁదగినదో,
లేక పైకవులపద్యములిందుఁ బ్రక్షిప్తములుగాఁ జేరినవనఁదగినదో యూ
హింపశక్యముగాకున్నది. ఎట్లయిననితఁడాఱవశతాబ్దము పూర్వభాగము
నకుఁ బూర్వుఁడును, ఎనిమిదవశతాబ్దము పరభాగమునకుఁ బరుఁడును
గాఁ డనుటనిశ్చయము.

ఈతనికావ్యమొక్కఁడు మనదేశము నేకాక చిరకాలమునుండి యితర
ఖండములఁగూడ నలంకరించుచున్నదనుటకంటె దీనిఘనతను వేఱుగాఁ జె
ప్పనక్కఱలేదు. మిత్రభేదము, మిత్రలాభము, కాకోలూకీయము, లబ్ధ
నాశనము, అపరీక్షితకారకము, నను నైదుతంత్రములుగల యీనీతిప్రబం
ధము బాలురకేకాక పెద్దలకుఁగూడ శిక్షసేయునదియై బుద్ధిసెప్పునదియై
హితముగఁబలుకునదియై ముదమొదవునదియై ప్రభువై గురువై మిత్రమై క

శ్రతమై వేదమై శాస్త్రమై పురాణమై కావ్యమై ప్రాపంచికజ్ఞానమును కరతలామలకముగాఁ జేయుచున్నది.

ఈకావ్యంబునఁ బెక్కుచోట్లఁ బాణినీయవిరుద్ధము లగుప్రయోగములుగలవుగాని యవి లేఖనంబునను ముద్రణంబునను సంభవించినవికాని శబ్దశాస్త్రజ్ఞుఁ డగునీతనివి గావని నమ్మవచ్చును. ఈకావ్యములోని పద్యములు ముక్కాలు మువ్వీసమితరులవే కాని యీతనివిగూడఁ గొన్నిగలవు. ఇందుండి రెండు నీతిపద్యములను దాహరించెదను.

" మాతృవత్పరదారాణి పరద్రవ్యాణి లోష్ఠవత్ ।
ఆత్మవత్సర్వభూతాని యః పశ్యతి సపశ్యతి ॥ "

ఈక్రిందిపద్యము వాదిప్రతివాదుల వివాదంబునకు ధర్మసూత్రము గానున్నది.

" వివాదేఽన్విష్యతే పత్రం। పత్రాభావేతు సాక్షిణః।
సాక్ష్యభావే తతోదివ్యం। ప్రవదంతి మనీషిణః ॥ "

పూర్వకాలంబున నేయిరువురకైన వివాదము సంభవించినపుడు న్యాయకర్తలు మొదటఁబత్రమునుజూచెడివారు. అదిలేనియెడల సాక్షులనువిచారించెడివారు. వారులేనియెడల వాదిప్రతివాదులను బ్రమాణముచేయించి నిజమైనతీర్పుచెప్పెడివారఁట. ఒకరూకకిద్దఱుకూటసాక్షులు ముగ్గురు దొంగలేకరును వచ్చునీకాలంబునఁబైనిజెప్పినవన్నియుఁ గూడినను మనన్యాయాధికారులసభలలో న్యాయముతేలకున్నదనిన నాశ్చర్యమేమి? ఆహా కాలవ్యత్యాసము?

—— :0:——

*మురారికవి

ఇతనిసరియయినకాలము నిర్ణయింపనాధారములేదుగాని ౯ వ

* ఇతఁడు ౧౨ వ శతకమునదుము వాఁడనియుఁ గావ్యప్రకాశమునకు వ్యాఖ్యవ్రాసిన వాఁడనియుఁ గొందఱనిరిగాని, నిదర్శనము లేవియుఁ గానరావు.

శతాబ్దముత్తరభాగములోని రత్నాకరకవి హరవిజయకావ్యము ౩౮ వ సర్గలోని "అంకేఽథనాటక ఇవోత్తమనాయకస్య నాశంకవిర్వ్యధిత యస్య మురారిరిత్థం। ఆకాంతకృత్స్నభువనః క్వగతస్సదైత్యనాథో హిరణ్యకశిపుస్సహ బంధుభిర్వః॥" అనుపద్యములోని "అంకనాటకకవిమురారి" పదము లప్రకృతార్థపరముగా మురారికవిని దెల్పుటచే నతనికంటె నితఁడుపూర్వుఁడైయుండుననియు; నితఁడుతనయనర్ఘరాఘవప్రస్తావనలో "యది క్షుణ్ణం పూర్వై రితి జహాతి రామస్య చరితం గుణై రేతావద్భిర్జగతి పునరన్యో జయతి కః" అనితనకుఁబూర్వమునేకులు రామకథను రూపకములుగావ్రాసియుండిరని యంగీకరించుటచేతను, సుప్రసిద్ధంబగు నీతనినాటకంబులోని పద్యములెందును గావ్యాలంకారసూత్రవృత్తిలో లేకపోవుటచేతను భవభూత్యాదులకంటెను వామనునికంటెను బరుఁడై యుండుననియుఁదెలియుచున్నది. కావుననితఁడు క్రీ॥ ౭౫౦—౮౦౦ నడుమ నుండు నని యూహింపనగును.

ఇతఁడు మౌద్గల్యగోత్రుఁడు. తంతుమతీవర్ధమానభట్టులకుఁబుత్రుఁడు. సర్వశాస్త్రములఁజదివినవాఁడు; బాలవాల్మీకిబిరుదాంకితుఁడు. అనేకులీక్రిందివిధముగానుతించుటయేయీతనిసామర్థ్యముంబ్రకటించుచున్నది

"దేవీం వాచముపాసతేహి బహవస్సారంతు సారస్వతం। జానీతే నితరామసౌ గురుకులక్లిష్టో మురారిః కవిః" "మురారిపదచింతాచేత్తథా మాఘే మతిం కురు" "మురారిపదచింతాయాం భవభూతేస్తు కాకథా"

ఈతనియనర్ఘరాఘవ మనర్ఘమైనది. ఇందుదశరథుఁడు విశ్వామిత్రయజ్ఞసంరక్షణార్థము రామలక్ష్మణులనుబంపుటమొదలుగా రావణవధానంతరమయోధ్యకుఁజేరిన శ్రీరామునిపట్టాభిషేకమువఱకును గలశ్రీరా

మాయణకథ యేడంకములలోవర్ణింపఁబడినది. "రక్షాంసీతి పురాపి సంశృణుమహే" యను పయోగము ప్రామాదికమని భట్టోజీదీక్షితులాక్షేపించినను, పాణినీయప్రయోగవిశేషంబులకు లక్ష్యముగానుండి సర్వశాస్త్రప్రసక్తి గలిగి ప్రౌఢముగా లోకోత్తరముగానున్న యీనాటకకవిత్వమునుజూచియే పండితులు "మురారేస్తృతీయఃపంథాః" అనుసామెతగల్పించినట్లు కనుపడుచున్నది. రామరావణపరముగునర్థముసూచించునట్లు లోకనీతిదాయకముగానున్న యీసూత్రధారవచనమెంతయుఁ జక్కఁగానున్నది.

§ "యాంతి న్యాయప్రవృత్తస్య తిర్యంచోఽపి సహాయతాం।
అపంథానంతు గచ్ఛంతం సోదరోఽపి విముంచతి॥"

రెండవయంకములోని యీక్రింది సూర్యోదయవర్ణనమెంతయు సరసముగానుత్ప్రేక్షింపఁబడినది.

† "ఏకద్విత్రిచతుఃక్రమేణగణనా మేషామివాస్తంయతాం।
కుర్వాణా సమకోచయ ద్దశశతా న్యంభోజసంవర్తికాః।
భూయోఽపి క్రమశః ప్రసారయతితా స్సంప్రత్యమూనుద్యతః
స్సంఖ్యాతుం సకుతూహలేవ నళినీ భానోస్సహస్రంకరాన్॥"

§ న్యాయముగాఁబోవువానికిఁ పశుపక్ష్యాదులుగూడఁ దోడ్పడును. అపమార్గమునఁబోవువాని సోదరుఁడుగూడ విడిచిపెట్టును.

† తామరలత, అస్తమించునట్టియీసూర్యకిరణములను, ఒకటిరెండుమూఁడు నాలుగనిలెక్కించుచుఁ దనకమలదళములను ముడిఁచెనో మరల నుదయించునట్టి యాకిరణములనే యిపుడు సంతోషముతోఁదిరిగిలెక్కించుచుఁ గ్రమముగాఁ దన దళములనువిప్పుచుండెను. అనఁగా సహస్రకిరణుఁడుదయించెను సహస్రపత్రము వికసించెను. అనితాత్పర్యము.

నాల్గవయంకములోని రామపరశురాములసంభాషణం బెంతయు వినసొంపుగానుండును. తాను శివధనుస్సు విఱిచినందులకుఁగోపించు పరశురామునిఁగూర్చి రామునివాక్యము.

† "బాలస్వభావసులభేన కుతూహలేన ।
కృష్టం ధనుర్భగవతో వృషభధ్వజస్య ।
తత్రానుషంగిక మముంగళ మీదృశంతు ।
సంవృత్తమత్ర నమయా గణిత స్త్వమాసీః ॥"

ఈతనికవిత్వము ప్రతిపద్యసరసంబై పాండిత్యప్రకర్షముగానున్నదనుట క్రిందిచాటుశ్లోకము చాలును.

‡ "యేశబ్దశాస్త్రనిష్ణాతా యే శీలితనిఘంటవః ।
తేషామేవాధికారోఽస్తి మురారికృతనాటకే ॥"

---

† చిన్నతనపువేడుకచే శంభునివిల్లుపట్టివంచఁగా నాకస్మికముగా విఱిగిపోయినది. ఈవిషయంబున నిన్నుఁ బరిగణింపలేదు.

‡ శబ్దశాస్త్రముచదివి నిఘంటువులుపరిశీలించినవారికే మురారినాటకము చదువ నధికారము గలదు.

ఆనందవర్ధనాచార్యుఁడు.

-:0:-

ప్రసిద్ధాలంకారికుఁ డగుసీబ్రాహ్మణుఁడు కాశ్మీరదేశస్థుఁడు. కాశ్మీరంబు నేలినయవంతివర్మసామ్రాజ్యంబున నీకవి కీర్తిఁగాంచెనని రాజతరంగిణిలోని "ముక్తాకణశ్శివస్వామీ కవిరానందవర్ధనః । ప్రథాం రత్నాకరశ్చాగా త్సామ్రాజ్యేఽవంతివర్మణః ॥" (౫--౩౪) అనుశ్లోకమువలనఁ దెలియుచున్నది. ఈయవంతివర్మ ౮౫౫ మొదలుగా ౮౮౪ వఱకును గాశ్మీరము నేలినట్లు రాజతరంగిణి వాకొనుచున్నది. మఱియు ౧౦ వ శతా

బ్దము పూర్వభాగమం దున్నరఘువంశాదివ్యాఖ్యాత యగువల్లభదేవుని పౌత్రుఁడగు * కయ్యటుఁ డీయానందవర్ధనుని దేవీశతకమునకు వ్యాఖ్యానము వ్రాసి దానిచివర "వల్లభదేవాయనితశ్చంద్రాదిత్యాదవాప్య జన్మమాం। కయ్యటనామా రచయద్వివృతిం దేవీశతస్తోత్రే॥ వసుమునిగగనోదధి (౪౦౭౮) సమ, కాలేయాతేక లేస్తథాలోకే। ద్వాపంచాశేవశ్లైరచితేయంభూమిగుప్తనృపే" అని తనవ్యాఖ్యాన రచనకాలమును నిర్ణయించెను. ఈకాలము క్రీ॥ శ॥ ౯౭౭ నకు సరిపోవుచున్నది. కాఁబట్టి కైయటరాజశేఖరులకుఁ బ్రాచీనుఁడు గావలసినయానందవర్ధనుఁడు శ్రీమదవంతివర్మసమకాలికుఁడై, ౮౫౫-౮౮౪ నడుమ నుండె ననుట నిశ్చయము.

ఇదియుంగాక రాజశేఖరుఁడీతనిఁ బ్రశంసించినట్లుగా సుభాషితావళ్యాదులలో "ధ్వనినాతిగభీరేణకావ్యతత్త్వనివేశినా। ఆనందవర్ధనః కస్యనాసీదానందవర్ధనః" అనుపద్యముగూడఁ గనుపడుచున్నది.

ఈపండితసార్వభౌముఁడు రచించినధ్వన్యాలోక మభినవగుప్తాచార్యునిలోచనముతోఁగూడఁ బ్రసిద్ధికెక్కియున్నది. ఇందుఁగావ్యమునకు ధ్వనియేయాత్మయని నిరూపింపఁబడినది. ఇదిగాక యీతఁడుకావ్యతత్త్వము, పంచబాణలీల, దేవీశతకము, అర్జునచరితము, మొదలుగాఁ గొన్నిగ్రంథములురచించినట్లు తెలియుచున్నది. దేవీశతకముచిత్రబంధయమకశ్లేషాదిబద్ధంబై యతిక్లిష్టముగానున్నది. ఇందు, మహారాష్ట్రపైశాచమాగధ సౌరసేనాపభ్రంశభాషలకు సంస్కృతభాషతో శ్లేషకల్పింపఁబడినది. దీనింబట్టియీపండితుఁడు షడ్భాషాపరిపూర్ణుఁడని తెలియుచున్నది. ఇందుండి భాషాషట్కసమావేశమునకొకటి యుదాహరించెదను.
"ఆలోలకమలేచిత్తలలామకమలాలయే। పాహి చండిమహామోహాభంగభీమబలామలే".

* కైక యన్నటుఁడు మహాభాష్యవ్యాఖ్యాత కాఁడు.

రత్నాకరుఁడు.

———.o:———

ఇతఁడు గూడఁ గాశ్మీరరాజగు నవంతివర్మభూపాలుని రాజ్యకాలంబున నానందవర్ధనునితో క్రీ॥ శ॥ ౮౫౫-౮౮౪ సమమునుండెనని యాతని జీవితమున నుదాహరించిన రత్నావళీ శ్లోకమ్మును గనిన చదువరులకు వేఱుగాఁ దెలుపనక్కఱలేదు.

ఈతనివిద్వత్త్వకవిత్వమహత్త్వమ్ముం దెల్పు హరవిజయ మహాకావ్యమును గనియే కాంబోలు రాజశేఖరుఁ డితని "మా స్మ సంతు హి చత్వారః ప్రాయో రత్నాకరా ఇమే। ఇతీవ స కృతో ధాత్రా కవి రత్నాకరోఽపరః" అని ప్రశంసించినట్లుగా సుభాషితహారావళిలోఁ గనుపించుచున్నది.

ఈకవి రచించినవక్రోక్తిపంచాశికయను నేఁబదిశ్లోకముల శివస్తోత్రము మఱియొకటి కనుపడుచున్నది ఇందుఁ బార్వతి శివుఁడును బరిహాసార్థముగాఁ బరస్పరము మాటల కన్యార్థము చేసికొనుచు నొండొరుల వంచింపఁ జూతురు. ఇందుండి యొక్కపద్య ముదాహరించెదను.

"త్వం హాలాహలభృత్కరోషి మనసో మూర్ఛాం మమాలింగితః।
హాలాం నైవ బిభర్మి నైవ చ హలం ముగ్ధే కథం హాలికః।
సత్యం హాలికతైవ తే సముచితా సక్తస్య గోవాహనే।
వక్రోక్త్యేతి జితో హిమాద్రిసుతయా స్మేరో హరః పాతు వః"

పార్వతి— నీవు హాలాహలభరుఁడవు కౌఁగిలింపఁబడి నామనస్సునకు మూర్ఛ గావించుచుంటివి.

శివుఁడు— ఓసిముగ్ధా! నేను హాలను (సురను) హలము (నాఁగలి) భరించువాఁడనుగాను హాలికుఁడ ననుకొంటివా?

పార్వతి— సత్యమే. ఎద్దునెక్కు నీకు హాలికత్వముతగును. అనిపార్వతివక్రోక్తిచే జయింపఁబడి నవ్వుశివుఁడు మిమ్ము రక్షించుఁగాత.

హరవిజయమహాకావ్య మేఁబదిసర్గలు గలది. ఇందు శివుఁడంధకాసురుని సంహరించి దేవతల కానంద మొసంగుటయనుకథాభాగము వర్ణింపఁబడినది. సర్వవిధలోకజ్ఞానమున కిది యాకరముగా నున్నది.

పద్మగుప్తుఁడు.

—:o:

ఈతఁడు కాశ్మీరదేశస్థుఁ డగుబ్రాహ్మణుండు. క్రీ॥ ౮౫౫-౮౮౪ నడుమఁగాశ్మీరము నేలినయవంతివర్మభూపాలుని చరితమునే తననవసాహసాంకచరిత్రమున సమగ్రముగా వర్ణించినవాఁడగుటచే నితఁడారాజునకు సమకాలికుఁడో కొంచెముతరువాతివాఁడో యగు ననితోఁచుచున్నది. మఱియు ౧౧ వ శతకము పూర్వమందున్న క్షేమేంద్రుఁడును, ౧౦ శతక ముత్తరభాగమం దున్నధనంజయుఁడునుగూడఁ దమయలంకారగ్రంథంబుల నీతనిశ్లోకములుదాహరించినట్లుండుటచే నెట్లయిననీతఁడు ౯ వ శతాబ్ద ముత్తరభాగములోనివాఁ డనుట నిర్వివాదము.

ఈతనినవసాహసాంకచరితము పదునెనిమిదిసర్గలమహాకావ్యము ఇందు మహాకావ్యలక్షణానుసరణముగా నష్టాదశవర్ణనంబు లతిరమ్యములుగా నందంద వర్ణింపఁబడినవి. కవిత్వమతిపేశలమై శ్రావ్యముగా నుండును. ఇందుండి యొకపద్య ముదాహరించెదను.

§ "మగ్నాని ద్విషతాంకులాని సమరే త్వత్ఖడ్గధారాకులే।
నాథాస్మిన్నితి వందివాచిబహుశో దేవ! శ్రుతాయాం పురా।

---

§ ఓరాజా! "ఈయడవిలోనే తొల్లి నీఖడ్గధారచే నాకులమైన సంగ్రామంబున శత్రువులుమునిఁగిపోయిరి" రని నుతించువందిమాటవిని గూర్జరరాజపత్ని మరలజలము జనించు ననునాశతో నీకత్తిమీఁద దృష్టి విడుచుచున్నది.

ముగ్ధా గుర్జరభూమిపాలమహిషీ ప్రత్యాశయా పాథసః ।
కాంతారే చకితా విముంచతిముహుః పత్యుఃకృపాణే దృశౌ ॥ ''

దీనిఁబట్టి యవంతివర్మ గూర్జరదేశరాజును జయించెననికూడఁ దెలియుచున్నది.

విశాఖదత్తుఁడు.

——,o:——

ముద్రారాక్షసకర్త యగునితఁడు సామంతప్రభు వగువటేశ్వరదత్తునకుఁ బౌత్రుండును మహారాజపదలక్షితుఁ డగుపృథువునకుఁ బుత్రుండును నయినట్లుప్రస్తావనవలనఁ దెలియుచున్నది. అజ్మీరుప్రభువును, చౌహాణరాజు నగుపృథురాయుఁడే యీకవితండ్రి యగుపృథువై యుండుననియు నీతఁడు క్రీ॥ ౧౧-౧౨ శతాబ్దములలోనివాఁడనియు వ్రాసినవిల్సనుపండితునియభిప్రాయంబును, ౧౧ వ శతాబ్దములోనివాఁ డనుమహాలుపండితునభిప్రాయంబును నివి ప్రామాదికంబులని శ్రీకాశీనాథత్ర్యంబకతెలాంగుమహాశయులు నిర్ణయించిరి. * మఱియు ముద్రారాక్షసములో బౌద్ధమతధర్మము లధికముగా వర్ణింపఁబడుటచేఁ దన్మతమభివృద్ధిలోనున్న కాలముననఁగా క్రీ॥ శ॥ ౬-౭ శతాబ్దములలోనిది పుట్టియుండుననియు నింతకంటె నితరసదాధారంబు లేవియుఁ గనుపడవనియు వారే నిర్వచించిరి. ఎట్లయిననిది ౧౧ వ శతాబ్దముకంటెఁ బ్రాచీనమై నదనుటకు దీనిలో నిపద్యములు దశరూపంబునను దాహరింపఁబడుటయే నిదర్శనమగుచున్నది ఈతనినాటకము రెండవయంకములోని "ప్రారభ్యతే నఖలు విఘ్నభయేన నీచై" రిత్యాదిపద్యము చాలమందియితరకవులశ్లోకంబులకాకరంబగు భర్తృహరినీతిశతకములోఁగనుపడుటచే నితఁడు భర్తృహరికంటెఁ

బూర్వుఁడేమోయని కొందఱికిసంశయముగలుగుచున్నది. కాని, పైపక్ష మీనాటకముజనించినవెనుకనే యెవరో నీతిశతకములో నధికముగాఁ జేర్చి యుందురనియు నదిభర్తృహరిస్వయముగాఁ జేర్చినదిగాదనియు నూహింపవలసియున్నది.

మఱియుఁగావ్యాలంకార సూత్రవృత్తిలోఁగాని, ధ్వన్యాలోకంబులోఁగాని యీయుత్తమనాటకంబులోని శ్లోకము లుదాహరింపఁబడకపోవుటచూడఁగా ౯ వ శతాబ్దమునకంటె నితఁడు ప్రాచీనుఁడుకాఁడేమోయని సంశయము గలుగుచున్నదిగాని, కాలనిర్ణయంబుల కీయలంకారగ్రంథములే ముఖ్యాధారంబులు కాకపోవుటచే నెట్లుచెప్పుటకును వలనుపడకున్నది. కావున నింతకంటెఁ బ్రబలాధారములు లభించునంతవఱకునీకవి ౭--౯ శతాబ్దములనడుమ వాఁడైయుండునని మనమూహింతము.

ఇతఁడురచించినది ముద్రారాక్షసముగాక మఱియొకటి కనుపడదు. ఇది, రాజనీతిని, రాజ్యతంత్రంబులను దెలుపుచక్కని నాటకము. చందనదాసునింట మంత్రిరాక్షసుని ముద్ర (వ్రేలియుంగరము) దొరకుటయు దానిమూలమునఁగాఁ నతఁడు చాణక్యునకు వశ్యుఁ డగుటయు ననునంశంబులు ప్రధానంబులుగా దీనికీపేరువచ్చినది. ౧. నవనందరాజులచే నవమానింపఁబడిన చాణక్యుఁ డను బ్రాహ్మణుఁ డారాజుల సంహరించి వారిసవతితల్లి మనుమఁడైన చంద్రగుప్తునిఁ బాటలీపుత్రమునకుఁ బ్రభువుగానొనరించె దనని ఘోరప్రతిజ్ఞచేసి గుప్తముగాఁ గిరాతరాజుతోను మ్లేచ్ఛరాజగు పర్వతకునితోను మైత్రియొనరించి వారిచే నవనందరాజులను జంపించి చంద్రగుప్తుని రాజుగా నొనరించెను. మఱియు మంత్రిరాక్షసుని యెల్లయుపాయంబులకుఁ బ్రతిక్రియలొనరించి యారాజులతండ్రి యగుసర్వార్థసిద్ధినిఁ బర్వతకాదులనుగూడ మాయోపాయంబులఁ జంపించెను. పిదపఁ బర్వతకునికుమారుఁ డాపురము విడిచి స్వపురంబు చేరుటగని మం

త్రిరాక్షసుఁడాతనియొద్దకుఁ జేరి చంద్రగుప్తునివధ కుద్యమించుచుండెను. ఇట్లుండఁ జాణక్యుఁడెట్లయిన నారాక్షసునిఁ జంద్రగుప్తునిమంత్రిగా నొనరింపవలెనని యెన్ని పెక్కుకుటిలోపాయంబులు పన్ని తుద కాతనిఁ జంద్రగుప్తునియొద్దకుఁ జేర్చెను" అనుకథా సంవిధానంబు నతినిపుణముగా రాజనీతిపరముగాఁ బెంచి కవి దీనియందుఁ దనప్రతిభాసామర్థ్యమును గల్పనా చాతుర్యమును జూపెను. ఇందు వీరరసము ప్రధానము, అద్భుతరసముదానియంగము, ధీరోదాత్తుఁడు నాయకుఁడు, బృహత్కథావిష్ణుపురాణప్రఖ్యాత మితివృత్తము. ఇందుండి చాణక్యమంత్రిరాక్షసులవాక్యములను దెలిఁగించి వ్రాసెదను "నవనందరాజుల నడఁచియించితిని. చంద్రగుప్తునికి రాజ్యమిచ్చితిని. కోపానురాగంబులకు ఫలము శత్రుమిత్రుల యెడసమానముగా విభజింపఁబడినదికాని మంత్రి రాక్షసుండు వశపడక పోయినచో స్థైర్యమెట్లుకలుగును ? నందవంశశేషమున్నయెడల నాతఁడు వశ్యుఁడు కాఁడనియె సర్వార్థసిద్ధినిగూడఁ జంపించితిని. అయిన నితఁడు మలయకేతువునుబట్టి చంద్రగుప్తునిఁ జంప నెంచుచున్నాఁడు. ఓమంత్రిరాక్షసా ! బాగుబాగు లోకములో భృత్యులు సంపదతోఁగూడినరాజును ధనాశచే సేవింతురు. తమ ప్రభువు లాపదలోనున్నను మరల సంపదఁ గాంతురనునాసచేఁ గొందఱు సేవింతురు. తమప్రభువంశము నిర్మూలమయినను సర్వకామములఁ బరిత్యజించి రాజభక్తిచే వారిశత్రువులయెడఁ బ్రతిక్రియఁ గలఁచునీవంటియుత్తములు లోకములో లేరు. కావున నే నిన్నుఁగాంక్షించుచుంటిని" అనిచాణక్యుని యాలోచనము. "ఆహా యెంతకష్టము ? చంద్రగుప్తునిఁజంప విషకన్యను బ్రయోగింపదానిచేఁ బర్వతకుఁడుచచ్చెను విషశస్త్రాదిప్రయోగములు చేయఁగా వానిచే నాభృత్యులుచచ్చిరి. నానీతులన్నియు నాయాలోచనకు వ్యతిరిక్తములై చంద్రగుప్తునికి ఫలించుచున్నవిగదా ? అనిరాక్షసునియాలోచనము.

"ప్రాణములనైనను గోల్పోవుదునుగాని నన్నునమ్మి నాయింట నుంచినమంత్రి రాక్షసునిభార్యాపుత్రులను సమర్పింప" ననుచందనుదాసుని శరణాగతరక్షణధర్మమును, తనకు దొరకినముద్రమూలముగా నసత్యపత్రిక కల్పించి మలయకేతువుమనస్సు చెఱచి రాక్షసుని వశపఱచుకొను చాణక్యునిరాజనీతియు, అశక్యమగునంతవఱకును జంద్రగుప్తునున్మూలింపనుద్యమంబు విడువనిరాక్షసునిరాజభక్తియు నీనాటకమున కలంకారములుగానున్నవి.

ఉత్తమమధ్యమాధములగుణమును దెల్పునీక్రిందిశ్లోకమే భర్తృహరినీతిశతకములోఁ బ్రక్షిప్తముగాఁ జేరినట్లున్నది.

† ప్రారభ్యతే నఖలు విఘ్నభయేన నీచైః।
ప్రారభ్య విఘ్నవిహతా విరమంతి మధ్యాః।
విఘ్నైః పునః పునరపి ప్రతిహన్యమానాః।
ప్రారబ్ధ ముత్తమగుణా న పరిత్యజంతి॥

---

§ చూ॥ బొంబాయిప్రతి ముద్రారాక్షసపీఠిక.

† నీచులు విఘ్నభయముచేఁ గార్య మారంభింపరు. మధ్యములు కార్యమారంభించి విఘ్నభయముచే విడుచుదురు. ఉత్తములో యెన్నియంతరాయములు వచ్చినను దాముపట్టిన కార్యము విడువరు.

రాజశేఖరుఁడు.

—:o:—

లోకప్రసిద్ధం బగుపేరు గాంచినమహాకవులలో నొకఁ డగునీతనిఁ గూర్చియనేకప్రాచీనకవులును నవీనవిమర్శకులును మిక్కిలి ప్రసంగించియుండిరి. సాయనమాధవాచార్యుని శంకరవిజయంబున రెండుమూఁ

మచోట్ల నాటకత్రయకర్తయని ప్రసంగింపఁబడిన కేరళక్షితిపాలకుఁ డగు రాజశేఖరుఁడు శంకరభగవత్పాదులసమకాలికుఁ డగుమఱియొకరాజకవి కావచ్చు ననినమద్గాప్రసాదపండితులయభిప్రాయము యుక్తియుక్తమని నమ్మఁదగును.

బాలరామాయణాదికర్త యగుమనరాజశేఖరుఁడు తనకావ్యంబులమహేంద్రపాలరాజును వర్ణించియుండెను. ఈరాజునుగూర్చి ఇండియన్ ఆంటిక్వేరీ ౧౫ వ భాగములో ,, ఓమ్‌స్వస్తిశ్రీమహోదయసమావాసితానేకగోహస్త్యశ్వరథపత్తిసంపన్నస్కంధావారాత్ — పరమభగవతీభక్తో మహారాజ శ్రీభోజదేవస్తస్య పుత్రస్తత్పాదానుధ్యాత శ్రీచంద్రభట్టారికాదేవ్యాముత్పన్నః పరమభగవతీభక్తో మహారాజ శ్రీమహేంద్రపాలదేవశ్శ్రావస్తిభుక్తౌ శ్రావస్తీమండలాంతఃపాతి బాలయికావిషయసంబద్ధపానీయకగ్రామసముపగతాన్ సర్వానేవ యథాస్థాననియుక్తాన్ ప్రతివాసినశ్చ సమాజ్ఞాపయతి—సంవత్సర—౧౦౦ ౫౦ ౫ మాఘసుది ౧౦ నిబద్ధం " అని మహేంద్రపాలదానపత్రము ముద్రితమై యున్నది. ఇందు వేర్వేఱుగానున్న యంకెలఁగలిపినయెడల ౧౫౫ అగుచున్నది. ఇది హర్షవర్ధనరాజ్యారంభకాలమనియు దీనికాతనిరాజ్యారంభకాలమున కయిన క్రీస్తువత్సరములు ౬౦౬ కలిపినయెడల ౭౬౧ వచ్చుచున్నదనియు నిదియేదానపత్రసమయమనియు డాక్టరు ఫ్లీటుగారియాశయము. దీనింబట్టియే యాతనియాశ్రితుఁ డగురాజశేఖరుఁడు ౮ వ శతకము పరభాగముననుండునని యొకరిద్దఱునిర్ణయించిరి. కాని, దానపత్రములోని సంఖ్య దురూహ్యముగానున్నదనియు దానింబట్టి హర్షవర్ధనకాలము కల్పించుటయు నక్కాలంబున మహేంద్రపాలరాజశేఖరు లుండిరనుటయు యుక్తియుక్తముగా లేదనియుఁ జాలమందియభిప్రాయము. ఔను నిజమే. రాజశేఖరుఁడు ౧౦ వ శతాబ్దము పూర్వభాగమున నుండెనని యనేకనిదర్శనము లుండఁగాఁ బైతప్పులెక్క నెవఁడు విశ్వసించును?

ఈదానపత్రము కాలనిర్ణయమునకుమాత్రమే సరియయినమార్గముచూపకున్నదిగాని మనకవికి నాతనిప్రభువునకును సంబంధించియేయున్నది. ఎట్లనఁగా? దానపత్రములోని మహోదయము మహేంద్రపాలునిరాజధాని యగుమహోదయమనునామాంతరంబుగల కాన్యకుబ్జమెనట్లుగా "కాన్యకుబ్జం మహోదయం, మహోదయః కాన్యకుబ్జే" అను విశ్వప్రకాశ మేదినీ నిఘంటువులవలనను, బాలభారతప్రస్తావనలోని మహోదయనగరప్రసంగమువలనను, బాలరామాయణదశమాంకములోని రామలక్ష్మణవచనములుగానున్న "మందాకినీపరిక్షిప్తం మహోదయంనామనగరం" ఇదం ద్వయం సర్వమహాపవిత్రం పరిస్ఫారాలంకరణైకహేతుః। పురంచ హేజానకి కాన్యకుబ్జం పరిచ్ఛ గౌరీపతిమౌలిమాలా॥ అనువాక్యపదంబులవలనను ధ్రువ మగుచున్నది.

పైదానపత్రమునుబట్టి కొందఱునిర్ణయించినకాలమే కవికాలమని చెప్పినయెడల ౭౩౦ లోఁగాన్యకుబ్జంబునేలిన యశోవర్మకు నాతనికవియగు భవభూతికిని, మనరాజును గవియు సమకాలికులు గావలసివచ్చునుగదా? అట్లయినయెడల భవభూతిని సుబంధువు, వానిని గవిరాజు, వీరిముగ్గురిని రాజశేఖరుఁడు కాలక్రమంబున వారిగ్రంథముల స్మరించుట యెట్లు తటస్థించును? ఇదికాక, కాన్యకుబ్జంబును యశోవర్మయేలుచుండఁగామహేంద్రపాలుఁడేలెననుట యసంభవముగదా? కావున భవభూతి రాజశేఖరులయంతరము తుదకొకశతాబ్దముకంటె నధికముగానుండవలయునని తేలుటచే ననేకవిమర్శకసమ్మతంబుగా మనకవికాలము ౮౮౯ తటస్థించుచున్నది. ఇట్లేప్రొఫెసరుపీబరు మొదలగువారు తెలిపియుండిరి. మఱియు ౧౦వ శతకముకట్టకడ నున్నభోజరాజుపెత్తండ్రి యగుముంజ (వాక్పతిరాజు) మహీపాలుని యాస్థానకవి యగుధనికకవి దశరూపావలోకంబున నీతనికర్పూరమంజర్యాదులలోని పద్యములుదాహరించుటచే

కూడ మనకవి దశమశతకాంతిమభాగంబునకుఁ బూర్వుఁడుగావలసియున్నది. దీనిచేతనే మనకవి ౧౧ వ శతకమునంతంబున నుండెనను విల్సను పండితునియభిప్రాయంబును ౧౪ వ శతకమున నుండె ననువాక్సిముల్లరు నాశయంబునుగూడ నిరాకృతంబులగుచున్నవి. ఇదియుంగాక ౮౮౪ లోఁ గాశ్మీరము నేలినయవంతివర్మరాజసమకాలికు లగు నానందవర్ధన రత్నాకరులనితఁడు నుతించినట్లుండుటచేతను శా॥శ॥ ౮౮౧ లోనవసుగాఁ క్రీ॥ ౯౫౯ లో యశస్తిలకచంపువురచించిన జైనసోమదేవుఁడీతని నుతించినట్లుండుటచేతను మనకవి వీరిమధ్యకాలంబులోనివాఁడని స్పష్టపడుచున్నది. కావున నెవ్విధంబుననాలోచించినను రాజశేఖరకవి క్రీ॥శ॥ ౮౮౪ ౯౫౯ నడుమ నుండె ననుట నిశ్చయ మగుచున్నది.

ఈకవి తననాటకప్రస్తావలలోఁదన్ను రాజగురునిగ వర్ణించుకొనుటచేతనే బ్రాహ్మణుఁడని తెలియుచున్నది. విద్ధసాలభంజికాబాలరామాయణప్రస్తావనలలోనున్న "అకాలజలదస్య పౌత్రః" సమూర్తో యతాత్రిసి ద్గుణగణఇవాకాలజలద స్సురానందసోఽపి శ్రీవణపుటపేయేన వచసా। నచాన్యే గణ్యంతే తరలకవిరాజప్రభృతయో మహాభాగ స్తస్మి న్నయమజని యాయావరకులే॥ తదాముష్యాయణస్య మహారాష్ట్రచూడామణేరకాలజలదస్య చతుర్థో దౌర్హికః (దౌహిత్రకః) శీలవతీసూనురుపాధ్యాయశ్రీరాజశేఖరః "అనువాక్యమువలన నీతఁడు మహారాష్ట్రదేశస్థుఁడనియు, అకాలజలదకవికి మునిమనుమనికొడుకనియు" యాయావరనామకవంశమున జన్మించినవాఁడనియు, మహేంద్రపాలవర్ణనమునుబట్టి స్వదేశము విడిచి కాన్యకుబ్జంబునకు రాజాశ్రయంబునవచ్చెననియుఁ దెలియుచున్నది.

ఈతఁడురచించినవి బాలభారతము, కర్పూరమంజరి, విద్ధసా[illegible]ంజిక, బాలరామాయణము ననునాలుగుగ్రంథములులోకంబున వ్యవహరిం

పఁబడుచున్నవి. కాని, యీతఁడు బాలరామాయణప్రస్తావనలోఁ వ్రాసికొనిన “విద్ధి నస్షట్ప్రబంధాన్” అనువాక్యమువలన, శ్రీహర్ష విక్రమాదిత్యజీవితములోవ్రాసినట్లుగా డాక్టరు, ఆపద్గుదొరవారు సేకరించినట్లు తెలియుచున్న సవ్యాఖ్యలిఖితసట్టకమును, సుభాషితావళ్యాదులలోనిక విషయంబు లగురాజశేఖరుని పెక్కుశ్లోకంబులనుబట్టి కొందఱూహించినట్లుగాఁ గవివిమర్శమనుగ్రంథము నీతనిదేయని విశ్వసింపఁదగుటచేనితఁడాఱుగ్రంథములు రచించినట్లు ధ్రువ మగుచున్నది.

పైనాలుగుగ్రంథములలోఁగూడ నీకవి రఘుకులచూడామణియగు మహేంద్రపాలదేవుఁడు తనశిష్యుఁడనివర్ణించి బాలభారతప్రస్తావనలో విశేషముగా రఘువంశముక్తామణియు, నిర్భయనరేంద్రపుత్రుఁడునగుమహీపాలదేవుని వర్ణించెను. కర్పూరమంజరీప్రస్తావనలోఁగూడఁ దనసమకాలికు లగుమృగాంకలేఖాకథాకారాపరాజితకవులుతన్నునుతించినట్లుగా “బాలకవిః కవిరాజో నిర్భయరాజస్య తథోపాధ్యాయః” అని చెప్పికొనెను. ఈయంశములనుబట్టిచూడఁగా మహేంద్రపాలునికే నిర్భయరాజనునామాంతరంబుగలదనియు నాతనిపుత్రుఁడు మహీపాలదేవుఁడనియుఁ దండ్రికొడుకుల కిద్దఱకును నీకవి గురువై వారియాస్థానమున నుత్తమపదము నొందియుండెననియు విశద మగుచున్నది.

ఈతనిబాలభారతమునకుఁ బ్రచండపాండవ మనునామాంతరంబుగలదు. “రాజశేఖరకవేర్మహాత్మనో బాలభారతమిదం హినాటకం” అనిప్రస్తావనలో నుండుటచే నిదితుదకై దంకములుగలదివైనను గావలయును. కాని, దీనిరెండంకములుమాత్రమే వ్యవహారంబుననున్నవి. దీనిధోరణిఁజూడఁగాఁగవి, బాలరామాయణమువలెనే భారతకథను సంగ్రహించి ప[illegible]ంకములరూపకముగా రచించియుండునని తోఁచుచున్నది. అట్లుకానియెడల దీనికిఁ బ్రచండపాండవ మనునామమేచెల్లదు. ప్రథమాంకము

లో — వ్యాసప్రాచేతసప్రవేశము, రాధావేధము (లక్ష్యవిశేషమునుగొట్టుట) పణముగాఁగల ద్రౌపదీస్వయంవరమునకెల్లరాజులువచ్చుట, బ్రాహ్మణవేషధరుఁడగునర్జునుఁడు దానినిఁగొట్టి పందెముగెలుచుట, పరరాజులయాగ్రహమును వర్ణింపఁబడినవి. రెండవదానిలో — దుర్యోధనుఁడు ధర్మరాజును ద్యూతమునకుఁబిలుచుట, యామాయజూదముననితఁడు శకునిమూలముగా సర్వమునోడుట, దుశ్శాసనావమానిత యగుద్రౌపదిప్రతిజ్ఞ, పాండవులు వనవాసమునకేగుట యనునంతవఱకును వర్ణింపఁబడినది.

కర్పూరమంజరి యిదియొకసట్టకము. ప్రవేశకము, విష్కంభము లేనిదై యంకములకు బదులుగా నాలుగుజవనికాంతరములుగలిగి ప్రాకృతభాషామయమైనరూపకము సట్టకమనఁబడును. ఇట్టిసట్టకము రచించుటకుఁగారణము కవియిట్లు తెల్పెను. "సంస్కృతవాక్కులు కఠినములు, ప్రాకృతవాక్కులు సుకుమారములు. పురుషులకుఁ గాంతలకునుబోలె వానికి విశేష మంతరముగలదు"

మఱియునిక్కవి, పారిపార్శ్వికవచనంబుగాఁ దనపత్నియు, చాహువానకులసంభూతయు నైనయవంతిసుందరి కోరఁగా దీనినిఁబ్రయోగించినట్లుచెప్పుటయుఁ, గథలోని స్త్రీపాత్రలకవితారసజ్ఞతను వర్ణించుటయుఁ జూడఁగా నక్కాలంబున స్త్రీలవిద్యాభిమానమును వారిగౌరవంబును గోచరము లగుచున్నవి. శృంగారరసప్రధానంబగు దీనియందుఁజండపాలభూవరుఁడు వినోదార్థముగా నద్భుతసిద్ధి గలభైరవానందుఁడను యోగీశ్వరునిచే మంత్రబలమునఁ దనయింటికి రప్పింపఁబడినతనపట్టమహిషిపినతల్లికూఁతురును కుంతలదేశరాజుపుత్త్రికయు నగుకర్పూరమంజరిని బరిణయంబగుట యనుకథాభాగము సవిస్తరముగా సరసముగా సులభశైలిని వర్ణింపఁబడినది.

బాలరామాయణము పదియంకములప్రకరణము. దీనియందు రామాయణకథ యంతయు సంగ్రహముగా వర్ణింపఁబడినది. ఈతనికవితాశక్తి గౌరవంబుల కాలవాలమై ప్రసిద్ధిగాంచినయీనాటకంబుకథను వివరింప నవసరము లేదు గావున నొకటిరెండుపద్యములుమాత్రముదాహరించెదను

" కర్పూర ఇవ దగ్ధోఽపి శక్తిమాన్ యో జనే జనే ।
నమోఽస్త్వవార్యవీర్యాయ తస్మై మకరకేతవే ॥ 3 అం "

దీనివలన మాడ్చినను బచ్చకర్పూరముశక్తి నశించ దనువస్తుతత్త్వము బోధింపఁబడుచున్నది.

సీతభర్తతో నడవికి వెళ్ళినపిదప నామెవార్తను సుమంత్రుఁడు దశరథునకుఁ జెప్పుసందర్భమున నున్నయీశ్లోక మెంతయు శృంగారకరుణ రససారస్య మొలికించుచు దీని కిదియే సాటి యనునట్లున్నది.

" మసృణచరణపాతం గమ్యతాం భూః సదర్భా ।
విరచయ సిచయాంతం మూర్ధ్ని ఘర్మః కఠోరః ।
తదితి జనకపుత్రీ లోచనై రశ్రుపూర్ణైః ।
పథి పథికవధూభి ర్వీక్షితా శిక్షితా చ ॥ "

మార్గములోఁ బతివిరహిత లగు స్త్రీలు సీతనుజూచి, " అమ్మా! త్రోవ దర్భాంకురములతో నిండియున్నది మెల్లగా నడుగు లిడుము. ఎండతీక్ష్ణముగానున్నది చీరచెఱఁగు నెత్తిమీఁద వేసికొనుము" అని బాష్పపూరిత నేత్రలై యనురాగంబున బోధించిరఁట. ఇందు సీతసౌకుమార్యము నామె యరణ్యగమనవిచారము నిర్వచింపఁబడుటయేకాక సీతవలె మనకుఁ బతిననుసరించిపోవుభాగ్యము సంభవించినదికాదుగదా యనువియోగినులమనోవైకల్యము గూడ సూచింపఁబడినది.

విద్ధసాలభంజిక నాలుగంకములరూపకము. ఇది కేవలకల్పితకథ యగునొక నాటిక. ఇది కేవలశృంగారరసభూయిష్ఠంబై సరసజనహృద్యం

బుగా నుండును. ఇందు మృగాంక లేఖా విద్యాధరమల్లదేవులయనురాగము పూర్ణముగా వర్ణింపఁబడినది. ఇందలి శృంగారరసము మంగళాచరణపద్యంబువలననే సూచింపఁబడుచున్నది.

‡ “దృశా దగ్ధం మనసిజం జీవయంతి దృశైవయాః।
విరూపాక్షస్య జయినీ స్తాస్తువే వామలోచనాః॥”

విరహాతురుఁడగు కథానాయకునివచనం బగునొక్క పద్య ముదాహరించెదను.

† “శ్యామాం శ్యామలిమానమానయత భో సాంద్రైర్మషీకూర్చకైః।
మంత్రం తంత్ర మథ ప్రయుజ్య హరత శ్వేతోత్పలానాం శ్రియం।
చంద్రం చూర్ణయత క్షణాచ్చ కణశః కృత్వా శిలాపట్టకే।
యేన ద్రష్టుమహం క్షమే దశదిశ స్తద్వక్త్రముద్రాంకితాః॥”

ఇట్టిమహాకవులకృతులఁ జదివి యానందింపవలయును గాని స్థాలీపులాకన్యాయంబుగ విమర్శించుటచే నేమి తనివి తీఱును?

---

‡ ఈశ్వరుఁడు చూపుచేఁగాల్చిన మన్మథుని దమచూపుచే జీవింపఁజేయునట్టి జవరాండ్రను నుతించెదను.

† ఓ సేవకులారా! మృగాంకలేఖాముఖముద్రాంకితములైన పదిదిక్కులు నేనుజూచుటకుఁ దగినట్లుగా, రాత్రికి మషీతూలికలతో నల్లరంగు వేయుఁడు. మంత్రమో తంత్రమో కలిపించి తెల్లకలువలశోభ హరింపుఁడు. చంద్రుని రాతిమీఁద వేసి పిండిచేయుఁడు.

భల్లటకవి.

:o:

క్రీ॥ ౧౦ వ శతాబ్దము చివరనున్న శ్రీమదభినవగుప్తాచార్యుఁడు ధ్వన్యాలోకలోచనంబునఁ జెక్కుచోట్ల నీకవిశతకములోని పద్యములను

దాహరించుటచే నీకవి ౯ వ శతాబ్దముచివరనో ౧౦ వ శతకము మొదటనో యున్నవాఁడనితోఁచుచున్నది. కాశ్మీరదేశస్థుఁ డగునితఁడు రచించినది భల్లటశతకముగాక మఱియొకటేదియుఁగనుపడదు. అనేకాలంకారికు లీతనిశ్లోకములఁ దమగ్రంథముల నుదాహరించుటయె దీనిప్రశస్త్యమున కుదాహరణము. వివిధనీతులను దెల్పునిది ప్రాపంచికజ్ఞానదాయకముగా సులభశైలినున్నది. ఇందుండి యొకశ్లోక ముదాహరించెదను.

§ "ఆబద్ధకృత్రిమసటాజటిలాంసభిత్తి।
రారోపితో మృగపతేః పదవీం యదిశ్వా।
మత్తేభకుంభతటపాటనలంపటస్య।
నాదం కరిష్యతి కథఁ హరిణాధిపస్య॥"

§ మెడకు జూలుచుట్టి సింహపదవికెక్కించినంతమాత్రమునఁగుక్క, మదపుటేనుఁగులనెత్తిచీల్చునట్టిసింగముగర్జనము చేయఁగలుగునా?

ఆర్యక్షేమీశ్వరుఁడు.

—:o:—

ఈతనిచరిత్ర మీక్రింది హిందూదేశచరిత్రవలనను, గొందఱుపాశ్చాత్యవిమర్శకులయభిప్రాయంబులను నిట్లువ్యక్తపఱచుచున్నది.

† క్రీ॥ ౮౪౩ లో ఘూర్జరరాజ్యప్రభువుగానుండి కన్యాకుబ్జంబు గెలిచి దానిఁదనరాజధానిగాఁ గావించుకొనిన ప్రథమభోజునిమనుమఁడగు ద్వితీయభోజునికుమారుఁడు మహీపాలదేవుఁడు క్రీ॥ శ॥ ౯౧౩ లోఁ జండల్ రజపూతులరా జగుయశోవర్మతోఁబోరాడి బుందేల్ ఖండుభాగమును, ౯౧౬ లో దక్షిణములోనిరాష్ట్రకూటరా జగుధ్రువునితోఁబోరా

† చూ॥ హిందూదేశకథ.

డి ఘూర్జర రాజ్యములోఁ గొంత భాగమును గోలుపోయినవాఁడయ్యు ని రంతరముగా శత్రువులతోఁ బోరాడుచు మరలఁ గొన్నిరాజ్యములను సంపాదించినట్లు కనుపడుచున్నది. ఈకనోజురాజగు మహీపాలుఁడే చండకౌశికములోని మహీపాలుఁ డనునభిప్రాయంబుతో ‡ యమ్ విలియము మేగ్డోనలు పండితులు, చండకౌశికము ౧౦ వ శతాబ్దములోఁ బుట్టియుండు నని వ్రాసిరి. కాని, చండకౌశకప్రస్తావనలో—“ ఆదిష్టోఽస్మి దుష్టామాత్యబుద్ధి నాగురాలఁఘ్య సింహారంహసా, భ్రూభంగలీలాసము ద్ధృతాశేషకంటకేన, సమరసాగరాంతర్భ్రమద్భుజదండ మందరాకృష్టలక్ష్మీస్స్వయంవర ప్రణయినా శ్రీమహీపాలదేవేన—యస్యేమాం పురావిదః ప్రశస్తిగాథాముదాహరంతి. యస్సంశ్రిత్య ప్రకృతిగహనా మార్యచాణక్యనీతిం। జిత్వా నందాన్ కుసుమనగరం చంద్రగుప్తోజిగాయ। కర్ణాటత్వం ధ్రువ ముపగతా నద్య తానేవహంతుం। దోర్దండాఢ్యస్సపునరభవచ్ఛ్రీమహీపాలదేవః ॥ ” అనిసూత్రధారవచనముకనుపడుచున్నది. (అనఁగా) మహిష్ఠులైనతనమంత్రులకు లోఁబడనియీతఁడవలీలగా సర్వశత్రువుల జయించి సార్వభౌమత్వము నొందెననియుఁ బూర్వము తనచేజయింపఁబడి యిపుడు కర్ణాటరాజై పుట్టిననవనందరాజులను మరల గెలుచుటకుఁ జంద్రగుప్తుఁడే యీమహీపాలరాజరూపముగా జన్మించె ననియు దీనిభావము. దీనింబట్టి తమప్రభువులపరాజయమును వర్ణించుట కవులకు స్వభావముగామిగావునఁ గవి యీతనిజయమునే వర్ణించినట్లుకనుపడుచున్నను మొత్తముఁమీద నితఁ డనేకరాజులతోఁ బెక్కుసార్లు యుద్ధముచేసినవాఁడని యీవర్ణనము పూర్వోక్తచరిత్రభాగమును విశ్వసింపఁ జేయకపోదు. మఱియు నీతఁడు రాష్ట్రకూటరాజగు ధ్రువునిమీఁద దండెత్తకమున్నో లేక యోడివచ్చి మరల గెలుపుగోరునపుడో కవి యీనాటకము రచించియుం

‡ ఇండియన్ విజడమ్. ఇంపీరియల్ గేజటీరు.

డుననియుఁ గావుననే పైశ్లోకములో—"కర్ణాటత్వం ధ్రువముపగతా" నను చో నవనందావతార సంగుకర్ణాటరాజును, ధ్రువరాజును జంపుట కొఱకని యర్థమువచ్చునట్లుగా నిశ్చయార్థకం బగు ధ్రువపదమును ధ్రువ రాజపర మగునట్లుగాఁ గూడఁ బ్రయోగించియుండు ననియు ధ్రువపదసార స్యమువలనఁ దెలియుచున్నది. కావున నెట్లయిన నీకవి పూర్వోక్తవిమర్శ నానుగుణంబుగా ౧౦ వ శతాబ్దము మొదట జీవించియుండునని ధ్రువమగుచున్నది. ఈమహీపాలునకే కార్తికేయుఁడను నాతి యొక పేరుగలిగినట్లు నతఁడు తన్ను విశేషముగా గౌరవించినట్లుగాఁ గవి నాటకాంతమున "ప్రతిదిన మొక్కొక్క యంక నభినయింపఁజేసి సువర్ణాలంకారవస్త్రాదు లొసంగినకార్తికేయరాజుకీర్తి కవికీర్తితో క్షీరసాగరాంత మొందుగాక" యని వ్రాసినవాక్యము వలనఁ దెలియుచున్నది

ఈకవి బ్రాహ్మణుఁడు; ఈతనిముత్తాత విజయప్రకోష్ఠపండితుఁడు. ఇతఁడు రచించినది చండకౌశిక మను నైదంకములనాటకముగాక మఱియొకటి కానరాదు. ఉగ్రకోపుఁడగు విశ్వామిత్రుఁడు మూలముగాఁ గల దీనికిఁ జండకౌశికమని పేరువచ్చినది. ఇందుఁ బుత్రదారాత్మవిక్రయంబునఁ బ్రతిజ్ఞ నెఱవేర్చుకొని సత్యపరిపాలనం బొనరించుట విషయము. కవి, మహాభారతములోని హరిశ్చంద్రోపాఖ్యానమునే తీసికొని కొన్నిమార్పులతో నీనాటకంబునురచించెను. ఈక్రింది కవివిజ్ఞాపన మెంతయు గుణగ్రహణంబును బోధించుచు లోకానుభవమును సూచించుచున్నది.

† "దృష్టం కిమపి లోకేఽస్మి న్ననిర్దోషం ననిర్గుణం ।
ఆవృణుధ్వ మతోదోషా న్వివృణుధ్వం గుణాన్ బుధాః ॥"

జంతువులకెల్ల జీవనకారణంబులలో నిద్రయే మొదటి దనునీక్రింది హరిశ్చంద్రవచన మెంతయు శరీరారోగ్యపద్ధతిని బోధించుచున్నది.

---

† దోషములేనిది, గుణములేనిది గూడ లోకములో లేదు. కానఁ దప్పులఁగప్పిపుచ్చి గుణములఁ గ్రహింపుఁడు.

† "చిత్తం ప్రసాదయతి లాఘవ మాదధాతి।
ప్రత్యంగ ముజ్జ్వలయతి ప్రతిభాపి శేషం।
దోషా నుదస్యతి కరోతిచ ధాతుసామ్యం।
ఆనంద మర్పయతి యోగవిశేషగమ్యం॥"

ఈక్రింది వాసకసజ్జికామనోరథభంగవర్ణనము స్వభావసిద్ధమై కడుహృద్యంబుగా నుండును.

§ "లీలాసంభృతమండనోత్సుకతయా నీతః ప్రదోష స్త్వయా।
మన్మార్గార్పితనేత్రయాచ గమితో యామ స్తథైవాపరః।
నాయాత శ్శఠ ఇత్యదశ్రు వికలం వ్యాధూయ భూషావిధిం।
శయ్యోపాంతవివర్తనై రథ నిశాశేషః కథం యాపితః॥"

కౌశికుని ఋణము దీర్చు నుపాయంబు లేక చింతించు హరిశ్చంద్రుని వాక్యములు. "కుబేరుని జయించి ధనము సంపాదించెద ననిన రాజ్యభ్రష్టుండనైన నాకు జయ మెట్లు కలుగును? యాచించి తెచ్చెదనంటినా? అది బ్రాహ్మణులది గాని రాజుల వృత్తి గాదు. వాణిజ్యమందునా? అది ధనమూలమైనది. ఏదియైనను గాలవిలంబనము నపేక్షించును. నేనో దైవవశంబునఁ గాలవిలంబనము చేయఁదగను. అకటా! ఏమి చేయుదును? నా దేహమునైన విక్రయించి శాశ్వతమైన సత్యమును రక్షించెదను. దానినిఁ గాపాడని

---

† మనస్సును నిర్మలముగాఁ జేయును. అవయవములను దేలికపఱచును. బుద్ధిని గూర్చును. శరీరదోషములఁ బోఁగొట్టును. శరీరధాతువుల సమస్థితిలో నుంచును. యోగగమ్యమైన యానందము నిచ్చును.

§ ఆభరణముల సమకూర్చుకొను సంతోషముతోఁ బ్రదోషకాలమును వెళ్ళబుచ్చును. నాకై యెదురుచూచుచు మొదటిజామును జరపును. ఈమోసగాఁడింకను రాలేదని విచారించుచు నగలను దీసివైచి శయ్యచుట్టు తిరుగుచు నిశాశేష మెట్లు వెళ్ళఁబుచ్చినదో కదా?

యెడల నైహికాముష్మికములు నశించును" హరిశ్చంద్రుని సత్యధైర్యముల కానందించునీక్రిందిధర్మనువచనము చూడుఁడు.

√ * "సుఖంవా దుఃఖంవా కిమిహహి జగత్యస్తి నియతం।
వివేకప్రధ్వంసా ద్భవతి సుఖదుఃఖవ్యతికరః ;
మనోవృత్తిః పుంసాం జగతి జయినీకాపి మహతాం।
యయా దుఃఖందుఃఖం సుఖమపి సుఖంవా నభవతి ॥"

శ్మశానవాటికలోఁ బరితపించు శైబ్యనుజూచి హరిశ్చంద్రుఁడు తన భార్యయనిపోల్చు సందర్భంబున నున్నయీక్రిందిపద్యము సరసంబై సకరుణంబై శైలిచే నన్నివిధములఁ గాళిదాసకవితనుస్మరింపఁ జేయుచున్నది.

‡ "సా వాణీ కరుణార్తనాదవికలా ప్యానంద్ర తంత్రీస్వనా।
తేచామీ భ్రమరౌఘనీలకుటిలాః పర్యాకులా మూర్ధజాః।
తాన్యంగాని కృశాన్యమూని సహసా దుఃప్రత్యభిజ్ఞాని మే।
కాంతిస్సైవ పురాణచిత్రమలినా లేఖాభిరున్నీయతే॥"

ఈనాటకము చదువువారికి జాలిపుట్టించుచు మృదుమధురపద్యభాసురంబై యొప్పుచున్నది,

---

* జగములో సుఖముగాని దుఃఖముగాని, నియతముగానున్నదా? వివేకాభావముచే సుఖదుఃఖవ్యతికరముగలుగుచున్నది. దేనిచే సుఖము సుఖమువలెను, దుఃఖము దుఃఖమువలెను గనుపడదో యట్టిమహాత్ములమనోధైర్యమే జయశీలమగును

‡ ఆర్తనాదము గలిగియు వీణాస్వనమువలెనున్న యీవాణి యదే. తుమ్మెదలవలెనున్న యీవిడిపోయినకుటిలశిరోజములవియే. ఆనవాలుపట్టరాక మిక్కిలి చిక్కిన యీయంగములవియే. చిరకాలమునాఁటిచిత్తరువువలెమలినమై రేఖలచే నూహింపఁదగిన యీశరీరశోభ యదియే.

జైన సోమదేవుఁడు

-:0:-

ఇతఁడు జైనమతస్థుఁ డయిన ట్లీతనికృత్యాద్యంతములం దున్న జినజైనాచార్యవర్ణనమే తెల్పుచున్నది. కావ్యాంతమునందున్న " శకనృపకాలాతీతసంవత్సరశతేష్వష్టస్వేకాశీత్యధికేషు (౮౮౧) గతేషు సిద్ధార్థిసంవత్సర చైత్రమాసమదనత్రయోదశ్యాం...... శ్రీమదరికేసరిణః ప్రథమపుత్రస్య శ్రీమద్వాగరాజప్రవర్ధమానవసుధారాయాం గంగధారాయాం వినిర్మిత మిదం కావ్యం " అనుగద్యమువలన శా॥ శ॥ ౮౮౧ అనఁగా క్రీ॥ ౯౫౯ లో నితఁ డుండెననియు నీతని నివాసము చోళరాజ్యములోని గంగధార యనుగ్రామమనియుఁ దెలియుచున్నది. మఱియు మూఁడవయాశ్వాసమున రాజశేఖరుని నుతించినవాఁ డగుట నాతనికంటెఁ బరుఁడుగా వలసియున్నది.

ఈతనిగురువు నేమిదేవుఁడు. ఇతఁడు యశస్తిలకచంపువనునెనిమిదియాశ్వాసముల మహాకావ్యమురచించెను. ఇందు మొదటియైదాశ్వాసములలోను యశోధరమహారాజుచరితంబును దక్కినవానిలో జినోపాసకాధ్యయనక్రమంబును వర్ణింపఁబడినవి. కథాసందర్భమునుబట్టి నడుమ నడుమ ననేకోపాఖ్యానము లుదాహరింపఁబడినవి. కవిత్వము సులభమైనదేయైన నెందుచేతనో లోకంబుననిది వన్నెకెక్కినదిగాదు. కాని యీకవి మాత్రము ౨వ యాశ్వాసముచివర " మయా వాగర్థసంభారే భుక్తే సారస్వతే రసే। కవయోఽన్యే భవిష్యంతి నూనముచ్ఛిష్టభోజనాః ॥ " అని యత్యహంకారమును జూపియుండెను. కావ్యధోరణినిబట్టి యీతఁడు శ్రుతిస్మృతులయం దాదరము గలవాఁడనియే తేలుచున్నది. కాని యజ్ఞాదిక్రతువులను మిక్కిలియిట్లు నిందించెను.

“లోకేంద్రియై ర్లోకమనోఽనుకూలై స్స్వజీవనాయాగమ ఏష సృష్టః। స్వర్గోయదిస్యా త్పశుహింసకానాం సూనాకృతాం కిం హి భవేత్స కామం। మంత్రేణ శస్త్రైర్గలపీడనాద్యై ర్వేద్యాం బహిశ్చాపి వధస్స మానః। స్వర్గో యదిస్యా త్సుఖహింసితానాం స్వబాంధవై ర్యజ్ఞవిధిర్న కింతు॥” కర్మబాహ్యుండును జాతిమతభేదరహితుండు నగునితఁడు వేదాంతప్రతిపాదిత బ్రహ్మపదార్థమే వేద్యమయినట్లు తెలిపియుండెను.

“వైరాగ్యం జ్ఞానసంపత్తి రసంగస్థిరచిత్తతా। ఊర్మిస్మయ సహత్వంచ పంచ యోగస్య హేతవః। పరే బ్రహ్మణ్యనూచానో ధృతిమైత్రీ దయాన్వితః। అన్యత్రి సూనృతాద్వాక్యాన్నిత్యం వాచంయమీ భవేత్। జాతిర్జరామృతిః పుంసాం త్రియీ సంసృతికారణం। ఏషా త్రియీ యత స్త్రియ్యాః క్షీయతే సాత్రియీ మతా। అహింసస్సద్వ్రతోజ్ఞానీ నిరీహో నిష్పరిగ్రహః। యస్స్యాత్స బ్రాహ్మణస్సత్యం నతు జాతి మదాంధలః॥”

వేదబాహ్యమతబోధకంబగుటచేతనే యీగ్రంథము ప్రసిద్ధికెక్కినది గాదని తలంచెదను.

*ధనంజయుఁడు.

-,0:-

ఇతఁడు బ్రాహ్మణుఁడు; విష్ణుపుత్రుఁడు; ధారానగరాధిపతియగుభోజమహారాజుపెత్తండ్రియు వాక్పతిరాజనామాంతరుండు నగుముంజమహీపాలునియాస్థానమం దున్నవాఁడు. ఇంతలకు దశరూపంబుచివరనున్న “విష్ణోస్సుతేనాపి ధనంజయేన విద్వన్మనోరాగనిబంధహేతుః। ఆవిష్కృతం ముంజమహీశగోష్ఠీ వైదగ్ధ్యభాజా దశరూపమేతత్”

అనుశ్లోకమే* ప్రమాణము. భోజరాజుకాలమునుబట్టిచూడఁగా నీముంజుఁడును మనకవియుఁగూడఁ క్రీ॥ ౯౯౬ ప్రాంతమున నున్నవారని తేలుచున్నది.

ఇతఁడు దశరూపంబుతుదను, ధనికుఁడు దానివ్యాఖ్యానంబగున వలోకంబుతుదను, విష్ణుపుత్రులమని వ్రాసికొనుటచే వీరిరువురు సోదరులైనఁ గావలయుననియు లేక ధనంజయుఁడే వ్యాఖ్యాకర్తృత్వంబునఁ దననామాంతరం బగుధనికపదము నుపయోగించి యుండుననియు నూహింప వలసియున్నది. ఇతఁడు భరతాదినాట్యశాస్త్రములను సంగ్రహించి సులభమార్గంబున దశవిధరూపంబులకు లక్షణముగా నీదశరూపంబును నిర్మించెను. ఇదియే తరువాతివారిరూపకనిర్మాణంబున కత్యుత్తమాధారంబై యనన్యసదృశంబై యొప్పుచున్నది.

* ద్విసంధానకావ్యము రచించిన శ్రీదేవీవసుదేవులపుత్రుఁ డగుధనంజయుఁడు జైనుఁడు నీతనికంటె నన్యుండును రాజశేఖరకవికిఁ బూర్వుండునని యెఱుంగునది.

శ్రీ భోజమహారాజు

-:0:-

మహాకవియనియు మహారాజనియు జగంబున నుత్తమయశస్సునవన్నె కెక్కిన యీసంస్కృతభాషాసామ్రాజ్యపాలకుని యుదంతమును వేనోళ్ళనుతించు భోజప్రబంధము, కవిసమయంబులఁ దెలుప సరియయిన యాధారంబు కాక యతిశయోక్తిభూయిష్ఠంబైనదే యైన నీతనివైదుష్య సాహసౌదార్యంబులట్టివే యైయుండునని మన మిపుడు విశ్వసింప నాధారంబుగా వచ్చునని తలంపవచ్చును.

విదర్భదేశమందలి ధారానగర మీతనిరాజధాని; ఇతఁడు పారమారవంశస్థుఁడు; ఈతనితండ్రి సింధురాజదేవుఁడు. § పెత్తండ్రి (ముంజుఁడు) వాక్పతిరాజదేవుఁడు. తాత (శ్రీహర్షుఁడు) సీయకరాజదేవుఁడు ఇతఁడు శివభక్తుఁడు; అద్వైతమతస్థుఁడు; బ్రాహ్మణహితుఁడు; విద్యాప్రియుఁడు; కవితాపోషకుఁడు; దానకర్ణుఁడు; యశోభూషణుఁడు; వేయేలఁ? నిరుపమానుఁడు. ప్రాచీనలేఖమాలలో ముద్రితమైన యీతని † దానపత్రమునుబట్టి యితఁడు ౧౦౨౨ లో నున్నట్లు తెలియుచున్నది ౧౦౨౮ లో నున్న కాశ్మీరరాజగు అనంతభూపాలున కీతఁడు సమకా

§ ముంజాపరనామధేయుఁ డగునీవాక్పతిరాజు భోజరాజునకుఁ బెత్తండ్రియయినట్లును, ఈతఁడే స్వరాజ్యంబున భోజుని నభిషిక్తునిఁ జేసినట్లును, భోజరాజునాస్థానమందలి ధనపాలుఁడు రచించిన తిలకమంజరీకథాముఖంబునఁ దెలియుచున్నది. "భోజరాజు, పినతండ్రి ముంజుఁడు" అని లోకమున వాడఁబడు కథగూడ నిజమైనది కాకపోయినను బినతండ్రి పెత్తండ్రియను భేదములో దీనికి సరివచ్చుచున్నది. కాని, కొందఱీతఁడు భోజునకుఁ బితామహుఁడని వ్రాసియుండిరి. భోజునిదానశాసనమునుబట్టియైన నీయంశము విస్పష్టముగాఁ దెలియుటలేదు. కాని, ముంజుఁడే యీతనికి రాజ్యమిచ్చినట్లుండుటచే నతఁడీతనికిఁ బెత్తండ్రియేయైయుండుననుట నిజమని నమ్మవచ్చును.

† "......మహారాజాధిరాజ పరమేశ్వర శ్రీసీయకదేవపాదానుధ్యాత పరమభట్టారక...శ్రీవాక్పతిరాజదేవపాదానుధ్యాత పరమభట్టారక ... శ్రీసింధురాజదేవపాదానుధ్యాత పరమభట్టారక మహారాజాధిరాజపరమేశ్వర శ్రీభోజనరేంద్రః కుశలీ... యథా, అతీతాష్టసప్తత్యధికసాహస్రికసంవత్సరే మాఘాసితతృతీయాయాం రవావుదగయనపర్వణి శ్రీమద్ధారాయామవస్థితై రస్మాభిస్స్నాత్వా భవానీపతిమభ్యర్చ్య ... ఉపరి లిఖితోఽయం గ్రామః ... బ్రాహ్మణధనపతిభట్టాయ భక్త్యా శాసనేనోదకపూర్వకం ప్రతిపాదితః .... ఇతి॥ సంవత్ ౧౦౭౬ చైత్రసుది ౧౪ స్వయమాజ్ఞామంగలం మహాశ్రీః స్వహస్తోఽయం శ్రీభోజదేవస్య" (దానశాసనసంగ్రహంబె యిందు వ్రాయఁబడినది).

లికుఁడు బంధువునని† రాజతరంగిణి చెప్పుచున్నది. ఈపై హేతువులంబట్టి యు నింకను గొన్ని శాసనంబులఁగనుఁగొనియుఁ గొందఱు చరిత్రకారులు క్రీ॥ శ॥ ౯౯౬—౧౦౫౧ నడుమ నీతఁ డుండెనని నిర్ణయించిరి. మఱికొందఱు ౧౦౧౦ మొదలు ౧౦౫౫ వఱకు నున్నట్లు నిశ్చయించిరి. కొందఱీతఁడు ౧౦౬౦ లో మృతినొందినట్లు వ్రాసియుండిరి. ఎట్లయిన నివియన్నియు నీపద్వైషమ్యముగా సరిపడుచున్నవి గావున నీతనికాలముం గూర్చి చర్చింపవలసినపని లేదు.

ఈమహాత్ముఁ డనేకకవులను విద్వాంసులను నాదరించినవాఁడనుటలో లేశమైనను సంశయము లేదుగాని యీతనికిఁబూర్వమందు భిన్నభిన్నకాలంబుల నున్నశాకుంతలాదికర్త యగుకాళిదాసు, భవభూతి మొదలగు మహాకవు లీతనిసమకాలికు లని భ్రమపెట్టుభోజప్రబంధము నిజముగా నీతనియాస్థానమందలి కవులను దెలుప సరియయినయాధారము గాక ముఖపిధానముగా వించుచున్నదిగదా యనిమాత్రము విచారింపవలసియున్నది. కాళిదాసాదికవిరత్నాశ్రయుఁడు నుజ్జయినీరాజు నగువిక్రమాదిత్యుఁడే దేవభాషను బోషింపఁ దనిపించుక వేయేండ్లకుఁబిదప మరల ధారానగరంబున జన్మించెనో యనఁదగు నీకవిరాజభోజుని యాస్థానంబునఁ గూడ నాంధ్రదేశీయుఁడైన కాళిదాసను నొకమహాకవిగలఁడని కొందఱంతి గలరు గాని యాతనిం దెలుపునాధార మించుకైన లభింపలే దనుటయెంతయుఁ జింత్యముగా నున్నది. కాని తిలకమంజరీకర్త యగుధనపాలకవిమాత్ర మీతనియాస్థానములోనివాఁడైనట్లు కనుపడుచున్నది. భోజుఁడనఁగా విద్యాప్రియుఁడని లోకంబున నర్థముగల్పింప హేతుభూతుఁ

† సచ భోజనరేంద్రశ్చ దానోత్కర్షేణ విశ్రుతౌ ।
సూరీ తస్మిన్ క్షణే తుల్యం ద్వావాస్తాం కవిబాంధవౌ ॥

డగుమహాయశస్వియైన సుధీధీరుఁడు సుదారుఁడు నుత్తమజ్ఞానియు నగు నీతని ప్రజలుగూడఁ బండితులై జ్ఞానవంతులై యుండు రనుట కనుమానమే మున్నది? కావుననే “భోజరాజు మొగముచూచినఁ గవిత్వమబ్బిన” ట్లన్నలోకోక్తి జగంబునఁ బ్రసరించియున్నది. ఇది సత్యమై చిరకాలంబు క్రిందనే వాడుకలో నున్నట్లుగా లక్ష్మణసూరికృతం బగునీక్రిందిగురు భోజరాజవర్ణనముగూడఁ దెల్పుచున్నది.

§ “దృష్టే యత్ర యదృచ్ఛయాపి వచసాం దేవీ పురో వర్తతే।
సారస్యం మహ దభ్యుపైతి సదసి ప్రాగల్భ్య ముజ్జృంభతే।
జాయంతే సకలాః కలా అపి నృణాం జాగర్తి కీర్తి ర్ఘనా।
చేత స్స్నిహ్యతి తత్ర దైశికపదాంభోజే చ భోజే నృపే॥”

ఇతఁడు సకలసామంతమూర్ధన్యుండయ్యు రాజ్యమత్తుఁడును విషయలంపటుఁడును గానివిరాగియైనవిద్వద్వరిష్ఠుఁ డని దానశాసనమందలి యీతనిస్వహస్తలిఖితపద్యములే వాకొనుచున్నవి.

† “వాతాభ్రవిభ్రమ మిదం వసుధాధిపత్య।
మాపాతమాత్రమధురో విషయోపభోగః।
ప్రాణా స్తృణాగ్రజలబిందుసమా నరాణాం।
ధర్మ స్సఖా పర మహో పరలోకయానే॥”

---

§ ఎవని నొకసారి విలాసార్థముగాఁ జూచినంత మాత్రమున వాగ్దేవి ప్రత్యక్షమగునో రసగ్రాహిత్వము వృద్ధియగునో సభలలోఁ బ్రౌఢిమ హెచ్చునో యెల్లవిద్యలు వచ్చునో గొప్పకీర్తి సంభవించునో యట్టి గురువునందును భోజరాజునందును నామనస్సు లగ్నమగుచున్నది.

† ఈప్రభుత్వమా? మహాకాశపథములోని మేఘము యొక్క శోభవలె మిక్కిలి యస్థిరమయినది. విషయసుఖమా? అప్పటికపుడు రుచించునది. ప్రాణములా? గడ్డిపోఁచతుదనున్న నీటిచుక్కవంటివి. ఆహా! నరులకుఁ బరలోకయానంబున నొక్క ధర్మమేకదా? పరమమిత్రమగును.

‡ "భ్రమత్సంసారచక్రాగ్ర ధారాధారా మిమాం శ్రియం।
ప్రాప్య యే న దదుస్తేషాం పశ్చాత్తాపః పరం ఫలం॥"

ఈరాజకవిచంద్రుఁడు సరస్వతీకంఠాభరణ మనునొకగొప్పయలంకారగ్రంథంబును రామాయణచంపువును రచించెను. ఈతనియలంకారగ్రంథము మిక్కిలి ప్రామాణికమై సాహిత్యశిరోభూషణమై యకాలంబుననే వన్నెకెక్కియుండినట్లు కావ్యప్రకాశకారాదులు దీనినిఁ బేర్కొనుటయే ప్రమాణము ఇది యెల్లకావ్యాలంకారలక్షణంబులకు నాకరంబై సాహిత్యరసరత్నాకరంబై యలరారుచున్నది.

కవి యీప్రబంధనామమునకును గ్రంథవిషయంబునకును గూడ ననుగుణంబుగాఁ గావించిన సరస్వతీస్మరణరూపమంగళాచరణమే దీని యుద్దేశముం దెల్పుచున్నది.

"ధ్వని ర్వర్ణాః పదం వాక్య మిత్యాస్పదచతుష్టయం।
యస్యాః సూక్ష్మాదిభేదేన వాగ్దేవీం తా ముపాస్మహే॥"

ఇతఁడు వాల్మీకిరామాయణము ప్రతికాండములోనికథను సంగ్రహించి పద్యగద్యరూపంబుగా వ్రాసి యాయాభాగంబులకుఁ గాండములను పేర్లే పెట్టి రామాయణచంపువు రచించెను. ఎందుచే నీమనీషి దీనిని సుందరకాండాంతమువఱకే వ్రాసి విరమించెనో దాని నూహింపఁజదువరులే ప్రమాణము. మిగిలినయుద్ధకాండమును లక్ష్మణసూరి యనుమహాకవి యీతనిశైలినే యనుసరించి పూరించెను.

భోజునికవిత్వశైలి యతిసులభమై సరసమై వసుధాధిపత్యముం బోలి కవితాధిపత్యముం బ్రకటించుచున్నది. పఠనపాఠవ్యవహారంబున వన్నెకెక్కిన దీనికథ లోకప్రసిద్ధమగుటచే నిందువివరింప నక్కఱలేదు.

---

‡ గిఱ్ఱునఁదిరుగు సంసారమనెడు చక్రముయొక్క యంచే యాధారముగాఁ గల యీసంపదనుజెంది దానముచేయనివారికిఁ బశ్చాత్తాపమే ఫలమగును.

ఇందలిమంగళాచరణశ్లోక మీతనియాస్తిక్యమును వైదుష్యమును బ్రాహ్మణప్రియత్వమును దెల్పుచు నెంతనీతిదాయకముగాఁ బ్రాభవ్యద్యోతకముగానున్నదో చూడుఁడు?

* "ఉచ్చైర్గతి ర్జగతి సిధ్యతి ధర్మతశ్చ।
తస్య ప్రమా చ వచనైః కృతకేతరైశ్చేత్।
తేషాం ప్రకాశనదశాపి మహీసురైశ్చ।
త్తా నంతరేణ నిపతే త్క్వను మత్ప్రణామః॥"

ఈకావ్యమాద్యంతమొక్కరీతిగా సరసకల్పనంబులను, నవవిధరసభరణంబునను, సదలంకారంబులను మృదుపదలాలిత్యంబునను బెంపొందుచు నఖిలజనహృద్యముగానున్నది. అడవికివెళ్ళుచుఁ గైకేయితో రాముఁడన్నవాక్యమెంతభావగర్భితమై శాంతరసస్ఫూరితముగా నున్నది?

† "అమ్మా కైకేయీ! అడవిలో, నన్నుఁబోషించుకొనునట్టిభారమే నాకు నియోగించితివి. సకలభూభరణభారము తమ్ముని నెత్తినుంచితివి. మాయిద్దఱిసౌకర్యము తరిఁచినయెడలఁ దల్లీ! నీకు నాయందే పక్షపాతము కన్నుపడుచున్నది"

* ఉత్తమగతి, ధర్మమువలననే సిద్ధించునేని యాధర్మజ్ఞానము వేదవాక్యములచేతనే సంభవించునేని యావేదార్థప్రకటనము బ్రాహ్మణులచేతనే కాఁదగునేని వారిని విడిచి నానమస్కారను మఱియెక్కడఁ బడును? ఇందు శ్రుతివిహితంబుగ వేదవేత్తలకు వందనము విధింపఁబడుచున్నది

† వనభువి తనుమాత్ర త్రాణ మాజ్ఞాపితం మే।
సకలభువనభార స్థాపితో వత్సమూర్ధ్ని।
తదిహ సుకరతాయా మావయో స్తరిక్తాయాం।
మయి పతతి గరీయా నంబ! తే పక్షపాతః॥

కల్పనాచాతుర్యము—

"గగనసంచారకులకుఁ గూడఁ గనుపడనిసీత యడవికి వెళ్ళునపుడు పౌరులకంటఁ బడునేమో యని శంకించి బ్రహ్మ, సర్వజనులనేత్రములను బాష్పపూరితములుగాఁ జేసెను." "సీత, యయోధ్యాపురము విడుచుటకుఁ బ్రయత్నించుచుండఁగానే రాక్షసరాజ్యలక్ష్మి లంకాపురము విడువ యత్నించుచుండెను." మఱియు నీతఁడు రాజమార్తాండము, కరణమృగాంకము, పాతంజలయోగసూత్రవృత్తియు, రచించినట్లు తెలియుచున్నది.

-:0:-

ధనపాలకవి.

మధ్యహిందూదేశమందలి విశాలానగర మీతని మొదటినివాసము. ఇతఁడు మొదట వైదికమతప్రియుఁడయ్యు సోదరుఁ డగుశోభనపండితుని యుపదేశంబునఁ గ్రమముగా జైనమతము నవలంబించినట్లు ప్రబంధచింతామణి వలనఁ దెలియుచున్నది. ఇందులకుఁ దిలకమంజరి మంగళాచరణము గూడ జినస్తవ మగుటయు నిదర్శన మగుచున్నది.

"స వః పాతు జినః కృత్స్నమీక్షతే యః ప్రతిక్షణం ।
రూపైరనంతైరేకైకజంతోర్వ్యాప్తం జగత్త్రయం ॥"

ఈతని తండ్రి సర్వదేవపండితుఁడు. ఇతఁ డాతనియొద్దనే సకలశాస్త్రంబుల నభ్యసించి కాలక్రమంబున ధారానగరము చేరి శ్రీభోజమహారాజు నాస్థానంబున మహాకవి పదంబును గాంచినవాఁడు; ముంజాపరనాముఁడును భోజునిపెత్తండ్రియు నగు వాక్పతిరాజుచే సభలో "సరస్వతి" యని పిలువఁబడినవాఁడు; జినాగముకథలను వినఁగుతూహలం

బుగలిగిన భోజరాజునానతిచేఁ దిలకమంజరి యను గద్యకావ్యము రచించినవాఁడు. * ఈవిషయమంతయు నీతని కావ్యముఖంబున నున్నశ్లోకములవలననే తెలియుచున్నది. కావున నీతఁడు భోజరాజసమకాలికుఁడై వాక్పతిరాజునకుఁగూడఁ బూజ్యుఁడై ౧౦౦౦—౧౦౫౦ నడుమనున్నవాఁడని ధ్రువ మగుచున్నది.

ఈతని తిలకమంజరి చాలవిధములఁ గాదంబరిని బోలియున్నది. ఈకథానకము శైలిమాత్ర మంతకఠినము గాక యత్యద్భుతరసభరితంబై శ్రవణరంజకంబుగా నుండును. ఇందయోధ్యాపురరాజగు మేఘవాహనునకు మదిరావతి యనుభార్యయందుఁ జిరకాలమునకు హరివాహనుఁడనుకుమారుఁడు జన్మించుటయు, యౌవనవంతుఁ డగునతనికిని విద్యాధరకన్య యగుతిలకమంజరికిని జరిగిన పరస్పరానురాగపరిణయంబులు నతివిచిత్రముగా శృంగారరసప్రధానంబులుగా వర్ణింపఁబడినవి.

---

* తస్మిన్నభూద్రిపుకళత్ర కపోలపత్రవల్లీవితానపరశుః పరమారవంశే । శ్రీవైరిసింహ ఇతి దుర్ధరసైన్యదంతిదంతాగ్రభిన్నచతురర్ణవకూలభిత్తిః । తత్రాభూద్వసతిశ్శ్రియా పరమయా శ్రీహర్ష ఇత్యాఖ్యయా । విఖ్యాతశ్చతురంబురాశిగళనాదామ్నః ప్రశస్తోభువః । భూపః ఖర్వితవైరిగర్వగరిమా శ్రీసీయకస్సాయకాః ; పంచేషోరివయస్య పౌరుషగుణాః కేషాంనలగ్నా హృది ॥ తస్యోదగ్రయశాస్సమస్తసుభటగ్రామాగ్రగామీసుత । స్సింహో దుర్ధరశక్రసింధురతతే శ్రీసింధురాజోఽభవత్ । ఏకాధిజ్య చతుర్జితాబ్ధివలయావచ్ఛిన్నభూర్యస్యస । శ్రీమద్వాక్పతిరాజదేవనృపతిర్వీరాగ్రణీరగ్రజః ॥ ఆక్రాంతక్షితిలస్సరోజకలశ చ్ఛత్రాదిభిర్లాంఛనై । స్తస్యాజాయతమాంసలాయతభుజశ్శ్రీభోజఇత్యాత్మజః । ప్రీత్యాయోగ్య ఇతి ప్రతాపవసతిః ఖ్యాతేన ముంజాఖ్యయా । యస్స్వే వాక్పతిరాజభూమిపతినా రాజ్యేఽభిషిక్తస్స్వయం.

నిశ్శేషవాఙ్మయవిదోఽపిజినాగమోక్తాః । శ్రోతుంకథా స్సముపజాతకుతూహలస్య । తస్యావదాతచరితస్యవినోదహేతో । రాజ్ఞస్స్ఫుటాద్భుతరసారచితాకథేయం.

తస్యాత్మజన్మా సమభూన్మహాత్మా । దేవస్స్వయంభూరివ సర్వదేవః ॥ తజ్జ్ఞాజనకాంఘ్రిపంకజ రజస్సేవాప్తవిద్యాలవో । విప్రశ్శ్రీధనపాల ఇత్యవిశదామేతామబధ్నాత్కథాం । అక్షుణ్ణోఽపివివిక్తసూక్తరచనే యస్సర్వవిద్యాబ్ధినా । శ్రీముంజేన సరస్వతీతి సదసి క్షోణీభృతా వ్యాహృతః.

——:0:——

క్షేమేంద్రుఁడు.

కవితాప్రపంచంబున నపారయశస్సు గాంచిన కాళిదాస భవభూతిమహాకవులకుఁ దరువాతివారిలోఁ గవితాస్వయంవరుఁడును, వశ్యవాక్కు నగు క్షేమేంద్రుఁడే యగ్రగణ్యుఁడు. కావ్యాంతగద్యంబులనున్న వ్యాసదాసబిరుదంబున కీతఁడెంతయుఁ దగియుండు నని యీతనిభాషాపటిమయే వేనోళ్ళఁ బొగడుచున్నది.

ఇతఁడు బ్రాహ్మణుఁడు; అద్వైతమతస్థుఁడు; అంచును శివభక్తుఁడు. త్యాగభోగపరాయణుఁడు, బ్రహ్మవేత్తయు, నగు ప్రకాశేంద్రపండితుఁడీతని తండ్రి (సర్వమనీషి) గంగకోపాధ్యాయుం డీతనిగురువు. ఈ మహాకవి కాశ్మీరపరిపాలకుఁ డైనయనంతభూపాలకునియాస్థాన మలంకరించినవాఁడు. ఈతని యొల్లకావ్యములకుద నీపైయంశములు వ్రాయఁబడియున్నవి. వానిలో నౌచిత్యవిచారచర్చ కడపటిపద్యంబుల నిందులకుదాహరించెదను.

“ఆసీత్ప్రకాశేంద్ర ఇతి ప్రకాశః కాశ్మీరదేశే త్రిదశేశ్వరశ్రీః ।
......తస్యాత్మజస్సర్వమనీషిశిష్యః శ్రీవ్యాసదాసాపరపుణ్యనామా ।
క్షేమేంద్ర ఇత్యక్షయకావ్యకీర్తి శ్చక్రే నవామౌచిత్య విచారచర్చాం ।
......ఆశీ శ్శీతలతాం నయత్యవిరతం యస్య ప్రతాపానల। స్తస్య శ్రీమదనంతరాజనృపతేః కాలే కిలాయం కృతః ॥”

ఈయనంతరాజు క్రీ॥ ౧౦౨౮—౧౦౮౦ వఱకుఁ గాశ్మీరము నేలినట్లు రాజతరంగిణివలనఁ దెలియుచున్నది. ఇది యీతనిసరియయిన కాలమని తెల్పుటకు, దానశాసనాములవలనఁ దప్పక క్రీ॥ ౯౯౬—౧౦౫౧ నడుమ నున్నవాఁడని తెలియుచున్న భోజమహారాజున కీతఁడు సమకాలికుఁడు బంధువునని చెప్పురాజతరంగిణిలోని యనంతరాజవర్ణనంబు ననున్న “సచ భోజనరేంద్రశ్చ దానోత్కర్షేణ విశ్రుతౌ। సూరీ తస్మిన్ క్షణే తుల్యం ద్వావాస్తాం కవిబాంధవౌ॥” అనుశ్లోకమే ప్రబలప్రమాణము. కావున మనకవి శ్రీమదనంతరాజపూజితుఁడై క్రీ॥ ౧౦౨౦—౧౦౮౦ నడుమ నున్నవాఁడని నిశ్చయింపవచ్చును.

ఈమహాకవి, రామాయణమంజరి, భారతమంజరి, బృహత్కథామంజరి, సమయమాతృక, కలావిలాసము, చతుర్వర్గసంగ్రహము, కవికంఠాభరణము, సువృత్తతిలకము, సేవ్యసేవకోపదేశము, చారుచర్య, ఔచిత్యవిచారచర్చ, అమృతతరంగకావ్యము, కనకజానకి, దశావతారచరితము, ముక్తావళి, దేశోపదేశము, నీతికల్పతరువు, పద్యకాదంబరి, వాత్స్యాయనసూత్రసారము, శశివంశమహాకావ్యము, చిత్రభారతనాటకము, పవనపంచాశిక, లోకప్రకాశకోశము, బోధిసత్త్వావదానకల్పలత, లావణ్యవతి, రాజావళి, అవసరసారము, నీతిలత, మునిమతమీమాంస, లలితరత్నమాల, వినయవల్లి, యను ననేకకావ్యముల రచించెను. ఇవన్నియు విమర్శింపఁబూనినచోఁ బ్రత్యేకమొకపుస్తకము గావలసివచ్చును గావున నందందలి కొన్నివిషయంబుల నిందుఁజూపెదను. లోకానుభవమున కితనికలావిలాసమువలె నుపకరించున దింకొకటి మృగ్యమే. ఇది పదిసర్గల చిన్నకావ్యము. ఇందు మోహము, దంభము, కామము మొదలుగాఁగల వానిమర్మత్వములు విశదీకరింపఁబడినవి. నాల్గవసర్గలో వెలవెలఁదుల యఱువదినాలుఁగు కళలను జక్కఁగా వివరించి లోకమున

కు నీతిబోధించెను. మఱియు నెనిమిదవసర్గలో సువర్ణకారజాతినిగూర్చి సానుభవముగా వ్రాయఁబడినది.

చారుచర్య నూఱుశ్లోకముల చిన్నకావ్యమేయైనను మిక్కిలి చక్కగా నున్నది. ఇందు మనుష్యుఁడు జీవితకాలంబున నభ్యసింపఁదగిన సత్ప్రవర్తనంబునకు రామాయణభారతకథలలోని మహాపురుషులయుదంబు ప్రతిపద్యము దృష్టాంతీకరింపఁబడినది. ఇందుండి యొకపద్యము—

§ " నత్యజే ద్ధర్మమర్యాదా మపి క్లేశదశాం శ్రితః ।
హరిశ్చంద్రోహి ధర్మార్థీ సేహే చండాలదాసతాం ॥ "

ఈతని సేవ్యసేవకోపదేశము ప్రభుభృత్యుల మర్లక్షణసులక్షణంబులఁ దెల్పుచు సరసముగానున్నది.

సువృత్తతిలకము. పద్యకవిత్వంబున వినియోగింపఁదగినవృత్తముల యౌచిత్యమును దెలుపుచు నీతని ఛందశ్శాస్త్రశక్తిని బొగడుచున్నది చతుర్వర్గసంగ్రహము ధర్మార్థకామమోక్షముల యాచరణమార్గ ముపదేశించుచున్నది. ఈతనిరాజావళి కాశ్మీరరాజుల చరిత్రను దెల్పుచున్నది. దీనినే కల్హణపండితుఁడు సరిగా లేదని యాక్షేపించెను. ఉత్తమంబులగు నీతని మొదటిమూఁడుకావ్యంబులును సులభశైలిలో రామాయణ భారతబృహత్కథాసారమును బోధించుచు వన్నెగాంచుచున్నవి.

మఱియు నీతని యౌచిత్యవిచారచర్చ పదార్థాలంకారౌచిత్యము నుబోధించుచుఁ గవులకుఁ బ్రమాణగ్రంథముగా నలరారుచున్నది. ఈ గ్రంథమునుబట్టియే యీతనికవిత్వ మెంతసరసముగా శాస్త్రసమ్మతముగా సుబోధకంబు గానుండునో చదువరు లూహింపవచ్చును. అసంఖ్యాకంబులగు సరసకావ్యంబులను లోకంబునకుఁ బ్రసాదించిన యీవ్యాసదాసుని కృతుల నెంతయని విమర్శింపఁగలను.

§ కష్టదశ వచ్చినను ధర్మము విడువరాదు. హరిశ్చంద్రుఁడు సత్యధర్మము నకై చండాలుని సేవించెను

మునిమతమీమాంస, కనకజానకి, నీతికల్పతరువు, నీతిలత, అవసర సారము, మొదలుగా నీతనికొన్నికావ్యములు నామమాత్రావశిష్టములై సవనుట యెంతయు విచారకరముగానున్నది. మఱియు నీతనికొన్నికావ్యములు జర్మనీమొదలగుపరదేశములలో విహరించుచున్నవని యిపుడిపుడు తెలియుటయు సంతోషకరముగా నున్నది. పైనిబేర్కొనిన గ్రంథములలోని శ్లోకములు చాలవఱకీతని యౌచిత్యవిచారచర్చలోఁ గనుపడుచున్నవి.

సోమదేవభట్టుఁడు.

ఇతఁడు రామభట్టసూనుఁడు; కాశ్మీరనివాసి; క్షేమేంద్రునివలెనే యనంతరాజు నాస్థానంబుననున్నవాఁడు. గ్రంథాంతమున నున్న గ్రంథకర్తృప్రశస్తినిబట్టి యనంతరాజు పట్టమహిషి యగుసూర్యవతీదేవి సరసకథాశ్రవణకుతూహలంబునఁ గోరఁగా నితఁడు కథాసరిత్సాగరమను గ్రంథము వ్రాసినట్లు కనుపడుచున్నది. ఇతనిసమకాలికుఁడగుక్షేమేంద్రుఁడు బృహత్కథామంజరి వ్రాసియుండఁగా మరల దానినే యెట్లు వ్రాయు ననుసంశయ మాగ్రంథప్రశస్తిని, వీరిరెండుకృతులను జదివినవారికిఁ గలుగదు. క్షేమేంద్రునికృతికంటె నీతని కృతి విపులముగా సరసముగా సుగమముగా వినవింపుగాఁ జమవసొంపుగా నున్నది. క్రీ॥ ౧౮౩౯ లో బ్రోకానుపండితునిచే సంగ్రహింపఁబడిన యీగ్రంథము జర్మనీదేశములో నిపుడు మిక్కిలి వన్నెకెక్కియున్నట్లు తెలియుచున్నది. బహుప్రాచీనుఁడగుగుణాఢ్యుఁ డనుమహాకవి పిశాచభాషలో రచించి

న లక్షశ్లోకములు గలబృహత్కథ కిది నాతిసంక్షిప్త నాతివిపుల మగుసంస్కృతభాషాంతరీకరణమయినట్లు దీనికథాపీఠలంబకమువలనఁ దెలియుచున్నది ౧౮ లంబకములు ౧౨౪ తరంగములు గలిగిన యీ మహాగ్రంథము గీర్వాణభాషాభిజ్ఞులకు హృదయరంజకముగా నున్నది. ఇందుఁ గౌశాంబీనాథుఁడును వత్సరాజు నగునుదయనరాజు వృత్తాంతము విపులముగా వర్ణింపఁబడినది. సుప్రసిద్ధము లగురత్నావళీ నాగానందాది రూపకంబులకును, గాదంబర్యాద్యాఖ్యాయికలకును, బంచతంత్రాది కథాకోశంబులకును మూలాధారం బగుబృహత్కథకు రూపాంతరం బగునీతని కృతి లోకమున కెంతయుపకారకమో తెలుపుటకు సంస్కృతభాషలో నిట్టిదింకొకటి లేదనుటకంటె వేఱుగా నుతింపనక్కఱలేదు. శివభక్తుఁడు నద్వైతమతస్థుఁడు నగునీమహాకవిని సుకవికంఠభూషణం బగు నీతని కృతిని గూర్చి యింతకంటె నధికముగా వ్రాయఁజాలను.

-:0:-

బిల్హణుఁడు.

ఇతని యుదంత మీతని విక్రమాంకదేవచరితము తుదిసర్గలోని కడపటిశ్లోకంబులవలన నీక్రిందివిధముగాఁ దెలియుచున్నది.

" కాశ్మీరదేశంబునఁ బ్రవర మనునొక నగరము గలదు. దానికి మూఁడుక్రోసులదూరమున జయవనమునకు సమీపమున ఖోనముఖ మను గ్రామము గలదు. అందు గోపాదిత్యమహీపాలునిచే మధ్యదేశమునుండి తీసికొనిరాఁబడి స్థాపింపఁబడిన శ్రౌతస్మార్తకర్మాచరణపరాయణులును గౌశికగోత్రులు నగుబ్రాహ్మణోత్తములు గలరు. వారిలో వేదవేదాంగ

వేత్త యగుముక్తికలశుఁ డనుపండితమణికి రాజకలశుఁ డనుపుత్రుఁడు గలఁడు. అతనికి మహాభాష్యవ్యాఖ్యాత యగుజ్యేష్ఠకలశుఁ డనుకుమారుఁడు జన్మించెను. అతనికి నాగాదేవియందు నానారాజసమ్మానము వడసిన యిష్టరామకవి, కవితానిలయుఁ డగునానందకవి, సర్వవిద్యాపారంగతుఁ డగుబిల్హణమహాకవియు నను ముగ్గురుపుత్రులు గలిగిరి. వీరిలో బిల్హణుఁడు బాల్యంబుననే సంస్కృతభాషాపారంగతుఁడై యౌవనంబుననే యనంతరాజుకుమారుఁడు కలశదేవుఁడు కాశ్మీరమేలుచున్నకాలమున దేశసంచరణకుతూహలుండయి కాశ్మీరము విడిచి, మథుర, బృందావన, కాన్యకుబ్జ, కాశీ, ప్రయాగాయోధ్య, డాహల, గూర్జర, సోమనాథ పురాది స్థలంబుల సంచరించి యాయా రాజుల సమ్మానంబులు వడసి తుదకు దక్షిణదేశమందలి చాళుక్యరాజుల రాజధాని యగుకల్యాణపురముఁ బ్రవేశించి చాళుక్యవంశభూషణుఁడును, కర్ణాటదేశాధీశుఁడును, కుంతలేంద్రుఁడును, పాండ్యాదిభూపతియుఁ ద్రిభువనమల్లాపరనామధేయుఁడు నగునాహవమల్లునిచే సత్కరింపఁబడి యాతనివలన విద్యాపతి బిరుదంబువడసి యాతని కుమారుఁ డగువిక్రమాంకదేవరాజు సమయంబునఁగూడ నందేయుండి యాతని చరిత్రను విక్రమాంకదేవచరిత మనుపేర నొక మహాకావ్యముగా రచించెను.”

దీనింబట్టి కవి వంశ జన్మ నివాస నైపుణ్య రాజ సమ్మానాదులు విశదమగుచున్నవి. ఈ కవి యీ గ్రంథంబుననే కాశ్మీరరాజగు ననంతదేవుని మరణమును వర్ణించెను. క్రీ॥ ౧౦౬౦—౧౦౯౪ నడుమ నణహిలపట్టణము రాజధానిగా డాహలదేశము నేలుచున్న భీమదేవసూనుఁ డగుకర్ణరాజు తన్ను గౌరవించినట్లు వర్ణించెను. అప్పటి యుత్తమభూపాలకులలో నొకఁడును ధారానగరాధిపతియు నగుభోజరాజును దాను జూడలేదని వచించెను. మఱియుఁ బైనిజెప్పిన కర్ణరాజునే కథానాయ

కునిఁగాఁజేసి కర్ణసుందరినాటిక రచించెను. ఈ పైవిషయంబుల కనుగు ణంబుగా § రాజతరంగిణి ౭ వ తరంగములోని బిల్హణవర్ణనమందలి "అనంతరాజు మనుమఁడు, కలశదేవుని కుమారుఁడు నగుహర్షదేవునిఁ గవిబాంధవునిఁగా బిల్హణుఁడు వినె" నను వాక్యముగూడ నిదర్శనమగు చున్నది. ఈ పైయంశములనుబట్టి ‡ మనకవి క్రీ॥ ౧౦౩౦ ప్రాంతమున జన్మించి యనంతరాజు కాశ్మీరంబు నేలుచున్నకాలముననే పరిపూర్ణ పాండిత్యము సంపాదించిన యుత్తమకవియు యవిష్ణుఁడునై క్షేమేంద్రసోమభట్టులకు సమకాలికుఁడై క్రీ॥ ౧౦౬౨ లోఁ దండ్రి యగుననంతరాజువలన రాజ్యము గ్రహించిన కలశభూపతికాలములో నేకారణంబుననో యాతని యాస్థానమున నుండక రాజాంతరదర్శనోత్సుకుఁడై దేశాటనము వెడలి యనేకరాజసమ్మానముం బడయుచు ౧౦౬౦ ప్రాంతమందలి భోజరాజును జూడనివాఁడైన నతనికి సమకాలికుఁడై ౧౦౭౦ ప్రాంతమునఁ గర్ణరాజునాశ్రయించి యాతని కంకితముగాఁ గర్ణసుందరి నాటిక రచించి పిదపఁ ద్రిభువనమల్లవిక్రమాంకదేవుల యాదరణంబునఁ గల్యాణపురమున స్థిరపడి పిదప ౧౦౮౦ లో విజయక్షేత్రమున మృతినొందిన యనంతరాజు మరణవార్త నెఱింగి ౧౦౮౮ లోఁ గాశ్మీరమునకు రాజైన కలశభూపతి కుమారుఁ డగుహర్షదేవునిఁ జూచి చిరకాలజీవియై ౧౧౦౦ ప్రాంతమునఁ గాలధర్మము నొందియుండునని స్పష్టమగుచున్నది. గూర్జరదేశరాజగునైరిసింహభూపాలుని పుత్రిక యగుశశికల

---

§ కాశ్మీరేభ్యో వినిర్యాంతం రాజ్యే కలశభూపతేః ।
విద్యాపతిం యం కర్ణాట శ్చక్రే పర్మాడిభూపతిః ।
త్యాగినం హర్షదేవం స శ్రుత్వా సుకవిబాంధవం ।
బిల్హణో వంచనాం మేనే విభూతిం తావతీ మపి ॥

‡ ఈవిషయమున డాక్టరు బహులరు మతముగూడ నేకీభవించుచున్నది.

నీతఁడు పరిణయమాడు నుదంతమును దెల్పు బిల్హణచరిత మనుఖండకావ్య మితరదేశములలోను, యామినీపూర్ణతిలక యనురాజకన్య నీతఁడు పెండ్లియాడె నని తెలుపు బిల్హణీయ మనుచిన్నకావ్యము సంస్కృతాంధ్రభాషలలో నాంధ్రదేశమందును, వ్యాపించియున్నవి. కాని, చమత్కృతికై కల్పింపఁబడిన యాకథలు నమ్మఁదగినవి గావు.

ఇతఁడు వివిధరాజసమ్మానమును బొంది, విక్రమాంకదేవునివలన గొప్పయైశ్వర్య మనుభవించినవాఁడయ్యుఁ దుదకాతనివలనఁ గొంతకష్టమునొందినట్లుగా నీతని † చౌరపంచాశిక మొదటిశ్లోకమువలనఁ దెలియుచున్నది.

ఉత్తమసాహితీనిలయుఁడగు నీతఁడు కర్ణసుందరినాటిక, విక్రమాంకదేవచరితము, చౌరపంచాశిక, క్రమముగా రచించినఁవాడు. ‡ ఇతఁడు తనకావ్యంబులలోఁ గావించుకొనిన యాత్మప్రశంసకుఁ దగినం

† సర్వస్వం గృహవర్తి కుంతలపతి ర్గృహ్ణాతు తన్మే పునః।
భాండాగార మఖండమేవ హృదయే జాగర్తి సారస్వతం।
రే క్షుద్రా స్త్యజత ప్రమోదమచిరా దేష్యంతి మన్మందిరం।
హేలాందోళిత కర్ణతాలకరటి స్కంధాధిరూఢ శ్రియః॥
అయి కి మనిశం రాజద్వారే సముద్ధురకంధరే।
కువలయదళస్నిగ్ధే ముగ్ధే విముంచసి లోచనే।
అమరరమణీ లీలావల్గ ద్విలోచనవాగురా।
విషయపతితో న వ్యావృత్తిం కరిష్యతి బిల్హణః॥

‡ యస్మాలం కరుణానిధి స్స భగవాన్ వల్మీకజన్మా మునిః।
యస్యైకేకవయః పరాశరసుతప్రాయాః ప్రతిష్ఠాం దధుః।
సద్యో యః పథి కాళిదాసవచసాం శ్రీబిల్హణ స్సోఽధునా।
నిర్వ్యాజం ఫలిత స్సహైవ కుసుమోత్తంసేన కల్పద్రుమః॥
సాంద్రై ర్వేదధ్వనిభి రనభివ్యక్తమంజీరనాదా।
మౌంజీబంధా ప్రభృతివదనే యస్య వాగ్దేవతాసీత్॥

త సరసముగా నుండకున్న నీతని కవిత్వము వైదర్భీరీతి గలిగి శ్రావ్యము గానే యుండును. ఎందుచేతనో కాని యీతని కావ్యములకుమాత్రము లోకములోఁ బ్రశస్తి రాలేదు. నాటికలోఁ జాళుక్యరాజగు కర్ణభూపాలుఁడు కర్ణసుందరి యనువిద్యాధరకన్యను వరించుట యనుకథ కల్పింపఁబడినది. చాళుక్యవంశవర్ణనము విక్రమాంకదేవుని శౌర్యవర్ణనము నధికముగాఁగల యీతని రెండవకృతియే సర్వవిధముల నుత్తమంబుగాఁ గన్పడుచున్నది. స్వపోషకులచరితము కావ్యముగా వ్రాయుటలో బాణునకీతఁడు రెండవవాఁడు. శైలి తెలుపుటకై శ్రీమదప్పయదీక్షితు లాక్షేపాలంకారమునకుదాహరించిన గ్రంథముఖపద్యములలో రెండుదాహరించెదను

§ "సాహిత్యపాథో నిధి మంథనోత్థం।
కర్ణామృతం రక్షత హే కవీంద్రాః।
యత్తస్య దైత్యాఇవ లుంఠనాయ।
కావ్యార్థచోరాః ప్రగుణీ భవంతి॥"

† "గృహ్ణంతు సర్వే యది వా యథేచ్ఛం।
నాస్తి క్షతిః క్వాపి, కవీశ్వరాణాం।
రత్నేషు లుప్తేషు బహుష్వ మర్త్యై।
రద్యాపి రత్నాకరఏవ సింధుః॥"

---

§ ఓకవులారా! సాహిత్యసముద్రమును మథించి తెచ్చిన కర్ణామృతమును రక్షింపుఁడు. దీనిని దొంగిలింపఁ గావ్యచోరు లనురాక్షసులు హెచ్చుచున్నారు.

† యథేచ్ఛముగా నీయమృతము గ్రహింపుఁడు. ఏమియు లోపములేదు. పెక్కురత్నములను దేవతలు గ్రహించినను సముద్రమిప్పటికిని రత్నాకరమే.

మమ్మట భట్టు.

-:0:-

ఈ పండితాగ్రణి కాశ్మీరనివాసి యయినట్లీతని కావ్యప్రకాశము నకు దర్పణవ్యాఖ్య రచించిన విశ్వనాథపండితుని యభిప్రాయంబునఁ దెలియుచున్నది. మఱియు నీతని గ్రంథమునకే సుధాసాగరవ్యాఖ్య రచించిన భీమసేనపండితుఁడు గూడ “అయం మమ్మటః కాశ్మీరదేశీయో జైయటపుత్రః వారణాసీమాగత్యాధీతశాస్త్రః అస్యచ మమ్మటస్య పతంజలిప్రణీతవ్యాకరణమహాభాష్యటీకాకర్తా కైయటః వేదచతుష్టయభాష్యకర్తా, ఉవటాపరనామా ఔవటశ్చేతి ద్వావపి కనిష్ఠభ్రాతరౌ” అని వర్ణించుటచే నితఁడు కాశ్మీరవాసియనియు జైయటపుత్రుఁడనియు నితనికి భాష్యవ్యాఖ్యాత యగుకైయటుఁడు, వేదభాష్యకర్త యగునౌవటుఁడు ననుసోదరులు గలరనియుఁ దెలియుచున్నది. కాని, వాజసనేయసంహితాభాష్యమునను న్న “ఋష్యాదీంశ్చ పురస్కృత్య అవంత్యా ముపటోవసత్। మంత్రభాష్య మిదం చక్రే భోజే రాష్ట్రం ప్రశాసతి॥” అను శ్లోకంబువలన భోజరాజు కాలంబున మంత్రభాష్యము వ్రాసిన యువటుఁడు జీవించియున్నట్లు కనుపడుటచే భోజరాజానంతరకాలమందున్న మమ్మటున కీతఁడు సోదరుఁడగుట సంభవింపదు. కావున నువటుఁడు మమ్మటుని సోదరుఁడనుటలో భీమసేనపండితుఁడు ప్రమాదపడియుండు నని యొకానొకరు వ్రాసిరి. కాని, వజ్రటపుత్రుఁ డగునువటుఁడను నింకొకఁడు భోజరాజుకాలంబున మంత్రభాష్యము వ్రాసె” నని తెలియుచుండగాఁ నామసామ్యంబున నతఁడే మమ్మటుని తమ్ముఁడై యుండు నని భ్రమపడి భీమసేనుని వ్రాఁత తప్పనుట యుక్తముగా లేదు. అ

యనను సుప్రసిద్ధుఁ డగుమమ్మటునికాలంబు నిర్ణయింప నిది యభ్యంతరము గలిగించునది గాదు గావున నీప్రసంగము విసర్జించెదను. మఱియు నీతని కాలముంగూర్చి యనేకులైకమత్యము నొందియుండుటచే విశేషించి వ్రాయ నక్కఱలేదు.

ఇతఁడు తనకావ్యప్రకాశము దశమోల్లాసంబున నుదాత్తాలంకారంబున కుదాహరణముగా "ముక్తాః కేళివిసూత్రహారగలితాః సమ్మార్జనీభిర్హృతాః। ప్రాతః ప్రాంగణసీమ్ని మంథరచలద్బాలాంఘ్రిలాక్షారుణాః। దూరాద్దాడిమబీజశంకితధియః కర్షంతి కేళీశుకాః। యద్విద్వద్భవనేషు భోజనృపతే స్తత్త్యాగలీలాయితం॥" అని భోజరాజవర్ణన ముదాహరించుటచేఁ గ్రీ॥ ౧౦౫౧ లో నున్న యామహారాజునకుఁ దరువాతివాఁడై తనకావ్యప్రకాశమునకు సంకేతాఖ్యవ్యాఖ్య నొనరించిన క్రీ॥ శ॥ ౧౧౬౦ లోని మాణిక్యచంద్రునికంటెఁ బూర్వుఁడై సర్వవిమర్శకసమ్మతముగాఁ గ్రీ॥ ౧౦౭౦—౧౧౦౦ నడుమ నున్నవాఁడని నిశ్చితం బగుచున్నది.

ఈతని కావ్యప్రకాశంబునకు నిదర్శనవ్యాఖ్య రచించిన యానందకవి వ్రాసిన "ఏతత్పర్యంతం మమ్మటాచార్యాణాం కృతిః॥ కృత శ్రీమమ్మటాచార్యవర్యైః పరికరావధిః। ప్రబంధః పూరిత శ్శేషో విధాయాల్లటసూరిణా॥" అను పద్యము వలన నితఁడు పరికరాలంకారము వఱకు రచించె ననియు మిగిలిన కించిద్భాగంబును నల్లటపండితుఁడు పూరించెననియుఁ దెలియుచున్నది.

ఇతఁడు సర్వశాస్త్రసమర్థుఁడు. ఈతని కావ్యప్రకాశమలంకారశాస్త్రమున ననన్యసామాన్యమయినదని దీనియనేకవ్యాఖ్యాతలలో నొకఁ డగుమహేశ్వరభట్టు తెల్పిన "కావ్యప్రకాశస్య కృతా గృహే గృహే టీకా, తథాప్యేష తథైవ దుర్గమః। సుఖేన విజ్ఞాతు మిమం య ఈహ

తే। ధీర స్సపతాం విపులం విలోకతాం ॥" అను శ్లోకమే ప్రకటించుచున్నది. ఇందుండి మంగళాచరణ శ్లోకంబును గావ్యప్రయోజనబోధక పద్యంబు నుదాహరించెదను.

"నియతికృతనియమరహితాం హ్లాదైకమయీ మనన్యపరతంత్రాం।
నవరసరుచిరాం నిర్మితి మాదధతీ భారతీ కవే ర్జయతి॥"
‡ కావ్యం యశసేఽర్థకృతే వ్యవహారవిదే శివేతరక్షతయే।
సద్యః పరనిర్వృతయే కాంతాసమ్మిత తయోపదేశయుజే॥"

‡ కావ్యము, కీర్తికి ధనమునకు లోకజ్ఞానమునకు నశుభహారణమునకు నుత్తమసుఖమునకు భార్యవలె నుపదేశించుటకు వినియోగించును.

-:O:-

శంభుకవి.

శివభక్తుండగు నీబ్రాహ్మణునికృతి యగు రాజేంద్రకర్ణపూరములోని "శేష! క్లేశమశేష ముత్సృజ భజ త్వం కూర్మ! కర్మ స్వకం। స్వైరం ఖేలత సింధుసైకతలతాకుంజేషు దిక్కుంజరాః। అప్యేతాం సకులాచలాం సనగరాం సాంభోనిధిం సాపగాం। సద్వీపాంచ భువం బిభర్తి హి భుజః శ్రీహర్షపృథ్వీభుజః॥" అనువర్ణనముంబట్టి యితఁడు కాశ్మీరరాజగు శ్రీహర్షదేవుని కాలంబున నున్నవాఁడని తెలియుచున్నది. ఈరాజు క్రీ॥ ౧ ౮౮—౧౧౦౧ నడుమ నున్నవాఁడని రాజతరంగిణివలన స్పష్టపడుచున్నది. ఈ శ్రీహర్షుఁడు కాన్యకుబ్జాధిపతియే మోయని భ్రాంతిగలుగకుండ నీతనివర్ణనమందేయున్న "యత్రాగచ్ఛతి గోచరం నయనయోః కాశ్మీర మీనధ్వజః" అను పద్యభాగంబును, భోజరాజు పెత్తండ్రియగు ముంజమహీపాలుని పినప నీరాజే సర్వసుగుణసంపద

గలవాఁడని తెల్పు § “కిం తాన్తిః కిమనిర్వృతిః కిమధృతి ర్వాగ్దేవి! ముంజే గతే। కిం శూన్యాసి కిమాకులాసి కిమితి క్లాంతాసి కో௨యం క్రమః। ఏతం విద్ధి తమేవ సాస్య హి మతి స్సా విశ్రుతి స్సాద్యుతి। స్సత్యాగ స్సనయ స్సనూక్తిషు రస స్తా స్సన్మతా స్సంపదః॥” అను వర్ణనంబు నుదాహరణములు కావచ్చును. కావున మనకవి పూర్వోక్త కాలంబుననే యున్నవాఁడనుట నిశ్చయము.

ఇదికాక యీతఁడు రచించినగ్రంథ మింకొకటి కానరాదు. ఇది కేవల మీశ్రీహర్షుని సాహసౌదార్యశౌర్యాదులం దెల్పు స్తుతికావ్యముగా నున్నది. కవిత్వరీతి తెలియుట కిదివఱ కుదాహరించిన పద్యమే చాలును.

§ అమ్మా! భారతీ! ముంజుఁడు గతించెనని యధైర్యపడి విచారించెదవేల? సర్వగుణంబులచేత నీశ్రీహర్షభూపాలు నాముంజునిఁగానే భావింపుము.

-:0:-

గోవర్ధనాచార్యుఁడు

ఈతనికాలము సరిగా విర్ణయింప నాధారము లేదుగాని జయదేవుఁడు గీతగోవిందము మొదట “శృంగారోత్తరసత్ప్రమేయ వచనైరాచార్యగోవర్ధన స్పర్ధీకో௨పి నవిశ్రుతః” అని వర్ణించుటచే నతని కీతఁడు పూజ్యుఁడైన సమకాలికుఁడైయుండునని దుర్గాప్రసాదపండితులు వ్రాసియుండిరి. ఈజయదేవుఁడు వంగదేశాధిపతి యగుబల్లాలసేనుని పుత్రుఁడగులక్ష్మణసేనుని సభలో నున్నవాఁడని సనాతనగోస్వామి మతమయినట్లు కనుపడుచున్నది. ఈక్రిందిశ్లోకము లక్ష్మణసేనుని సభామందిరద్వారముమీఁది శిలపై వ్రాయఁబడియున్నట్లు తెలియుచున్నది. “గోవర్ధనశ్చ శరణో జయదేవ ఉమాపతిః। కవిరాజశ్చ రత్నాని సమి

తో లక్ష్మణస్యచ ॥" ఈలక్ష్మణసేనుఁడు క్రీ॥ శ॥ ౧౧ వ శతాబ్దంబు తుదను వంగరాజ్యము నేలినట్లు చరిత్రకర్తల యభిప్రాయము. కావున నీగోవర్ధనుఁడు ౧౦౮౦—౧౧౪౦ నడుమ నున్నవాఁడని యూహింపఁదగును

ఇతఁ డేడువందల యార్యావృత్తములు గలయార్యాసప్తశతి యనుకావ్యము రచించెను. ఇందు వాల్మీకి మొదలుగా భవభూతివఱకును గలపూర్వకవులు నుతింపఁబడిరి. ఇతఁడు వంగదేశస్థుఁడు. బ్రాహ్మణుఁడు; ఈతని తండ్రి మహాకవియుఁ గర్మపరతంత్రుఁడు నగునీలాంబరసోమయాజి; సోదరుఁడు బలభద్రుఁడు, శిష్యుఁడు, ఉదయనుఁడు. ఈ పై యంశములెల్ల నీతని కావ్యమువలననే తెలియుచున్నవి.

ఈకావ్య మొకకథను దెలుపునది గాక వివిధనాయికానాయకల క్షణంబులను వారిసఖుల లక్షణంబులను బోధించుచుఁ బరస్పరచాటుసంభాషణరూపకంబుగా నున్నది. ఇందకారాది క్షకారాంతము గలవర్ణము లాదియందుఁ గ్రమముగాఁ గలకొన్నికొన్ని పద్యములు వ్రజ్యలను నామములతో విభజింపఁబడినవి. ఈతని కవిత్వము సులభమై సరసదృష్టాంతోపమాలంకృతంబై యలరారుచున్నది. ఈక్రిందిపద్యము నాయికదృష్టివిశేషసౌందర్యముం దెల్పుచు జినసిద్ధాంతమును నిరసించుచు నెంతయు హృద్యముగా నున్నది.

"† అతిపూజిత తారేయం దృష్టి శ్శ్రుతిలంఘనక్షమా సుతను! ।
జినసిద్ధాన్తస్థితి రివ సవాసనా కం నమోహయతి ॥"

మఱియు నీక్రింది నాయికాసఖీవచన మన్యనాయికారక్తుఁ డగునాయకుని ధర్మము దెల్పుచు విగ్రహారాధనవిధిని బోధించుచున్నది.

"‡ అన్యాస్వపి గృహిణీతి ధ్యాయ న్నఖిలషిత మాప్నోతి ।
పశ్య న్పాషాణమయీః ప్రతిమా ఇవ దేవతాత్వేన ॥"

---

† ఓరమణి! శ్రుతిలంఘనసమర్థ మగునీదృష్టి జైనసిద్ధాంతస్థితివలె నెవని మోహపెట్టదు. ‡ జారుఁడు, రాతివిగ్రహములను దేవతలనిభావించు వానివలెనే పరభామలనుగూడ స్వభార్యగాఁ దలంచి యభీష్టమొందును.

ఇట్లే యీకావ్య మాద్యంతము సకలలోకధర్మములం దెలుప నాదర్శముగా నున్నది.

—:o:—

జయదేవుఁడు.

గోవర్ధనాచార్యజీవితమునఁ జదివినట్లుగా నతనికి సమకాలికుఁడై లక్ష్మణసేనుని సభలోఁ గొంతకాలమున్న యీకవిగూడ, క్రీ ౧౦౮౦---౧౧౪౦ నడుమ నున్నవాఁడనియే తెలియనగును. ఉత్కలదేశంబున జగన్నాథక్షేత్రమునకు సమీపమున నున్నకిందుబిల్వ మీతని నివాసగ్రామము. ఈతని తండ్రి భోజదేవుఁడు; తల్లి రాధాదేవి; భార్య పద్మావతి; మిత్రుఁడు పరాశరపండితుఁడు; ఉమాపతి, శరణుఁడు, ధోయీకవిరాజు ననువారు సమకాలికులు. పురాణప్రసిద్ధు లగుప్రహ్లాదనారదాదులవలెఁ బరమభక్తాగ్రగణ్యుఁ డైనయీకవి స్వదేశజనులచే నిప్పటికిని గొనియాడఁబడుచు గీతగోవిందకావ్యరూపంబున జీవించియున్నవాఁడు. ౧౫ వ శతాబ్దములోని చంద్రదత్తకవి భక్తమాల యనుగ్రంథము రచించుచు దానిలో ౩౯ వ సర్గ మొదలుగా ౪౧ వ సర్గ వఱకు నీతని యుదంతము నే చక్కఁగా వర్ణించెను. దీనింబట్టిచూడఁగా నీభక్తుఁడు స్వకాలంబునఁ గూడ సర్వజనస్తోత్రపాత్రుఁ డైనపుణ్యాత్ముఁ డైయుండు నని తోఁచుచున్నది. చిరకాలము జగన్నాథస్వామినుపాసించిన భక్తుఁడును, విరక్తుఁడును, జ్ఞానియు నైనయీమహాత్ముఁడు రాగతాళనృత్యంబులకు సరిపడునట్లుగా ఛందోబద్ధంబుగా ద్వాదశసర్గాత్మకం బగుగీతగోవిందకావ్యమును రచించెను. పదకవిత్వంబుననిట్టి కావ్యములు రచించిన సంస్కృతకవులలో నుత్తమపదవికి నర్హుఁడితఁడేయని యూహింపఁదగును.

* ఇతఁడు ప్రసన్నరాఘవకర్తకంటె నన్యుఁడు.

భక్తపదనయోగ్యం బగుదీనినుండి యొకకీర్తనముదాహరించెదను.
రామకరీ రాగ యతి తాళములచే గానము చేయఁబడును.

చందనచర్చిత నీలకళేబర పీతవసన వనమాలీ।
కేళి చలన్మణికుండల మండిత గండయుగ స్మితశాలీ। ౧
హరిరిహ ముగ్ధవధూనికరే విలాసిని విలసతి కేలిపరే ॥ధ్రువం॥ (ప॥)
పీనపయోధరభారభరేణ హరిం పరిరభ్య సరాగం।
గోపవధూ రనుగాయతి కాచిదుదంచిత పంచమరాగం ॥ ౩ ॥
కాపి విలాసవిలోల విలోచన ఖేలన జనిత మనోజం।
ధ్యాయతి ముగ్ధవధూ రధికం మధుసూదనవదనసరోజం ॥ ౪ ॥
కాపి కపోలతలే మిలితా లపితుం కిమపి శ్రుతిమూలే।
కాపి చుచుంబ నితంబవతీ దయితం పులకై రనుకూలే ॥ ౫ ॥
కేలి కలాకుతుకేనచ కాచిదముం యమునాజలకూలే।
మంజులవంజులకుంజగతం విచకర్ష కరేణ దుకూలే ॥ ౬ ॥
శ్లిష్యతి కామపి చుంబతి కామపి కామపి రమయతి రామాం।
పశ్యతి సస్మితచారుతరా మపరా మనుగచ్ఛతి వామాం ॥ ౭ ॥
శ్రీజయదేవ భణితమిద మద్భుతకేశవకేళి రహస్యం।
బృందావనవిపినే లలితం వితనోతు శుభాని యశస్యం ॥ ౮ ॥

* ఇతఁడు ప్రసన్నరాఘవకర్తకంటె నన్యుఁడు.

—:0:—

జల్హణపండితుఁడు.

ఇతఁడు కాశ్మీరదేశస్థుఁడు. క్రీ॥ ౧౨ వ శతాబ్దము మధ్యభాగం బున నున్న శ్రీకంఠచరితకర్త యగుమంఖకవిచే నుతింపఁబడినవాఁడ గుట

చేఁ క్రీ॥ ౧౧౨౦—౧౧౫౦ నడుమ నున్నవాఁడని తెలియుచున్నది. ఇతఁడు సోమపాలవిలాస మనునొక మహాకావ్యమును రచించినట్లు కింవదంతి గలదు. ఈసోమపాలుఁడు కాశ్మీరప్రాంతమందలి రాజపురికిఁ బ్రభువుగా నున్నవాఁడని రాజతరంగిణి చెప్పుచున్నది.

ఇతఁడు రచించిన ముగ్ధోపదేశము మాత్రము కావ్యమాలలో ముద్రితమై యున్నది. ఇందలి విషయము దీనినామమే తెల్పుచున్నది. ఈ కావ్యము చాలవఱకు వారకాంతల దుశ్చరిత్రమును బోధించుచుఁ గాముకుల జారవృత్తిరోగమును మాన్పునట్టి సిద్ధౌషధముగా నున్నది. ఇందుండి యొకపద్యము—

‡ “ఆజీవః కపటానురాగకలయా దోషో న దుశ్శీలతా ।
వైధవ్యంచ నబాధతే సహసతో స్వాభావనా వ్యాత్యయాత్ ।
యత్కించిత్కరణే పర స్వహరణే వ్రీడా న పీడాకరీ ।
నోవా రాజభయం చ హీ బత సుఖం జీవంతి వారస్త్రియః॥”

‡ దొంగప్రేమచే సంపాదనము. దుస్స్వభావము తప్పుగాదు. వైధవ్యము బాధించదు. ఏమిచేయుటకును సిగ్గులేదు. రాజభయము లేదు. ఛీ ఛీ, వారాంగనలు సుఖముగా జీవింతురఁట.

—:O:—

కృష్ణమిశ్రుఁడు.

ఈమహాత్ముఁడు రచించిన ప్రబోధచంద్రోదయ మను నాటకములనాటకము శృంగారాది నవరసయుతంబయ్యుఁ బ్రధానశాంతరసంబై సకలనాట్యధర్మానుగుణంబై యధ్యాత్మవిద్యావిషయంబై జీవన్ముక్తి బోధపర్యవసాయియై పండితలోకంబలంకరించుచున్నదనుట సర్వవిదిత

మే. అఖిలవిద్యాపారంగతుఁడును సంపూర్ణవిరాగియు నగునీతఁడు సన్య
సించి బ్రహ్మానందమనుభవించుచు శిష్యులకధ్యాత్మవిద్య బోధించుచుండ
వారిలో నైహికవిషయలోలుఁ డగునొక ఛాత్రుఁడు శృంగారరసకావ్య
ముల నెల్లెడఁ జదువుచు నాత్మవిద్యాపరాఙ్ముఖుఁడైయుండె ననియు నంత
నీపరివ్రాజకుఁడు వాని నెట్లయిన బ్రహ్మవిద్యాసంపన్నునిఁ జేయవలె నని
యభిలషించి యఖిల రసభరితం బగునీనాటకమును రచించి వానినిఁ జ
దివింపఁజేసి సన్మార్గమునకుఁ ద్రిప్పె ననియు నీనాటకోత్పత్తినిఁగూర్చి
యొక కింవదంతి గలదు.

ప్రస్తావనంబట్టి యీ కృష్ణమిశ్రుఁడు తనశిష్యుఁ డగుగోపాలభూ
పాలునకానందసంధాయకముగా నీనాటకమును రచించి యిచ్చినట్లును,
ఈ గోపాలరాజు తన ప్రియస్నేహితుఁడును జంద్రవంశపురాజు నగుకీర్తి
వర్మను రాజ్యాభిషిక్తునిఁజేయు సమయంబునఁ జిత్తవిశ్రాంతికై దీనినభి
నయింపఁజేసినట్లును గనుపడుచున్నది.

ఈగోపాలుఁడు నీకీర్తివర్మయు నేకాలంబున నేరాజధానుల న
లంకరించియుండిరో తెలియఁదగిన యాధారంబులు లేమిచే నీతని కాల
ము సంశయాస్పదంబుగా నున్నది. కాని, * పెకర్ంద్రు హూణవిను
ర్శకు లీతఁడు క్రీ॥ ౧౧౦౦ ప్రాంతమున నుండె నని నిర్ణయించిరి. దీనికిఁ
దథ్యముగా వాచస్పతి మొదలుగా క్షేమేంద్రమునివఱకును గలయాలం
కారికు లెవ్వరు నీయుత్తమనాటకములోని శ్లోకముల నుదాహరింపకపో
వుట గూడ సంభవించినది. కావునఁ దప్పక వారికర్వాచీనుఁడు గాఁదగిన
యీతఁడు ౧౧ వ శతకము చివరనో ౧౨ వ శతకము మొదటనో యుం
డు ననియూహింపవచ్చును.

* ఇంపీరియల్ గెజటీరు

ఈనాటకవిషయంబును దీనినామమే తెల్పుచున్నది. అవాఙ్మనసగోచరం బగుబ్రహ్మపదార్థమును వాఙ్మనస్సగ్రాహ్యంబుగా నొనరించు నీరూపకము చదువరులను వివేకరాజ్యపదవి నొందించి సచ్చిదానందరసమగ్నులం గావించుచున్నది

ఇందు మనఃవివేకములు కథానాయకులు; ప్రబోధోదయము విషయము. ఇందు బౌద్ధకాపాలికాది మతఖండనము, కామక్రోధాది నిరసనము శమదమాది షట్కసంపత్తియుఁ జక్కఁగా నుపన్యసింపఁబడినవి. ఇందలి కొన్నివచన మిప్పటి వేదాంతోపన్యాసకుల యనుభవము నెంతయుఁ బ్రకటించుచున్నది.

§ "ప్రభవతి మనసి వివేకో విదుషామపి శాస్త్రసంభవస్తావత్ ।
నిపతంతి దృష్టివిశిఖా యావన్నేందీవరాక్షీణాం ॥"

ఈక్రింది శ్రద్ధావచనము సర్వమతసారం బగునద్వితీయబ్రహ్మజ్ఞానమును బోధించుచున్నది.

† "జ్యోతి శ్శాంత మనంత మద్వయ మజం తత్తద్గుణోన్మీలనా ।
ద్బ్రహ్మేత్యచ్యుత ఇత్యుమాపతిరితి ప్రస్తూయతేఽనేకధా ।
తైస్తై రేవ సదాగమై శ్శ్రుతిముఖై ర్నానాపథప్రస్థితై ।
ర్గమ్యోఽసౌ జగదీశ్వరో జలనిధి ర్వారాం ప్రవాహైరివ ॥" అం

ఇంకొక్క ప్రబోధోదయవచనంబు నుదాహరించెదను.

---

§ విద్వాంసుల మనస్సులోఁగూడ, యువతుల దృష్టిబాణము పడునంతవఱకు శాస్త్రజనితమైన వివేకము నిలుచును. ఆపైని నిలువదని తాత్పర్యము.

† అద్వితీయమైన జ్యోతిస్సొక్కటియే బ్రహ్మము, విష్ణువు, శివుఁడు నని పెక్కువిధములుగాఁ జెప్పఁబడుచున్నది. కాని, వేదశాస్త్రబోధితము లగునానామార్గముల బయలువెడలినవారికి, సర్వనదులకు సముద్రము వలెనే యాయనంతతేజోరూపుఁ డగునీశ్వరుఁడొకఁడే పొందఁదగినవాఁడు.

‡ "కిం వాప్తం కిముపోహితం కిముదితం కిం వా సముత్సారితం ।
స్యూతం కింను విలాయితం ను కిమిదం కించిన్నవా కించన ।
యస్మిన్నభ్యుదితే వితర్కపదవీం నైవం సమారోహతి । ఽఅం
త్రైలోక్యం సహజప్రకాశదలితం సోఽహం ప్రబోధోదయః॥"

‡ తా॥ జ్ఞానోదయమైనపిదపఁ బరిబూర్ణబ్రహ్మాకారవృత్తిచే బాధితంబైన యీజగత్తు పుట్టినదా నశించినదా? ఉన్నదా పోయినదా? అనువిచారమే కలుగదు. అనఁగా జ్ఞానిని, ఈనశ్వ్య మగుసంసారమేమియు బాధింపదని భావము.

-:0:-

కల్హణపండితుఁడు.

ఇతఁడు కాశ్మీరదేశస్థుఁ డగుబ్రాహ్మణుఁడు; శివభక్తుఁడు; సంస్కృతభాషాపారంగతుఁడు. అల్పసంఖ్యాకు లగుపూర్వచరిత్రకర్తలలో నుత్తముఁ డగునీకవి కాశ్మీరరాజులచరిత్రను రాజతరంగిణి యనుపేర రచించి నవీనచరిత్రకారులకు మార్గదర్శి యయ్యెను. ఇతఁడు సుసలభూపాలుని కుమారుఁ డగుజయసింహభూవరునికాలమున నున్నవాఁడని రాజతరంగిణి * కడపటిశ్లోకమువలనఁ దెలియుచున్నది. గ్రంథముఖంబుననున్న "లౌకికేఽబ్దే చతుర్వింశే శకకాలస్య సాంప్రతం । సప్తత్యాభ్యధికం యాతం సహస్రం పరివత్సరాః॥" (శాలి॥ శ॥ ౧౦౭౦) అనుశ్లోకమువలననే మనకవి క్రీ॥ శ॥ ౧౧౪౮ లో నున్నట్లు స్పష్టపడుచున్నది. మఱియు క్షేమేంద్రుని ‡ రాజావళి నీతఁడు స్మరించుటగూడ నాతనికంటెఁ బరుఁ డగునీతని పైకాలము స్థిరపఱుప నిదర్శన మగుచున్నది.

* సుతస్సుసలభూభర్తు స్సంప్రత్యప్రతిమక్షమః ।
నందయన్ మేదినీ మాస్తే జయసింహో మహీపతిః ॥

‡ అంశోఽపి నాస్తి నిర్దోషః క్షేమేంద్రస్య నృపావళౌ ।

ఈతని గ్రంథ మెనిమిది తరంగములు గలది. ఇది చరిత్రజ్ఞానమునకేగాక భాషాజ్ఞానంబునకుఁగూడ ననుకూలముగా నున్నది. ఇది పేరునకుఁ గాశ్మీరరాజచరిత మేయైన నితరదేశరాజులను గవులను దెలుపుచు నేయున్నది. తనకుఁబూర్వము సువ్రతుఁడు, హేలరాజు, పద్మమిహిరుఁడు క్షేమేంద్రుఁడు, నీలముని మొదలుగా ననేకులు రాజచరిత్రలు వ్రాసినను వానిలోఁ గొన్ని జీర్ణించిపోవుటచేతను గొన్ని దుష్టంబులగుటచేతను గొన్ని యనేకస్ఖాలిత్యములు గలిగియుండుటచేతను, బూర్వరాజదత్తశాసనాదుల ననుసరించి సవరించి సుబోధకంబుగా దీని రచించితి నని యితఁడు చేసినప్రతిజ్ఞంబట్టి కాలనిర్ణయాదుల నితనిగ్రంథము ప్రమాణమగునని యెల్లవిమర్శకు లంగీకరించియుండిరి. ఈతని పిదప జోనరాజపండితుఁడు, జయసింహుఁడు మొదలుగా జైనోల్లాబదీనరాజపర్యంతము ద్వితీయరాజతరంగిణిని, ఆతనిశిష్యుఁడు శ్రీవరపండితుఁడు, ఫతిహాశాహరాజువఱకు మూఁడవరాజతరంగిణిని, పిదపఁ బ్రాజ్యభట్టుఁడు, ఫాతిశాహి అక్బరు బల్లాలదీనునివఱకును నాల్గవరాజతరంగిణిని క్రమముగా రచించిరి.

ఈకవి చంద్రుఁ డీకావ్యంబున నొనరించిన కవికర్మస్తవ మెంతయు శ్లాఘ్యముగా నున్నది. దానినిందుఁ దెలిఁగించి వ్రాసెదను. “ దేనిచేఁ దనకును బరునకుఁగూడఁ గీర్తిశరీరము సంప్రాప్తంబగునో యట్టియమృతరసము చిలుకు సుకవిగుణంబే వంద్యంబగును. రమ్యనిర్మాణసమర్థులగు కవిబ్రహ్మలుగాక యతిక్రమించినకాలమును దృష్టిగోచరంబు గావింపనింక నెవ్వఁడు సమర్థుఁడు గలఁడు? దేనియనుగ్రహంబు లేక యభయప్రదముగాఁ జతురబ్ధిపరీతమహీతలంబును బోషించిన చక్రవర్తులుగూడ స్మరణకు రాఁజాలరో యట్టికవికృత్యమునకు సమస్కరించెదను. ఓయన్నా! సత్కవికృత్యమా! నీయనుగ్రహంబు లేనికారణంబున సకలైశ్వర్యంబుల ననుభవించినవారేయైన ననేకపూర్వరాజులు పుట్టినట్లే లోకమునకుఁ దె

లియయ్యుండఁగఁబోయిరి. నిన్నేమని నుతింతును? నీవు లేనిచో జగమంత
యు నంధప్రాయం బగును. దీనికనుగుణంబుగనే యీ మయూరకవి యనే
క రాజులతోఁ గూడ యశశ్శరీరంబున జీవించి లోకోపకర్తయగుచున్నాఁడు

——:O:——

శ్రీహర్షకవి.

చింతామణిమంత్రోపాసకుఁ డగునీకవి మామల్లదేవీ శ్రీహీరుల
కుఁ బుత్రుఁ డనియుఁ గాన్యకుబ్జేశ్వరునివలన గౌరవింపఁబడినవాఁ డని
యు నితని నైషధకావ్యాంత † శ్లోకములవలననే తెలియుచున్నది. ఈ
తని నాదరించినరాజు జయచంద్రాపరనామకుఁ డగుజయంతచంద్రుఁ
డైనట్లు పండితశివరామశాస్త్రిగారిచే నైషధపీఠికలో వ్రాయఁబడిన
‡ రాజశేఖరసూరి కృతప్రబంధకోశాది దృష్టాంతములవలన నీక్రిందివిధ
ముగా స్థిరపడుచున్నది.

“ కాన్యకుబ్జపరిపాలకుఁడయి వారణాసిలో నివసించియున్న గో
విందచంద్రుఁ డనురాజునకు విజయచంద్రుఁ డనుపుత్రుఁడు గలఁడు. అతఁ
డు జయంతచంద్రు డనుతనకుమారునకు రాజ్యమిచ్చి యోగమార్గంబు
నఁ బరలోకమునొందెను. మేఘచంద్రుఁ డనుతనయుఁడు గలయీ జయ
చంద్రుఁ డేడువందలయామడ పరిమితిగల భూభాగమును బాలించుచుం

---

† శ్రీహర్షం కవిరాజరాజిముకుటాలంకారహీరస్సుతం ।
శ్రీహీరస్సుషువే జితేంద్రియచయం మామల్లదేవీచ యం ॥
తాంబూలద్వయమాసనంచ లభతే యః కాన్యకుబ్జేశ్వరా ।
యస్సాక్షాత్కురుతే సమాధిషు పరం బ్రహ్మప్రమోదార్ణవం ॥ ౨౨వ సర్గ

‡ ఇతఁడు క్రీ॥ ౧౩౪౮ లోనివాఁడు.

డెను. ఇతని సభలో ననేకపండితులు గలరు. వారిలో శ్రీహీరుఁ డను వాఁడొకఁడు. ఇతనికి శ్రీహర్షుఁ డనుకొడుకు గలఁడు. శ్రీహీరుఁడొక నాఁడు శాస్త్రివాదమున నుదయనుఁ డనుపండితునివలన నోడి నాఁటినుండియు నాతనిపై వైరమూనియుండి తుదకుఁ బ్రాణావసానసమయమునఁ గుమారునిఁ బిలిచి “ కుమారా! నీవు సుపుత్రుఁడవే యయితివేని నాశత్రువును రాజసభలో జయింపఁగలవు ” అనిచెప్పి కాలధర్మము నొందెను. పిదప శ్రీహర్షుఁడు బాల్యంబుననే విదేశములకేగి సకలశాస్త్రములఁబఠించి దివ్యకవితాధోరణి గలిగి సభాజయంబు గలుగ సద్గురూపదేశంబున గంగాతీరంబునఁ జింతామణిమంత్రము నొకసంవత్సరము జపించి మంత్రసిద్ధికలవాఁడై ఖండనఖండఖాద్యాది గ్రంథములు గొన్నిరచించి కాశీపురములో నున్నజయచంద్రుని సభకేగి తనతండ్రి విరోధిని జయించి యాతనివలనను రాజువలనను మెప్పువడసెను. మఱియు రాజాజ్ఞచే నైషధకావ్యము రచించి కాశ్మీరమునకుఁబోయి యచటి పండితులకు వినిపించి యందలి సరస్వతీదేవి పీఠంబున నాకావ్యముంచి యాదేవివలన సత్కావ్యమనిపించుకొని యెట్టకేల కప్పటికాశ్మీరరాజగుమాధవదేవుని సత్కారము లందికొని మరలఁ గాశికివచ్చెను ” అని యింకనేదో యొకపెద్దకథ శ్రీహర్షజయంతచంద్రులనుగూర్చి కలదు.

ఈజయంతచంద్రుఁడు క్రీ॥ శ॥ ౧౧౮౭ లో నున్నట్లాతని యీ క్రింది * దానశాసనసంగ్రహంబే నిదర్శనమగుచున్నది. “ ......మహారాజాధిరాజపరమేశ్వర నిజభుజోపార్జిత కాన్యకుబ్జాధిపత్య శ్రీచంద్రదేవ పాదానుధ్యాత పరమభట్టారక ... శ్రీమదనపాలదేవపాదానుధ్యాత... శ్రీగోవిందచంద్రదేవపాదానుధ్యాత...శ్రీమజ్జయచంద్రో విజయీ... యుధోపరి లిఖితగ్రామ స్వగిరిగహననిధానకి, త్రిచత్వారింశదధికద్వాదశ

* ఇండియన్ ఆంటిక్వెరీ ౧౫-౧౧ ప్రాచీనలేఖనముల ౨౬

శతసంవత్సరే, ఆషాఢే మాసి శుక్లపక్షే సప్తమ్యాం తిథౌ రవిదినే (సంవత్ ౧౨౪౩ క్రీ॥ ౧౧౮౭) అద్యేహ శ్రీమద్వారాణస్యాం గంగాయాం స్నాత్వా, ఉమాధిపతిశశకలశేఖరం సమభ్యర్చ్య ... భారద్వాజగోత్రాయ ఠోడరాఉత శ్రీఅణంగాయ చంద్రార్కం యావచ్ఛాసనీకృత్య ప్రదత్త ఇతి మత్వా ... సమస్తదాయదాజ్ఞా విధేయీభూయ దాస్యథఇతి ...
యానీహ దత్తాని పురా నరేంద్రైర్దానాని ధర్మార్థయశస్కరాణి।
నిర్మాల్య వాంతప్రతిమాని తాని కోనామ సాధుః పున రాదదీత ॥"

మఱియుఁ బ్రాచీనలేఖమాలలోని ౨౨ వ లేఖలో జయచంద్రయౌవరాజ్యదానపత్రే సంవత్ ౧౨౨౫ (అనఁగాఁ క్రీ॥ ౧౧౬౮) అని యున్నది. కాన్యకుబ్జరాజులలోఁ జివరివాఁ డగునీజయచంద్రునే క్రీ ౧౧౯౫ లో యవనులు రాజ్యమునుండి తొలఁగించిరని చరిత్రలవలనఁ దెలియుచున్నది. కావున నీపైయాధారములంబట్టి క్రీ॥ ౧౧౬౮—౧౧౯౫ నడుమఁ గాన్యకుబ్జంబు నేలిన జయచంద్రభూపాలునకు మనకవి సమకాలికుఁ డైయుండు ననిధ్రువమగుచున్నది. కావుననే యీశ్రీహర్షుఁడు తనప్రభుపుతండ్రి యగువిజయచంద్రుని ప్రశస్తిని వర్ణించుచు విజయప్రశస్తి యనుగ్రంథము రచించినట్లు నైషధపంచమసర్గసమాప్తిశ్లోకమువలనఁ గనుపడుచున్నది. ఈతని యీకాలనిర్ణయంబునుగూర్చి ‡డాక్టరుబహాలరు సమ్మతించినట్లుకూడఁ గనుపడుచున్నది. దీనిపై నితఁడింతకంటెఁ బూర్వుఁ డనికొందఱు వాదోపవాదములు జరిగించినట్లు తెలియుచున్నదిగాని దుర్బలంబు లగువాని నెల్ల ఖండించిన పండితశివరామశాస్త్రిగారిమతమే యాధునికసిద్ధాంతమయినట్లుండుటచే గ్రంథవిస్తరభీతివలన నావాదముల నిందు వ్రాయఁబూనలేదు. ఇదియుంగాక, వామనుఁడు

‡ చూ॥ రాయల్ ఏషియాటిక్ సొసైటీవారి ప్రబోధనగ్రంథము PP ౨౭౮—౨౮౭

మొదలుగా మమ్మటభట్టువఱకును గల ప్రసిద్ధాలంకారికులలో నొక్కఁడైన నతని పద్యమొక్కఁడైన నుదాహరింపకపోవుటయే యాతఁడింతకంటెఁ బ్రాచీనుఁడు కాఁడనుటకు గొప్పనిదర్శనముగాఁ గలదు.

ఇతఁడు గౌడదేశీయబ్రాహ్మణుఁడు కావుననే గౌడకులప్రశస్తి కావ్యము రచించె ననికొందఱియభిప్రాయము. నిరుపమాన విద్వత్కవి సార్వభౌముఁ డగునీమహాకవి, స్థైర్యవిచారప్రకరణము, శ్రీవిజయప్రశస్తి, ఛందఃప్రశస్తి, గౌడోర్వీశకులప్రశస్తి, ఖండనఖండఖాద్యము, అర్ణవవర్ణనము, శివశక్తిసిద్ధి, నవసాహసాంకచరితచంపువు, ననుమహాకావ్యములను రచించిన ట్లీతనినైషధీయచరిత ప్రతిసర్గాంతశ్లోకములవలనఁ దెలియుచున్నది. కాని, యివియన్నియు లోకమున నంతప్రసిద్ధిగాంచినవిగా లేవు. ఈతని కృతులలో నెల్లనుత్తమమై విద్వదౌషధమని పేరుగాంచినది నైషధీయచరితము. ఇది యిరువదిరెండుసర్గల మహాకావ్యము. ఇందు మహాభారతప్రసిద్ధమై జగమెల్ల నెఱిఁగిన నలదమయంతులచరిత్ర వర్ణింపఁబడినది. దీనిని శ్రీనాథుం డనునాంధ్రకవి శృంగారనైషధమను పేర మిక్కిలి చక్కఁగా నాంధ్రీకరించెను. దీనిశైలి కఠినమైనదేయైనను సరసభావగర్భితమై విచిత్రవర్ణనకల్పనలచే పండితులహృదయంబు నలంకరించుచున్నది. ఇందుఁ బరస్పరసౌందర్యాదిగుణముల వినిన నలదమయంతులకు రాజహంస యధికానురాగంబు గలిగించుట, నలానురక్త యగుదమయంతీ విరహము, దమయంతీస్వయంవరప్రకటనము, ఇంద్రాదులతో నారదుని సంభాషణము, దిక్పాలురు నలునిఁ బ్రార్థించుట, యతఁడు వారిదౌత్యము నంగీకరించుట, దమయంతీ సర్వాంగవర్ణనము, నలుని దౌత్యము, దమయంతి యాతనిఁ దనమనోరంజకునిఁగా నెఱుంగుట, దమయంతీస్వయంవరము, వాగ్దేవి స్వయంవరమునకు వచ్చిన రాజులను వర్ణించి చూపుట, నలరూపధారు లగునింద్రాదుల నెఱింగించుట, దమయంతి న

లుని వరించుట, పౌరస్త్రీలు నలుని వర్ణించుట, నలదమయంతుల వివాహము, వారి వైషయికసుఖవర్ణనము, నలుని రాజ్యపద్ధతి, యాతని కర్మతత్వము, దశావతారవర్ణనము, రామనామమాహాత్మ్యము, దంపతులసౌఖ్యము, ననుభాగంబులు ప్రధానముగా వర్ణింపఁబడినవి.

శృంగారము ప్రధానరసముగాఁ గలయీకావ్యంబున సందర్భానుసారంబుగ నంథందెల్లరసములు ప్రదర్శింపఁబడినవి మఱియు ౧౭ వ సర్గలో నైయాయిక మీమాంసక పౌరాణిక స్మృతిప్రామాణికాది సర్వమతఖండనం బొనరించి తన సర్వవేదశాస్త్రమతవిద్యాప్రావీణ్యముం బ్రకటించెను. కావ్యరచనను బట్టి యితఁడు సకలశాస్త్రములను జదివినవాఁడని తోఁచుచున్నది గాని పదియవసర్గచివరిశ్లోకమునుబట్టి తర్కశాస్త్రమున నధికశ్రమచేసినవాఁడని కనుపడుచున్నది. అయిన నీతఁడు రామభక్తుఁడైన యద్వైతమతస్థుఁ డనియిరువదియొకటవసర్గయే తెల్పుచున్నది కలినాశనం బగునీకావ్యమునుండి శృంగారరసంబునకు రెండుపద్యము లుదాహరించెదను.

§ "అధరం కిల బిబనామకం ఫల మస్మాదితి భవ్యమన్వయం।
లభతేఽధరబింబ మిత్యదః పద మాస్యా రదనచ్ఛదం దధత్॥"

† "శిరీషకోశాదపి కోమలాయా వేధావిధాయాంగ మశేషమస్యాః।
ప్రాప్తప్రకర్షస్సుకుమారసర్గే సమాపయద్వాచి మృదుత్వముద్రాం॥"

---

§ దమయంతి క్రిఁబెదవినిబట్టి యధరబింబము (దొండపండువంటి పెదవి) అనుపదము, బింబఫలమీపెదవికంటెఁ దక్కువదిగావున నిది యధరబింబమయినదను మంచియన్వయమును బొందుచున్నది. అనఁగా నామెపెదవి దొండపండును మించియున్నదని భావము.

† బ్రహ్మ, దిరిసెనపువ్వుమొగ్గకంటె మిక్కిలి మృదువయిన దమయంతి సర్వావయవములను జేసి సుకుమారసృష్టియందు ఘనతనుజెంది, వాక్కునందు మృదుత్వముద్రను రచించి సమాప్తిచేసెనఁట. వాణిమిగుల మృదువైనదని తాత్పర్యము.

వేదాంతాచార్య శ్రీవేంకటనాథకవి.

ఇతఁడు ద్రవిడదేశస్థుఁ డగుశ్రీవైష్ణవుఁడు. ఈకవి ౧౩ వ శతాబ్దము త్తరభాగంబున నున్నవాఁ డనిజయపురవాసు లగుద్రవిడనరసింహాచార్యులు తమకుఁ దెలిపినట్లుగా దుర్గాప్రసాదపండితులు వ్రాసియున్నారు గ్రంథాంతగద్యమునుబట్టి కవితార్కికసింహుఁడు, సర్వతంత్రస్వతంత్రుఁడు ననియితనికి బిరుదనామములు న్నట్లు కనుపడుచున్నది.

ఇతఁడు, అధికారసంగ్రహము, తత్త్వముక్తాకలాపము, న్యాయసిద్ధాంజనము, పాదుకాసహస్రము, రహస్యత్రయసారము, సుభాషితనీవి, సంకల్పసూర్యోదయము, యాదవాభ్యుదయము, నను పెక్కుగ్రంథముల రచించిన విద్వత్కవి. వీనిలోఁ జిన్నదైనను సుభాషితనీవి భర్తృహరినీతిశతకమును బోలి రమ్యముగా నున్నది. ఇందుండి యొకటిరెండుపద్యము లుదాహరించెదను.

“ దష్టసారంగయూథోఽపి దంష్ట్రీనఖరవానపి ;
భూభృత్కటకసంస్థోఽపి సారమేయో నసింహతి ॥ ”
“ అపి సంతాపశమనా శ్శుద్ధా స్సురభిశీతలాః ।
భుజంగసంగాజ్జాయంతే భీషణా శ్చందనద్రుమాః ॥ ”

సంకల్పసూర్యోదయము కృష్ణమిశ్రుని ప్రబోధచంద్రోదయమువలె ద్వైతమతమును బోధించునట్లుగా విశిష్టాద్వైతమతమును దెల్పుచున్నది.

———:0:———

విద్యానాథకవి.

ఇతఁడు బ్రాహ్మణుఁడు; కాకతీయరా జగుప్రతాపరుద్రదేవున కంకితముగాఁ బ్రతాపరుద్రయశోభూషణం బను పేర నలంకారశాస్త్ర

గ్రంథమును రచించిన సాహిత్యచక్రవర్తి. రుద్రమదేవీగణపతిరాజులకుదౌహిత్రుఁడైనయీప్రతాపరుద్రుఁడోరుగల్లురాజధానిగా నాంధ్రదేశమును క్రీ॥ శ॥ ౧౨౯౬—౧౩౨౩ వఱకును రాజ్యముచేసినట్లు దేశచరిత్రలు వాకొనుచున్నవి. కావున నాతనియాస్థానములోనివాఁ డగుటనీకవికాలముకూడ జగద్విదితమైయె యున్నది. ఈకవి నిజచరితమేమియుఁ దెలియదుగాని యితఁ డీగ్రంథము వ్రాసి రాజును జూడవచ్చునప్పటి కతఁడు ఢిల్లీశ్వరునిచేఁ జెఱఁగొనఁబడెననియుఁ బిదప నాకస్మికముగ నతనినిజూడసంభవించినపు డేవో మాటలసందర్భంబున నతఁడే తనరాజనియెఱుఁగక ప్రతిపద్యమును నతనినే తగుల వేసిత ననియు నట్లును బిదప రాజువిముక్తుఁడైవచ్చి యీకవిని గౌరవించినట్లును నొకకింవదంతి గలదు.

ఇతనిగ్రంథమునకుఁ బ్రతాపరుద్రీయ మనునామాంతరము గలదు ఇందుఁ గావ్యనాటక రసాలంకార లక్షణంబులు సోదాహరణముగా విశదీకరింపఁబడినవి. ఇందుఁ గవి, దండి భామహోద్భట రుద్రభట్ట భోజ మమ్మటాది ప్రాచీనాలంకారికుల సబహుమానముగాఁ బేర్కొనెను. అర్వాచీనాలంకారగ్రంథములలో నిదియే యిపుడు లోకమున మిక్కిలి యుపయోగకరముగా నున్నదనుటకంటె దీనివిశేషము వేఱుఁగా దెలుపనక్కఱలేదు.

—:0:—

విశ్వనాథకవిరాజు.

ప్రాగ్వంగదేశీయుఁ డును, చంద్రశేఖరమహాకవికిఁ బుత్రుఁడు నగునీబ్రాహ్మణుఁడు క్రీ॥ ౧౪ వ శతాబ్దములో నున్నవాఁ డని * చాల మంది యాశయము. ౧౨ వ శతాబ్దములోనివాఁ డైనజయదేవుని గీత

* చూ॥ బొంబాయి గీతగోవిందపీఠిక.

గోవిందములోని "ఉన్మీలన్మధుగంధలుబ్ధ" ఇత్యాదిపద్యము సాహిత్య దర్పణము ౧౦ వ పరిచ్ఛేదములో నుదాహరింపఁబడుటచే నంతకుఁ బరుఁ దుకాఁదగిన యీతని కాలము పైయభిప్రాయంబునకే తగియుండు నని తోఁచుచున్నది. ఇతఁడు సాహిత్యదర్పణ మనుగొప్ప యలంకారగ్రంథ మను రచించెను. ఇందుదాహరింపఁబడిన శ్లోకములనుబట్టి, యితఁడు రాఘవవిలాసము, చంద్రకలానాటిక మొదలుగాఁ గొన్నిగ్రంథములు ర చించినట్లు కనుపడుచున్నది గాని వాని ప్రచార మెంతయును గానరాదు. ఇతఁ డీగ్రంథమునఁ గాళిదాసాది పూర్వమహాకవుల శ్లోకంబుల నా యాసందర్భంబుల నుదాహరించుచుఁ దనపద్యంబులనుగూడఁ బెక్కుచో ట్ల నుపయోగించెను. సర్వాలంకారికగ్రంథములలో నుత్తమప్రమాణం బగునీతని కావ్యము సాహిత్యజిజ్ఞాసువుల కత్యంతోపయోగకరముగా నున్నది. ఈతని కవిత్వము పేశలమై మనోహరముగా నుండును. కవి, తనరాఘవవిలాసమునుండి కరుణరసమున కుదాహరించిన యీపద్యము చూడుఁడు.

† "విపినే క్వ జటానిబంధనం తవ చేదం క్వ మనోహరం వపుః ।
అనయో ర్ఘటనావిధేస్స్ఫుటం నను ఖడ్గేన శిరీషకర్తనం ॥"

చంద్రకలానాటికలోని యీక్రింది స్త్రీవర్ణన మెంత మనోహర ముగా నున్నది?

‡ "తారుణ్యస్య విలాస స్సమధికలావణ్యసంపదో హాసః ।
ధరణితలస్యాభరణం యువజనమనసో వశీకరణం ॥"

---

† రామా! నీమనోహరమైన దేహ మెక్కడ? అడవిలో జటలు ధరించియుం డుట యెక్కడ? దైవమీరెంటినిఁ గూర్చుట కత్తితో శిరీషపుష్పమును గోయుటయే.

‡ ఈకాంత, యౌవనముయొక్క విలాసము, లావణ్యముయొక్క హాసము భూమికాభరణము, యువజనుల చిత్తవశీకరణముగా నున్నది.

—:0:—

నారాయణకవి

ఈతని నివాసాదులంగూర్చి సరియయినప్రమాణము లేవియుఁ గానరావు గాని, పి. పేటర్సనుపండితుఁడు* వ్రాసినదానినిబట్టి యితఁడు, జయార్జునదేవుఁడు నేపాలదేశమును బాలించుకాలమున నేపాలశకము ౪౯౩ లో ననఁగాఁ క్రీ॥ శ॥ ౧౩౭౩ లో హితోపదేశము రచించినట్లు కనుపడుచున్నది. మఱియు మేక్డొనలుపండితుఁడు హితోపదేశము ౧౪ వ శతకము మొదటఁ బుట్టియుండు ననియు, ఇంపీరియల్ గేజటీరు వారు ౧౦—౧౪ నడుమఁ బుట్టియుండు ననియుఁ దెలందిరిగాని యిందు మేక్డొనలుపండితుని యభిప్రాయంబుగూడఁ బైపేటర్సు నుద్దేశయంబునకుఁ గొంచెమెచ్చుతక్కువగా సరిపోవుటచే హితోపదేశము క్రీ॥ ౧౪ వ శతాబ్దంబు పరభాగంబునఁ బుట్టియుండు ననివిశ్వసింతము. దీనిచివర నున్న “ శ్రీమాన్ధవళచంద్రో౽సౌ జీయాన్మాండలికో రిపూన్ । యేనాయం సంగ్రహో యత్నా ల్లేఖయిత్వా ప్రచారితః ॥ ” అను శ్లోకంబునుబట్టి ధవళచంద్రరాజీకావ్యమును వ్రాయించి లోకంబునఁ బ్రకటింపఁజేసినట్లు కనుపడుచున్నది గాని యీతఁ డెవు దేదేశమును బాలించెనో తెలియదు.

ఈకవి బ్రాహ్మణుఁడు. అద్వైతమతస్థుఁడు. “ కథాఛలేన బాలానాం నీతి స్తదిహ కథ్యతే । మిత్రలాభ స్సుహృద్భేదో విగ్రహ స్సంధి రేవచ । పంచతంత్రా త్తథాన్యస్మా ద్గ్రంథాదాకృష్య లిఖ్యతే ॥ ” అను శ్లోకములవలన నితఁడు విష్ణుశర్మ పంచతంత్రమునే యాధారముగాఁ

* బొంబాయిప్రతి హితోపదేశపీఠిక.

జేసికొని సందర్భానుసారంబుగ నితరుల శ్లోకంబుల నందంఁదు సమకూర్చుచు బాలురకుంగూడ సుబోధకం బగునట్లుగా చక్కని శైలిని నాలుగుప్రకరణంబులతో నీతికథాసంగ్రహ మగు హితోపదేశమును రచించె నని తెలియుచున్నది.

సంస్కృతాక్షరములు నేర్చినవారెల్ల నెఱింగిన దీనింగూర్చి యితరం బేమియు వ్రాయనక్కఱలేదు. గ్రంథాదినితఁడు వ్రాసిన రెండు పద్యములనిం దుదాహరించెదను.

" అజరామరవ త్ప్రాజ్ఞో విద్యా మర్థంచ సాధయేత్ ।
గృహీతఇవ కేశేషు మృత్యునా ధర్మమాచరేత్ ॥ "
" విద్యా దదాతి వినయం వినయా ద్యాతి పాత్రతాం ।
పాత్రత్వా ద్ధనమాప్నోతి ధనా ద్ధర్మం తత స్సుఖం ॥ "

——:0:——

జయదేవుఁడు.

ఇతఁడు వంగదేశీయుఁడగు బ్రాహ్మణుఁడు; కౌండిన్యగోత్రుఁడు సుమిత్రా మహాదేవులకుఁ బుత్రుఁడు. ఈతనికాలము సరిగాఁ దెలియదు గాని వామనుఁడు మొదలుగా విశ్వనాథకవిరాజువఱకును గలయాలంకారికులలో నొకఁడును నీతని శ్లోకము లుదాహరింపకపోవుటచూడఁగా ౧౪ వ శతాబ్దములోని విశ్వనాథకవిరాజుకంటె నితఁడు పూర్వుఁడై ౧౨ వ శతకము మొదట నుండియుండు ననికొందఱూహించిరి.

ఇతఁడు మిక్కిలి కవిత్వప్రియుఁడయినట్లీతని శ్లోకమే చెప్పుచున్నది.

‡ నబ్రహ్మవిద్యా నచ రాజ్యలక్ష్మీ స్తథాయథేయం కవితా కవీనాం ।
లోకోత్తరే పుంసి నివేశ్యమానా పుత్రీవ హర్షం హృదయే కరోతి ।

ఇతఁడు ప్రసన్నరాఘవనాటకము, చంద్రాలోకము, రతిమంజరి యను గ్రంథములు రచించెను. వాల్మీకిరామాయణకథాశ్రయం బగునీత నినాటకమన్నివిధముల మురారి యనర్ఘరాఘవమును బోలియుండుటచే నీతనికిఁ బిల్లమురారి యనియాంధ్రదేశమున నొకవాడుక గలదు. ఈనా టకకవిత్వము యుక్తియుక్తసంభాషణంబున సభారంజకంబుగా నుండును నాల్గవయంకములోని యీక్రిందిపాత్రల యెత్తిపొడుపుమాటల లెంతవిన సొంపుగా నున్నవో చూడుఁడు.

జామదగ్న్యుఁడు—రామా! యెవనికౌఁగిటిలోఁ జిక్కుకొనిన కుమార స్వామి తనతలలకుఁ దగినట్లు భుజములను నిర్మించినాఁడుకాఁడ ని కోపముతో శివునిచేతిలోనున్న బ్రహ్మశిరస్సును జూచెనో యాపరశురాము నెఱుఁగవా?

రాముఁడు—ఓబ్రాహ్మణా! మీతో మాకు యుద్ధవార్తయైనను సంఘ టింపదు. మీరుబలవంతులు మేము బలహీనులము.

లక్ష్మ—సత్యమే. రాజుల కొకక్క గుణము (అంపఱతాడు) గలిగినశరాస నము బలము. బ్రాహ్మణులకో తొమ్మిదిగుణములు (పోఁగులు) గ లిగిన యజ్ఞోపవీతము బలము.

జామ—ఓరీ! ఇది మీతప్పుగాదు క్షత్త్రివంశమున దయతలఁచుట నా కుఠారము తప్పు.

రామ—క్షీరకంఠుఁడు వానితోనేమి?

జామ—వీఁడు క్షీరకంఠుఁడు గాఁడు. విషకంఠుఁడు.

లక్ష్మ—విషకంఠశిష్యా!

జామ—ఓరీ దుర్మార్గా! అక్షరసామ్యంబున నాకు నీవు గురువవగుదు వా? భూమిని రాజరక్తధారచే నీరేణుకనుజేసిన నాకుఠారమె ఱుఁగవు

ఒత్రు—క్షౌను నీగొడ్డలి భూమిని నీరేణుకను (పరశురాముని తల్లి రేణుక) జేసెనుగాదా?

రామ—మాతల్లిగొడవ యెత్తెనే

శతానందుఁడు—మునీ! శమము మఱచితివా?

రామ—ఓరీ! నీకు శమగుణము నింద్రుఁడు నేర్పెనా? గౌతముఁడు నేర్పెనా? అని యిప్విధంబుగాఁ బాత్రసంభాషణంబు రుచికరము గానుండును.

రాముని విప్రలంభావస్థను దెల్పునొక పద్య ముదాహరించెదను.

" సౌమిత్రే! నను సేవ్యతాం తరుతలం చండాంశు రుజ్జృంభతే।
చండాంశో ర్నిశి కా కథా రఘుపతే చంద్రోఽయ మున్మీలతి।
వత్సైతద్విదితం కథంను భవతా ధత్తే కురంగం యతః।
క్వాసి ప్రేయసి హా కురంగనయనే చంద్రాననే జానకి! ॥"

సర్వాలంకారములకు లక్ష్యలక్షణరూపంబులగు సులభశ్లోకములతో నున్న యీతని చంద్రాలోక మలంకారశాస్త్ర మభ్యసించువారికి మహోపకారకముగా నున్నది. ఇందలి శ్లోకంబులనే గ్రహించి వివరించి శ్రీమదప్పయదీక్షితులు కువలయానందమును రచించిరి.

ప్రతీపాలంకారోదాహరణము.

" ప్రతీప ముపమాన స్యోపమేయత్వ ప్రకల్పనం।
త్వల్లోచనసమం పద్మం త్వద్వక్త్రసదృశో విధుః ॥"

మూఁడవది యగురతిమంజరి కేవలము శృంగారకావ్యము. ఇందు నాయికానాయక లక్షణాదులు వర్ణింపఁబడినవి.

—:o:—

రామచంద్రకవి.

ఇతఁడు బ్రాహ్మణుఁడు. అయోధ్యాపురవాసి. ఈతని తండ్రి లక్ష్మణభట్టు. ఈకవి శృంగారవైరాగ్యంబులకు సమానార్థకంబుగా ౧౨౫ శ్లోకములతో రసికరంజన మనుద్వ్యర్థికావ్యము రచించి స్వయముగా వ్యాఖ్యానము రచించెను. ఈగ్రంథంబున వ్రాసిన ప్రతిజ్ఞాపద్యంబుననే యీయంశము స్పష్టమగుచున్నది.

" ఏకశ్లోకకృతౌ పురస్స్ఫురితయా సత్తత్త్వగోష్ఠ్యా సమం ।
సాధూనాం సదసి స్ఫుటాం విటకథాం కోవాచ్యవృత్త్యానయేత్
ఇత్యాకర్ణ్య జనశ్రుతిం వితనుతే శ్రీరామచంద్రః కవిః ।
శ్లోకానాం సహపంచవింశతిశతం శృంగారవైరాగ్యయోః ॥ "

కావ్యాంతమునను న్న " శృంగారవైరాగ్యశతం సపంచ । వింశత్యయోధ్యానగరే వ్యధత్త । అబ్దే వియద్వారణబాణచంద్రే । శ్రీరామచంద్రోఽనుచ తస్య టీకాం ॥ " అను పద్యంబుననే ౧౫౮౦ విక్రమార్కశకమనఁగా క్రీ॥ శ॥ ౧౫౨౪ లో నితఁడీకావ్యమును రచించెనని తెలియుచున్నది.

ఇది శ్లేషకావ్యమైనను సుగమంబై మృదులసరసంబై యలరారుచున్నది. ఇందుండి యొక్కపద్య ముదాహరించెదను.

" విద్యాధనాభిజన కామమదేషు పుంసా ।
దుర్వారఏష చరము స్తదహం బ్రవీమి ।
రామాత్మకం జగదిదం హృది భావయంతః ।
కందర్పమేక మవలంబితు ముత్సహేరన్ ॥ "

ఈకావ్యము శృంగారవిషయంబునఁ గొన్నిచోట్ల నీతిబాహ్యముగా నున్నను భక్తివిషయంబున ననుకూలముగానే యున్నది.

కవికర్ణపూరకవి.

ఈకవి స్మార్తబ్రాహ్మణుఁడు. ఈతని కావ్యాద్యంతపద్యములంబట్టి యితఁడు శా॥ శ॥ ౧౪౯౪ లోఁ జైతన్యచంద్రోదయము రచించినట్లును, కపిలేశ్వరదేవునకుఁ బౌత్రుండును, బురుషోత్తమదేవునకుఁ బుత్రుండును నీలగిరిప్రభువును నగుగజపతిప్రతాపరుద్రదేవుని యానతిచే శా॥శ॥ ౧౫౦౧ లోఁ జైతన్యచంద్రోదయము రచించినట్లును గనుపడుటచే నితఁడు క్రీ॥ ౧౫౨౦——౧౫౮౦ నడుమ జీవించియున్నట్లు తెలియుచున్నది.

ఈతని యీరెండుకావ్యములుగూడ గౌరాంగుఁడు లేక చైతన్యుఁడను పేర శా॥ శ॥ ౧౪౦౭ లో భూమిపై నవతరించిన భగవంతునిచరితము నతని ధర్మాచరణమును, సదుపదేశమును దెల్పుచు ముముక్షువులకు మార్గదర్శకములుగా మృదుమధురశైలి నలరారుచున్నవి. వీనిలో రెండవది యనుపదియంకముల నాటకము (ప్రకరణము). సర్వవిధములఁ బ్రబోధచంద్రోదయమును బోలియున్నదనుటకంటె దానియుత్తమత్వమును వేఱుగా వ్రాయనక్కఱలేదు. శైలిదెలుపుట కిందుండి యొకటిరెండుదాహరించెదను.

విరాగము—“ నశౌచం నో సత్యం నచ శమదమౌ నాపి నియమో।
న శాంతి ర్నక్షాంతి శ్శివశివ చ మైత్రీ నచ దయా।
అహో మే నిర్వ్యాజప్రణయిసుహృదో೭మీకలిజనైః
కిమున్మీలీభూతా విదధతి కి ముజ్ఞాతవసతిం ॥ ”

“ షట్కర్మణి కేవలం కృతధియ స్సూత్రైక చిహ్నద్విజా।
స్సంజ్ఞామాత్రవిశేషితా భుజభుజో వైశ్యాస్తు బౌద్ధాఇవ।
శూద్రాః పండితమానినో గురుతయా ధర్మోపదేశోత్సుకాః।
వర్ణానాం గతి రీదృగేవ కలినా హో హంత సంపాదితా ॥ ”

అద్వైతము—“ ధర్మార్థకామేషు పరైవ కృత్స్నా ।
లిప్సా న. మోక్షస్య చ కర్హిచిన్నః ।
ఏభి స్సమస్తై స్తవ దేవలోకై ।
ర్లోకాంతరేఽ ప్యస్తు సదైవవాసః ॥ ”

-:0:-

రుద్రకవి.

న్యాయవాచస్పతిబిరుదాంకితుఁ డగునీతఁడు స్మార్తుఁడు; జయపురనివాసుఁడు; విద్యావిలాససుధీమణికిఁ బుత్రుఁడు; జయపుర (బొంబాయిరాజధానిలోనిది) రాజ్యరమానాథుఁ డగుమానసింహమహీపాలునికుమారుఁ డగుభావసింహమహీపతి యాశ్రితుఁడు.

* ఈపైయంశము లీతని కావ్యమువలననే తెలియుచున్నవి.

ఈభావసింహమహారాజిప్పటిజయపురమహారాజునకుఁ బదునాలవపూర్వపురుషుఁ డనియు నితనితండ్రి యగుమానసింహరాజు ఢిల్లీఫాదుషా యగునక్బరుచక్రవర్తికి సమకాలికుఁ డనియుఁ బ్రస్తుతజయపురరాజాస్థానపండితు లగుదుర్గాప్రసాదపండితులు వ్రాసియున్నారు.

కావున నీకవి క్రీ॥ ౧౫౭౦—౧౬౨౦ నడుమ నున్నవాఁడనుట నిర్వివాదము.

ఇతఁడు తనపోషకునిపేరనే భావవిలాసంబన నన్యాపదేశముగా నీతిదాయకముగా నొకచిన్నపద్యకావ్యమును రచించెను. ఇంక నీతని

---

* అన్యాపదేశవినివేశ విదగ్ధబుద్ధి । శ్రీభావసింహనరసింహనియోగయోగాత్ ॥ విద్యావిలాసపుత్రస్య న్యాయవాచస్పతే రియం ॥ సద్గుణానాం సముద్రేణ రుద్రేణ గ్రథితా గుణైః । కంఠస్థా శ్లోకమాలేయం కేషాం నకురుతే శ్రియం ॥

గ్రంథములు గలవని తెలియుచున్నదిగాని యవినాకు లభింపలేదు. ఈతని కవిత్వశైలి మిక్కిలిసరసముగా నుండును. ఇందుండి రెండుదాహరించెదను

"సంపాదితా స్సపది దగ్ధురదీర్ఘ వాదా।
యత్రోత్కలీలాకలరుతాని నిరాకృతాని।
నిష్ప్రత మంబు లవణం నతు దేవనద్యాం।
పర్జన్య! తేన భవతా నకృతో వివేకః॥"

"ఆరోపిత శ్శిరసి య స్స్వయమీశ్వరేణ।
సిక్త స్సదైవ సురశైవలినీజలేన।
నక్షామతాం తదపి ముంచతి సోఽయమిందు।
రేత ద్వ్యనక్తి మరతిక్రమమేవ దైవం॥"

——:o:——

అప్పయదీక్షితులు.

ఈశ్వరుఁడు కలియుగములో మొదట శంకరాచార్యావతారమెత్తి మరల నప్పయదీక్షితులై పుట్టె నని మతవేత్తలయభిప్రాయము. ఈ మహాత్ముని చరిత మొకరిద్దఱు సంస్కృతాంధ్రములం దు వ్రాసియుండుటచేఁ గవిప్రశంసాపరముగా నిందు సంగ్రహించి వ్రాయుచున్నాను.

కాంచీమండలములోని "అడెపోల" మనుగ్రామమీతనినివాసము ఇతఁడు భారద్వాజగోత్రుఁడు; ఈతని పితామహుఁడు ఆచార్యసర్వతోముఖమహావ్రతయాజి; తండ్రి విశ్వజిద్యాజిరంగరాజమఖి. ఈవిషయమీతని మధ్వతంత్రముఖమర్దనము చివరి § శ్లోకములవలనఁ దెలియుచున్నది

§ విద్వద్గురో ర్విహితవిశ్వజిదధ్వరస్య। శ్రీసర్వతోముఖమహావ్రతయాజిసూనోః। శ్రీరంగరాజమఖిన శ్శ్రితచంద్రమౌళే। ర స్త్య ప్పదీక్షిత ఇతి ప్రథిత స్త

ఇతఁడు పండ్రెండు సంవత్సరములకే వేదము స్వాంతముగాఁ జదివి పిదప యెల్లశాస్త్రములయందుఁ గృతపరిశ్రముఁడై యద్వైతశాస్త్రనిధియై తత్కాలమందలి వైష్ణవుల యౌద్ధత్యంబు సహింపక వీరశైవమతస్థాపకుఁడై శివభక్తుఁడై శైవమతపరముగా ననేకగ్రంథంబు లొనరించి యనేకవైష్ణవుల ధిక్కరించి యనేకదేశంబులఁదిరిగి యనేకరాజులసభల సన్మానంబువడసి కావేరీనదీతీరంబున ననేకక్రతువులు సలిపి వేత్తయై ముముక్షువై కాశికిఁబోవుచుఁ దనభక్తుల నిర్బంధంబునఁ జిదంబరములోఁ గొంత కాలముండి యందే డెబ్బదిసంవత్సరముల వయస్సున శరీరము పరిత్యజించె నని యీతని జీవనచరితసంగ్రహము తెలియుచున్నది.

ఈమహాకవి క్రీ॥ ౧౫౮౫—౧౬౧౪ నడుమఁ జంద్రగిరిరాజధానిగాఁ గర్ణాటదేశము నేలినవాఁడును, కృష్ణదేవరాయల కుటుంబములోనివాఁడును నగు ‡ వేంకటపతిరాయల యాస్థానంబున నున్నట్లీతనికువలయానందాంతిమశ్లోకంబునఁ దెలియుటచేతను నతనిగురు వగుతిరుమల తాతాచార్యుని శాస్త్రవాదంబున నోడించి యాతనివలన సన్మానంబు నొందినవాఁ డని లోకప్రసిద్ధముగా నుండుటచేతను, ఇతని సోదరునిపౌత్రుఁ డగునీలకంఠదీక్షితులు క్రీ॥ ౧౬౩౭ లో నీలకంఠచంపువు రచించినట్లా † కావ్యాద్యపద్యంబుననే తెలియుచుండుటచేతను, క్రీ॥ ౧౫౫౦—

న్యాజః ॥ సోఽయం మితపదమకరో న్మతహితార్థం మధ్వతంత్రముఖభంగం । ప్రీత్యై పురామరాతే శ్శ్రీకామాక్షీసమేతస్య ॥ శ్రీమద్భారద్వాజకులజలధి కౌస్తుభ శ్రీమదద్వైతాచార్య విశ్వజిద్యాజి శ్రీరంగరాజాధ్వరి వరసూనో రప్పయదీక్షితస్య కృతిస్సమాప్తా ॥

‡ అముం కువలయానంద మకరో దప్పదీక్షితః ।
నియోగా ద్వేంకటపతే ర్నిరుపాధికృపానిధేః ॥

† అష్టత్రింశదుపస్కృత సప్తశతాధిక చతుస్సహస్రేషు (౪౭౩౮) కలివర్షేషు గతేషు గ్రథితః కిల నీలకంఠవిజయో ఽయం.

౧౬౨౦ నడుమ జీవించియున్నవాఁడని స్పష్టమగుచున్నది. ఈతనిసామర్థ్యమాహాత్మ్యములనుగూర్చి యనేకకథలు లోకములోఁ గలవుగాని వానితత్త్వమును లోకమే యెఱుంగునని యుంచ వ్రాయఁబూనలేదు. ఎట్లయిన నీతఁడు వైష్ణవమతస్థులతోఁ బెద్దవిరోధము పెట్టుకొని పెక్కుసార్లు వారిని జయించినవాఁడనుట స్పష్టము.

ఇతఁడు, శివకర్ణామృతము, శివతత్త్వవివేకము, శివాదిత్యమణిదీపిక, శైవాద్వైతనిర్ణయము, శివార్చనచంద్రిక, వీరశైవము, ఆత్మార్పణస్తుతి, ఉపక్రమపరాక్రమము, చతుర్మతసారసంగ్రహము, చంద్రకలాస్తుతినామసంగ్రహమాల, బ్రహ్మతర్కస్తవము, భక్తిశతకము, వరదరాజస్తవము, వాదనక్షత్రమాలిక, రత్నత్రయపరీక్ష, విధిరసాయనసుఖోపజీవిని, వృత్తివార్తికము, భారతతాత్పర్యసంగ్రహము, రామాయణసారస్తవము, హరివంశసారచరితము, శబ్దప్రకాశము, మధ్వతంత్రముఖమర్దనము, కువలయానందము, దశకుమారచరితసంక్షేపము, శారీరకన్యాయరక్షామణి, సిద్ధాంతలేశసంగ్రహము, రసికజనరంజని, (కువలయానందటీక), చిత్రమీమాంస, వైరాగ్యశతకము మొదలుగా నూఱుగ్రంథములు రచించినట్లు తెలియుచున్నది. ఇందుఁ గొన్నియముద్రితములై యున్నవి. మఱికొన్ని నామమాత్రావశిష్టంబులై యున్నవి. అలంకారగ్రంథము లగుకువలాయానంద, చిత్రమీమాంసలుమాత్రము లోకప్రఖ్యాతిం గాంచియున్నవి. "నగృహీతం శ్రుతిహృదయం నచ నగృహీతం పరిష్లవం హృదయం। ఇచ్ఛామిచ ధామ పరం గచ్ఛామితు విశ్వనాథపురీం॥" అనుశ్లోకమును బట్టి యీతఁడు కాశికిఁబోవఁదలఁచినకాలమున వైరాగ్యశతకము నిర్మించినట్లు కనుపడుచున్నది. ఇది వేదాంతసారంబై యెల్లవిధముల భర్తృహరివైరాగ్యశతకమును స్మరింపఁజేయుచున్నది. ఇతఁడు వెంకటపతిరా

యలయానతిచే జయదేవకవి చంద్రాలోకములోని శ్లోకములనే తఱచుగా గ్రహించి వివరించి సర్వాలంకారలక్ష్యలక్షణంబులతోఁ గువలయానందము రచించి దానికి స్వయముగా రసికజనరంజని యనువ్యాఖ్య రచించినట్లు తెలియుచున్నది. కాని యావ్యాఖ్య యిపుడెందును గానరాదు. రామచంద్రసూరిపుత్రుఁడగు వైద్యనాథపండితుని యలంకారచంద్రికతోఁగూడిన యీకువలయానందము సార్థకముగా నలంకారంబులకు సత్ప్రమాణముగా లోకోపకారము గావించుచున్నది. మొదటఁ బద్యకావ్యములుగా రచించిన మధ్వతంత్రముఖమర్దన శివకర్ణామృతములకు స్వయముగా నితఁడే వ్యాఖ్యానములు రచించెను. ఏకారణంబుననో సమాప్తముగాని యలంకారగ్రంథ మగునీతని చిత్రమీమాంసపై నితనికి వార్ధకదశలో సమకాలికుఁడగు పండితరాజ జగన్నాథకవి ఖండనము చేసెను ఈచిత్రమీమాంస నప్పయదీక్షితులు వ్రాయుచున్నకాలములోనే పండితరాయలుఁడు దీనిపై ఖండనము ప్రారంభించెననియు నందుచే దీనిసమాప్తి గావింపకయే దీక్షితులు విడిచినట్లును లోకప్రవాదము గలదు. కువలయానందము రూపకప్రకరణములోనున్న "చిత్రమీమాంసాయాం ద్రష్టవ్యం" అనువాక్యమునుబట్టి కువలయానందముకంటె దీనినే పూర్వము రచించినట్లు కనుపడుచున్నది. అందుచేఁ బైలోకప్రవాదము సత్యమేయైయుండవలెననియు, లేదా! దానిపరభాగము పండితరాయలకు సంభవింపకుండవలెననియుఁ, గాదా? దీనిచివరిభాగ మాతనిఖండనముతోఁగూడ నశించియుండు ననియుఁ దోఁచుచున్నది. ఎట్లయినను వీరిరువురు కొంచెము కాలము సమకాలికులై యుండి రనుట సత్యమని నమ్మఁదగినది.

దీక్షితుల కవిత్వము మిగులహృదయరంజకముగా సుగమముగా నుండును. శైలి తెలుపుట కొకపద్య ముదాహరించెదను.

* "ప్రాదేశమాత్ర ముదరం పరిపూరయితుం కియానయం యత్నః।
చులకే నాంభః పాతుం ఖనితవ్యః కిం తటాకోఽపి॥"

* ఈచిన్నపొట్టపోసికొనుట కెంతయత్నము గావలయును? పుడిసిటితో నీరుత్రాగుటకుఁ జెఱువు త్రవ్వవలయునా?

—:0:—

పండితరాజ జగన్నాథకవి.

గోదావరీమండలమునం దమలాపురమునకు దగ్గఱగానున్న ముంగండగ్రామ మీతని జన్మభూమి ఇతఁడు వేగినాటి యాంధ్రబ్రాహ్మణుఁడు. వీరియింటిపేరు, ఉపద్రష్టవారని చెప్పుదురు. ఇప్పటికిని వారివంశస్థులు కొందఱాగ్రామమునఁ గలరు. ‡ ఈతని తండ్రి పేరుభట్టు; తల్లి లక్ష్మీదేవి. అత్యద్భుతం బగునీతనిచరిత మొకటిరెండు విధములుగా లోకమున వ్యవహరింపఁబడుచున్నదిగాని ప్రధానవిషయంబున నేకీభవించునవి కొంచెమెచ్చుతక్కువగా సరిపడుచుండుటచే వానికి సామరస్యము మాత్రము గల్పించుకొని సత్యము గ్రహింపవలసియున్నది. ఇతఁడు తురుష్కస్త్రీని బెండ్లియాడె ననుట సత్యమే కాని దానిఁగూర్చి యొకకింవదంతి లోకమున నిట్లు గలదు.

"జగన్నాథపండితుఁడు చిన్నతనముననే † తండ్రియొద్దఁ దర్క వ్యాకరణాలంకారశాస్త్రములఁ జదివి సాహిత్యకళయం దధికసమర్థుఁడై యిరువదియైదుసంవత్సరముల ప్రాయముననే ధనార్జనంబునకై దేశాంతర

‡ ...ంగాన్వయ మంగలాలయమహాలక్ష్మీదయాలాలితః।
శ్రీమత్పేరమభట్టసూను రనిశం విద్వల్లలాటంతపః॥

† పాషాణాదపి పీయూషం స్యందతే యస్య లీలయా।
తం వందే పేరుభట్టాఖ్యం లక్ష్మీకాంతం మహాగురుం॥

జిగమిషంబూని కర్ణాటజయపురరాజాదుల యాస్థానంబుల కేగియందలి పండితులజయించి యందుఁగొందఱివలన సమ్మానంబులు వడసి యాకాలంబున ననఁగాఁ క్రీ॥ శ॥ ౧౫౫౬—౧౬౦౫ నడుమ రాజ్యము చేయుచున్న ఢిల్లీపాదుషా యగునక్బరుచక్రవర్తి సంస్కృతవిద్యాభిమాని యని విని యాతని సందర్శింప నేగెనఁట. అట్లేగి చక్రవర్తిదర్శనము కాంక్షించునతనికి దైవికముగా నెవరోయిరువురు తురుష్కులు వాగ్వాదపడుచుండ వినుటయు నందులకై యక్బరునొద్దకు సాక్ష్యమీయనేగుటయు సంభవించెనఁట. అప్పటికి ఫార్సీ భాషయేమియు రానియీ పండితుఁడావాదవిషయమంతయుఁ దానువిన్నట్లుగాఁ జక్రవర్తియొద్దఁ జెప్పఁగా నతఁడీతని బుద్ధివైశద్యమున కానందించి యేకసంథాగ్రాహిత్వమును బరీక్షింప మహమ్మదీయ వేదములోని కొంతభాగము చదువఁగా నీపండితుఁడు దానిని మరలఁ జదివెనఁట. అంత నక్బరు మిక్కిలిసంతసించి యతనిఁదన యాస్థానంబున నుంచుకొనెనఁట. ఇట్లుండ నక్బరుచక్రవర్తికి రాజస్త్రీయందుఁబుట్టిన లవంగి యనుకన్య తండ్రియానతిచేఁ బానీయపూరితంబైనబంగారుకలశము శిరస్సుమీఁదఁబెట్టుకొని వచ్చుచుండఁగా నక్బరు దీనిరాకను వర్ణింపు మని మనకవిని గోరెనఁట. అంత నతఁడు—

> "ఇయం సుస్తనీ మస్తకన్యస్తకుంభా।
> కుసుంభారుణం చారుచేలం దధానా।
> సమస్తస్య లోకస్య చేతః ప్రవృత్తిం।
> గృహీత్వా ఘటే స్థాప్య యాతీవ భాతి॥"

అనివర్ణింపఁగాఁ జక్రవర్తి నీకేమిగావలయు ననియడుగుటయు నతఁడు

> ‡ "నయాచే గజాళిం నవా వాజిరాజిం।
> నవిత్తేషు చిత్తం మదీయం కదాచిత్।
> ఇయం సుస్తనీ మస్తకన్యస్తహస్తా।
> లవంగీ కురంగీ దృగంగీ కరోతు॥"

‡ నాకు గజతురగాదులక్కఱలేదు. ఈలవంగియే కావలయును.

యువతీ నవనీత కోమలాంగీ శయనీయే యది నీయతే కదాచిత్ ।
అవనీతలమేవ సాధు మన్యే న వనీ మాఘవనీ వినోదహేతుః ॥

అని చెప్పెనఁట. అంత నాఁడి తప్పనియా ప్రభువు నీవు నాతోఁ గూడి భుజించినయెడల దీనినిచ్చి పెండ్లిగావించెద నని చెప్పి యందుల కంగీకరించిన యాపండితున కదివఱకే జగన్నాథకవియందు మోహము గలిగినలవంగిక నిచ్చి పెండ్లి గావించె నఁట. ఈవిషయంబున ననకవి పెండ్లియాడిన లవంగి యక్బరుపుత్రిక యగునా కాదా యనియు నీతని యసఫవిలాసజగదాభరణాది కావ్యములంబట్టి యీఁ డక్బరుచక్రవర్తిపౌత్రుఁ డగుశహాజహానుచక్రవర్తిని, అతనికుమారుఁ డగుదారాశాహప్రభువును నాశ్రయించినట్లు కనుపడుటచే నితఁ డక్బరుకాలంబున నుండుట యెట్లుసంభవించు ననియుఁ గొందఱు సంశయించుచుండిరి. కాని, యిందు మొదటిసందేహము సందేహమేకాని ముందు తెలుపఁబోవునట్లుగా నీతని జీవచరిత్రను, ఈతని గ్రంథరచనను, ఈతని సమకాలికపండితులకాలమునుబట్టి చూడఁగా నెనుబదిసంవత్సరములకుఁ బైగాజీవించి పరిపూర్ణాయుర్దాయ మనుభవించిన యితఁ డక్బరుసంస్థానంబునఁగూడ నాతని రాజ్యావసానకాలంబున నుండియుండు ననుటమాత్రము సత్యమైనట్లుతోఁచుచున్నది. ఇంతలకు ముందుగా నీతని జీవితకాలమును నాకుఁ దెలిసినట్లుగా స్థూలదృష్టితోఁ బరిగణించి వ్రాసెదను. ఇందేమయినఁ గొంచెమెచ్చుతక్కువలున్నను నితని సర్వకావ్యంబుల నందరుమఁ గనుపడుచున్నశ్లోకంబులంగనియు, నీతనిసమకాలికు లగునప్పయదీక్షితావులతో నితనికి సంబంధించినకథలు వినియు, నితఁడు చిరకాలము జీవించినవాఁ డనికర్ణపరంపరాయత్తమై వచ్చుచున్నవార్త నెఱిఁగినవారి కిది వి[illegible]యము కాకపోదు.

∗ కోమలాంగి యగులవంగి నాపడకఁ జేరనేని నందనంబుకంటె భూతలమే

జగన్నాథపండితుఁడు క్రీ॥ శ॥ ౧౫౯౦ ప్రాంతమున జన్మించి యిరువదియైదేండ్లప్రాయమునందే దేశాటనము వెడలి కర్ణాటజయపురాదిరాజుల సందర్శించి ౧౬౨౦ సంవత్సరప్రాంతమున ఢిల్లీకిఁ జేరి ౧౬౦౫ వఱకు నక్బరునొద్దనుండి యప్పుడే యొక తురుష్కస్త్రీని బరిణయం బైయది మొదలుగా ౧౬౨౭ వఱకు జహాంగీరు రాజ్యకాలంబున నందేయుండి సంస్కృతవిద్యాభిమానముగల యాతనికుమారుఁడగు శహాజహానుతో మైత్రిసలుపుచుఁ బిదప నాతని రాజ్యకాలమున విశేషగౌరవముం జెందుచు నపుడే యాతని పెద్దకుమారుఁడు పండితమిత్రుఁడు నగు దారాశాహాతో మైత్రియొనరించి యాతని యశోవర్ణనంబునే జగదాభరణకావ్యముగా నొనరించి ౧౬౫౮ ప్రాంతమునఁ దనప్రభువులు నశించిన వెనుక నిరాలంబుఁడై పశ్చాత్తప్తుఁడై వృద్ధుఁడై విరక్తుఁడై కాశికిఁ జేరి గంగాలహరి రచించి గంగాప్రార్థనంబు గావించి లవంగితోఁగూడ శరీరము పరిత్యజించె నని తెలియుచున్నది. ఇందులకు క్రీ॥ ౧౫౮౬—౧౬౧౪ నడుమఁ జంద్రగిరి, రాజధానిగాఁ గర్ణాటరాజ్య మేలిన వేంకటపతిరాయల యాస్థానంబున నధికగౌరవము నొందిన శ్రీమదప్పయదీక్షితులతో శాస్త్రవాద మొనరింప నితఁడు పెక్కుసారు లుద్యమించినట్లును, ఇతఁడు జాతిభ్రష్టుఁ డయ్యె నను కారణంబున దీక్షితు లీతనిఁ జూడ నిష్టము లేనివారై కన్పడకుండినట్లును బిదప నీతఁ డాతని నుద్దేశించియే భామినీవిలాసములో "దిగంతే శ్రూయంతే" యనుపద్యము చెప్పినట్లును దెలియు కథ గూడ నిదర్శనము కాఁగలదు. మఱియు నీతఁడు స్వకాలమందలి పండితులతోఁ బోర్హాట్టము గలవాఁడైనట్లు తెలియుకథమాత్రము సత్యమే. ప మనఁగాని అవసానకాలమందలి యుక్త్యాసంబగుటచేతనో మఱెందుచేతనో యసూయపూర్ణమగుదీక్షితులచిత్రమీమాంసపై నంతవఱకే ఖండన మొనరించెను. భట్టోజీదీక్షితుల మనోరమపై మనోరమాకుచమర్దన మను

ఖండనము రచించెను. ఇట్లే తత్కాలమందలి ప్రతిగ్రంథకారకృతుల నీతఁడు ఖండించె నని పాడుక గలదు. కావున నప్పయదీక్షితులకు సమకాలికుఁడగు నీకవి యక్బరుకాలమునందుండె ననితలంచుట యాశ్చర్యము గాదు. ఇదియుంగాక యితఁడు రాజపండిత నిందాపరముగా నన్యాపదేశముగా వ్రాసిన భామినీవిలాసము చూడఁగా నకాలమందుఁ దన్ను ననామ్కనము చేయని కర్ణాటాదిరాజులను వారియాస్థానపండితులను నిందించినట్లును "ఢిల్లీవల్లభపాణిపల్లవతలే నీతం నవీనం వయః" అని యిందేకనుపడుటచే నవయౌవనము నక్బరుకాలంబునఁ గడపినట్లును, ఇదియాతని ప్రథమప్రయత్నమైనట్లును దోఁచుచున్నది ఒకవేళ నప్పయదీక్షితులు గతించిన వెనుకనే యాతని చిత్రమీమాంస నీతఁడు ఖండించియుండు నని యూహింపఁదగినను లోకములోని వారిపరస్పరకథలనుబట్టియును నీతని జీవితకాలమునుగూర్చిన కథలనుబట్టియు దీక్షితులయవసానకాలంబున నితఁడాతనికి సమకాలికుఁడై యుండునని కనుపడుటచే నక్బరు రాజ్యావసానకాలమున నితఁడు ఢిల్లీకిఁ జేరెననుట యసంగతము గాదు. ఏదియెట్లయిన నితఁడు చిరకాలము జీవించినవాఁడనుటయు శహజహాను దారాశాహప్రభువులఁ జిరకాలమాశ్రయించినవాఁడనుటయు నిర్వివాదాంశంబులు. ఇతఁడు జాతిభ్రష్టుఁడయ్యును మతముమాత్రము విడువక శివకేశవస్తుతులు చేయుచు నద్వైతజ్ఞానియై మరణమునకుఁ గాశినిజేరి ముక్తుఁడైనట్లీగంగాలహరీపద్యమే తెల్పుచున్నది.

ఈమహాకవి, భామినీవిలాసము, చిత్రమీమాంసాఖండనము, మనోరమాకుచమర్దనము, యమునావర్ణనచంపువు, అసఫవిలాసము, జగదాభరణము, రసగంగాధరము, ప్రాణాభరణము, సుధాలహరి, పీయూషలహరి, కరుణాలహరి, లక్ష్మీలహరి, అమృతలహరి, గంగాలహరి యనుపదునాల్గుగ్రంథములు రచించినట్లిప్పటికిఁ దెలియుచున్నది. ఇందైదవది "అ

నఫఖానునవాబుచరితముం దెల్పు నొకయాఖ్యాయిక. దీనిచివర † గద్యముంబట్టి శహాజహానుచక్రవర్తి యీతనికి "పండితరాజ" బిరుదమిచ్చినట్లు కనుపడుచున్నది. ఆజవదానిలోఁ గొంచెముగా శహాజహానువర్ణనంబును విశేషించి దారాశాహా యశోవర్ణనంబును గలవు. ఈతని కృతులలో నెల్ల నిరుపమానమైనది రసగంగాధరము. ఇది యైదాననములనెడు ప్రకరణములుగల గొప్ప యలంకారగ్రంథము. ఇందు ముందుగా, ననేకాలంకారికసమ్మతమైన "అదోషౌ సగుణౌ సాలంకారౌ శబ్దార్థౌ కావ్య" మ్మనులక్షణంబునకు భిన్నముగా "రమణీయార్థప్రతిపాదకశ్శబ్దః కావ్య" మ్మని కావ్యలక్షణ మొనరించెను. ఇట్లే యీతని గ్రంథమామూలాగ్రముగాఁ బ్రాచీనమతముల ఖండించుచు మిక్కిలి ప్రౌఢముగా నున్నది. ఇందుదాహరింపఁబడిన శ్లోకములన్నియు నితఁడే స్వయముగా రచించినవి. ఈతని ప్రాణాభరణము ‡ కామరూపదేశాధీశుఁ డగు ప్రాణనారాయణమహీవరుని స్తవముగా నున్నది. ఇందుఁ బ్రతిపద్య మొక్కొక్కయలంకారమునకు లక్ష్యముగా నున్నది. ఇఁక నీతని చిన్నకావ్యము లగు సుధాలహర్యాను లాఱును సూర్య కేశవ లక్ష్మీ గంగాది స్తవరూపములై యీతని * పశ్చాత్తాపమును, చిత్తనైర్మల్యమును, దైవభక్తిని, బోధించుచున్నవి. కవితామృతనిధి యగు నీతని కావ్యములనుండి యెన్నియుదాహరింపఁగలను. అయిన నొకటి రెండు—

† ... కవిభిరుపాస్యమానేన ... మూర్తిమతేవ నవాబాసఫఖానమనఃప్రసాదేన మాథురకులసముద్రేందు నారాయణసూనుకుందేనాధిష్ఠితేన సార్వభౌమ శ్రీశాహజహాఁసుప్రసాదాధిగత పండితరాజపదవీ విరాజితేన జగన్నాథేనాసఫవిలాసాఖ్యాయికేయం నిరమీయత.

‡ జాగర్తు క్షితిమండలే చిరమిహ శ్రీకామరూపేశ్వరః ॥

* అయి దీనతరం దయానిధే దురవస్థం సకలైస్సమూర్ఘితం ।

౧. అద్యాపి నక్షత్రం శిఖాలయ నఖజనే ... కథమశ్మచిత్తా

"విద్వాంసో వసుధాతలే పరవచః శ్లాఘాసు వాచంయమా ।
భూపాలాః కమలావిలాస మదిరో న్మీలన్మదాఘూర్ణితాః ।
ఆస్యే ధాస్యతి కస్య లాస్య మధునా ధన్యస్య కామాలస ।
స్వర్గావామాధరమాధురీ మధరయన్ వాచాం విలాసో మమ ॥"

"పురాతనానాం వచసా మగోచరం ।
మహీశితారం పురుషోత్తమం పతిం ।
అపాస్య తం త్వాం నిరపత్రపా సతీ ।
సతీ మతిర్మే కథ మన్య మేష్యతి ॥"

-:0:-

నీలకంఠదీక్షితులు.

శ్రీమదప్పయదీక్షితుల తమ్ముని పౌత్రుండును, భూమిదేవీ నారాయణ దీక్షితులకుఁ బుత్రుండును, ననేకాధ్వరకర్తయు, బ్రహ్మవేత్తయు నగునీతఁడు క్రీ॥ ౧౬౩౭ లో నున్న ట్లీతనినీలకంఠవిజయకావ్యంబుననున్న "అష్టత్రింశదుపస్కృత సప్తశతాధికే చతుస్సహస్రేషు (౪౭౩౮) కలివర్షేషు గతేషు గ్రథితః కిల నీలకంఠవిజయోఽయం" అను శ్లోకమువలనఁ దెలియుచున్నది. ఈతని తల్లిదండ్రులు బాల్యంబుననే కాలధర్మంబు నొందఁగా నప్పయదీక్షితు లీతనిఁ జేరఁదీసి పెంచి విద్యలనేర్పి రనియు నితఁడు చిరకాలము మధురాపురములో నివసించి మీనాక్షిసేవయొనరించుచుఁ దత్కాలంబునఁ దత్పురరాజునొద్దఁ బదునాలుగుసంవత్సరములు మంత్రిపదం బలంకరించియుండి రనియు దక్షిణదేశంబున నొకవాడుక కలదు. నీలకంఠచంపువులోని యీక్రిందిశ్లోకంబువలనఁగూడ నితఁ డప్పయదీక్షితులయొద్ద విద్యనేర్చినట్లు కనుపడుచున్నది.

వరదరాజావతారమహిమావర్ణనరూపకంబుగాఁ బద్యగద్యాత్మకంబుగా నైదువిలాసంబులతో నున్న కరిగిరిచంపు వను నామాంతరంబుగలిగిన యీతని వరదాభ్యుదయము, కేవలశ్లేషయమకోద్యమంబై శబ్దజాలంబు నేర్చుకొనుటకుపయోగించునట్లుగా నున్నదిగాని శ్రవణపఠనమాత్రరమ్యముగా లేదు. శ్రీకృష్ణసూనుఁ డగుప్రద్యుమ్నుఁడు కథానాయకుఁడుగాఁగలిగి వీరశృంగారరసాత్మకం బగునీతని ప్రద్యుమ్నానందనాటకము సరసముగా నున్నదిగాని దానికి లోకవిఖ్యాతిమాత్రము రాలేదు. శైలి తెలుపుటకై యీతని కృతులనుండి యొకటిరెండుదాహరించెదను. యజ్ఞపశ్వాలంభనము దోషముగా దనుటకుఁ జెప్పినయుక్తి చూడుఁడు.

† " హింసాంతరేష్వివ మఖాశ్రితహింసనేఽపి।
జైనేతరో యది జనో భజతే జుగుప్సాం।
నార్యంతరేష్వివ ననిందతి నందనానాం।
నిష్పాదనం కిమనఘేఽపి నిజేకళత్రే॥ ప్ర॥ గు॥ "
సహసా కుర్వతాం కర్మ శర్మహాని రసంశయం।
సులభా శలభానాం హి వహ్నౌ వహ్నేయ వింశతాం॥ "

† బౌద్ధుఁడు కానివాఁడు యాగపశుహింసనుగూడ నితరజంతుహింసవలెనే నిందించెనేని పరస్త్రీయందువలెనే స్వభార్యయందుఁగూడఁ బిల్లలను గనుట యేల నిందింపఁడు?

‡ తొందరపడి కార్యములు చేయువారు వేగముగా వచ్చి నిప్పులోఁబడుమిడుతలవలెనే నశింతురు.

—:0:—

నారాయణభట్టపాదుఁడు.

కేరళదేశమున కలంకారముగానున్న నీలానది కతిసమీపంబున నుత్తరతీరంబుననున్న “మేల్పత్తూరు” అనుగ్రామమీతని నివాసము. బ్రాహ్మణోత్తముఁ డగునితఁడు బాల్యంబునఁ గావ్యపరిచయముగలవాఁడై యచ్యుతనామక వైష్ణవగురువునొద్ద నెల్లశాస్త్రములఁ జదివెను. ఇట్లుండఁగాలవశంబున నితనికిఁ బురాకృతకర్మఫలంబోయన నొకగొప్పరోగము సంభవించెనఁట. దానికౌషధంబునను బ్రతిక్రియగానక తపోబలంబున రోగశాంతియగునని తలంచి “గురువాయుపురం” బనుపుణ్యక్షేత్రమునకుఁబోయి శ్రీమన్నారాయణునిఁగొలుచుచుఁ బ్రతిదినము భాగవతార్థపరంబుగా నారాయణస్తోత్రము శ్లోకరూపంబుగాఁ జేయుచు గొన్నాళ్ళకు నిరామయుండయ్యెనఁట. అదిమొదలుగా నితఁడు భాగవతబిరుదాంకితుఁడయ్యె ననియు హృదయశ్రవణరంజకంబుగానున్న యాసహస్రాధికపద్యస్తోత్రమిప్పటికి నా కేరళదేశవాసులతిభక్తితో నిత్యము పఠించుచుందురనియు నొకరు వ్రాసిరి. ఈస్తోత్రనిర్మాణకాలము దానియంతిమ శ్లోకంబుననున్న “ఆయురారోగ్యసౌఖ్యం” అనుపదంబునఁ గలికాలదివససంఖ్యారూపకంబుగాఁ దెలియుచున్నదని మద్రాసప్రసాదపండితులు వ్రాసియున్నారు. కాని వారుచెప్పినట్లు భాగింపఁగాఁ గ్రీ॥ ౧౫౮౭ వచ్చుచుండఁగా నెందుచేతనో వారు ౧౫౬౦ అని నిర్ణయించిరి. ఆశ్లోకంబును, కలిదివససంఖ్యారూపకాలంబు నిందుఁజూపెదను.

“ అజ్ఞాత్వా తే మహత్త్వం యదిహ నిగదితం విశ్వనాథ క్షమేథా ।
స్తోత్రం చైతత్సహస్రోత్తర మధికతరం త్వత్ప్రసాదాయ భూయాత్ ।

ద్వేధా నారాయణీయం శ్రుతిషుచ జనుషాం స్తుత్యతా వర్ణనేన।
స్ఫీతం లీలావతారై రిదమిహ కురుతా మాయురారోగ్యసౌఖ్యం ॥ ”

గీతపై పద్యంబున వరరుచివాక్యం బగు కటపయాదిక్రమంబున సరిచూచినయెడలఁ గలికాలదినసంఖ్య ౧౭౧౨౨౧౦ అని వచ్చుచున్నది. దీనిని సంవత్సరములలోనికిమార్చి క్రీస్తుశకాబ్దములతో సరిచూచినయెడల (గొంచెమెచ్చుతక్కువగా ౧౬౫౮ వచ్చుచున్నది. కావున నిదియే యీకవికాల మని తెలియఁబడుచున్నది.

ఇతఁడు ప్రక్రియాసర్వస్వ మను వ్యాకరణగ్రంథము ను స్వాహాసుధాకర మను నొకచిన్నకావ్యమును రచించెను.

ఒకనాఁడు బాలచంద్రునిఁజూడ నొకచోటకుఁజేరిన బ్రాహ్మణులు “ లోకులీచంద్రునిఁగూర్చి యొకనూలుపోఁగువిడిచి నమస్కరించుటకుఁ గారణమే” మనియడుగఁగా నితఁడాశుకవనంబున స్వాహాసుధాకరకావ్యముగూర్చిన ట్లీకావ్యమందే కలదు. ఇందుండియొక పద్యముదాహరించెదను.

“ రవి రయమస్తం యాత స్సమాగతో హంతహంత చంద్రోఽయం।
యాతి వికాసనశీయం కుముద్వతీ కిం విలంబసే భృంగ! ॥ ”

ఈకవి వృత్తమంతయుఁ గేరళదేశములోని కటథనదభూపాలుఁ డగు నుదయవర్మరాజు వ్రాసినట్లుగాఁ గావ్యమాలాధిపతులు వ్రాసియుండిరి.

—:O:—

శ్రీకృష్ణకవి. ౧౬౫౪—౧౭౦౦

ఇతఁడు పైనారాయణభట్టపాదుని కుమారుఁ డైనట్లీతని “ శ్రీకృష్ణరాజకరుణైక నికేతనేన కృష్ణేన భాగవత ఇత్యభిశబ్దితస్య। నారా

యణస్య తనయేన సమీరితేయం తారాసుధాకరకథా విదుషాం ముదేఽస్తు ॥" అను పద్యమువలననే తెలియుచున్నది.

ఇతఁడు మందారమరందచంపువు, తారాశశాంక మనుచిన్నకావ్యమును రచించెను. ఇది కేవలశృంగారరసప్రధానము. ఇందు బృహస్పతిభార్యయగుతారకుఁ జంద్రునకు జరిగినవృత్తాంతమును బుధుని జన్మమును వర్ణింపఁబడినవి. దీనిననుసరించియే తెలుఁగులోఁ దారాశశాంకవిజయము వ్రాయఁబడియుండు నని గ్రహింపవచ్చును. ఇందుండియొక్కపద్యము--

" ఏకం ద్విధాకలయితుం సకలా స్సమర్థాః ।
ద్వావేక మారచయితుం త్వదృతే నకోఽపి ।
త్వామర్థయామి తదహం సుచిరం త
సంతాపితౌ ఘటయనౌ భగవన్మనోజ! ॥ "

ఈకావ్యము సరసముగానున్నను శృంగారరసంబున నీతిక్రమమతిక్రమించి తలఁపరానివిషయంబును దెల్పుటచే లోకములోఁ బ్రశస్తిని గాంచకున్నదని చెప్పవచ్చును.

మందారమరందచంపువు. ఇందు వృత్తవిషయము, కావ్యభేదములు, రసభేదములు, తల్లక్షణములు, నాటకలక్షణములు, అలంకారభేదములు, వానిలక్షణములు చక్కఁగా సంస్కృతభాషాభిజ్ఞుల కత్యుపయోగముగా వర్ణింపఁబడినవి.

---;o:---

విశ్వేశ్వరపండితుఁడు.

ఈతఁడు నర్వాచీనమహాకవులలో నొకఁడు. ఈతనిజీవచరిత్రమిట్లు తెలియుచున్నది. " హిమాలయంబునకు మిక్కిలిచేరియున్న ఆల్మోడా

నగరప్రాంతమున నున్నయొకపల్లె యీతని నివాసము. “ పాడియాకే పాండే ” అను బ్రాహ్మణకులంబున లక్ష్మీధరవరపండితునకుఁ క్రీ॥ ౧౭౨౮ ప్రాంతమున నితఁడు జన్మించెను. ఈతని యెనిమిదవపురుఁ డిప్పటికిని జీవించియుండెనఁట. ఈతని జీవితకాలమంతయు ౭౦ సంవత్సరములు. పదియవయేటనే కవిత్వము మొదలుపెట్టి యితఁ డీక్రిందిగ్రంథములను రచించెను ” అలంకారకౌస్తుభము, అలంకారముక్తావళి, కావ్యతిలకము, కావ్యరత్నము, రసచంద్రిక, కవీంద్రకర్ణాభరణము, నవమాలికానాటకము, శృంగారమంజరీసట్టకము, తర్కకుతూహలము, సిద్ధాంతసుధానిధి, మందారమంజరి, ఆర్యాసప్తశతి. వీనిలో మొదటినైదుగ్రంథములు లాలంకారికములు. ఆఱవది వ్యస్తసమస్తము లగు ౫౮ జాతులను సోదాహరణముగాఁ దెల్పునట్టి లక్షణకావ్యము. సప్తమాష్టమములు దృశ్యకావ్యములు. నవమదశమములు శాస్త్రవిషయకములు. ఏకాదశము గద్యకావ్యము. కడపటిది, దేవీస్తోత్రము. వీనిలో మొదటి రెండలంకారగ్రంథములకును మనదేశములో నక్కడక్కడఁ గొంచెము ప్రచారము గలదు గాని మిగిలినవాని నామములైన మనదేశస్థులెఱుఁగరని చెప్పవచ్చును. ఆర్యాసప్తశతిమాత్రము పఠనపాఠయోగ్యమై రోహిల్లఖండదేశము నలంకరించియున్నది. గ్రంథవిస్తరభీతిచే వీనివిమర్శనమునకుఁ గడంగక కవితాచమత్కారమును దెలుపఁ గవీంద్రకర్ణాభరణమునుండి యొకటి యుదాహరించెదను. ద్విస్సమస్తజాతికుదాహరణము—

“ కాముకకదంబసద్భట ఘూర్ణేందునిశీథినీ భానాః ।
వాచ్యాః కథం చకాస్తి కాంచనకలశాశ్చ కీదృశాః ॥ ”

అనఁగా, జారుని, కడిమిచెట్టును, భటుని, ఘూర్ణనను, అంగారకుని, క్రమముగాఁ దెలుపుచున్న సమాసపదము, బంగారుకుండలెట్లుండునో తెల్పునది గావలెను అనిప్రశ్నము దీనికుత్తరము— “ కామినీఘ

యూధర్మాకారాః” ఇతి ప్రత్యేకము పైవానిం జెప్పుచు సువర్ణకలశము లు కాంతాకుచములవంటివని తెలుపుచున్నది.

——:o:——

శివరామత్రిపాఠి.

ఇతఁడు స్మార్తుఁడు; త్రిలోకచంద్రుని మనుమఁడు; కృష్ణరామసూరికొడుకు. మహావైయాకరణుఁడు. గ్రంథముఖంబుల నున్న కాశీగంగాది వర్ణనలంబట్టి కాశీవాసుఁ డని తెలియుచున్నది. ఇతఁడు తన గ్రంథంబుల క్రీ॥ శ॥ ౧౮ వ శతాబ్దము పూర్వభాగమందలి నాగేశభట్టుని పరిభాషేందుశేఖరమును స్మరించినవాఁ డగుటచే నతనికిఁ బరుఁడై క్రీ॥ ౧౭౫౦—౧౮౦౦ నడుమనుండియుండు ననికొందఱువిద్వాంసులూహించిరి. ఈతని నక్షత్రమాలావ్యాఖ్యాంతమందలి ‡ శ్లోకమునుబట్టి యితఁడనేక కావ్యములను బెక్కు గ్రంథములకు వ్యాఖ్యానములను వ్రాసినట్లు కనుపడుచున్నది. కాని వానిలో సటీకరసరత్నహారము, నక్షత్రమాల, కాదంబరీ వాసవదత్తా దశకుమారచరిత వ్యాఖ్యానములును గనుపడుచున్నవి. వ్యాకరణశాస్త్రంబున నితఁడపారప్రజ్ఞగలవాఁడనుట కీతఁడు రచించినట్లు తెలియునుణాదికోశమును, సవ్యాఖ్యనక్షత్రమాలయుఁ జాలును. నక్షత్రమాలలోని శ్లోకములు వ్యాకరణపరిభాషలయర్థమును సులభముగా బోధించుచు శృంగారరసభరితం బగులౌకికార్థమును దెల్పుచు నెంతయు హృద్యంబులుగాఁ విద్వద్గ్రాహ్యంబులుగా నున్నవి.

‡ కావ్యాని పంచ తనుతేఽపిచ పంచసంఖ్యాః ।
టీకాస్తు సప్త దశచైక ఉణాదికోశః ।
భూపాలభూషణమథో రసరత్నహారో ।
విద్యావిలాసఇనపూర్వశరత్కలాద్యాః॥